# బౌద్ధ దర్శనం

294.3
74 503



కత్తి పద్మారావు

# బౌద్ధ దర్శనం

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత
డా॥ సి. నారాయణ రెడ్డి గారి
బహూ[illegible]

కత్తి పద్మారావు

లోకాయత ప్రచురణలు

Cat-926/1998

లోకాయతప్రచురణలు నెం-56

# బౌద్ధ దర్శనం

రచయిత - కత్తి పద్మారావు

BOUDDHA DHARSHANAM
By Kathi Padma Rao

294.3

ప్రతులు - 2000

లోకాయత ప్రచురణల మేనేజర్ - కె. చార్వాకుడు

కవర్ పేజీ - అక్బర్

వెల రూ. 30-00

74,503
-500 044

ప్రతులకు :-
కత్తి స్వర్ణకుమారి
లుంబినీవనం
పొన్నూరు-522124
గుంటూరు జిల్లా (ఆంధ్రప్రదేశ్)
ఫోన్ (08643)42840

ఈక్రింది వారి వద్దకూడా కాపీలు లభిస్తాయి.

నవోదయ బుక్ హౌస్, సహచర బుక్ మార్క్ - హైదరాబాద్.
విశాలాంధ్ర బుక్ హౌస్, అన్ని బ్రాంచీలు.
మైత్రీబుక్ హౌస్, ప్రగతిబుక్ హౌస్, పల్లవిబుక్‌స్టాల్ - విజయవాడ
నవోదయ బుక్‌హౌస్ - గుంటూరు, మణిబుక్ స్టాల్-నెల్లూరు,
సింధూ బుక్ స్టాల్-కర్నూలు, విజ్ఞాన బుక్ స్టాల్-ఒంగోలు.

---

Printed By :
SRUJANA PRINTERS Phone ; (08643) 42840
Lumbinivanam, Ponnur-522 124

తన మహోన్నతమైన శ్రమతో
సహనంతో, ఉన్నతాశయంతో
తన బిడ్డలకు అత్యున్నత విద్యనుగరిపిన
సత్యవాది, దళితమేధావి విజయసింగ్‌గారి కన్నతల్లి,

జల్లి విజయమ్మగారికి

ప్రేమతో -
అంకితం

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | బుద్ధుని జీవిత దర్శనం | 1 |
| 2 | బుద్ధుని తాత్విక అన్వేషణ | 14 |
| 3 | బుద్ధుని క్రాంతి దర్శిత్వం | 27 |
| 4 | బుద్ధం శరణం గచ్ఛామి | 42 |
| 5 | ధమ్మపదం–దార్శనికమార్గం | 55 |
| 6 | బౌద్ధం కుల నిర్మూలనా దర్శనం | 69 |
| 7 | అశోకుని బౌద్ధ దర్శనం | 77 |
| 8 | బౌద్ధ దర్శనం–విభిన్న శాఖలు | 97 |
| 9 | నాగార్జునుని మాధ్యమిక వాదం | 106 |
| 10 | విజ్ఞానవాదం–అసంగుడు | 117 |
| 11 | దిజ్ఞాగుని జ్ఞానమీమాంస | 126 |
| 12 | బౌద్ధ సంఘనిర్మాణం–పరివ్యాప్తి | 131 |
| 13 | బౌద్ధం–సమకాలీనదర్శనం | 142 |
| 14 | బౌద్ధం పునరుజ్జీవనోద్యమ సిద్ధాంతకర్త<br>డా॥ బి. ఆర్ అంబేడ్కర్ | 48 |

# ముందుమాట

బౌద్ధ దర్శనం వ్రాయాలనే నాచిరకాల వాంఛితం ఇప్పటికి నెరవేరింది నాఆరోగ్య పరిస్థితులు సామాజిక రాజకీయ వత్తిడులు అట్టుకొని ఈగ్రంథం ఈమూడుఏరడ్ల శ్రమనుండి బయట పడింది బౌద్ధ దర్శనం వ్రాస్తున్నకాలం నన్ను నేను నిప్పుల కొలిమిలో కాల్చుకొంటున్న ఆయుధంలా భావించాను భారత సమాజాన్ని పునర్నిర్మించడానికి ప్రయత్నించిన ప్రతి తత్వవేత్తని ఉద్యమకారుణ్ణి బుద్ధుడు ప్రభావితం చేశాడు ప్రపంచ వ్యాప్తంగా ఆయన బోధనలు లోతుగా ప్రవహించాయి

భారత ఉపఖండాన్ని పట్టిపీడిస్తున్న కులతత్వం స్త్రీఅణచివేత మూఢవిశ్వాసాల బారి నుండి తప్పించి ఒక శాస్త్రీయదృక్పథాన్ని ఒక సామాజికదృక్పథాన్ని ఆనాడు బౌద్ధం రూపొందించ గలిగింది ఈనాటి రోగగ్రస్తమైన భారత సమాజానికి సరైన ఔషధం బౌద్ధదర్శనం

వ్యక్తిని సమాజాన్ని పునరుజ్జీవింపజేసి పునర్మించ గలిగింది బౌద్ధ దర్శనం బౌద్ధదర్శనంలో వున్న ప్రవాహశీలత పరిణామవాదం సమతాలీనత ఆతరువాత ప్రపంచంలో వచ్చిన ప్రతి ఉద్యమాన్ని దర్శనాన్ని ప్రభావితంచేయగలిగాయి

ప్రపంచంలో పరిఢవిల్లుతున్న ద్వేషాన్ని క్రౌర్యాన్ని కాపటాత్వాన్ని తొలగించి కరుణని ప్రేమని స్వచ్ఛతని ప్రజ్వలింపజేసింది బౌద్ధం మౌఢ్య వాదాన్ని మోసపూరిత జీవనాన్ని నిరాకరించి హేతు వాదాన్ని ప్రపంచ దృక్పథాన్ని కలిగింపజేసింది బౌద్ధం

అందుకే బౌద్ధం ఒకవాదంకాదు ఒక తాత్విక దార్శనికరూపం ఈతత్వ సారాన్ని పాఠకులకు వీలున్నంత అందించగలిగాను ఇంత రాజకీయ వత్తిడిలో ఈ గ్రంథానికి ఇంత సమయం కేటాయించడమెందుకు అని

కొందరు మిత్రులు అన్నారు కాని నిజానికి నేటి బహుజనుల రాజకీయ రంగం హిందూ సామ్రాజ్య వాదానికి ప్రత్యామ్నాయంగా బౌద్ధ దర్శనాన్ని తమ ఆయుధం చేసుకోక తప్పదు అలా బహుజన ఉద్యమం బౌద్ధ దృక్ప ధాన్ని దర్శనాన్ని ఆచరణలో ప్రతిఫలింప చేయగలిగినపుడే ప్రత్యా మ్నాయ జీవన విధానాన్ని రూపొందించ గలుగుతాము

ఈ గ్రంధం వ్రాయడం కొసం పరిశోధనలో అనేక గ్రంధాలు అధ్య యనం చేసే సమయంలో తమ్ముళ్ళ కలేకూరిప్రసాద్ కె ఎబేల్ మా పెద పాప సృజన ఎంతో సహకారాన్ని అందించారు అలాగే ఈ పుస్తకం ఫెయిర్ కాపీని నా సహచరిణి కత్తిస్వర్ణకుమారి తమ్ముడు కోట ప్రసన్న చేశారు ప్రూఫ్‌రీడింగ్ కాలుఫాక్చర్‌అయిన స్థితిలోకూడా స్వర్ణకుమారి చూసింది ఆమె సహకారం లేకుండా ఈ మహత్తర కార్యాలు నెరవేరడం జరిగేవికాదు

ఈ పుస్తకాన్ని నాప్రియమిత్రుడు ఆత్మీయుడు దళితమేధావి ప్రకాశం జిల్లా చందలూరి వాస్తవ్యుడైవుండి ఇప్పుడు ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీ (LTD)మద్రాసు ఛీఫ్ రీజనల్ మేనేజర్ విజయసింగ్ గారి తల్లికి అంకిత మివ్వడం దళిత తల్లులకు నాపుస్తకాలు ఇచ్చే ఆశయసిద్ధిలో భాగంగా నాకెంతో ఆనందాన్ని కలిగించింది ఈ పుస్తకానికి టైటిల్ వేసి ఇచ్చిన ఆంధ్రజ్యోతి సండే ఆర్టిస్ట్ అక్బర్‌కు టైటిల్ ముద్రించి ఇచ్చిన భావనా ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌కు పుస్తకం ముద్రించిన సృజనా ప్రింటర్స్‌కు కృతజ్ఞ తలు ఈముద్రణలో తమవంతు పాత్ర నిర్వహించిన దేవరపల్లి మస్తాన్ రావుగారు బార్వాకుడులకు కృతజ్ఞతలు

నా రచనలను నిరంతరం ప్రోత్సహిస్తూ వాటిని ఆంగ్ల భాషలోనికి అనువదింపజేసి ముద్రింపజేస్తున్న గురుకుల్ థియోలాజికల్ కాలేజి అండ్ రిసెర్చిసెంటర్ డైరెక్టర్ డా కుంబాల రాజరత్నంగారికి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను

లుంబినీవనం
11-9-1997

ఇట్లు
కత్తి పద్మారావు

# బుద్ధుని జీవిత దర్శనం

శాక్యముని జీవితం ఒక అపార సముద్రం ఆయన జీవితం సిద్ధాంతం రెండూ పెనవేసుకుని సాగాయి బుద్ధుని జీవితం గురించి అనేక కల్పిత కథలు ప్రచారం లోకి వచ్చాయి అందులో బుద్ధుని బోధనలకు భిన్నమైన మార్గంలో అవి ప్రచారంలోకి వచ్చాయి

అందుకే బుద్ధుని జీవిత చరిత్రను వాస్తవాంశాలతో ముందుకు తీసుకురావలసిన బాధ్యత మన మీద వుంది

ఎవరి వ్యక్తిత్వమైనా ప్రజలను ప్రభావితం చేసే దశకు ఎదిగిన తర్వాత ఆ వ్యక్తిత్వం మీద అనేక అభూత కల్పనలు పుట్టడం సహజం అయితే ఆ ప్రతిభావంతమైన జీవితం చుట్టూ అలుముకున్న అభూత కల్పనలనుండి బయటకు తీసి ఆ నిజమైన జీవితాన్ని వ్యక్తిత్వాన్ని కాంతిని క్రాంతి దర్శిత్వాన్ని మనం ప్రజల ముందు వుంచగలగాలి అప్పుడు ఆయన జీవితం ఎందరినో ప్రభావితం చేయగలుగుతుంది

గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను సిద్ధాంతాన్ని పునశ్చరణ చేసుకోవడం ద్వారా బౌద్ధ ఉద్యమ పునరుజ్జీవనానికి మనం పూనుకున్న వారమవుతాం

బుద్ధుడి మొదటి పేరు సిద్దార్థుడు అతని కుటుంబనామం గౌతముడు ఇతని కుటుంబం హిమాలయాలకు సంబంధించిన శాక్య తెగలోనిది అందుకే ఆయనను శాక్యముని అంటారు ఇతని తండ్రి శుద్ధోదనుడు తల్లి మాయాదేవి ఈయన క్రీ పూ 563 వ సంవత్సరంలో నేపాల్ ప్రాంతంలోని కపిలవస్తు నగరంలో లుంబినీవనం అనే ప్రదేశంలో పుట్టాడు ఈయన బాల్య జీవితం సుఖంగా విలాసంగానే గడిచింది సిద్దార్థునికి క్రీ పూ 547 వ సం లో ఆయన 16వఏట పెళ్ళి అయింది ఆయనకు ఒక కుమారుడు పుట్టాడు ఆ బిడ్డకు రాహుల్ అని పేరుపెట్టారు

సిద్దార్థునికి పుట్టుక చావు వృద్ధాప్యం అనారోగ్యం అనే అంశాలకు సరైన వివరణ దొరకలేదు ఈ విషయాలు అనేక సంఘటనల ద్వారా ఆయనను ఆలోచింపజేశాయి

తన 29వ ఏట అనగా క్రీ పూ 537లో ఈ విషయాలను గూర్చి అన్వేషించడానికి ఆయన కపిల వస్తు నగరాన్ని వదిలి పెట్టాడు ఈవిషయాల గురించి ఇంతకు పూర్వం ఎంతో మందికి సమాధానాలు దొరకలేదు కాని ఆ సమాధానాల కోసం అన్వేషించడానికి కుటుంబాన్ని రాజ్యాన్ని నివాసాన్ని వదిలి బయలుదేరడంతోనే సిద్దార్థుని జీవితం మలుపు తిరిగింది

ఆ రోజుల్లో రాజకుమారులు తమ తెగలను రక్షించు కోవడంకోసం యుద్ధకౌశలాన్ని అలవర్చుకొని వీరశృంగార రసాలను పోషిస్తూ వీరనాయకులుగా చెలామణి అవుతున్న రోజుల్లో జీవితాన్ని గూర్చిన మౌలికాంశాల తాత్వికవివరణల కోసం సిద్దార్థుడు తన చుట్టూవున్న పరిసరాలను సుఖాలను భోగాలను వదిలి నూతన పరిసరాల కోసం కదలడంలోనే ఆయన గవేషణాదృష్టి నూతన జీవిత దర్శనం సాక్షాత్కరింపబడ్డాయి ఆయన తన చుట్టూ పేరుకొని వున్న వంశాన్ని కుటుంబాన్ని తెంచుకోవడానికి పడిన ఘర్షణ ఆయన దార్శనిక పథంలోనికి అడుగిడడానికి మూలమైంది అలా ఆయన ఘర్షణ పడకుండ చుట్టూవున్న పరిసరాలతోనే తృప్తిపడి జీవితాన్ని ముగిస్తే అందులో శాక్యవంశంలో సిద్దార్థుడు అనేవాడొకడు జన్మించాడనే గుర్తే చరిత్రలో వుండేది కాని చరిత్రగతిని మార్చిన వాడుగా ఆయన నిలబడివుండేవాడు కాడు 16 ఏండ్లనుండి 29 సంవత్సరాల వరకు 13 ఏళ్ళ సంసార జీవితంలో ఆయనకు సమాధానాలు దొరకలేదు అంద్రె బెరో

(ANDRE BAREAU) చెప్పినట్లు19వ శతాబ్దిలో వెలువడ్డ తాత్విక పురా తత్వ ఆధారాలను బట్టి శాస్త్రీయమైన అధ్యయనం ద్వారా మనకు బుద్ధుని చారిత్రక అస్తిత్వం రుజువయ్యింది

Nowadays as a esu t of greater know edge of the ph o og ca and a chaeo og ca sou ces sc ent f c study adm ts that n the case of the Buddha he e rea y ex s ed an h sto ca pe sonage the p nc pa tra s o whose fe and persona ty can be known 1

ఆయన వదలిపెట్టిన కపిల వస్తు రద్దీగావుండే నగరం ఇది నార్త్ వెస్ట్ నుండి సౌత్ ఈస్ట్‌కి వ్యాపార మార్గంగా హిమాలయాల క్రిందనున్న గంగామైదానంలో నున్న అటవీ ప్రాంతంలో ఉన్నది అది కాశీకి ఉత్తర దిక్కులో ఉంది ఇదివరకు భారత సరిహద్దుకు కొన్నిమైళ్ళ సమీపంలో వుంది ప్రస్తుతం నేపాల్‌లో భాగంగావుంది ఇది శాక్యుల రాజధానీ నగరం ఆధునిక పరిభాషలో అరిస్టోక్రాటిక్ రిపబ్లిక్ గవర్నమెంట్ ఉండేది 50మైళ్ళ తూర్పు పడమరలకు 30నుండి40మైళ్ళ ఉత్తర దక్షిణాలకు వ్యాపించి వుంటుంది ఇటువంటి నగరంలో తమ అధికృతవున్న కాలంలో ఒక రాకుమారుడు ఎలా కదలి వచ్చాడు?

వీరి శాక్యవంశం "అంబత్తసుత్త లోని కథలో బ్రాహ్మణేతర తెగగా చెప్పబడింది The Ambattha sutta n wh ch the s ory occurs suggests tha he Shakyas were a non-brahman t be 2

సిద్ధార్ధునికి అంబత్త అనే బ్రాహ్మణునితో జరిగిన సంభాషణలో సమాజంలోని అంతరాలు గురించి మాట్లాడుతున్న సందర్భంలో బ్రాహ్మణులుగా బ్రాహ్మణేతరులుగా విభజింపబడ్డ సమాజంలో బ్రాహ్మణేతరులు బ్రాహ్మణులకు సేవ చేయటం విధిగా బుద్ధునికి చెప్పటం జరిగింది అంతే కాకుండా శాక్యులు ఈవిధిని సరిగా నిర్వర్తించటం లేదని ఆ బ్రాహ్మణుడు సిద్ధార్థునికి ఫిర్యాదు చేశాడు శాక్యులు అప్పటికే బ్రాహ్మణులను ఎదిరిస్తూ ఉన్నారని ఈకథవలన మనకు తెలుస్తుంది

1 The Buddha—page—88
Trevo L ng

2 The Buddha—page-90
Trevo L ng

వీళ్ళు కొండప్రాంతాల్లో ఉండే అనార్య తెగలు కాబట్టి ఆర్యుల బ్రాహ్మణతత్వాన్ని ఎదిరించగలిగారు ఆర్యరాజులకు కూడా వీరి పిల్లలను ఇవ్వడనికి నిరాకరించినట్లు బుద్దసలు జాతకంలోని ఒక కథలో వుంది

శాక్యులు ఒక ఆటల పారశాలను కూడా పెట్టారు ఆటల్లో తమ పటుత్వాన్ని నిరూపించుకొన్న తరువాతే వివాహానిం అర్హుడుగా వారు ఒక పురుషుణ్ని పరిగణించటం జరుగుతుంది కపిలవస్తు శాక్యులయొక్క రాజధానియైనప్పటికి ఆకాలంలో గుర్తింపదగిన ఆరు మహానగరాల్లో ఒకటిగా గుర్తింపబడలేదు అయినా ఈనగరం ప్రాధాన్యత దానికివుంది

t s desc bed as a c ty where there were crowds of peop e and p en y of food a p ace whose s ee s we e fu of traff c n the form of e ephants horses char o s car s and pede stra ns and where w th the r hubbub and ng e and c a er was m ng ed the sound of street mus c ans s nge s and t ade s 1

జనసందోహంతోను పుష్కలమైన ఆహారసంపదతో ఏనుగులు గుర్రాలు అంబారీలు మొదలగు సంపదతో వాటి ధ్వనులతో వర్తకుల రాకపోకలతో కలసివస్తు ఎప్పుడూ సజీవంగా ఉండేది

కపిలవస్తు నగర మధ్యలో సంతాగరశాల అనే సమావేశస్థల వుండేది అందులో పరిపాలనావిభాగం న్యాయవిభాగం వర్తక వ్యాపార విభాగాలు వుండేవి కపిలవస్తు చుట్టూ పెద్ద పెద్ద ప్రాకారాలుండేవి ఇంత పెద్దనగరాన్ని పాలించేవాడు బోధిసత్త్వుని తండ్రి శుద్ధోదనుడు ఇటువంటి నగరంలో తనప్రశ్నలకు సమాధానం ఆయనకు దొరకలేదు

శాక్యుల్లో కూడా వర్గభేదాలు వున్నాయి వారిలో కూడా బానిసలు ఉన్నట్లు చరిత్ర కారులు చెబతున్నారు వారిలో ధనికులు పేదలు ఉన్నారు ఈ అంతరాలన్నీ సిద్దార్థుణ్ని ఆలోచింపజేశాయి ధనం కోసం రాజ్యంకోసం కామంకోసం మానవుడు పడుతున్న తహతహకు కారణం సిద్ధార్థునికి బోధపడలేదు ఈ ఘర్షణకు పునాదులు కపిలవస్తు నగరంలో వున్నాయి సిద్ధార్థుడు బుద్ధుడు కాకముందు హింసవుడు అని చేసేవా

1 Soc e y at the t me Buddha by N Wagbe Quo ed n THE BUDDHA—page—9

దనకు అర్థంలేదు అసలు హిందూ దృక్పథం ముస్లింల దండయాత్రల తరువాత వచ్చిందని కొందరు చారిత్రకారులు వాదిస్తున్నారు సాంఖ్య దర్శనాన్ని రచించి హిందూ ఆధ్యాత్మికవాదాన్ని సవాల్ చేసిన కపిలుని బోధలు కపిలవస్తు నగరంలో వున్నాయని చరిత్రకారులు చెబుతున్నారు ఆర్ సి మంజుదార్ కపిలవస్తు దాటే నాటికే బుద్ధునిలో సాంఖ్యదర్శన ప్రభావం వున్నట్లుచెబుతున్నారు

That Goutama s nce he came f om Kap vas a had some know edge of the Sankhya doctr ne 1

శాక్యతెగవైదికేతరమైందని మోనియార్ విలియమ్స్ తెలియజేస్తున్నాడు

"శాక్యులు అనార్యతెగకు తెగకు చెందినవారు వీరు నార్త్ ఆసియా నుండి వలస వచ్చిన వారిగా పరిగణింపబడుతున్నారు వీరు మొదటిలో సంచార జీవులు తరువాత శాక్యులులో కొందరు ఆర్యీకరింపబడ్డారు వారిలో అధికులైన వారు రాజ్‌పుట్స్‌గా తమను తాము చెప్పుకొన్నారు సూర్యవంశంలోని ఇక్ష్వాకులుగా వీరు చెప్పుకున్నారు క్షత్రియులైనప్పటికి వ్యవసాయం చేసేవారు వీరు వరిని బాగా పండించే వారిని మోనియర్ విలియమ్ చెప్పారు

ఎ బ్రాహ్మణులైతే వారి గృహ కర్మకాండను నిర్వహిస్తారో వారి గోత్రాన్ని వీరి వంశనామంగా ధరిస్తారు అలా వచ్చిందే 'గౌతమ అని విలియమ్స్ అంటాడు గౌతమ అనేది గోతమ అనే ఋషి నుండి వచ్చిందని ఆయన పేర్కొన్నారు 2

ఎంతో కొంత బ్రాహ్మణిజం శాక్యతెగల్లో జొరబడిన మాట వాస్తవం అలాగే అవైదిక భావజాలం సాంఖ్యుల భావజాలం కూడా కపిల వస్తు నగరాన్ని ఆరోజుల్లో ప్రభావితం చేసి వుంటుంది ఎంత సంఘర్షణ ఆనాడు సమాజంలో నెలకొని వుందో అంత సిద్ధార్థుణ్ని కుదిపివేసిందనడంలో అత్యుక్తిలేదు ఈ ఆసియా దీపం వెలగడానికి సంబంధించిన ఘర్షణ ు డా చంద్రధర్‌శర్మ ఇలా వ్యాఖ్యానించారు

---

1 H C P VOL 2 page 366
(Quot ed n The Buddha —page—92 )
2 BUDDH SM—Mon or W ams page – 21

Tha Perfec embod men o know edge courage ove and sac f ce whose hear ove f owed w h pu est emo on on see ng hat human fe was essen a y faught w h m sery and pa n ha a sha ow op m sm was oo ed n a deep pess m sm that beh nd he s pe f c a momen a y g ow of sensua p easu e the e ay he m se y of o d age s ckness and death who mo ved by that spec ac e to seek a remedy fo men s s at he age of wen y n ne bo dy e no on y the ma e a uxu es o the Shakya k ngdom bu a so h s be oved w fe whose exqu s te beau y anb ove y na u e we e enowned fa rd w de and s mo e be oved new bo n son who had cemen ed the e of ove be ween h s pa en s who n sho k cked away go d women and ame the th ee un ve sa fe e s for man and w o af er s x yea s r go ous e g ous aus e es at as found en gh enm- en as he ay emac a ed under a ee near Gaya d spe ng the da k c ouds of gno ance and conque ng Ma a the pr nce of Ev who hen p eached the t u h he had d scove ed w hou d s n ct on of cas e c eed o co our 1

డా॥ చంద్రధర్ వివరణలో సిద్ధార్థుడు బుద్ధుడవ్వడానికి సంబంధించిన ఘర్షణ వుంది ఇది భౌతికమైంది దీన్ని ఆధ్యాత్మికంగా మలచడానిక పెద్ద ప్రయత్నం జరిగింది సిద్ధార్థుడిలో మొదటి నుండి బ్రాహ్మణవాద ఛాయలు లేవు వాటికి వ్యతిరేకంగానే ఆయన ఆలోచించాడు మదనపడ్డాడు బ్రాహ్మణ ఆధిపత్యం అప్పుడే శాక్యవంశంపైకి రాబోతుంది ఆ సమయం లోనే ఈయన ఘర్షణకు గురయ్యాడు ఒక వ్యక్తి తాత్వికంగా రూపొంద డానికి ఎంతో కదలిక కావాలి త్యాగం కావాలి తానున్న సమాజాన్ని పరి ంచ గలగాలి ఆ ప్రశ్నలకు అప్పటికే సమాజంలో వున్న సమాధానా లకు అతడు తృప్తిపడడు ఆ ప్రశ్నలకు తాను స్వయంగా సమాధానాలను అన్వేషించడంలోనే తత్త్వవేత్త రూపొందుతాడు సోకటీస్ జీవితంలో వెంటాడింది పధానంగా ప్రశ్నే ఈ ప్రశ్నే తత్త్వవేత్తను రూపొందిస్తుంది

సిద్ధార్థుడు శాక్యవంశంలో సభ్యుడిగా తన 20 వ ఎట చేరాడు ఎని మిది సంవత్సరాలు ఎంతో విధేయునిగా ఉన్నాడు రోహిణీనది విషయం లో శాక్యులు కొరియులు వారి పంటపొలాలకు నీళ్ళ పెట్టుకొనే విషయం

---

1 A C ca Su vey of Ind an Ph losophy—page 69
— D Chand adha Sha ma

లో తగాదా పడుతున్నారు ఈ విషయంలోనే శాక్యపతి కొలియులపై యుద్ధం ప్రకటించాలన్నాడు దానికి సిద్ధార్థుడు ఎదురు తిరిగాడు

"సిద్ధార్థగౌతముడు తన ఆసనంమీద నుండి లేచి యిలా అన్నాడు "ఈతీర్మానాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను యుద్ధం ఏసమస్యను తీర్చదు యుద్ధంవలన మన సమస్య పరిష్కారం కాదు అది మరో యుద్ధానికి కారణ భూతమవుతుంది చంపినవాడిని చంపేవాడు మరొకడు వుంటాడు విజేతను జయించేవాడు ఇంకొకడుంటాడు దోచుకునేవాడు కూడా మరొకప్పు డు దోచుకోబడతాడు

మొట్టమొదటి సారిగా బుద్ధుడు బయటపడిన అంశం ఇది ఆయన మెదడులో అనేక ఆలోచనలున్నాయి అవి 28 ఏండ్లదాకా తీవ్ర సమరా నికి గురైనవి మొట్టమొదటసారిగా శాక్యుల విధాననిర్ణయాన్నే ఆ ఆలో చన ఛేదించింది ఇది సాహసంతో కూడిన పని అని తెలుసు అప్పటి వరకు గణవ్యవస్థలుగా వున్న వాటి స్వభావం సామ్రాజ్యాలుగా రూపొందే క్రమంలో జరుగుతున్న యుద్ధాలే ఇవి

యుద్ధానికి సన్నద్ధం చేయడానికి నాయకులకు ఏదోఒక కారణం ఇక్కడ అవసరం కాబట్టి నీటి సమస్యను లేవనెత్తారు ఇది సమన్వయం ద్వారా కూడ సాధించవచ్చు అంతఃపురములో ఉన్నవాడు కాబట్టి రాజ న్యుల అంతర్యాన్ని కనిపెట్టాడు తానుగా నాయకత్వం వహించాల్సిన ఈసమరానికి తానే ఎదురుతిరిగాడు

సేనాపతి తన తండ్రి ప్రరమాయించినవాడే అతడు సమరం అనివార్యం సమరం క్షత్రియధర్మం అంటున్నాడు బుద్ధుడు శతృత్వం శతృత్వంతో రూపుమాసి పోదని దాన్ని ప్రేమతో మాత్రమే జయించగలమని మొదటి సారిగా ఈ సామాజిక ఘర్షణ నుండి ఒక సిద్ధాంతాన్ని రూపొందించాడు

బుద్ధుని జీవితంలో రాచరికభావాన్ని సామ్రాజ్య వాదభావాన్ని వ్యతి రేకించడం ఒక ప్రధానాంశంగా మనం గుర్తించాలి ఆయనది వైయక్తిక

1 డా బాబాసాహెబ్ అంబేడ్కర్ రచనలు—ప్రసంగాలు
సంపుటం—11 పేజీ-23

మైన జిజ్ఞాసకాదు సామాజికమైన జిజ్ఞాస ఇందులో సంఘంలోని రక్తపాత నివారణాంశం ప్రధానమైంది బ్రాహ్మణతత్వంలోని ఆధిక్యతాభావం సమాజాన్ని అంతరాంతరాలుగా చీలుస్తుండగా ఈ అసమానతను కాపాడడానికి క్షత్రియ ధర్మం ముందుకు వచ్చింది రెండింటిలో దాగున్నది వర్ణతత్వమే శాక్యుల సేనాపతి బ్రాహ్మణశాస్త్రాలనే నొక్కివక్కాణిస్తున్నాడు యజ్ఞాలు చేయడం బ్రాహ్మణవిధి పోరాడడం క్షత్రియధర్మం వాణిజ్యం వైశ్యులవిధి సేవ చేయడం శూద్రుల కర్తవ్యం వారి వారి విధులు నెరవేర్చడంలో ఒక ప్రయోజనం వుందని శాస్త్రాలు నొక్కిచెబుతున్నాయి- అని సేనాపతి అనడంలో శాక్యవంశంపైకి బ్రాహ్మణ శాస్త్రాల పెత్తనం వచ్చింది

శాక్యులు ఆర్యేతర తెగ అయినప్పటికీ వారి ఆర్యీకరణ వేగవంతం అయింది - ఆ భావజాలంతోనే సిద్ధార్థుడు ఘర్షణ పడ్డాడు ఈ ఘర్షణ ఒక సామాజిక తత్వానికి దారి తీసింది బ్రాహ్మణాధిపత్యం చివరకు శాక్యవంశం మీదకు ఎంతగా వచ్చిపడింది అంటే సభాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారికి చివరకు ఉరిశిక్ష లేక దేశ బహిష్కరణ లేకుంటే కుటుంబాన్నంతా బహిష్కరించి ఆస్తులు స్వాధీనపర్చుకోవటం జరుగుతుంది ఇంత కఠినమైన శిక్షలు తనకు వస్తాయని తెలిసికూడా సిద్ధార్థుడు ఎదురు తిరిగాడు ఇది"శాక్యుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మరింత కుచించడానికి యీయుద్ధం దోహదపడుతుందన్న వూహాతీతమైంది ఏమీకాదు అని నొక్కివక్కాణించాడు అంటే యుద్ధం కొన్నిసార్లు బానిసత్వానికి దారి తీస్తుంది దాని వల్ల సామంతులవుతారు ఇప్పటికే కోసలవంశానికి శాక్యులు సామంతులు

క్షత్రియులు సామంతులయినా అవ్వాలి సామ్రాజ్యనేతలయినా అవ్వాలి ఈరెండింటికి భిన్నంగా ఒక తాత్వికుడు కావడానికి ఆ సమాజం అంగీకరించడం లేదు జైన తీర్థం కరునిగా మహావీరుడు తాత్వికుడయినా ఆయన సామాజిక ఘర్షణ నుండి రాలేదు సిద్ధార్థుడు అలా కాదు తాను నివసిస్తున్న క్షత్రియ సమాజానికి భిన్నమైన ఆలోచనా దృక్పథం రావడమేగాక ఆ అభిప్రాయం మీద జీవితాన్ని త్యాగం చేయడానికి కంకణం కట్టుకొని నిలబడతాడు అటువంటి త్యాగపూరితమైన నిర్ణయమే సిద్ధార్థుణ్ని చారిత్రక పురుషుడిగా నిలబెట్టింది అయితే ఈనిర్ణయానికి రావడానికి ఆయనలో వున్న

అనార్య సాంఖ్యవాదం అయన్ని ఈ నిర్ణయానికి పురిగొల్పిందని అశ్వఘో షుడు కూడా తన బుద్ధచరిత లో పేర్కొన్నాడు ఆతరువాత సిద్ధార్థుడు అలార దగ్గర కొంతకాలం ఉన్నప్పటికీ కూడా సాంఖ్యదర్శనానికి సం బంధించి అలార దగ్గర పరిపూర్ణజ్ఞానం లేకపోవడమే అతన్ని త్వరగా విడిచి వెళ్ళడానికి కారణం దేవీ ప్రసాద్ ఛటోపాధ్యాయ తన ఇండియన్ ఎథిజమ్ ( nd an A he sm లో ఇలా అంటున్నారు

S nce the Sankhya was undoub ed y much o der than h[e] se of Buddh sm we a e eft w h the s rong presump on tha a eas for h s a he sm the Buddha was d ec y noeb ed to the Sankhya hough he ev dent y d ffered om Kap a n h s ma n n e est 1

సాంఖ్యం బుద్ధిజం కన్న అత్యంతపురాతన మైందనడంలో ఎటువంటి అనుమానంలేదు బుద్ధునిలో దాగున్న నాస్తికభావాలు సాంఖ్యంనుండే సం ప్రాప్తమైనవ దేవీప్రసాద్ అభిప్రాయ పడుతున్నారు భండార్కర్‌రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పరిశోధనల్లో కూడా ఈ అభిప్రాయం వ్యక్తీకరించబడింది

The ke y hood hat Go ama v ng n Kap avas u m gh have been fam a w th he Sankhya v ew has o be taken n co njunction w h he suggestion of Dandeka hat the or g n of the Sankhya s o be found n a p eVed c non A yan thought comp ex So s an open poss b ty hat Go ama s a he sm a so had s o g n n the p eVed c non-Aryan non-B ahm n ca cu u e of no h—eas e n nd a n general, and of he Shakya peop e n pa t cu ar 2

సాంఖ్యవాదం బుద్ధుణ్ని ప్రభావితం చేసి ఉంటుందనేది చారిత్రక వాస్తవం శాక్యవంశాన్ని బ్రాహ్మణ వాద మేఘాలు కప్పినపుడు శాక్య ముని ఆ ప్రమాదాన్ని గమనించాడు ఈ బ్రాహ్మణవాదాన్ని ఆధిపత్యాన్ని ఆచరణాత్మకంగానే ఎదురించాలను కొన్నాడు బుద్ధుడు కపిలవస్తును దాట డం కేవలం నామమాత్రంగా జరగలేదు ప్లేటోకూడా ఎథెన్స్ అధికారుల నిర్బంధాల నుండి ఎలిస్ లో రక్షణ పొందిన విషయం మరచి పోరాదు

1 nd an A he sn -page 95

2 The Buddha — page 93

సోక్రటీస్‌ను స్వదేశంలోనే విషమిచ్చి చంపిన ఉదంతం మరువరానిది తత్త్వవేత్తలు తమపై విధించిన శిక్షలను అనుభవించడం ద్వారా తమ సిద్ధాంతాలను వెలుగు లోనికి తేగలిగారు సోక్రటీస్ విషపాత్రను చేతితో తీసుకొని తాను నమ్మిన సిద్ధాంతం కొసం విషాన్ని గటగటా తాగటం ద్వారా తాను వాదిస్తున్న వాదనకు సజీవత్వం కలిగించ గలిగాడు తన శిష్యులలో ప్లేటో ఈ సిద్ధాంతానికి ఒక రూపం ఇవ్వగలిగాడు దేశ బహిష్కారం తత్త్వవేత్తలకు మామూలే వారు తామున్న ప్రదేశం కంటే ఎంతో ఎత్తుకు ఎదుగుతారు ప్లేటో కూడా 12 సంవత్సరాలకు పైగా దేశపర్యటనలు చేశాడు సిద్ధార్థునికి శాక్య సేనాపతికి జరిగిన సంభాషణకి మహానియంత డియోనిసియస్‌కీ ప్లేటోకి జరిగిన సంభాషణకి సామ్యాలు ఉన్నాయి ఈ ఉదంతాన్ని పరిశీలిద్దాం

తన జీవితంలో ఎవరినీ ఎన్నడూ నమ్మని ప్రతి ఒక్కడినీ తన శత్రువుగా పరిగణించిన కొకలుదీర రాటుదేలిన నెలభైయేళ్ళ డియోనిసియస్ పాలకుడికి మనిషికి ఉండవలసిన సద్గుణగణాలను గురించిన ప్లేటో ప్రసంగాన్ని పరిశీలనచిత్తంతో విన్నాడు ఏ సైనికి సమరంలోనూ పోరాడని రాజ్యవ్యవహారాల్లోనూ పాల్గొనని ప్లేటో ధైర్యం గురించి డియోనిసియస్‌కి నిర్వచించ ప్రయత్నించాడు మనుషులందరిలోకి తక్కువ ధైర్యవంతులు నిరంకుశులేనని ప్లేటో ఆ పాలకుడికి చెప్పాడు దానికి కారణం వాళ్ళు ఇతరులను బెదిరించడం ద్వారా మాత్రమే అధికారం నిలుపుకోవడమేనని వాళ్ళ స్వతహాగా ఎవరిని చూపినా భయపడతారనీ చెప్పాడు న్యాయం అనే అంశం మీద మాట్లాడుతూ న్యాయవంతులు మాత్రమే నిజంగా సంతోషంగా ఉండేందుకు అర్హులనీ అన్యాయం వివారంతో సమానమేనని ప్లేటో చెప్పాడు

డియోనిసియస్ ప్లేటోల మధ్య జరిగిన ఆసక్తికరమైన ఒక సంభాషణ విలువలుపలవలతో చిరకాలం జనం మనసుల్లో నిలిచిపోయింది ఆ సంభాషణలో డియోనిసియస్ ప్రశ్నలువేయగా ప్లేటో వాటికి తత్త్వవేత్తగా తడబాటు లేకుండా స్థిరమైన సమాధానాలు చెప్పాడు

ప్రశ్న - అత్యంత సుఖవంతుడు ఎవరు?

సమా "సోక్రటీస్ "

ప్రశ్న  పాలకుడి కర్తవ్యం ఏమిటి?

సమా  తన ప్రజలను మంచివాళ్ళుగా తీర్చిదిద్దటం

ఆ తర్వాత తనను తాను మిక్కిలి ధర్మప్రభువుగా పరిగణించుకొనే డియోనిసియస్ యిలా ప్రశ్నించాడు

న్యాయమైన తీర్పుప్రాముఖ్యం ఎమిటి? అయితే ప్లేటో ఆ నిరంకుశ ప్రభువుని పొగడేందుకు దిగజారక తెలివిగా యిలా సమాధానం ఇచ్చాడు "న్యాయమైన జడ్జీలు సైతం దర్జీలవంటివారు చినిగిన దుస్తులను మరమ్మత్తు చేయటం వాళ్ళపని

ఒక నిరంకుశుడి పాలనలోని లోసుగులను సరిచేయడం సాధ్యంకాదు అలాంటి ప్రభుత్వాన్ని మార్చివేయాలని ఈ సమాధానం సారాంశం

"నిరంకుశ ప్రభువు ధైర్యవంతుడై వుండాలా?-అని డియోనిసియస్ ప్రశ్నించి ఈసారి ప్లేటోకి తనని పొగడక గత్యంతరం ఉండబోదని ఆశించాడు

కాని నిరంకుశత్వంతటి పిరికివాడు భూప్రపంచంలో ఉండడని ప్లేటో నిర్మోహమాటంగా సమాధానమిచ్చి, తన మంగలి తనగొంతును ఉత్తరిస్తాడేమోనని అతడు హడలి చస్తూ ఉంటాడని కూడా వివరించాడు

డియోనిసియస్ యింక తన అసంతోషాన్ని దాచుకోలేకపోయాడు ఆ గౌరవనీయుడైన తత్త్వవేత్త అభిశంసనలు తనకే వర్తిస్తున్నట్లు అనుమానించాడు మొగుడు కొట్టినందుకు కాక అత్త దెప్పి పొడిచినందుకు బాధ పడినట్లు తన ఆస్థానికులు చెవులు రిక్కించి అత్యంతం ఆసక్తితో ప్లేటోమాటలను వినడం అతనికి పుండుమీద కారం చల్లినట్లయింది తాము ఊహించేందుకు సైతం భయపడే మాటలను ఆ తత్త్వవేత్త నిర్భయంగా వ్యక్తం చేయుటం దర్బారులోని యువకులందర్నీ ఆకర్షించింది

చివరికి డియోనిసియస్ తన ఓర్మిని పూర్తిగా కోల్పోయాడు అతను అకస్మాత్తుగా ప్లేటోని మీరు సిసిలీ ఎందుకు వచ్చారని ప్రశ్నించాడు తను లోపరహిత వ్యక్తి కోసం అన్వేషిస్తూ వచ్చానని ప్లేటో సమాధానం యివ్వడం లో డియోనిసియస్ తీక్షణంగా బహుశా తమకి అలాంటి వ్యక్తి యింకా తటస్థ పడలేదేమో కదాండి? - అన్నాడు దానితో ఆ నిరంకుశుడి మీద ఆ తత్త్వ వేత్త నైతిక ప్రభావం ముగిసింది "

డియోనిసియస్‌కి ప్లేటో చెప్పిన సమాధానాలు బుద్ధుడు శాక్య సేనాపతికి చెప్పిన సమాధానాలు ఒకే తాత్త్విక పునాది నుండి వచ్చినవి కావడం గమనించ దగిన విషయం భిక్షుసంఘరక్షిత తన బుద్ధిజం అనే వ్యాసంలో మానవులు అవమానంగా తమ బోధనల ద్వారా ఎలా కొలవ బడుతున్నారో చెబుతోంది

The e s no ques on of he dec f ca on of a teache whom h s com empo a y fo owe s ooked on as me e y human hence we mus a so d sm ss he seve a heo es acco d ng o wh ch he Buddha was n rea y an e h ca eacher ke Soc a es or Confuc es a rat ona st a human st a soc a reforme and so on 2

సమకాలీన సమాజం తత్వవేత్తలను తిరస్కరిస్తుంది అనంతరం వారి బోధనలే శిరోధార్యమని తలంచుతుంది సోక్రటీస్ అయినా, కన్‌ఫ్యూజి యస్ అయినా ప్లేటోఅయినా సిద్ధార్థుడైనా ఈ కోవకు చెందినవారే అలాగే బుద్ధుడు కూడా తర్వాత అదే సమాజంలో భగవానుడిగా కొలవ బడటం మనం చూశాం

---

1. ప్లేటో - పేజీ-18
   BY అలెక్సీయ్ లోసెవ్
   విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

2 A cu u a H s o y of nd a page—84
Ed ted A L Basham
By Bh kshu Sangha aksh a
Oxford Un ve s y p ess,

తత్త్వవేత్తలు సమకాలీనంలో వేటికి వ్యతిరేకంగా పోరాడుతారో అవే అంశాలు వారి మరణానంతరం వారిం ఆపాదింపబడటం చూస్తూనే వున్నాం అందుకే మరణానంతరం కూడా వారు ప్రత్యర్థుల కుట్రలను వారి శిష్యుల ద్వారా ఎదుర్కోగలుగుతారు సిద్ధార్థుడు శాక్యవంశాన్ని ఒక తాత్త్వికుడిగానే ఎదిరించాడు అందుకే అతడు పరివ్రాజకత్వాన్ని కోరుకున్నాడు తన కుటుంబమంతా అతని వలన శిక్షను అనుభవించటం ఆయనకు ఇష్టం లేదు అందుకే తప్పు చేసిన వాణ్ణి నేనే నన్నే శిక్షననుభవింప నివ్వండి మరణ శిక్ష దేశ బహిష్కారమేదైనా ఒకదాన్ని అనుభవిస్తాను అన్నా వారు సిద్ధపడలేక పోయారు అప్పటికే సిద్ధార్థుని వ్యక్తిత్వానికి ఒక గుర్తింపు ఆ సమాజంలో వుంది అప్పుడు సిద్ధార్థుడే ఒక ఉపాయాన్ని వారికి సూచిస్తాడు "నేను పరివ్రాజకుణ్ణై ఈ దేశాన్ని వదలి వెళ్ళిపోతాను ఇది ఒకరకమైన బహిష్కారమే గదా " అంటాడు ఈ సంభాషణలో అంబేడ్కర్ బుద్ధుని వ్యక్తిత్వంలోని గాంభీర్యాన్ని తన 'బుద్ధ అండ్ హిజ్ దమ్మ' లో ప్రతిభావంతంగా విశ్లేషించాడు

# బుద్ధుడు—తాత్త్విక అన్వేషణ

బుద్ధుడు పరివ్రాజకుడు అయిన తరువాత ఆయన దక్షిణంవైపుగా నడిచాడు అనోమ నదిని దాటాడు కొంతకాలం అనూపియా ప్రాంతంలో మజిలీ చేశాడు అనంతరం రాజగృహకు చేరాడు రాజగృహ మగధ రాజధానీ నగరం అక్కడ రాజైన బింబిసారునితో పరిచయమైనది తన జ్ఞాన సముపార్జనా క్రమం ముగిసిన వెంటనే తనను వచ్చి కలుస్తానని వాగ్దానం చేశాడు యోగాగురువైన అలారా కాలాంద ఉద్రక రామపుత్ర తదితరులతో కలిశాడు వారి మార్గదర్శకత్వంలో రసవాద ప్రయోగానికి తనను తాను అంకితం చేసుకొని కర్మయుక్త వాదాల సారాన్ని గ్రహించడానికి కృషిచేశాడు తన్ను తాను ఎంతో కఠినమైన శ్రమకు గురిచేసుకున్నప్పటికి నూతన జ్ఞానాన్ని పొందలేక పోయిన విషయాన్ని గ్రహించి తిరిగి ఉరువిళ్వా ప్రాంతానికి పయనం అయ్యాడు

బుద్ధుడు బింబిసారుని దాటి ఈ కఠినమైన యోగనిష్ఠలకు పూనుకోవడం తోనే ఆయన దుఃఖం ఆంతర్యం చూడటానికి సిద్ధపడ్డాడని అర్థం అవుతోంది బింబిసారుడు నీ శరీరాంగాలు ఎర్రచందన సువాసనకేగాని కావిరంగు

వస్త్రాల మొరటు దనానికి తగినవికావు నీహస్తం ఇతరులను రక్షించ టానికేగాని ఇతరులు వేసిన భిక్షాన్ని మోయటానికి కాదు అన్నప్పుడు బుద్ధుడు బింబిసారునికిలా సమాధానం చెప్పాడు

క్రూర రౌద్ర సర్పాల్లాంటి ఈ సుఖాలు నిగ్రహ పరులను కూడా కాటు వేస్తాయి వాళ్ళు పతనం చెందుతారు విషయం తెలుసుకున్న ఆత్మ నిగ్రహాపరుడెవరైనా వాటి పట్ల సంతృప్తి నెలా పొందగలడు?

ఆకలితో అలమటించే కుక్కలు ఒక ఎముక కోసం కొట్లాడుకున్నట్లు ఒకవేళ సుఖాలను అనుభవించినా వాటితో సంతృప్తి లభించనప్పుడు ఆత్మ నిగ్రహంగలవారు ఎండిన ఎముకలతో తయారైన అస్థిపంజరం లాంటి ఈ సుఖాలపట్ల ఎవిధంగా సంతృప్తి నొందగలరు ?

సుఖాలతో గుడ్డివారైన వివేకులకు సుఖాలను తెలిస్తూ వాటికి దుర్భర బానిసలైన ఈ ప్రాపంచక జీవనంలో లభించేది బాధతో కూడిన మరణమే

Dee a e u ed o he des uc on by songs nsec s fo he sake of he b gh ness f y nto he f e the f sh g eedy fo the f esh swa ows he on hook he efore wor dly p easures p oduce m se y as he end

As o he common op n ons, p easu es are en oyment none of hem when exam ned a e wo hy of be ng en oyed F ne ga men s and he res a e on y he accesso es of h ngs hey a e o be ega ded as me e y he emed es fo pa n

Wa e s des ed fo a ay ng h s food n he same way fo emov ng hunge a house o keep ng of he w nd he hea of he sun and he a n and d ess fo keep ng off he co d and o cover one s nakedness 1

---

1 D Babasaheb Ambedka Wr ngs and Speeches Vo Page 52

బింబిసారునికి ఈసమాధానం చెప్పిన తరువాత ఆయన ఊ ఆత్మృత తోనే ముందుకు నడిచారు ఆయన బుద్ధత్వగవేషణను గూర్చి వ్రాస్తూ HAJ M NAKAMURA చెబుతూ అలారా కలామా ఉద్దక రామపుత్ర అనే. వారిద్దరిని గౌతముడు తరచూ సందర్శించే వాడని చెబుతారు మొదటి వాడు అస్థిత్వరహితస్థితిని బోధిస్తుంటే రెండవవాడు ఆలోచనారహిత ఆలోచన గురించి బోధిస్తూ ఉండేవాడు ఈ రెండు స్థితులు బౌద్ధయోగా నికి మొదటి రెండు దశలు తరువాతి కాలంలో అరూపధాతు యోగ విధా నాలు రూపొందించారు దురదృష్టవశాత్తు ఇప్పుడు అలార కలాము ఉద్దత రామ పుత్ర ప్రవారం చేసిన బోధనలు మనకు అందుబాటులో లేవు ఆరేళ్ళ పాటు వారిద్దరి ప్రభావంలో జ్ఞానసాధనకు కఠినమైన పరిశ్రమ చేసిన అనం తరం బుద్ధగయ వద్దనున్న బోధివృక్షం దగ్గర ఆయినకు జ్ఞానోదయం కలి గిందని HAJ M NAKAMURA పేర్కొన్నాడు క్రీ పూ 531 సం వత్సరం బోధివృక్షం దగ్గర అయునకు జ్ఞానోదయం కలిగిందని చరిత్ర కారులు చెబుతున్నారు. అనంతరం ఆయన వారణాసిలో మృగవనానికి వెళ్ళి తాను పొందిన జ్ఞాన సారాన్ని మొట్ట మొదట సారిగా 5 గురికి బోధించాడు అని నకమొరా చెప్పాడు

ప్రొఫెసర్ మోరియర్ విలియమ్స్ తనప్రసిద్ధమైన బుద్ధిజం అనే గ్రంథంలో బోధివృక్షం వద్దకు చేరకముందు విషయాలు చెబుతూ ఇలా అన్నారు

H s f st ha ng p ace s Ra a-g ha (now Ra -g ) the ch ef c ty of Magadha wh ch w h Koso a af e wa ds became he ho y and of Buddh sm The e he a aches h ms f as a d sc— p e to two B ahmans named A a a ( n Sansk A ada w h ep he Ka apa o Ka ama) and Uddaka who mbue h m w h he own ph osoph ca tene s and eo y of sa va on Su f c en ev dence ex s s to wa an a be ef n h s pa of he s o y

బుద్ధుడు మొట్ట మొదట మగధకు ముఖ్యపట్టణమైన రాజగృహంలో మజిలీ చేశారనీ అక్కడ ఇద్దరు బ్రాహ్మణ గురువులైన అలార ఉద్ధకుల వద్ద శిష్యరికం చెరిపాడని సర్ మోనియర్ విలియమ్స్ తన బుద్ధిజం గ్రం థంలో పేర్కొన్నాడు ముక్తికి సంబంధించినవారు అయనకు బోధనలు చేశారు

( Buddh sm—s M MON ER W LL AMS page—29

బుద్ధుని బౌద్ధ తత్వ వికాసం గురించి TREVOR L NG ప్రొ॥ ట్రెవర్ లింగ్ ఇలా అన్నారు నది ఒడ్డునగల బోధివృక్షం క్రింద జ్ఞానంలో నిమగ్నమైన గౌతముని లో వచ్చిన మార్పును గురించి సంప్రదాయ బద్ధంగా అయితే గౌతముడు బుద్ధుడు అవడంగా అభివర్ణిస్తారు మరి బౌద్ధ సాహిత్యంలో ఈ మార్పును అత్యద్భుతమైన పరిణామంగా అభివర్ణించారు ఎంతో కవితాత్మకంగా ఉత్ప్రేక్షలతో కూడిన వర్ణనలను జోడించారు అయితే తొలి బౌద్ధ సాహిత్యంలో ఈ సంఘటనను సాదాసీదా వచనంలో వివరించారు ఈ వచన ఒట్టమైన వివరణ వలన ఈ జ్ఞానోదయ సంఘటన ఎ మతపరమైన అనేక ఆలోచనలకు అందదు ఇశ్రాయేలు ప్రవక్తలు అనుభూతి చెందినట్లుగాను యేషయా పవక్త భగవంతుడి సన్నిధిని అనుభవించినట్లుగాను దాన్ని వర్ణించలేదు ఏసు క్రీస్తు విషయంలో జరిగినట్లుగా ఎ ఆకాశవాణి పలకలేదు మహమ్మదు ప్రవక్త విషయంలో దేవదూత దిగివచ్చి నీవు దేవుని ప్రతినిధివి చెప్పలేదు ఇది కేవలం గౌతముడు తన అనుభావాలను విశ్లేషించుకొని ఒక నిర్ణయానికి రావటమే ఇది కొత్త జ్ఞానం కేవలం మానవ సాధనం

బుద్ధుడు బోధవృక్షం దగ్గరకు చేరేవరకు అతడు స్వయంగా అనేక సిద్ధాంతాలను అధ్యయనం చేసి తానొక దర్శనాన్ని కనుగొన్నాడు ఇందులో అభూతమైంది ఎమిలేదు అంతా స్వయం అనుభవమే

బోధివృక్షాన్ని చేరక ముందే బుద్ధుడు తాత్విక అధ్యయనం చేసినట్లు అంబేడ్కర్ పేర్కొన్నారు రాజగృహ నుంచి అయన ప్రయాణమై వెళ్ళేమార్గంలో సాంఖ్యశాస్త్రాన్ని ఆయన అభ్యసించాడు సాంఖ్యం బుద్ధుడ్ని తర్కబద్ధమైన ఆలోచనకు పురిగొల్పింది జ్ఞానం ధ్యానం నుంచి వచ్చేది కాదని అది తర్కబద్ధమైందనీ హేతువివేచనా పూర్ణమైందనీ ఆయన గ్రహించాడు సాంఖ్య దర్శనం భారతీయ తత్వశాస్త్రాల్లో హేతుబద్ధమైనది భౌతిక వాదంతో కూడింది ఈ దర్శనాన్ని రచించిన కపిలుడు జ్ఞానతత్వ దార్శనికుడిగా పేరొందాడు కపిలుని గురించి కేత్తు మహా పండితుడు వ్రాస్తూ కపిలుడు తత్వశాస్త్ర జ్ఞానములో ప్రముఖమైన పాత్ర నిర్వహించాడనీ ఆయనకు తత్వశాస్త్రంలో అందరూ శిష్యులేనని పెర్కొన్నాడు తత్వశాస్త్ర రంగములో

---

1 TREVORL NG—THE BUDDHA page— 09

అయితే దేవతలు లేదా ఆయన శిష్యులు మాత్రమే ఉన్నారనీ కేత్తుపండి తుడు పేర్కొన్నాడు సాంఖ్యదర్శనం గౌతమునీ ఆయనలోని భావవాద ఛాయలను ప్రక్షాళనం చేసింది ఆయనలో జ్ఞాన సంపదనూ హేతుబద్ధతనూ కార్యకారణశీలతను బోధనాశక్తిని గ్రహణశక్తినీ విశ్లేషణాశక్తినీ పెంచింది సాంఖ్యం అతిప్రాచీనమైన దర్శనం

నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానా
మేకో బహూనాం యోవిదధతి కామాన్
తత్కారణం సాంఖ్య యోగాది గమ్యం
జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశై శ్వే 6—13

అనిత్యములో నిత్యమును అచేతనములలో చేతనమును అనేకము లలో ఏకమును కామప్రధాతయగు సత్యములను సాంఖ్యయోగములచే ఎవ్వడు తెలుసుకొనునో అతడు స్వర బంధములనుండీ విముక్తి కాగలడు అని సాంఖ్యం చెబుతోంది ముఖర్జీ అన్నట్టుగా Ph osophy s he se f comp ehens on of ea y

సత్యజ్ఞాన పరోక్షత్వమే తత్వశాస్త్రం బుద్ధుడు దానికోసం అన్వేషిం చాడు ప్రధానంగా ఆయన శరీరాన్ని శుష్కింపచేసుకొనే తపస్సువల్ల ఏమీరాదు అని తెలుసుకున్నాడు అలా తెలుసుకోడానికి సాంఖ్యదర్శనం ఆయనకు ఎంతగానో ఉపకరించింది ఎండలో వానలో గాలిలో మంచులో చలిలో నిరాహారంగా తపస్సుచేసి శరీరాన్ని శుష్కింప చేసుకొన్న ప్పటికీ మనసుకు శాంతిగాని జ్ఞానంకాని లభించక పోయేప్పటికి జ్ఞాన సముపార్జనకు ఇదిమార్గం కాదని తెలుసుకున్నాడు ఆతరువాత మాములుగా ఆహారం తీసుకొని తగిన విశ్రాంతి పొంది ముందుకు నడిచాడు

సాంఖ్య దర్శనాన్ని అధ్యయనం చేయటంలో ఆయనకు జ్ఞానాన్ని పొందవలసిన విధానం బోధపడింది భౌతిక వాద తత్వం ఆయనకు వంట బట్టింది

బుద్ధుడు తాత్వికంగా తన సొంత దర్శనాన్ని రూపొందించు కోవడానికి సాంఖ్య దర్శనం తన వంతు పాత్రను నిర్వహించిందనుట చారిత్రక సత్యము

బుద్ధుడు తాత్వికంగా ఒక మార్గాన్ని అన్వేషించే కాలంలో వైదిక అవైదిక భావ జాలాల మిశ్రత్వం సంఘర్షణలు కూడా ఒక ప్రక్క జరుగుతున్నాయి ప్రధానంగా అవైదిక దర్శనాల్లో చార్వాక సాంఖ్య జైనాలు ప్రధానమైనవి వైదిక దర్శనాలకు సంబంధించిన ఆశ్రమవాసం తపస్సు వర్ణ ధర్మం అస్పృశ్య ఆచరణ యజ్ఞయాగకర్మకాండ మొదలగు అంశాలకు తర్కం హేతువు కార్యాకారణ వివేచన ప్రశ్న సామాజిక వాస్తవికత పరిసర జ్ఞానం జీవిదృష్టి పరిణామదృష్టి వీటికి మధ్య ఒక పెద్ద తాత్విక ఘర్షణ జరుగుతోంది బుద్ధుడు మొదట ఈ వైదిక భావజాలాన్ని అధిగమించాడు అవైదిక భౌతికవాద తాత్వికవాదం నుండి సామాజిక అన్యాయాన్ని సాధించి బోధిసత్వుడిగా మారాడు ఆయన జ్ఞానోదయాన్ని పొందిన విషయాన్ని ఎడ్విన్ అర్నాల్డ్ మొదటిదశలో ఆయన హేతువుతో పరిశోధనచేశాడు ఏకాంతం అతనిం అనుకూలించింది రెండవ దశలో ఏకాగ్రతను జోడించాడు మూడవ దశలో సమచిత్తుడయ్యాడు నాల్గవ దశలో పవిత్రత శాంతిని సాధించాడు అనితన లైట్ ఆఫ్ ఏసియా గ్రంథంలో వర్ణించాడు ఇదే విషయాన్ని ట్రెవర్ లింగ్ వివరిస్తూ Th s cons s ed s of h s en y in o and p og ess h ough ou successive y deepe s ages o med ation he emp hass s he e es upon he pu f ca on o he m nd whic was necessa y n h s way he s sa d o have ach eved concen a on equan m y and d spass on

దీనిని ఎట్టి బుద్ధుడు వైదికమార్గాన్ని అధిగమించటానికి ఆనాటికి అవైదికంగా ఉన్న సిద్ధాంతాలన్నిటి ప్రభావానికి గురయ్యాడు

బుద్ధుడు బౌద్ధతత్వాన్ని ఆవిష్కరించడానికి ముందు కొన్ని తాత్విక శాఖలు వైదికేతరంగా పనిచేస్తూ వుండేవి అందులో శ్రమణుడుముఖ్యుడు వీరు పుట్టుకతో బ్రాహ్మణులైన వైదిక సాహిత్యాన్ని వేదాల ఆధిపత్యాన్ని తిరస్కరించి భౌతికవాదం ప్రధానంగా కలిగిన వైద్యశాస్త్రాన్ని అభివృద్ధి చేశారు వీరిలో ఒక్కొక్క శ్రమణుడు ఒక్కొక్క విధంగా తనదైన తత్వాన్ని బోధించాడు ప్రధానంగా ఇల్లు వాకిలి లేకుండా సంచార జీవితాన్నే అవలంభించారు వారిలో ప్రధానమైన బృందం ఆజీవకులు బుద్ధుని కాలానికి కొద్దికాలం

TREVOR L NG THE BUDDHA Page 08

ముందుగా వీరి ప్రభావం సమాజం మీద విస్తృతంగా వుంది సాధారణ జీవితానికి ప్రత్యామ్నాయంగా ఒక ప్రత్యేకమైన తరహాలో జీవించడమే ఆజీవక సిద్ధాంతం కఠినతరమైన జీవితాన్ని బానిసత్వాన్ని వెట్టి చాకిరీని కుటుంబ సమస్యల్ని అధిగమించి ఏ బంధాలు లేని కొత్త జీవితాన్ని గడపడానికి ఎంతో మంది ఆజీవక సిద్ధాంతంతో ప్రేరేపితులై సంచార వైద్యులుగా మారారు జబ్బులకు అర్థం తెలియక మంత్ర తంత్రాలతో చేస్తున్న పూజలు యజ్ఞయాగాలకు ప్రత్యామ్నాయంగా వైద్యానికి ప్రాధాన్యత తెచ్చారు బుద్ధుడు రంగంమీదకు వచ్చేనాటికి సమకాలీన సామాజిక జీవితంలో పరివ్రాజక వైద్యులు ప్రతిచోట కనిపించేవారు వారిలో ప్రసిద్ధుడైన వాడు మక్కలి ఘోశాలుడు మక్కలి ఘోశాలుడు అంటే పశువుల కొట్టంలో పుట్టిన వాడని అర్థం మక్కలి ఘోశాలుడు ప్రచారం చేసిన నియతి వాదం ఆనాటికి బాగా ప్రచారంలో ఉంది మక్కలి ఘోశాలుని ప్రభావం బుద్ధునిపై స్పష్టంగావుంది

తరువాత అవైదిక దర్శనాల్లో ఒకటైన జైనం దాని మత కర్త మహావీరుడు మక్కలి ఘోశాలునితో చాలా దగ్గర సంబంధం కలిగి వుండేవారని అర్థం అవుతుంది ఇద్దరు ఎంతో సన్నిహితంగా స్నేహపూర్వకంగా వుండేవారని తమ అభిప్రాయాలలో పరస్పర ప్రభావితం చేసుకొనే వారని అర్థమవుతుంది మక్కలి ఘోశాలుడు వర్ధమానుడు ఆరేండ్ల పాటు కలిసి జీవించారు తమతమ సిద్ధాంతాలను చర్చించారు ఆజీవక సిద్ధాంతం బోధించే నియతి వాదంతో విభేదించిన మహావీరుడు తరువాత మక్కలి ఘోశాలునితో విడిపోయి పదహారు సంవత్సరాల అనంతరం మళ్ళీ కలుస్తాడు ఈ సారి మక్కలి ఘోశాలుని నియతి వాదాన్ని స్పష్టంగా ఖండించటానికే మహావీరుడు ఈ కలయికను ఉపయోగించుకొన్నాడు జైనతత్వశాస్త్రం మొత్తం ప్రపంచాన్ని రెండుగా విభజించింది ఒకటి జీవులు రెండు నిర్జీవులు జైనతత్వశాస్త్రంప్రకారం ప్రపంచం ఆద్యంతాలు లేనిది మానవుల ఆచరణలోని మంచి చెడుల వల్లనే సుఖదుఃఖాలు లోకములో సంభవిస్తాయని వారు పేర్కొన్నారు జైన సాధువులు నాలుగు విధాలైన నియమాలను పాటించారు ఒకటి నీటిని వాడటం వలన నీటిలోని జీవాలు చనిపోతాయి కాబట్టి నీటిని వాడరాదు అన్ని రకాల పాపకార్యాలకు దూరంగా ఉండలి అలా ఉంటూపాప రహితుడు కావాలి ఈ విధమైన సంయమనాన్ని పాటిస్తారు కాబట్టి జైన సాధు

వును గతాత్మ, స్థితాత్మ, మతాత్మ అంటారు. జైనదర్శనానికి మూలసిద్ధాంతాలు తపస్సు, సంయమనం. మానవుడు వివిధ రకాల హింసలకు దూరంగా వుండాలనేదివర్ధమానుడి సిద్ధాంతం.నీరు, మట్టిలాంటి చేతనా చేతన పదార్థాల్లో సహితం ప్రాణులు ఉంటాయి కాబట్టి వాటిని కూడా ఉపయోగించరాదని జైన తత్వ శాస్త్రం చెబుతుంది. అందుకే జైన మతం అవలంభించిన వాళ్ళు వ్యవసాయ వృత్తిని పూర్తిగా విడనాడి వ్యాపారస్తులుగా ఉండిపోయారు.

ఈ సిద్ధాంతాలు ప్రజలకు ఆచరణీయంగాలేవు. ఇందులోని అతి వ్యాప్తి దోషాలను బుద్ధుడు తొలగించాడు. అయితే జైనం ప్రభావం బుద్ధుని మీద బలంగా ఉంది. జైనం ఈ హిందూ హింసకు వ్యతిరేకంగా తీవ్రమైన అహింసా ఉద్యమాన్ని చేపట్టింది. హిందూ హింస రక్తపు టేరులు ప్రవహిస్తున్న రోజుల్లో నీటిలోని సూక్ష్మ జీవులనే చంపకూడదన్న తీవ్ర అహింసా వాదానికి వెళ్ళవలసి వచ్చింది.

మహావీరుడు సూత్రీకరించిన సిద్ధాంతాన్ని చాతుర్యం సంవాద వాదం అనివచ్చు. ఈ వాదం ప్రకారం ఆత్మ చెడు కర్మల ఫలితంగా పునర్జన్మను పొందుతుంది. కాబట్టి ఈ చెడును నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు తపశ్చర్యను అవలంభిచాలి. అందుకు నాలుగు ధర్మాలనీవిధంగా పాటించాలి. 1. జీవహింస చేయకుండ ఉండటం. 2. దొంగిలించకుండా ఉండటం. 3. అసత్యములు పలుకకుండుట. 4. సొంతఆస్తి లేకుండుట. 5. బ్రహ్మచర్యాన్ని పాటించుట. ఈ సిద్ధాంతం భౌతికవాద పునాదులపైనే అభివృద్ధి చెందినప్పటికి ఆత్మ 'నరకం' 'పునర్జన్మ' ప్రస్తావన రావటంలో భావ, భౌతిక వాదాల మధ్య సంఘర్షణకు ప్రతిరూపంగా జైనం మిగిలింది.

బుద్ధుడు ఇందులోని అంశాలు తన దర్శనాన్ని రూపొందించు కోవడానికి అవసరమైన మేరకు గ్రహించారు. అవైదిక సిద్ధాంతాల్లోముఖ్యమైంది లోకాయత. ప్రాచీన భారతదేశంలో భౌతిక వాదాన్ని ప్రచారం చేసిన మొదటి తత్వదర్శనం చార్వాకం. ఈ భౌతికవాద సిద్ధాంతం జ్ఞాన సిద్ధాంతంపైన ఆధారపడి ఉన్నది. వీరు ఇంద్రియజ్ఞానమే ఏకైక జ్ఞానసముపార్జనా మార్గమని అదే అసలైనజ్ఞానమని విశ్వసించారు. మీమాంస తదితర సిద్ధాంతాలను తిరస్కరించారు. చార్వాకుల [illegible]ంలో నాలుగు

[illegible] ACC. No. 74503 ... [illegible] 044

అంశాలు మాత్రమే ఉనికిలో ఉన్నాయి భూమి నీరు గాలి నిప్పు ప్రపంచంలో ఈ నాలుగు లేనిది ఎది లేదు అదేవిధంగా దేవుడనే పదార్థమే లేదు

లోకాయతుల భౌతికవాదానికి ప్రాధమికమైన అంశం దేహవాదం ఆత్మ అంటే దేహంతప్ప మరేమికాదని చైతన్యం దేహం యొక్క ఒకానొక చర్య మాత్రమేనని వార ప్రచారం చేశారు ప్రపంచానికి మూలభూతమైన ఈ నాలుగు అంశాలు ఒక క్రమపరిణామంలో కలసి పరస్పర చర్యలకు గురైనప్పుడు జీవం పుడుతోందని చైతన్యం జీవం ఒకటేనని వారు ప్రబోధించారు మనస్సు శరీరం నుండి పుట్టిందనని శరిరం అంతరించి పోయిన తరువాత మనస్సు కాని ఆలోచన కాని ఉనికిలో ఉండవుకాబట్టి అంతిమ వాస్తవికత పదార్థం మాత్రమేనని వారు చాటారు వీరివాదాన్ని ఆ నాడు ప్రముఖుడైన ఏ ఋుషి అంగీకరించలేదు వీరిని రాక్షసులని సుఖవాదులని దుష్ప్రచారం చేశారు

ఈ సిద్ధాంతాల ప్రభావాలన్నీ బుద్ధుని మీద పని చేశాయి అయితే ఈ సిద్ధాంతాలన్నింటకో ఆయన పూర్తిగా ఏకీభవించలేదు వాటిలో కొన్ని అంశాలతో తీవ్రంగా విభేదించాడుకూడా అయితే వాటన్నింటిని సంశ్లేషించి తనదైన నూతనదర్శనాన్ని రూపొందించు కొన్నాడు ఈవిషయన్ని గూర్చి చెబుతూ ట్రివర్‌లింగ్ ఇలా అంటున్నాడు

Wha was common o nese va ous schoo s o hough found among he sh amans o whom he Buddha a so was one was the e ec on o he p act ces be e s and soc a sys em of the he ed a y Vedc p es hood Bu as we have seen hey d fe ed among hemse ves and he Buddh s s ce any d e ed o g ea e o ess deg ee om a of hem We sha be n a be e pos on o app ec a e he po n s o d f e ence be ween the doc nes o hese othe sh amanas and he doc ne of the Buddha w en we have cons de ede o c cum s ances of he Buddha s e w then be poss b e he eva ua e h s o e n e a on o he e g ous deo og ca po ca and econom c cond ons o he me

వివిధరకాలుగా ప్రచారమైన అనేక తాత్విక ధోరణులన్నింటి సాధారణ లక్షణము వైదిక పురోహితవాద తత్వానికి వ్యతిరేకంగా వుండటం బౌద్ధం

) TREVOR L NG THE BUDDHA page—83

కూడా అందులో ఒకటి వారసత్వంగా వస్తున్న వైదిక పౌరోహిత్యాన్ని అది నిర్దేశించిన సామాజిక నియమాలను ఈ వాదాలు తిరస్కరించాయి

ఈ క్రమంలో పరస్పరం ప్రభావితం చేసుకున్నాయి అదే సమయంలో తమలో తాముకూడా ఈ దర్శనాలు విభేదించుకున్నాయి బౌద్ధమూ ఇతర శ్రమణ సిద్ధాంతాలతో విభేదించింది బుద్ధుని జీవితాన్ని ఆయన సిద్ధాంతాన్ని బోధనలనూ ఆనాటి సమకాలీన ఆర్థిక రాజకీయ భావజాల మతపరమైన రంగాలలో బుద్ధుని పాత్రనూ అంచనా వేయటానికి ఈ అంశాల పరిశీలన ఎంతైన అవసరం

బుద్ధుడు తనదైన దర్శనాన్ని రూపొందించుకోవడానికి అప్పటికి ఉనికిలో ఉన్న అన్ని దర్శనాలను అధ్యయనం చేశాడు కొంతకాలం వాటితో నడిచాడు అందులోని వైఫల్యాలను గమనించాడు సమాజం అందులో వేటిని ఆచరించలేక పోతుందో అర్థం చేసుకున్నాడు సమాజానికి నూతన దర్శనాన్ని రూపొందించడానికి తాను సిద్ధార్థుడి నుండి బుద్ధుడు కావడానికి తీవ్రమైన ప్రాయోగికమైన పరిశీలనకు పూనుకొన్నాడు ఈ విషయంపై దాస్ గుప్తా తన ఎ హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ లో ఇలా అన్నాడు

The e we e hus a eas h ee cu en s of hought f s y he sac c a Ka ma by he fo ce of he mag ca es of wh ch any pe son cou d a a n any h ng he des ed second y he Upan sad each ng ha he B ahman he se s he u ma e ea y and be ng and a e se bu name and fo m wh ch pass away bu do no ab de Tha wh ch pe manen y ab des w hou change s he ea and ue and h s s se Th d y he n h s c concep ons ha he e s no aw no ab d ng ea y ha eve y h ng comes n o be ng by a fo u ous concou se of c cums anc es o by some unknown a e n each of hese schoo s ph oso phy had p obab y come o a dead ock The e we e he Yoga p a c ces p eva en n he coun y and hese we e accep ed pa t y on he s eng h o ad ona cus om among ce a n sec ons and pa t y by v ue o he g ea sp ua n e ec ua and phys ca po we wh ch they gave o hose who pe o med hem Bu ese had no a ona bas s beh nd hem on wh ch hey cou d ean fo suppo These we e p obab y hem us end ng owa ds be ng

aff a ed to the nebu ous Samkhya doc nes wh ch had g own up among ce a n sec ons was a h s unc u e hat we f nd Buddha e ec ng a new supe s ruc u e of hough on a oge her o g na nes wh ch hencefo h opened up a new avenue of ph- osophy fo a pos e y o coma f the Be ng of he Upan sads the supe a ve y mo on ess was he on y ea how cou d of- fe scope fo fu her n-w specu a ons as had a eady d sca ded a o he ma e o n e es? f eve y h ng was due o a eason- ess fo u ous concou se of c cums ances eason cou d not p oceed u he n the d ec on o c eate any ph osophy of he un eason

భారతదేశ తాత్విక సంస్కృతికి సమాజానికి బుద్ధుడు చేసిన విశిష్ట మైన సేవలలో కృషిని అంచనా కట్టాలంటే ఖచ్చితంగా మనం ఆనాడు నెల కొని ఉన్న తాత్విక వాతావరణాన్ని గూర్చి తెలుసుకోవాలి

అప్పటికి మూడు ముఖ్యమైన ధోరణులు కొనసాగుతున్నాయి మొద టిది కర్మ సిద్ధాంతం యాంత్రిక విధుల ద్వారా తాను కోరుకున్న దాన్ని పొం దటం రెండవది ఉపనిషత్తులు పేర్కొన్న ఆత్మవాదం అహం బ్రహ్మాస్మి మూడవది సకలవాదాలని తిరస్కరిస్తూ దానికే కట్టుబడి ఉండాల్సిన అవస రం లేదనే భావనలు బహుశా ఈ మూడు ధోరణులలోనూ తత్వం ఒక చివరి దశకు చేరుకున్నది యోగాన్నీ సాంఖ్యంనూ కొన్ని వర్గాలవారు ఆచ రిస్తున్నారు అయితే ఇవి నిలదొక్కుకోవటానికి బలపడటానికి కావలసిన ఆధారమేదీ లేని దశలో బుద్ధుడు వాస్తవికత మీద ఆధారపడి ఒక సరి కొత్త తాత్విక స్రవంతికి మార్గం తెరిచాడు

అందుకే విల్ డ్యూరాండ్ బుద్ధుడు దేవుణ్ణి అంగీకరించలేదు మాన వాళిలోవున్న బోధకుల్లో ఉత్తముడిగా ముందుకొచ్చాడని అన్నాడు

సమకాలీనంలో కూడా బుద్ధుణ్ణి కొంతమంది తత్వవేత్తలు ప్రభావితం చేశారు పూర్ణకాశ్యపుడు తన అక్రియవాదంలో వైదిక దర్శనాలను పేర్కొ న్నాడు కర్మవలన ఆత్మకు ఎటువంటి లాభనష్టాలు చేకూరవని ఆయన పేర్కొన్నాడు మనుషులు చేసే మంచి కార్యాల వల్ల ఆత్మకిగాని శరీరానికి

---

SURENDRANADH DAS GUPTA A H O OHY OF ND AN PH LOSOPHY Page 80

గాని ఎటువంటి మేలు జరుగదని అలాగే చెడ్డపనుల వలన ఎటువంటి నష్టం జరుగదని ఆయన సిద్ధాంత సారాంశం పరలోక మనేది లేదు అని చెప్పడానికే అక్రియ వాదాన్ని పూర్ణకాశ్యపుడు చెప్పాడు ఇతడు క్రీ పూ 523 సంవత్సరానికి ముందు జీవించాడు ఇతడు బుద్ధుని కంటె వయస్సులో పెద్దవాడని తెలుస్తుంది అజితకేశకంబళి దర్శనాన్ని గురించిన ప్రస్తావన బౌద్ధ త్రిపిటకాల్లో చాలా చోట్ల వచ్చింది దానం యజ్ఞం హోమం ఎన్ని వ్యర్థం పాపపుణ్యాల తాలుకు ఫలితం లేదు వుండదు లోక ప లోకం ... తల్లిగాని తండ్రిగాని దేవతలు గాని ఇంకా ఎవరు లేరు బ్రాహ్మణులైన ఈ లోకంలో సత్యాన్ని చేరుకోగలిగిన వారు ఎవరూలేరు మానవుడు నాలుగు మహాభూతాల చేత నిర్మించ బడ్డాడు మనిషి చనిపోయాక పృథ్వి పృథ్విలోను నీరు నీరులోను నిప్పు నిప్పులోనూ వాయువు వాయువులోనూ కలిసిపోతాయి అని చెప్పారు అసితకేశకంబళి దర్శనం విరోధులు చేత ఉదహరించబడింది నిందా పూర్వకంగా దాని పై దుష్ప్రచారం వేయడం జరిగింది ఇతని ప్రభావం బుద్ధుని మీద అతని అనుయాయులమీద వుంది

ప్రకృత కాత్యాయనుడు నిత్య పదార్థవాది ఈయన బుద్ధుని సమకాలీనుడు మక్కలి గోశాలుని పూర్ణకాశ్యపుని వాదాలకు ఈయన వాదం దగ్గరగా వుంటుంది ప్రతి వస్తువు అచలమైందని నిశ్చలమైందని కాబట్టి మంచిపని గాని చెడ్డ పని గాని ఆయా వస్తువుల మూల ధర్మాలలో ఎటువంటి మార్పు తీసుకురాదని ఆయన వాదం ఈయన భూమి నీరు నిప్పు గాలి ఈ నాలుగు భూతాలతో పాటు చైతన్యం సుఖం దుఃఖం అనే మూడింటిని గూడా ప్రత్యేక తత్వాలుగా చెప్పాడు

సంజయ వేలంత్తిపుత్త కూడా బుద్ధునికి సమకాలికుడే మహావీరుడు సంజయ వేలంత్తిపుత్త ఇద్దరు అనేకాంతవాద సిద్ధాంతాన్ని విశ్వసించారు అయితే మహావీరుడు అనేకాంతకు ప్రాధాన్యత ఇస్తే సంజయ వేలంత్తిపుత్త కాదు కు ప్రాధాన్యత ఇచ్చాడు

పరలోకం దేవతలు కర్మఫలితం గురించి వైదిక సిద్ధాంతాలు చేసిన ప్రచారాన్ని ఈయన అవహేళన చేశాడు

ఈయన నుండి బుద్ధుడు ప్రశ్న నేర్చుకున్నాడు సిద్ధార్థుడు బోధిస త్వుడిగా మారటం బోధిసత్వుడి నుండి బుద్ధుడుగా రూపొందటం అదొక తాత్విక ఘర్షణ తత్వశాస్త్రం అంటె జ్ఞానాసక్తి ఈ ఆసక్తిని ఆచరణాత్మ కంగా నిర్వహించాడు బుద్ధుడు తత్వశాస్త్రాన్ని శాస్త్రాలకు రాణి అన్నారు తమకు ముందున్న ఆలోచనా ప్రవంతుల్ని తాను జీర్ణించుకొని సమకాలీన వాస్తవంలోనుంచి భవిష్యత్ సమాజానికి ఒక మార్గాన్ని నిర్దేశించ గలిగిన వాడు దార్శనికుడు బుద్ధుడు భారత ఉపఖండలో ఒక దార్శనికుడిగా రూపొంద గలిగాడు అది కేవలం వ్యక్తి తనకు సంబంధించిన విముక్తి కోసం కాకుండా సామాజిక ముక్తి కొసం ఒక తాత్విక విప్లవాన్ని ఆయన తీసుకు వచ్చాడు తత్వశాస్త్రానికి జీవంగా ఉన్న పరిణామ సూత్రాన్ని ఆయన తన దర్శనానికి మూలాధారంగా వేసుకున్నాడు బుద్ధుడు సత్యం ఎక్క డున్నా స్వీకరించాడు సత్యానికి అడ్డువస్తున్న ప్రతి అంశాన్ని ధైర్యంతో తొలగించాడు అంతకు ముందున్న తర్కవిశ్లేషణ వాదాలన్నింటికీ దార్శ నిక రూపాన్ని ఆయన సంతరింప చేయగలిగాడు ప్రపంచపరిణామక్రియాన్ని సామాజిక పరిణామ క్రమానికి అన్వయించటం ద్వారా బుద్ధుడు సమకాలీన సమాజంలో ఉన్నసంక్షోభానికి బుద్ధిద్వారా వివేచన ద్వారా మార్గాన్ని నిర్దేశించగలిగాడు ఆయన జీవితం తత్వశాస్త్ర ప్రయోగశాలైంది అందుకే బుద్ధినిసమాజాన్ని ఎకకాలంలో మార్చగలిగిన అంతసూత్రాలను ఆయన కనిపెట్ట గలిగాడు అప్పటివరకూ సమాజాన్ని అసమంగా అసహనంగా దు ఖభరితంగా రూపొందించన హిందూ ఆధ్యాత్మిక వాదానికి ప్రత్యామ్నా యంగా వాస్తవమైన నూతన దర్శనాన్ని రూపొందించగలిగాడు అందు కనే బుద్ధగయలో బోధి వృక్షం కింద బుద్ధుడు పొందిన జ్ఞానం An hes s కాకుండా h s sగా రూపొందింది అది వాస్తవికత (Rea y) నుంచి హేతువు(Reason) నుండి సహజత ns rc ) నుండీ సృజనాత్మక పరిణామం (c ea ve evu u on) నుంచి సంపూర్ణత్వం To a y) నుండే అప్పటి వరకూ సమాజంలో ఉన్న అహేతుక ( RRAT ONAL) భావజాలాన్నంతా హేతుపు తత్వంలో నిరోధించి se f ev den u h) స్వయం సిద్ధసత్యాన్ని ఆవిష్కరించ గలిగాడు అందుకే బుద్ధుడు బుద్ధుడిగా రూపొందటం ఒక పరిణామం ఒక దార్శనిక రూపం అందుకే బుద్ధుడు ఒక వ్యక్తి కాదు ఒక తత్వశాస్త్రం ఆ తత్వశాస్త్రంలో సాగిపోదాం

# బుద్ధుని క్రాంతి దర్శిత్వం

బోధి వృక్షం క్రింద తత్వ దర్శనాన్ని ఆవిష్కరించుకొన్న బుద్ధుడు క్రీస్తుపూర్వం ఆరవశతాబ్దంలో ఆనాటి ప్రజల ప్రాపంచిక దృక్పథంగా బౌద్ధ దర్శనాన్ని ఆవిష్కరించారు

బౌద్ధ దర్శనం ఆవిష్కరించబడానికి ఒక నూత్నమైన సామాజిక ఆర్థిక రాజకీయ వాతావరణం దోహదపడింది మానవుల జీవన స్థితిగతులు వారి అనుభూతులు సుఖం దు ఖం మరణం ఎడతెగని జీవన సంఘర్షణ జీవితానికి పొసగని వ్యాఖ్యానాలు వీటన్నింటిని మధించి ఒక సరికొత్త జీవన దర్శనాన్ని బుద్ధుడు ఆవిష్కరించాడు బౌద్ధ దర్శనం పైన అంతవరకూ సమాజంలో ప్రభవించిన దర్శనాల అన్నింటి ప్రభావం ఉంది అట్లని బౌద్ధ దర్శనం కేవలం పూర్వదర్శనాల కొనసాగింపు మాత్రమే అనుకోవడం పొరపాటు ప్రాథమికంగా బౌద్ధదర్శనం ఒక నూతన ఆవిష్కరణ అని డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ తన బుద్ధ అండ్ హిజ్ ధమ్మలో ఇలా అన్నారు

Hs e gon s a d scove y n the sense ha s he esu of nqu y and nves ga on n o he cond on of human fe on ea h and unde s and ng of he wo k ng o human ns nc s w h wh ch man s bo n e mou d ng of h s ns nc s and d spos ons wh ch man has fo med as a esu of h s o y and ad on and wh ch a e wo k ng o h s de men

బుద్ధుని మతం కచ్చితంగా ఒక నూతన ఆవిష్కరణ ఎందుకంటే భూమి పైన మానవుని జీవన గమనమూ మానవుడు పుట్టుకతో పాటు సహజాతంగా సంతరించుకున్న స్వాభావిక లక్షణాలనూ పరిశోధించి పరిశీలించి ఆవిష్కృతమైనదే బౌద్ధ దర్శనం చారిత్రిక సాంప్రదాయ కారణాలవలన మానవుల స్వభావంలో ఎటువంటి మార్పులేర్పడతాయో అవి ఎలా తనకు హాని కలిగిస్తాయో విచారించి పరిశోధించడమే ఈ ఆవిష్కరణ

బుద్ధునికి జ్ఞానోదయం అయిన తర్వాత మృగవనం వైపు ప్రయాణం అయివెళ్ళాడు మొట్ట మొదటి సారిగా తన జ్ఞాన బోధను ఐదుగురు శిష్యులకు చేశాడు

ఆయన బోధి వృక్షం క్రింద ఏకాగ్రతతో సాధించిన దర్శనమే బౌద్ధ దర్శనం

ఒక మనిషి బోధిసత్వుడుగా పరిణామం చెందాలంటే పది దశలు చెప్పారు

మొదటి దశలో ముదిత అవుతాడు అనగా ఆనందం పొందుతాడు రెండవ దశలో విమల అవుతాడు అనగా స్వచ్ఛతను పొందుతాడు మూడవ దశలో ప్రభాకరి అవుతాడు అనగా తేజస్సును సాధిస్తాడు నాల్గవ దశలో అర్చిష్మతి అవుతాడు అనగా దర్శనం వైపు అతని దృష్టిని మరల్చుతాడు ఐదవదశలో సుదుర్జయ గామారతాడు అనగా అజేయస్థితిని పొందుతాడు ఇందులో తాత్వికుడు నిరాపేక్ష సాపేక్ష అంశాలమధ్యగల సంబంధాన్ని పూర్తిగా అర్ధం చేసుకోగలిగిన స్థితికి చేరతాడు ఆరవదశలో అభిముఖి గామారతాడు అనగా మనస్సులోని భావవాద దశలను దాటి

---

Dr B R Ambedka The Buddha and h s Dhamma
D Babasaheb Ambedka w ngs and speeches Vo —2
Page 217 - 2 8

పదార్థం వికాసం వాటికారణాలు గ్రహించగలుగుతాడు ప్రాపంచిక దార్శనిక దృష్టి ఈ దశలోనే అతనికి వస్తుంది ఈదశను అంబేడ్కర్ చాలా ముఖ్యమైన దశగా పేర్కొన్నాడు

n h s s x h fe he becomes Abh mukh n th s s age he Bodh sa a s now p epa ed fu y o g asp he evo u on of h ngs s cause he Twe ve N danas and h s know edge ca ed Abh mu kh awakens he mos p ofound compass on n h s hea fo a be ngs b nded by Av dya

ఈ ఆరవ దశలో బోధిసత్తుడు అభిముఖిగా మారతాడనీ ఈదశలో పదార్థ పరిణామాన్నీ దాని కారణాలని పన్నెండు నిదానాలనూ తెలుసుకుంటాడనీ అంబేడ్కర్ చెప్పారు ఈ జ్ఞానంతో అవిద్య వలన మూసుకుపోయిన హృదయ కవాటాలను తెరచుకొని గొప్పకరుణ అతనిలో మేల్కొంటుందని ఆయన అన్నారు

ఎడవదశలో దూరంగయ గా మారతాడు ఇది చాలా అత్యున్నతమైన దశ బోధిసత్వుడు ఈ దశలో కాలానికి స్థలానికీ అతీతుడవుతాడు అతను తన కోరికలను జయిస్తాడు అతడు సమాజాన్ని సమాజంలో వున్న దు ఖాన్నీ నివారించడంపై దృష్టి సారిస్తాడు అతడుదానం ఓర్మి యుక్తి శక్తి ప్రశాంతతలు అత్యున్నత దశకు చేరతాడు ఈ దశలో అతడు బోధకుడు అవుతాడు ఈ బోధలో అతడు తన ను జయిస్తాడు

సంఘాన్నీ సంఘధర్మాన్ని అతడు శాస్త్రీయంగా అర్థం చేసుకొని సంఘాన్ని మేల్కొల్పగల స్థాయికి అతడు ఈ దశలో వస్తాడు ఎనిమిదవ దశలో అతడు అచలుడు అవుతాడు ఈస్థితిలో బోధిసత్వుడు సమాజాన్ని తనవెంట నడుపుకోగలుగుతాడు తొమ్మిదవ దశలో సాధుమతిగా మారతాడు ఈ దశలో అతను నూత్నదర్శన రూపకల్పన చేయగలుగుతాడు పదవ దశలో అతడు ధర్మమేఘుడు గా మారతాడు సమాజానికి ధర్మాన్ని వర్షించడమే తప్ప తనకోసం ఏమీ మిగుల్చుకోడు

బుద్ధుడు తన జీవిత కాలంలో తనలో వచ్చిన పరిణామాలనే ఈ పది దశలుగా విభజించగా తర్వాత సాంప్రదాయ బౌద్ధులు ఇవి ఒక జన్మలో సాధించేవి కానట్లూ పది జన్మలకు ఈ దశలు పొందునట్లూ వ్యాఖ్యానిం

b d page 77

వారు నిజానికి హిందూ చాతుర్వర్ణ వ్యవస్థకూ హిందూ ఆశ్రమ పద్ధతికీ ప్రత్యామ్నాయ జీవన విధానం హిందువుడు తన జీవితాన్ని బాల్య యవ్వన కౌమార వృద్ధ దశలుగా విభజించుకొని అందులో చతురాశ్రమాలు బ్రహ్మచర్య గృహస్త వానప్రస్త సన్యాస ఆశ్రమాలుగా విభజించుకొని స్వార్థపూరితమైన జీవితానికి వారు అను హిందూ జీవన వ్యవస్థను సోపానం వేసుకున్నారు

హిందూ ధర్మశాస్త్రాలు మానవుని జీవితాన్ని సంకుచితంగా అసమంగా రూపొందించడానికి తమధార్మిక సూత్రాలను రూపొందించారు దానికి భిన్నంగా ఒక వ్యక్తి బోధకుడిగా దార్శనికుడిగా త్యాగధనుడిగా వ్యక్తి తత్వ శాస్త్రంగా మారి సమాజాన్ని పునరుజ్జీవింప చేయగలిగిన నిరంతర శక్తిగా రూపొందాడు జీవన పరిణామాన్ని ఆయన కనుగొన్నాడు

బోధి సత్వుని జీవితంలో గృహస్తాశ్రమంలేదు వాన ప్రస్తమూలేదు నిరామయమైన సన్యాసమూలేదు హిందూ ఆధ్యాత్మిక జీవన విధానానికి మొత్తానికి మూలకేంద్రం మోక్షం

స్వర్గమక్షై మిచ్ఛత - స్వర్గలోకమును కోరుటకు ఇహలోకములో జీవితం మోక్షాన్ని పొందడం కోసమే చతురాశ్రమాలు బుద్ధుడు వీటిని నిరాకరించాడు దృష్టిని మోక్షం నుండి సంఘం మీదకీ భోగం నుండి త్యాగం మీదకీ మరల్చాడు ఈ జీవితంలోని నూత్న విధానంలో అప్పటి వరకూ ఊహాత్మకమైన మోక్షంకోసం కర్మ కాండను నిర్వహిస్తున్న హిందూ సామాజిక జీవనంలో నూత్న సామాజిక విప్లవం వచ్చింది పరలోక ముఖ్యాంశం పితృకర్మలు ఒకడు బోధిసత్వుడైనాక ఇక పిత్రు పితృకర్మలూలేవు

హిందువులు ఇలా బోధిస్తున్నారు
"కుర్వా దహ రహ శ్రద్ధమన్నా ద్యేనోద కేనవా
పయోమూల ఫలైర్వాస పితృభ్య ప్రతి మావహన్

ప్రతి గృహస్తుడూ రోజూ పితృదేవతల ప్రీతికై అన్నాదులచే గానీ ఉదక దానముచేగానీ పాలు దుంపలు ఫలములు వీనిచే గానీ శ్రాద్ధములు చేయవలెను

'ఏక మప్యాశయే ద్విప్రం పిత్రర్థే పాంచయజ్ఞికే'
న చైవాత్రాశయేత్కం చిద్వైశ్యదేవం ప్రతిద్విజమ్'

పంచ యజ్ఞములలో చేరిన పితృయజ్ఞమున ఒక్క బ్రాహ్మణునికైనను ప్రతి దినము భోజనము పెట్టవలెను. వైశ్వదేవమున ఒక బ్రాహ్మణునికైన అన్నమిడక పోయినను బలిమాత్రము వేయవలెను." భుక్తికీ, రక్తికీ, హిందూ ఆధ్యాత్మిక వాదాన్ని మొత్తం మలచుకొన్న హిందూ సామాజిక జీవిత కట్టడా లను బుద్ధుడు తన నిర్మాణాత్మక సూత్రాలతో కూల్చివేయడానికి ప్రయత్నం చేశాడు.

బుద్ధుడు పేర్కొన్న జీవన దశలు ఆచరణాత్మకమైన ఘర్షణ నుంచి ఉద్భవించాయి. పరాన్న భుక్కులుగా మారిన బ్రాహ్మణవాదుల నుండి ఆయన ఈ సమాజాన్ని రక్షించి మనిషి తన్నుతాను ప్రక్షాళన చేసుకొని సమాజాన్ని పునర్నిర్మించగల శక్తి నిపొందడమెలాగో నేర్పాడు. ఇది మొత్తం ప్రపంచ దార్శనిక చరిత్రలోనే ఒక నూతనాధ్యాయాన్ని సృష్టించింది. అంతే కాకుండా బోధిసత్వుని పది దశల్ల జీవన పరిణామాన్ని హిందూ దశావతా రాలకు కూడా ఆయన ప్రత్యామ్నాయంగా చెప్పాడు. హిందూ దశావతారాల్లో వ్యక్తి హింస, రాజ్యహింస ప్రధానంగా వున్నాయి. ఒకడ్ని సంహరించడం కోసమే ఒక అవతారమెత్తడం. అవతారం హింసకోసం, సంహారం కోసం, నిర్మూలన కోసం అనేది దశావతారాల్లో వుంది. అయితే బుద్ధుని జీవన విధానం నిర్మాణం కోసం. విధ్వంసానికీ, నిర్మాణానికీ ఉండే వైరుధ్యమే హైందవ, బౌద్ధ వైరుధ్యంగా ముందుకు వచ్చింది. హిందూవాదులు బౌద్ధాన్ని హైంద వీకరించడం కోసం బోధిసత్వుని పది దశలను పది జన్మలుగా చిత్రీకరించారు. కానీ వాస్తవంలో అదినిజంకాదు. ప్రధానంగా బుద్ధుడు పరివ్రాజకుడి నుండి బుద్ధుడిగామారే క్రమంలోని ఆరు సంవత్సరాల్లో పడిన ఘర్షణే ఈ పదిదశలు.

---

1. మనుస్మృతి–బాల సరస్వతి బుక్ డిపో ప్రచురణ పేజి - 117 (మనుస్మృతి బుద్ధునికితర్వాత కాలంలో కూర్చబడింది. అయితే ఈ ఆలోచ నలు బుద్ధుని సమకాలం నుంచే వున్నాయి.)

హిందూవాదం సామాజిక వైరుధ్యాలను పెంచేదిగా వస్తున్న క్రమంలో వాటిని పరిష్కరించేదిగా బౌద్ధవాదం వచ్చింది. నిజానికి గ్రీకు తత్వశాస్త్రంలో కూడా ఇదే పద్ధతిలో రెండువాదాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ విషయాన్ని బెర్ట్రండ్ రస్సెల్ తన హిస్టరి ఆఫ్ వెస్టర్న్ ఫిలాసఫీ ఉపోద్ఘాతంలో వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నాడు.

Th ougnou h s ong oeve opme f om 600 B C o the p esen day Ph osophe s have been d v ded n o hose who w shed to gh en soc a bonds and hose who w shed o e ax hem W h h s d fe ence o he s nave been assoc a ed The d sc p na ans have advoca ed some sys em of dogma e he o d o new and have he efo e been compe ed to be n a g ea e o ess deg ee hos e o sc enc s nce he dogmas cou d no be p oved emp ca y They have a mos nva ab y augh ha happ ness s no he good bu h ob y o he o sm s to be p e- e ed They have had a sympa hy w h he a ona pa s of human na u e s nce hey have fe t eason o be n m ca to soc a cohes on The be a ans on he o he hand w h he excep on of he ex eme ana ch s s have ended o be sc e f c ut ar an a ona s c hos e o v o en pass on and enem es of a the mo e p o ound fo ms of e g on Th s con c ex s ed n G eece be o e he se of wha we ecogn ze as ph osophy and s a eady qu e exp c n he e es G eek hough n chang ng fo ms has pe s s ed down o he p esen day and no doub w pe s s for many ages o come

క్రీస్తుపూర్వం 600సంవత్సరాల నుండి ఈనాటి వరకూ తత్వవేత్తలందరూ రెండు శిబిరాలుగా చీలిపోయి వున్నారు. ఒకశిబిరం తత్వవేత్తలు సామాజిక బంధనాలను పెంచడాన్ని అభిలషిస్తే రెండవశిబిరం తత్వవేత్తలు సామాజిక వైరుధ్యాలను పరిష్కరించడానికి కృషి చేశారు. మొదటి తరహా తత్వవేత్తలు కొత్తవో పాతవో ఏడి సూత్రాలను ప్రచారం చేశారు. అవి శాస్త్ర విజ్ఞానానికి భిన్నమైనవి. వారి దృష్టిలో మనుషులు సంతోషంగా వుండడం కన్నా వారు ఉదాత్తులుగా వుండడం ఎక్కువ అవసరం. వారికి మానవ

Be and Russe — H s o y of wes e n ph osophy page 21—22

స్వభావంలోని అహేతుక అంశాలంటే మక్కువ ఎక్కువ అయితే దానికి భిన్నంగా శాస్త్రీయమైన హేతుబద్ధమైన ఆదర్శవంతమైన దార్శనికులు మత మౌఢ్యాన్ని నిరసిస్తూ తమ శాస్త్రాన్ని అభివృద్ధి పరిచారు ఈ విధమైన తాత్విక ఘర్షణ గ్రీసులో ప్రస్తుతం మనం తత్వశాస్త్రం అని పిలుస్తున్నది పుట్టుక ముందునుండి వుంది ఇంకా రాబోయే కొన్నితరాలపాటు కొనసాగు ఉంది

భిక్షు సంఘర్షిత తన బుద్ధిజం అనే వ్యాసంలో బుద్ధుని జ్ఞానోదయం గురించీ బౌద్ధం గురించి రాస్తూ యిలా అన్నారు

Ma e s o eve yday soc a e h cs apa he soc a teach n-gs of Buddh sm concen a e upon two v a y mpo an ssues cas e and means o ve hood The Buddha re ec ed he sys em of he ed a y cas e A man s pos on n soc e y he ma n a ned s de e m ned no by b h ( a bu by wo h by conduc (cha ana) and by cha ac e (cha a) a he han by descen B ahma n ca p etens ons to he ed a y ho ness we e he efo e d sm ssed w h r d cu e and membe sh p o he Buddh s commun y whe h e as monks of ay devo ees was h own open to a who took efuge n the Th ee Jewe s and we e prepa ed to observe the s a app op a e o he voca on Means of ve hood (a va) a e of two k nds gh (samyak and w ong (m hya) The Buddha ef used o concede ha a man s e cou d be compa men a zed w h h s profess ona conduc governed by one se o s anda ds and h s p va e fe by ano he

దైనందిన సామాజిక నైతికసూత్రాలు గాక ప్రధానంగా బుద్ధుడు రెండు ప్రధానమైన విషయాలపై తనబోధనను కేంద్రీకరించాడు ఒకటి కులవ్యవస్థ రెండుజీవనానికై అనుసరించేపద్ధతి ఆయన వంశపారంపర్యంగా వచ్చేకులవ్యవస్థను తిరస్కరించాడు హిందువులు పుట్టుక వలన మనుష్యులు అధికులు నీచులుగా పుడతారని చెబుతారు అయితే బుద్ధుడు మనిషి ఉచ్ఛనీచాలవారి పుట్టుక వలన కాదు కాక నడవడిక గుణాలవలన వస్తా యని చెప్తాడు బౌద్ధరామాల్లో ప్రవేశం కుల ప్రాతిపదికన ఆయన ఇవ్వలేదు

1 A Cu u a H s o y of nd a—Ed A L Basham page 97—98

లేదు అందరికీ ఆయన ప్రవేశాన్నిచ్చాడు అదేవిధంగా మనుష్యులలోవుండే ద్వంద్వ ప్రవృత్తిని ఆయన తీవ్రంగా ఖండించాడు సమాజానికికీడుకలిగించే వృత్తులద్వారా జీవనం సాగించరాదని ఆయన శాసించాడు మనిషి వ్యక్తిగత జీవితానికీ వృత్తికీ మధ్యవిలువల్లో ఏ భేదము ఉండరాదని ఆయన బోధించాడు

భిక్షు సంఘరక్షిత పేర్కొన్నట్టు బుద్ధుడు రూపొందించిన సూత్రాలు హిందు సామాజిక జీవనవిధానానికి ఆచరణాత్మకమైన ప్రత్యామ్నాయాన్ని ఇవ్వగలిగాయి

బుద్ధుడు ప్రవచించిన పంచశీల మొత్తం వైదిక భావజాలానికే ప్రత్యామ్నాయంగా నిలిచింది

## పంచశీల

1 ప్రాణాతి పాతా వేరమణి - ప్రాణం తీయడం నుండి దూరంగా వుండడం
2 అదిన్నా దానా వేరమణి-తనకివ్వని ధనం నుండిదూరంగా వుండడం
3 కామేశు మిచ్చార వేరమణి - కామంలో చెడుమార్గానికి దూరంగా వుండడం వ్యభిచరించకుండడం)
4 ముసావాదా వేరమణి - అసత్య ప్రలాపాల నుండి దూరంగావుండడం
5 సురా మేరయా మజ్జపమా దట్టానా వేరమణి - సురా మత్తుపానీయాలు తీసుకోవద్దని ఆయన బోధించాడు ఇదే పంచశీల

ఈ ఐదు సూత్రాలద్వారా మొత్తం హిందూ జీవన విధానానికి ప్రత్యామ్నాయం బోధించగలిగాడు

ఆయన ఇంకా ఇలా బోధించాడు ప్రపంచంలో మూడువాస్తవాలు ఉనికిలోవున్నాయి ఒకటి బాధ రెండు అనిత్యతత్వం మూడువది అహం లేకపోవడం పతివిషయలోనూ దుఃఖం ప్రధానపాత్ర వహిస్తుంది ప్రతిదీ దుఃఖంతోనే మొదలవుతుంది కాబట్టి దుఃఖాన్ని నిర్మూలించడం సమస్యకు

పరిష్కారం పుట్టుక వృద్ధాప్యం వ్యాధి ప్రియమైనదానివియోగం ఇవి దు ఖానికి కారణం వీటిని తొలగించడమే సమస్యకు పరిష్కారమని బుద్ధుడు బోధించాడు

ప్రతి వస్తువూ నిరంతరం పుడుతూ పెరుగుతూ మారుతూ అంతర్ధానం అవుతూవుంటుంది ప్రతిదీ స్థిరంగా వుండక నిరంతరం చలనంలో వుంటుంది మానవ శరీరం సహితం నిరంతరమైన మార్పులకు గురవుతూ వుంటుంది ప్రతిరోజూ అనేక జీవకణాలు పుడుతూ మరణిస్తూ వుండటంవలనే మానవుడు బాల్యంనుండి వృద్ధాప్యంవరకు అనేక మార్పులకు గురై మరణిస్తున్నాడు

అహంలేక పోవడం మానవుడు సుఖదు ఖాలకు అతీతుడుగా స్థిరవిత్తులై ధీరోదాత్తులుగా ఉంటారనేది అబద్ధం మానవుడు సుఖ దు ఖాలకు అతీతుడుకాదు ఈ మూడు వాస్తవాలుగా ఆయన చెప్పాడు

## నాలుగు సత్యాలు

బుద్ధుడు నాలుగు సత్యాలను పేర్కొన్నాడు ఒకటి ప్రపంచంలో దు ఖం వుంది రెండు దు ఖానికి హేతువు వుంది మూడు దానికి విరోధం వుంది నాలుగు దానికి మార్గం వుంది ఈదు ఖాన్ని ఉపశమింప చేయడానికి బుద్ధుడు చెప్పిన మార్గమే అష్టాంగ మార్గం

## అష్టాంగ మార్గం:

ఈ మార్గంలో ఎనిమిది అంగాలున్నాయి

1 సమ్మదిత్తి - సమ్యక్ దృష్టి - సమ్యక్ అంటే మంచి అని అర్థం బుద్ధుడు చెప్పిన నాలుగు సత్యాలనూ చక్కగా తెలుసుకున్న జ్ఞానం హెచ్చు తగ్గులు, ఉచ్ఛనీచాలు లేని అతిశయోక్తులులేని సమమైన ఎరుకే సమ్యక్ దృష్టి

2 సమ్మ సంకల్పో - సమ్యక్ సంకల్పం - సముచితమైన సంకల్పము అందరి ఎడల మేలు తలపెట్టే ద్రోహచింతనలేని సంకల్పము

క్రోధాన్ని విడనాడి, నిర్దయలేకుండా వుండడం, కపటం లేని క్రియాశీలమైన ఆలోచన చేయడం.

3 సమవక్కా - సమ్యక్ వచనము - సరైనా వాక్కు ప్రేమ పూర్వకమైన, ప్రియమైన, ప్రశాంతమైన, సత్యమైన పలుకు.

4 సమ్మఖముతో - సమ్యక్ కర్మ - సరైనపని - హానిలేని ప్రవర్తన దొంగతనం, వ్యభిచారం చేయక సరైన నడవడి కలిగి వుండటం.

5. సమ్మ ఆజీవో - సమ్యక్ ఆజీవము - ఆజీవమంటే వృత్తి-సమాజానికి కీడు కలిగించని జీవన వృత్తులను ఆచరించడం.

6. సమ్మ వ్యాయామో - సమ్యక్ వ్యాయామం - మంచి ప్రయత్నం - సత్యప్రాప్తి కోసం సాధన చేయడం.

7. సమ్మస్సాతి - సమ్యక్ స్మృతి - సరైన జాగ్రత్త. వర్తమానానికి అవసరమైంది మాత్రమే జ్ఞప్తికివుంచుకొని నిత్యం జాగరూకతతో సమయస్ఫూర్తితో ఉండడం. లోభ మోహాలను వదలి జ్ఞానయుక్తంగా వుండడం.

8. సమ్మ సమాధి—సమ్యక్ సమాధి—సరైన ధ్యానము

1. అకుశలాన్ని వదలి సవిచార వివేకాలతో ప్రీతి సుఖాన్ని అనుభవించడం.
2. నిర్వితర్క—నిర్విచార స్థితిలో ఏకాగ్రతగా అంతశ్శాంతితో సుఖాన్ని పొందడం.
3. లోకం లోని ఏవస్తువును కూడా నేను, నాది అని తలచకుండా జ్ఞానయుక్తంగా నిరాపేక్ష ధ్యానంలో వుండడం.

ఈ ఎనిమిది మార్గాల ద్వారా దుఃఖాన్ని ఉపశమింప జేసుకొని సుఖాన్ని పొంద వచ్చునని బుద్ధుడు చెప్పాడు.

ఈ అష్టాంగ మార్గంలో ఒక క్రాంతి దర్శత్వం వుంది. దుఃఖాన్ని ఎవరో వచ్చి నివారించరు. దు:ఖం ఏర్పడేచోటే దుఃఖనివారణా కారణాలుంటాయిఅనేది ఇది క్రాంతి దర్శిత్వం, ట్రెవర్‌లింగ్ బౌద్ధాన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ —

Buddhism is, therefore, in a certain sense, secular. It is certainly secular, if the sacred is defined in theistic terms, for neither the Buddhist diagnosis, or the putting into effect of the Buddhist prescription-morality and meditation-is in any way dependent on belief in a god or gods in a personal power of any kind, and Buddhism does not necessarily or in principle entail any practices of a traditional religious kind, cultic or ritualistic, such as sacrifices to the gods, reading the holy scriptures, sacred meals, prayers and so on.

బౌద్ధం చాల స్పష్టంగా లౌకికమతం. సమస్యను బౌద్ధం విశ్లేషించే పద్ధతిలో గానీ, దాని పరిష్కారానికి అది చూపే మార్గంలో గానీ దేవుడు లేక దేవుళ్ళ ప్రసక్తే వుండదు. దేవుళ్ళపైన అది ఆధారపడలేదు. మామూలు మతాచారాలలాగా బౌద్ధం ఏవిధమైన ఆచారాలకూ, మతగ్రంథాలనూ బలులూ, యజ్ఞయాగాదులను చెప్పదు. కనీసం ప్రార్థన చెయ్యడం తీర్థ ప్రసాదాల గురించికూడా చెప్పదుఅని ట్రెవర్‌లింగ్ అభిప్రాయపడ్డారు.

అది కచ్చితంగా భౌతిక సూత్రాలపైన ఆధారపడి లౌకికమైన పరిష్కార మార్గాన్నే ఇచ్చింది. సమాజంలో వున్న దుఃఖాన్నీ సామాజిక ఘర్షణలనూ, సామాజిక వైరుధ్యాలనూ పరిష్కరించడం బౌద్ధంలక్ష్యం. మతపరమైన అంశాల్లో బౌద్ధధర్మం శాస్త్రీయమైన ధృక్పథాన్ని రూపొందించుకోడానికి ప్రయత్నించింది. ఆధిక్యతా భావంపైన బౌద్ధం పోరాడుతూ వచ్చింది. చిక్కుముడిగా వున్న భావజాలాలను విడదీసి బౌద్ధం స్పష్టతకోసం ప్రయత్నించింది. బౌద్ధం వ్యక్తి స్వామ్యానికి వ్యతిరేకంగా నూత్న సమాజం కోసం ఈప్రయత్నం చేసింది.

It was an appeal also to realize this in the actual reorganization of human affairs, a reorganization directed towards a new, non individualistic society.

---

1. Trevor Ling, The Buddha page 120 — 121

అందుకే అంబేద్కర్ 1956 మే నెలలో బి బి సి లో మాట్లాడుతూ "నాకు బౌద్ధమతం అంటే ప్రజ్ఞ కరుణ సమానత—ఈ మూడు సిద్ధాంతాల కారణంగా ఎక్కువ యిష్టం ఈశ్వరుడు గానీ ఆత్మగానీ సంఘాన్ని దాని అధోగతి నుండి కాపాడలేరు బౌద్ధమతమే వ్యక్తినీ సంఘాన్ని పతనం కాకుండా కాపాడగలదు బుద్ధుడి ఉపదేశం రక్తరహిత క్రాంతి ద్వారా సామ్యవాదాన్ని తేగలదు

అంబేద్కర్ బౌద్ధం ద్వారా సామ్యవాదాన్ని ఆశించారు బుద్ధుని ధర్మంలో అంతర్లీనంగా వున్న సమతాభావం అంబేద్కర్‌ని ప్రభావితం చేసింది అంబేద్కర్ బౌద్ధ దర్శనం ద్వారా తన సమాజానికి విముక్తి లభిస్తుందని విశ్వసించాడు అందుకే ఆయన మోజస్ ఎలాగ తన వాదిని ఈజిప్టు నుంచి బయటకు తెచ్చి వారికి ప్రత్యేకమైన పాలస్తీనాలో నివాసం ఏర్పాటు చేశాడో అలాగానే నేను నా జనానికి స్వాతంత్ర్యం తెస్తాను అని అన్నారు

తత్వశాస్త్రం సమాజాన్ని వివరించడం కాదు సమాజాన్ని మార్చాలి అని మార్క్స్ సూత్రం ప్రకారం కూడా హిందూసమాజాన్ని జీవిత విధానాన్ని పూర్తిగా మార్చ గలిగిన శక్తి బౌద్ధానికి ఉందని ప్రపంచ చరిత్ర అనేక సార్లు నిరూపించింది

బుద్ధుని దార్శనిక చింతన మొత్తం అనిత్యం దుఃఖం అనాత్మ అన్న మూడు శబ్దాల్లో ఇమిడివుందని రాహుల్ సాంకృత్యాయన్ అన్నారు విశ్వ పదార్థాన్నంతటినీ బుద్ధుడు మూడుభాగాలుగా విభజించాడు
1 స్కందాలు 2 ఆయతనములు 3 ధాతువులు

ఈ మూడింటిలో దేనికో ఒక దానికి చెందని పదార్థం లేదని బుద్ధుడు చెప్పాడు

స్కందాలంటే—రూపం వేదన సంజ్ఞ సంస్కారం విజ్ఞానం

---

1 డా బాబాసాహెబ్ అంబేద్కర్—వసంతమూన్ పేజి 24

రూపం అంటే పృథ్వి మొదలైన నాలుగు భూతాలు. వేదన అనగా సుఖం, దుఃఖం తాలూకు అనుభవం. సంజ్ఞ అంటే స్పృహ. సంస్కారం అంటే మనస్సుపైన నిలిచివున్న అనుభూతి. విజ్ఞానం అంటే మనస్సు లేక చైతన్యం. బుద్ధుడు ఈ స్కంధాలను అనిత్యమైనవని, క్షయలక్షణం కల వని చెప్పాడు.

ఆయతనములు:—ఆరు ఇంద్రియాలు వీటి విషయాలు ఆరు కలిసి పన్నెండు.

చక్షు, శ్రోత్రు, ఘ్రాణ, జిహ్వ, త్వక్, మనస్సు -ఈ ఆరు ఇంద్రియాలు రూపం, శబ్దం, రసం, స్పర్శ, ధర్మం - ఈ ఆరు ఇంద్రియాల తాలూకు విషయాలు.

ధాతువులు: ఇంద్రియాల - విషయాల సంపర్కంవల్ల ఏర్పడే ఆరు విజ్ఞానాలు కలసి 18 ధాతువులు అవుతాయి. చక్షుర్జ్ఞానం, శ్రోత్రుజ్ఞానం ఘ్రాణజ్ఞానం, జిహ్వా విజ్ఞానం, త్వక్ విజ్ఞానం, మనస్సు విజ్ఞానం. ప్రపంచంలోని సమస్త వస్తుజాలం స్కంధం, ఆయతనం, ధాతువు ఈ మూడింటిలో దేనికో ఒక దానికి చెందుతుంది. వీటి అనిత్యతను గురించి బుద్ధుడు ఇలా అంటున్నాడు.

"ఇది తిరుగులేని నియమం. రూపం, వేదన, సంజ్ఞ, సంస్కారం' విజ్ఞానం ఇవి అనిత్యాలు. క్షయధర్మం కలవి. నిత్యమైనవి కావు. ఇవి నశించే తత్వం కలవి. అలాగని పండితులు చెప్తున్నారు. ఇందరు చెప్పినప్పటికీ తెల్సుకోలేనివాడు- చూడలేనివాడు - మూర్ఖుడు. అలాంటి అజ్ఞానానికి .... అంధుడికి మనం చేయగలిగింది ఏముంటుంది?"

రూపం (భౌతిక పదార్థం) యొక్క అనిత్యాన్నీ, క్షణభంగురతనూ, మనం చూడవచ్చును. కానీ విజ్ఞానం - మనస్సు-యొక్క క్షణికతను తెల్సుకోడం- అర్థం చేసుకోడం కష్టం. ఐతే భౌతిక పదార్థం కంటే కూడా మనస్సు మరీ క్షణభంగురమైనది అంటాడు బుద్ధుడు. ఈ విషయాన్ని విశదీకరించడానికి—

"భిక్షువులారా అజ్ఞాని అయిన మానవుడు నాలుగు మహా భూతాలనీ పృధ్వి గాలి నీరు అగ్ని- శాశ్వతమైనవని అనుకుంటే అనుకోవచ్చును ఎందుకంటే భౌతిక పదార్థంలో మార్పును కొన్ని సంవత్సరాలకు గానీ గమనించలేం కానీ మనస్సు చిత్తం విజ్ఞానం విషయం అలాంటిది కాదు ఇది ప్రతిక్షణం నశిస్తుంది ప్రతిక్షణం కొత్తది పుడుతుంది 1

రాహుల్‌సాంకృత్యాయన్ బుద్ధుని వాదాన్ని క్షణిక అనాత్మక వాదంగా పేర్కొన్నాడు అయన బుద్ధుని దార్శనిక దృక్పథాన్ని చారిత్రక తాత్విక దృష్టినుండి వ్యాఖ్యానించాడు

బుద్ధుని తాత్వికవాదాన్ని ప్రతీత్యసముత్పాదం అనవచ్చునని కూడా రాహుల్ చెప్పాడు

బౌద్ధతత్వాన్ని గురించి HAJ ME NAKAMURA వివరిస్తూ

Ea y Buddh s s took up the emp ca facts wh ch d ec y conf on men Eve y h ng changes (an cca) No h ng s pe mane. n s w ong o assume any me aphys ca subs ance tha ex s s t anscend ng changes n the phenomena wo d Based upon th s s andpo n ano he ve y mpo an each ng of Ea y Buddh sm comes ou tha s he one o Non.e f The u ma e pu po t o the teach ng of Non-se f was o ge d of se f sh des es

ఈ భూమి మీద ఏదీశాశ్వతం కాదు పతిదీ పరిణామం చెందుతున్నదని బుద్ధుడు సూత్రీకరించాడు రాహుల్ సాంకృత్యాయన్ బుద్ధుని పరిణామవాదాన్నే అనిత్యవాదంఅని పేర్కొన్నాడు

బుద్ధుని తత్వశాస్త్రం అనుభవైకవేద్యమైనది బుద్ధుడు చేసింది సామాజిక తపస్సు అందులో ఆయన తెలుసుకున్న సత్యాలు నిత్యసత్యమైనవి నవభావోజ్వలమైనవి అయన కనుగొన్న దు ఖం సామాజికతత్వం అది సమాజంలోవున్న వైరుధ్యాల వల్ల అసహనత్వం వల్ల ఉద్భ

---

1 రాహుల్ సాంకృత్యాయన్ - భారతీయ దర్శనం - పేజీ-136

1 Ha me Nakamura— nd an Buddh sm page—63
Mo a Bana s dass pub she s De h

విస్తున దుఃఖం ఈ దుఃఖాన్ని కనుగొనడం, నివారించడానికి చేసిన ఆచ రణతోకూడిన చర్యంతాకూడా తాత్వికమైనదే.

తత్వశాస్త్రం చార్వాకుల తర్వాత జైనుల తర్వాత సాంఖ్యుల తర్వాత కొలిమిలో కాల్చబడి శక్తిగామారింది. బుద్ధునికాలంలోనే అది ఆయుధంగారూపొందింది. అది అప్పటివరకు వున్న సమాజపు కొనసాగింపు కాకుండాపునర్నిర్మాణానికి పూనుకొంది. అది దాని సజీవత.

బుద్ధం శరణం గచ్ఛామి
ధర్మం శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి.

# బుద్ధం శరణం గచ్ఛామి

బుద్ధుడు తన తాత్విక సిద్ధాంతాలను ఆచరణాత్మకంగా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నంలో తనను తాను ఉన్మీలనం చేసుకున్నాడు సమీక్షించు కున్నాడు దార్శనీకరించుకున్నాడు దానితో ఒక నూత్న కాంతి జనించింది అంతకు ముందున్న ఆచరణ రహిత బోధలకు బుద్ధునికి పూర్తి వైవిధ్యం ప్రస్ఫుటమవుతుంది బుద్ధుని బోధలోని అంతస్సారం ప్రజలకు సులభంగా అర్థం కావడానికి కారణం బోధకంటే ముందు ఆచరణ రూపం అభివ్యక్తి కావడం అందుకే అదొక ఉద్యమ రూపం దాల్చింది అదొక సంస్కృతిగా ప్రవహించింది

అయితే బుద్ధుని బోధనలను వక్రీకరించడానికి బ్రాహ్మణవాదం తీవ్రంగా ప్రయత్నించింది దాన్ని బౌద్ధ సాహిత్యం అంతే తీవ్రంగా ఎదుర్కొంది స్థవిరవాదంలో బుద్ధుని బోధనలు బ్రహ్మద్వారానే అనువర్తితమవుతాయని కథలు సృష్టించే ప్రయత్నం జరిగింది ఈ విషయాన్ని A.K WARDERతన ND AN BUDDH SM లో ఇలా వివరణ ఇచ్చారు

మొట్ట మొదట బుద్ధుడు తాను కనుగొన్న సత్యాలను బోధించాలని సంకల్పించాడు ఆ నిర్ణయాత్మకమైన సమయంలో ఇతరులు తన బోధన లను అంగీకరించరేమోనన్న సందేహంతో బుద్ధుడు తటపటాయించాడని స్థావిరవాదం పేర్కొంది బుద్ధుడు ఆవిధంగా తటపటాయిస్తుండగా బ్రహ్మకు ఈ విషయం తెలిసి బుద్ధుడి బోధనల ప్రబోధం జరగకపోతే ప్రపంచం నాశనమై పోతుందికాబట్టి తటపటాయింపును వదిలిపెట్టి ఆబోధన లను ప్రపంచానికి చాటి చెప్పాలని అడుగుతాడు బ్రాహ్మణమతానికి చెందిన బ్రహ్మ బుద్ధుడికి మార్గదర్శకత్వం వహించినట్టు కన్పించడం విచిత్రంగా వుంటుంది అయితే ఇందులో బ్రహ్మను బుద్ధుడు వేడుకొనేవాడిగా తక్కు వగా చూపించడమే లక్ష్యంగా కన్పిస్తుందని వార్డర్ పేర్కొంటాడు ఇతర బౌద్ధరచనల్లోకూడా బ్రహ్మ కన్పిస్తాడు బహుశా అది ఆనాటి బ్రాహ్మ ణమతాన్ని ఎదుర్కొనడానికి వ్యంగాత్మక చిత్రణ అయివుండవచ్చని వార్డర్ అభిప్రాయం ప్రపంచం మొత్తానికే సృష్టికర్తగా చెప్పబడుతున్న బ్రహ్మ తన సృష్టినాశనం అవుతుందనీ దాన్ని కాపాడాలనీ వేడుకోడం ఈ రచనల్లో కన్పిస్తుంది

అయితే ఇదంతా పుక్కిటి పురాణమే అని చెప్పవచ్చు బుద్ధుడికి జ్ఞానో దయం అయిన తర్వాత తాను ఆవిష్కరించిన సిద్ధాంతాన్ని ఆరాదుడికీ ఉద్రకుడికీ బోధించాలని తలచాడు అయితే వారు అప్పటికే చనిపోయా రని తెలిసి అంతకుముందు తనకు పరిచయమైన ఐదుగురు సహచరులకు జ్ఞానబోధ చేయాలని తలంచి వారణాసివద్దనున్న సారనాథ్‌కు బయల్దు దేరతాడు దారి మధ్యలో ఉపకుడనే ఆజీవకుడు ఎదురై కుశలప్రశ్నలు వేసి ఇప్పుడు ఎవరి దగ్గర శిష్యరికం వహిస్తున్నారని అడుగుతాడు దానికి బుద్ధుడు తాను జినుడనైనానీ అన్ని బంధాలను అధిగమించా గానని చెప్తాడు అనంతరం సారనాథ్‌లోని ఐదుగురికి తన జ్ఞానబోధ చేస్తాడు మొదట బుద్ధుణ్ణి లెక్కచేయని ఆ ఐదుగురు బుద్ధుడి ప్రశాంత మైన బోధనలనూ అతని వ్యక్తిత్వాన్నీ చూసి ఆయన సిద్ధాంతాన్ని అంగీ కరించి బుద్ధుడు శిష్యులుగా మారతారు

బుద్ధుడు సత్యాన్వేషణ కోసం ఎంతగా శ్రమించాడో అంతగా తాను కనుగొన్న సత్యాలను ప్రచారం చేయడానికి శ్రమించాడు. అందరూ వెంటనే బౌద్ధాన్ని ఆమోదించలేదు. అనేక తర్క వితర్కాలకు గురయిన తర్వాత, అనేక పరీక్షలకు గురయిన తర్వతనే బౌద్ధాన్ని ఆమోదించి ఆయన శిష్యులుగా మారారని మనకు అర్థం అవుతుంది.

బుద్ధుడి జ్ఞానం ఏదో అభూతం నుండి పుట్టిందికాదు. అది ఒక తాత్విక మైన మధనం నుండి ఆవిర్భవించింది. బుద్ధుడికి ముందున్న 62 అధిభౌతిక వాదాలలో వున్న వాస్తవాంశాలను గ్రహించే బౌద్ధం రూపొం దించ బడినట్లు దిఘనకాయనుడు చెప్తున్నట్లు ప్రసిద్ధ బౌద్ధతత్వవేత్త, చరిత్ర కారుడు DAVID. J. KALUPAHANA వివరించారు.

"The wide variety of philosophical speculation in India before the advent of Buddhism indicates a vast range of experimentation with different sources of knowledge. The Buddhist discourse that refers to sixty-two metaphysical views regarding the nature of self and the world maintains that these were the products of two primary sources ; experience and reason.1'

బౌద్ధం ఆవిర్భావానికి ముందు తాత్విక జ్ఞానానికి సంబంధించి అనేక మైన ప్రయోగాలు భారతదేశంలో జరిగాయి. ప్రకృతి మనిషి అహంకు సంబంధించి 62 అధిభౌతిక వాదాలను పరిగణలోనికి తీసుకున్నట్లు బౌద్ధగ్రంథాలు పేర్కొంటున్నాయి. ఇవన్నీ ముఖ్యంగా రెండు అంశాలను పరిగణలోకి తీసుకున్నాయి. మొదటిది అనుభవం. రెండవది హేతువు.

బుద్ధుడు తాను వాస్తవ జ్ఞానాన్ని సమీకరించుకున్న తాత్విక చరిత్రక నేపథ్యాన్ని ఈ విధంగా సమీక్షించాడు. బుద్ధుడు తన సిద్ధాంతాన్ని ఆవి ష్కరించడానికి అంతకుముందున్న పరిస్థితులపైన వ్యాఖ్యానించాడు. కేవలం అనుభవాలకే పరిమితం కావడమో, యోగముద్రలో మనసుకు

---

1. DAVID. J. KALUPAHANA—A HISTORY OF BUDDHIST PHILOSOPHY—page—30

తోచిన తార్కిక అంశాలకుమాత్రమే పరిమితం కావడమో రెండూ సరైనవి కావని బుద్ధుడు అభిప్రాయపడ్డాడు. దీని 'అధి వత్తిపాక' (అతిశయోక్తి)గా బుద్ధుడు పేర్కొన్నాడు. ఈ అధిభౌతికవాదాల సూత్రీకరణలను 'అతిశయోక్తులుగా' పేర్కొనడంలో అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. అనుభవానికీ, అనుభవానికి సంబంధించిన వ్యాఖ్యల మధ్య సంబంధం ఏమిటి? అన్ని అనుభవాలూ వాస్తవమై వాటికి సంబంధించిన వ్యాఖ్యలు తప్పా? ఏది సరైన నిర్ణయమో, ఏదికాదో, ఏదిఅతిశయోక్తో నిర్ణయించడం ఎలా? ఈ ప్రశ్నలన్నీ బుద్ధుడు వేసుకున్నాడు ఎందుకంటే బుద్ధుడు తనకు ముందున్న సిద్ధాంతాలు, తత్వాలను పరిశీలించి వాటి మంచిచెడుల్ని అధ్యయనం చేశాడు. బుద్ధునికిముందు ప్రధానంగా బ్రాహ్మణవాద సిద్ధాంతం భౌతికవాద సిద్ధాంతం, అజీవక సిద్ధాంతం, జైన సిద్ధాంతం వున్నాయి. ఇవన్నీ తాత్విక వివరణకు అంతిమ వాస్తవికతను వెదుకుతున్నాయి. ఇవన్నీ తమ తాత్విక అన్వేషణలో మానవ దృక్పథానికి తక్కువ ప్రాధాన్యత నిచ్చి వస్తుగత తత్వానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాయి.

విశ్వాసమో, నమ్మకమో జ్ఞానానికి ప్రాతిపదికగా మనం స్వీకరిస్తే దానివలన మనం ఒక్కొక్కసారి గుడ్డివారిగా మారిపోయే ప్రమాదం వుంది. ఎందుకంటే ఒక విశ్వాసాన్ని తిరస్కరించగల ఆధారం లభించినప్పటికీ మనం విశ్వాసాన్నే పట్టుకొని వేలాడుతుంటాం. జ్ఞానానికీ, ప్రపంచ విశ్లేషణకూ విశ్వాసం మీద ఆధారపడితే అది మనల్ని రెండుదిశలుగా నడిపిస్తుంది. మనం కంటికి కనిపించే విషయాల వర్ణనే జ్ఞానమని నమ్ముతాం లేదా ఒక సూత్రాన్ని పట్టుకొని అదేజ్ఞానమని అనుకొంటాం.

కాబట్టి విశ్వాసం మీదనో, కోరికలు, అభిరుచుల వలనో, సాంప్రదాయాలూ, రూపప్రతిఫలనం, భావాల ప్రక్షాళనం మొదలైన అంశాలవల్ల వచ్చే జ్ఞానం తప్పనిసరిగా వాస్తవమైనది కానక్కరలేదని బుద్ధుడు అంటాడు. అందుకు ఆయన పైనాలుగు తాత్విక శాఖలను పరిశీలించాడు. దాంతో ఒక భావాన్ని ఏర్పర్చుకోడానికి మొదట ఇంద్రియజ్ఞానాన్ని అధ్యయనం చేశాడు. ఆతర్వాత దాన్ని విశ్లేషించాడు. విశ్లేషణలో తేలిన అంశాలను హేతుబద్ధమైన తర్కానికి గురిచేశాడు ఈ ప్రయత్నాన్ని బుద్ధుడికి

ముందు ఏ తాత్వికుడూ చేయలేదు మొట్టమొదటి సారిగా భారత భూభాగం మీద ఇంద్రియ జ్ఞానాన్ని హేతుబద్ధమైన పరిక్షలకు గురిచేసి జ్ఞాన సూత్రాలను ఆవిష్కరించినవాడు బుద్ధుడే ఈ రకమైన జ్ఞానావిష్కరణ బుద్ధుని సమకాలంలో ప్రపంచంలో కూడా ఎక్కడా మనకు కన్పించదు దీనితో బుద్ధుడు మానవ మనస్తత్వం మానవ ప్రవృత్తి పైన మొదట సారిగా పరిశోధన చెసిన తత్వవేత్త అయినాడు

బుద్ధుని ఈ తాత్విక అన్వేషణ ఒక నూత్న దర్శనాన్ని ఆవిష్కరించింది తన్నుతాను తెలుసుకోవడం తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కార్యకారణ సంబంధాలతో విశ్లేషించడం ఇంద్రియ జ్ఞానానికి తాత్విక పునాదిని సమకూర్చడం బుద్ధుడు చేశాడు అంతకుముందు అటు అనుభవ జ్ఞానం ఇటు యోగజ్ఞానం రెండూ సమాజానికి ఇంతబలంగా అన్వయింపబడలేదు సమాజేతరంగా-వున్న ఏ జ్ఞానమైనా ఘనీభవించి ప్రవాహశీలతను కొల్పోతుంది ప్రవాహశీలత లేని జ్ఞానం స్వచ్ఛతనుకోల్పోయి సమాజ పరిణామాన్ని అడ్డుకుంటుంది సమాజపరిణామాన్ని త్వరితం చేసే త్వరితం చేయగలిగిన జ్ఞానం కావాలి అదె బుద్ధు సాధించింది

తన జ్ఞానం ఆచరణలో శక్తిగా మారింది అందుకే తనకు ముందున్న తాత్వికాంశాలన్నీ సమాజాన్ని ముందుకు నడిపించే చోదక శక్తులుగా బుద్ధుడులో వ్యక్తమయ్యాయి అందుకే బుద్ధుని తత్వం ధర్మంగా పరిణామం చెందిరది అందుకనే బుద్ధుడు దార్శనికుడై సమాజ పరిణామకర్తగా కూడా రూపొందాడు

-ప్రొఫెసర్ -O H De A W JESEKER తన బుద్ధిస్ట్ అండ్ వేదిక్ స్టడీస్ లో ఈ విధంగా వ్యాఖ్యానిస్తున్నారు బుద్ధుని సామాజిక పరివర్తనా కర్తృత్వాన్నీ దార్శనికతనూ గురించి చెప్తూ ఆయన ఈ విధంగా అన్నారు

s necessa y o po n ou befo e a ng up for ac ua d scuss on the Buddh s v ew of soc e y ha almos a he und amenta brahman s c concep s e a ng to soc a organ sa on we

re rad ca y transfo med by the Buddha and n hat sence no one can us y deny tha the pa t p ayed by the Buddha as a soc a efo me bo h n deo ogy and n prac ce n nd a n the s x h cen ury B C was ren a kab e for such an age Cons de ed n th s way the mos rad ca change b ough abou by the Buddha was n t e me hod of approach he adop ed n dea ng w h he soc o- mo a p ob ems of he day on wh ch the brahmanas the k ngs and the commoners cons an y sough h s adv ce He was the f rst th nker o nd a no o say of he who e wo d to g ve up the heo og ca app oach and adop a ra ona a ude n such mat ers

బౌద్ధం సమాజాన్ని అర్థంచేసుకొన్న దృక్పధాన్ని చర్చించేముందు అంతకుముందున్న సామాజిక నిర్మాణానికి సంబంధించిన బాహ్మణవాద భావజాలాన్ని బుద్ధుడు పరివర్తన చేశాడనేవిషయాన్ని గుర్తించడం అవసరం ఆ అర్థంలో బుద్ధుడు సమాజ నిర్మాణంలోనూ భావజాలరంగంలోనూ మహత్తరమైన మౌలిక మార్పులు తెచ్చినవాడన్న విషయాన్ని ఎవరూ కాదనలేరు బుద్ధుడు అసలు సమస్యలను పరిస్థితులను విశ్లేషించే పద్ధతిలోనే మౌలికమైన మార్పును తీసుకు వచ్చాడు ఆయన సామాజిక నైతికసూత్రాలను అధ్యయనం చేసి బోధించడం మొదలు పెట్టాడు అందుకే బ్రాహ్మణులు రాజులు సామాన్యులు తమదైనందిన సమస్యల పరిష్కారానికై ఆయన వద్దకు సలహాలకోసం వచ్చేవారు ఆయన ప్రపంచం మొత్తంలో అనకపోయినప్పటికీ భారత దేశంలోనే మొట్ట మొదట సారిగా సామాజిక నైతిక అంశాలను ఆధ్యాత్మిక వ్యాఖ్యానాలను తిరస్కరించి హేతుబద్ధమైన వైఖరినీ దృక్పధాన్నీ అభివృద్ధి చేసినవాడు

అందుకే బుద్ధతత్వం చలనశీలమైందే కాక వర్తులాకారంలో అభివృద్ధి చెందుతున్న క్రమం అని ప్రొఫెసర్ O H De A W JESEKERAఇలావివరించారు.

---

1 Prof O H De A W JESEKERA Buddh st and Ved c Stud es — Page—55 Mot a Banars dass Pub shers P va e L m ed De h

Another  mpor ant fac  that emerges from a  scru  ny of  he above d scussed suttan as  s tha  Buddha v ewed  soc a  prog ess not  on y as be ng dynam c  bu  a so as a cyc  c  process  per ods of degenera  on be ng as a  ru e fo  owed by per ods of regeneras t on  Th s fac  s symbo  ca  y expressed by  the famous  me apho of the whee  (cakka)  found  n the concep  on of the four  whee s (ca u cakka) of prospe  y  and  the cyc c  process  of  he e gh v c ss  udes  of man s  e  (a ha ok adhamma)  v z  ga n and  oss  esteem and d sgrace  censure and pra se  comfor  and d scomfor

మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే పైన చర్చించిన అంశాలను బేరీజు వేసుకొన్న తర్వాత బుద్ధుడు సామాజిక ప్రగతిని చలనశీలమైందే కాక వర్తులాకార క్రమంగా గుర్తించాడు క్షీణదశలను వెన్నంటే అభివృద్ధి దశలు కూడా ఒక నియమంగా వస్తాయని ఆయన పేర్కొన్నారు ఈ వాస్తవాన్ని వివరించడానికి ధర్మ చక్రాన్ని ప్రతీకగా చెప్పారు మనిషి జీవితంలో వర్తులాకార క్రమంగా వచ్చే ఎనిమిది లోక ధర్మాల్లో, సుసంపన్నతను చెప్పే నాలుగు ధర్మ చక్రాలూ ఇందుకు ప్రతీక లాభం-నష్టం ప్రతిష్ట- అప్రతిష్ట తిట్లు - పొగడ్తలు సౌకర్యం- అసౌకర్యం ఎనిమిది లోక ధర్మాలు

బుద్ధుడు గతంలోని నైతిక సాంప్రదాయాలను పరిశీలించి ధర్మాన్ని రూపొందించాడు ధమ్మ అనే పాళీ మాటతో ఆయన దాన్ని ఉపయోగించాడు అంగుత్తర నికాయలో ఇది పొందుపర్చబడివుంది ధమ్మ అంటే మంచిమనుషులు ఆచరించే ధర్మం అందువలన దాన్ని సద్ధర్మ అని పిలిచారు నైతిక దృష్టికోణం నుండి దీనిని కుశల అన్నారు ధర్మాన్ని పాటించడాన్ని సమక్రియ కుశల క్రియ పూర్ణక్రియ అని పేర్కొన్నారు

బుద్ధుడి అభిప్రాయం ప్రకారం సామాజిక జీవిగా మనిషి కేవలం భౌతిక పర్యావరణ పరిస్థితులనే గాక మానసిక పరిస్థితులను కూడా ఎదుర్కొంటున్నాడు మనిషిని కేవలం ఆర్థిక భౌతిక జీవిగానే బుద్ధుడు పరిగణించలేదు బుద్ధుని దృష్టిలో మనిషంటే ఆలోచనలున్న సామాజిక భౌతిక ఆర్థిక

---

b d page 59

జీవి బుద్ధుడు ఆరోగ్య సమస్యలను కూడా ఈ దృష్టితోనే చూశాడు బుద్ధుడు అనారోగ్యాన్ని శారీరక రుగ్మతలు మానసిక రుగ్మతలుగా విభజించాడు ఆయన దృష్టిలో సమాజం మూడు రకాలైన అవలక్షణాలను (అబాధ ఎదుర్కొంటుంది అవి కోరిక (ఇచ్ఛ)లు ఆకలి (అనాసనమ్ క్షీణత (జర) సామాజికంగా బాగుండాలంటే వీటిని నిరోధించ వలసివుంది దానికి బుద్ధుడు ఆత్మపరీక్ష ఆత్మపరిశీలన (అత్తనవా అత్రవ ఎక్క వేణాలి) అవసరమని చెప్పాడు అందుకు ఆత్మ నియంత్రణ (దమ మానసిక ప్రశాంతత (సమ) లను సాధించాలని బుద్ధుడు చెప్పాడు మనసును స్వాధీన పర్చుకోవడం అనేది బౌద్ధ భిక్షువులకే కాక మామూలు సామాన్యులకు కూడా ఆరోగ్యరీత్యా ఎంతో అవసరమని ఆయన చెప్పాడు ప్రముఖ మానసిక వైద్యులుగా పేరొందిన రాబర్ట్ హెచ్ థోలిస్ బుద్ధుడి గొప్పతనాన్ని సామాజిక రుగ్మతలను తొలగించడానికి ఆయన చెప్పిన మార్గాన్ని గురించి చెప్తూ Across he gu f of twen y-f ve cen u es we seem to hea n the vo ce of he Buddha the express on of essen a y modern m nd

అత్యంతాధునికమైన మనస్సు వ్యక్తీకరించే అంశాలను మనం 25 శతాబ్దాలకు పూర్వమే బుద్ధుడి గొంతు నుండి విన్నాం అని ఆయన మానసిక పరివర్తనతో రుగ్మతలను తొలగించే అత్యంత ఆధునికమైన పద్ధతిని బుద్ధుడు 2500సంవత్సరాలకు పూర్వమే అభివృద్ధి చేశాడని ఆయన మార్గాన్ని కొనియాడాడు అందువల్లే బౌద్ధభిక్షువులు కూడా క్రాంతి దర్శులుగా తమ ధ్యానాన్ని వాస్తవికాంశాల నుంచి కొనసాగించారు ఒక బౌద్ధ భిక్షువు తమ ధ్యానాన్ని ఇలా కొనసాగిస్తున్నాడని దిఘనకాయన చెప్తున్నాడు

బౌద్ధ భిక్షువు మంచి చెడుల విచక్షణ తెలిసినవాడై వుండి తన ఆలోచనకు జ్ఞానానికీ వృక్షధానికీ అభివృద్ధికై ఈ విధంగా ధ్యానిస్తున్నాడు 1 ఈ నా శరీరం భౌతికమైనది అది నాలుగు భూతముల చేత నిర్మితమైనది అది తల్లి దండ్రుల కలయిక నుండి జనించింది నిరంతరం అన్నం చేత రసాల చేత పునః సృష్టి చేయబడుతూ వచ్చింది దాని సహజగుణం అశాశ్వ

1 Robert H Tho es

తత్వం అది అభివృద్ధికీ క్షీణతకూ పాత్ర మైనది ఈ నా చైతన్యం కూడా దానిపైన అధారపడె తదనుగుణంగా పరిణమిస్తుంది (దిఘనకాయం 1-76)[1]

బుద్ధుడు మనిషిని కెవలం భౌతిక జీవిగానేకాక చైతన్యయుతమైన భౌతిక జీవిగా గుర్తించాడు మనిషి అస్తిత్వం చైతన్యంతో పరిపూర్ణమవు తుందని అయన చెప్పాడు

భౌతిక వాదులు మనిషి చైతన్యాన్ని గుర్తించారు పదార్థేతరంగా ఎమీలేదని తేల్చారు భావవాదులు ఆధ్యాత్మిక వాదులు శరీరాన్ని ఇహ పర సౌఖ్య సాధనంగా వ్యాఖ్యానించారు కానీ బుద్ధుడు భౌతికవాదుల చైత న్యసూత్రాన్ని మానవుడికి అన్వయించడంలో మరింత ముందుకు సాగాడు

Wh e the he erodox teache s attemp ed to prov de an ob ec ve exp ana on of he human persona y by focus ng on e her the phys ca body or physc a ac on wh ch they fe t o be eas y and ob ec ve y den t ab e he Buddha here ntrodu- ced consc ousness as an na ena be par of he human person- a y even though s not so ob ec ve y den f ed and ana y- zed Thus he e ec ed the pu e y phys ca s c exp anat on of the human persona y as we as human behav our

బుద్ధుడికి ముందు భౌతికవాద బోధకులు మానవ వ్యక్తిత్వానికి వస్తుగతమైన వివరణను ఇవ్వడానికి ప్రయత్నించారు అందుకు భౌతిక శరీరం పైన గానీ భౌతిక చర్యల పైన గాని దృష్టిని కేంద్రీకరించారు తేలికగానూ వస్తుగతం గానూ గుర్తించే వెసులుబాటును వారు ఉపయోగించుకున్నారు

అయితే బుద్ధుడు చైతన్యాన్నిమానవ వ్యక్తిత్వం నుండి విడదీయరాని అంశంగా పేర్కొన్నాడు అది వస్తుగతంగా కనిపెట్టి విశ్లేషించడం వెంటనే సాధ్యం కాక పోయినప్పటికీ చైతన్యాన్ని మానవ వ్యక్తిత్వం నుండి వేరు చేసి చూడరాదని అయన చెప్పాడు దీంతో కేవలం భౌతికవాద వివరణతో మాత్రమే మానవ వ్యక్తిత్వాన్ని ప్రవర్తననూ అర్థంచేసుకొనే పద్ధతిని బుద్ధుడు తిరస్కరించాడు

---

1 A H s o y of Buddh st ph osophy
Dav d J Ka upahana - page 39

బౌద్ధం ప్రకారం సామాజిక నైతిక ధర్మాన్ని రాజ్యం తన రాజకీయ ఆర్ధిక వ్యవహారాల్లో అన్వయించాలి బుద్ధుడు బ్రాహ్మణుల నుండి సామాన్యుల వరకూ ఒకే విధంగా అనువర్తితమయ్యే సామాజిక నియమావళిని రూపొందించి ప్రవచించాడు

క్రీస్తుపూర్వం ఆరవశతాబ్దంలో బౌద్ధం ఆవిష్కరించబడినప్పుడు ఉత్తర భారతదేశం ఒకరాజ్యంగా కాక అనేక చిన్నచిన్న రాజ్యాలుగా గణతంత్రాలుగా వుంది ఉజ్జయినిలో ప్రజలుఎన్నుకొన్న కొంత మంది పెద్దలు పరిపాలించేవాళ్ళు ఇటువంటి ఉదాహరణలు పాళీసాహిత్యంలోఎన్నో కనపడతాయి బౌద్ధ సాహిత్యంలో ఎక్కడా ఒకరికంటే ఒకరు అధికులు అన్న భావనే కనబడదు బుద్ధుడు రాజ్యపరిపాలనకు సద్ధర్మ వర్తనుడైన వ్యక్తి అర్హుడని పేర్కొన్నాడు రాజ్యానికి నాయకుడిగా వున్నవ్యక్తి అధర్మవర్తనుడైతే ప్రజలుకూడా అధర్మవర్తనులు అవుతారు కాబట్టి రాజుతప్పనిసరిగా బౌద్ధ నియమాలను అనుసరించాలి రాజులక్షణాలను గురించి దిఘనకాయం ఈ విధంగా పేర్కొంటుంది

రాజు తప్పనిసరిగా ధర్మంపట్ల విశ్వాసం కలిగివుండాలి తన నివాసంలో అందరికి సమానహోదానిచ్చి గౌరవించే ఉదార స్వభావుడై వుండాలి భూత భవిష్యత్ వర్తమాన కాలాలకు సంబంధించిన అంశాలను కార్యకారణ వివేచనతో అన్వయించగలిగిన జ్ఞానవంతుడై వుండాలి రాజుహింసను దొంగతనాన్ని వ్యభిచారాన్నీ మాదకద్రవ్యాలసేవనను తాను త్యజించి ప్రజలకు మార్గదర్శకుడిగా వుండాలి ఒక తండ్రి తన పిల్లల భవిష్యత్తుపట్ల ఎంత ప్రేమగా వ్యవహరిస్తాడో రాజు తన ప్రజల పట్లఅలా వ్యవహరించాలి తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను పీడిస్తూ విలాసవంతంగా గడిపే రాజుల ప్రవర్తనను బౌద్ధం తీవ్రంగా ఖండించింది రాజు అందుకే శిక్షించే వాడుకావని ప్రజలను ధర్మానువర్తులనుచేసి రక్షించేవాడని బౌద్ధం వ్యాఖ్యానించింది

న్యాయ విచారణలో రాజు న్యాయ సూత్రాలకంటే మానవతా దృక్పథానికి ఎక్కువ విలువ ఇవ్వాలని బౌద్ధం పేర్కొంది న్యాయసూత్రాలు

74503

మనిషి కోసం నిర్మితమవుతాయేతప్ప మనిషి న్యాయసూత్రాలకోసం పుట్టడు కాబట్టి న్యాయనిర్ణేతలకు న్యాయసూత్రాల పరిజ్ఞానంతో పాటు మానవ ప్రవృత్తి,ప్రవర్తనానియమాలు తెలిసి వుండాలని బౌద్ధం పేర్కొంది. మనుషులు భౌతిక ఆర్థిక జీవులేకాక అంతకంటే ఎక్కువగా మానసిక జీవులుకూడా కాబట్టి సమగ్ర వివేచనతో న్యాయనిర్ణయం జరగాలని బౌద్ధం చెప్పింది.

ఉజ్జయిని గణతంత్ర ప్రముఖులను ఉద్దేశించి బుద్ధుడు మాట్లాడుతూ ఇలా అన్నాడు.

"పరిపాలకులు నిరంకుశ, నిరాపేక్ష అధికారాలను కలిగివుండటం కంటే సామాజిక నీతి ప్రమాణంగా కలిగిన రాజ్యాంగ నియమావళిని రూపొందించుకొని వానికనుగుణంగా పరిపాలన సాగించాలని ప్రతి విషయంలోనూ సంఘసభ్యులందరు చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ప్రేమ, కరుణ అనే మానవ విలువలు రాజ్య ఆర్థిక విధానంలో ప్రతిష్టించాలని సలహా ఇచ్చారు." (దిఘనకాయం II 73-4) బౌద్ధ సంఘం స్వయం సంపూర్ణమైన పాలనావ్యవస్థగా అభివృద్ధి చెందిన విధానాన్ని గురించి జి. టి. గారేట్ సంపాదకత్వం వహించి 'దసలెగసీ ఆఫ్ ఇండియా' అనే పుస్తకంలో Marquess of zetland ప్రస్తుతం మనం అనుసరిస్తున్న పార్లమెంటరీ వ్యవస్థ ఇంకా అద్భుతమైన పద్ధతుల్లో రెండువేల సంవత్సరాలకు పూర్వమే బౌద్ధ సంఘాల్లో అమలయిందనీ, ఒక గౌరవనీయమైన స్పీకర్ ఉండేవాడనీ, చర్చను ప్రారంభించే సాంప్రదాయం ఉండేదనీ, చీఫ్‌విప్ ఉండేవాడనీ, సభ్యులు చర్చకు తీర్మానాన్ని ప్రతి పాదించడం ఒక సాంప్రదాయంగా వుండేదనీ, ఒక అంశాన్ని సామాజిక నియమంగా మార్చడానికి మూడు సార్లు చర్చ జరిగేదనీ అనంతరమే అది తీర్మానంగా చట్టంగా అమోదించ బడేదనీ పేర్కొన్నాడు.

ఈ ప్రజాస్వామిక దృక్పధాన్ని బుద్ధుడు ఆనాడే సంఘంలో ప్రవేశ పెట్టడం గణవ్యవస్థలో పాతుకొంటున్న రాచరిక భావజాలం మీద గొడ్డలి పెట్టయ్యింది. బుద్ధుడి ధర్మాలు సరళంగా వుంటూనే ఆ ధర్మానికి వ్యతిరేకంగా వుండే వటవృక్షాలను కూల్చగలిగి వుండేవి. మనిషి, మనస్సు, సంఘం, సమిష్టితత్వం, సమానత్వం అనేభావాలు సజీవంగా మనగలిగాయి.

వాటి వ్యక్తిత్వం ఎలపడి ప్రజలమనసుల్లో నాటుకొని సహజపరివర్తనతో ప్రజలు సామాజిక కార్యకలాపాల్లో భాగస్వాములయ్యేట్టు చేశాయి

అందుకే బుద్ధుడు నాధర్మం నిరాశావాదం కాదు అది దు ఖాన్ని గుర్తించమని చెపుతుంది దాన్నితొలగించే విషయాన్ని కూడా నొక్కి చెబుతుంది దానిలో ఆకాంక్ష లక్ష్యం వున్నాయి దాని ఉద్దేశం అవిద్య (అవిజ్జ) ను తొలగించడం అవిద్య అంటే దుఃఖమున్నదన్న జ్ఞానం లేక పోవుటయే అని తనధర్మాన్ని వివరించాడు

బుద్ధుడి ధర్మాన్ని స్వీకరించిన వారిలో రెండు రకాలకు చెందిన వారు ఉండేవారు మొదటి రకం భిక్షువర్గం రెండవ రకం ఉపాసన వర్గం ఈరెండు వర్గాలకు వేర్వేరు నియమాలు ఉండేవి అయితే జీవన విధానం ధర్మాచరణలో ఇద్దరికీ భేదం లేదు బౌద్ధ దీక్షకు తన దగ్గరకు వచ్చిన వారి సిద్ధపాటునుబట్టి బుద్ధుడు భిక్షువులుగానో ఉపాసకులగానో స్వీకరించేవాడు

భిక్షువు విధిగా బ్రహ్మచారియై స్థిర నివాసం లేనివాడై బౌద్ధ ధర్మ ప్రచారం గావిస్తూ సంచరిస్తూ వుంటాడు భిక్షువుకు ప్రతిజ్ఞలుంటాయి వాటిని ఉల్లంఘిస్తే భిక్షు స్థాయిని కోల్పోతాడు భిక్షువుకు స్వంత ఆస్తి వుండకూడదు

అయితే ఉపాసకులు గృహస్తులై వుండవచ్చు బౌద్ధం ఆదేశించిన నియమానుసారంగా జీవితాన్ని గడపాలి ఉపాసకుడు తాను శ్రద్ధపడి కోరుకున్నప్పుడు భిక్షువుగా మారవచ్చు భిక్షువులతో బౌద్ధసంఘం ఏర్పడింది ఉపాసకులు సామాజికులై వుండేవారు

బుద్ధుని బోధనలతో ఉత్తేజితులైన వారు ఎంతోమంది భిక్షువులుగా మారి బౌద్ధసంఘాలను ప్రజాస్వామిక విలువలతో అభివృద్ధి చేశారు మరెందరో స్త్రీ పురుషులు ఉపాసకులుగా మారారు బుద్ధుడు కులం మతం స్త్రీ పురుష ధనిక పేద తేడాలేవీ లేకుండా అందరికీ సమానంగా తనదీక్షను ఇచ్చి ప్రతి మనిషికి ఒకే రకమైన విలువను

ఇచ్చే ప్రజాస్వామిక జీవన విధానాన్ని ౨౫శతాబ్దాలకు పూర్వమే మన భారత భూభాగంలో అమలుచేశాడు

అన్ని వర్గాల ప్రజలు బుద్ధుడ్ని అనుసరించడానికి తాపత్రయపడ్డారు

బుద్ధుడు ఒక వ్యక్తిగా వ్యవస్థగా సంఘంగా సమధర్మంగా సంస్కృతిగా తాను జీవించిన కాలంలోనే ఖండ ఖండాంతరాలు తనవైపు చూడగలిగేంత ప్రతిభావంతంగా సమతాధర్మాన్ని ప్రవచించాడు ఆనాడు ఉచ్ఛనీచ తేడాలులేకుండా, బుద్ధం శరణం గచ్ఛామి అనకుండావుండలేని పరిస్థితి ఎర్పడింది బుద్ధం శరణం గచ్ఛామి నుండే సంఘం శరణం గచ్ఛామి ఆవిర్భవించింది ఆవేపు సాగిపోదాం

# ధమ్మ పదం - దార్శనిక మార్గం

ప్రపంచ దర్శనాలన్నింటిలో అత్యుత్తమైంది ఆదర్శమైంది దార్శని కమైంది మానవుణ్ణి అగ్నిపుటంలో వేసి సువర్ణంలా తీర్చిదిద్ది మానవ మనుగడకు నూతన మార్గాన్ని నిర్మించింది ధమ్మపదం ఇందులో పేర్కొన బడని అంశంలేదు మానవునకు సమాజం పరిసరాలు వ్యక్తిత్వం పంచేంద్రియాలు మనసు సుఖం దుఃఖం నీతి వర్ణతత్వం ఉచ్ఛనీచాలు ఉన్మాదం సన్మార్గం శాంతి అన్ని విషయాలు లోతుగా ఉదాహరణాత్మకంగా పరిశీలించ బడ్డాయి మానవుడు తన్ను తాను వెలిగించుకోటానికి ఒక మహోజ్వల ధార్మిక కాంతి పుంజం ధమ్మ పదంలో ఉంది ప్రతి మనిషి మరొక మనిషిని అవమానించే నిర్దించే అణిచివేసే సమాజానికి ప్రత్యామ్నాయంగా ప్రతి మనిషి తన్నుతాను జయించే తన్నుతాను నియంత్రించుకునే నిగ్రహించుకునే నిర్మించుకునే సూత్రాలు ధమ్మపదంలో ఉల్లేఖింపబడ్డాయి మహోదాత్తమైన శైలి సహజమైన నియమాలు నీతినిబద్ధమైన సూత్రాలు మానవత్వ పరిమళాలు ఇందులో గుభాళించాయి కాగితపుపూలలా కృత్రిమంగా కాకుండా నిర్మలమైన నదీప్రవా

హంలా సజీవ జలంలా అవిప్రవహించింది ఎందరికో జ్ఞానతృష్ణ తీర్చింది ఆ ధమ్మ పదం ఖండఖండాంతరాల వరకు విర్మించబడటానికి కారణం ఆచ రణలో నుండి ప్రభవించడమే ఆచరణేదానికి ఆయుస్సు బుద్ధుని ప్రతిమాట ఆచరణ నుండి ఉద్భవించింది కఠోరమైన జీవన మార్గం సత్యనిష్టమైన జీవిత శైలి ఆయన్ని ప్రబోధకుడిగా నడిపించాయి ధమ్మపదం బౌద్ధసారం మానవునికి తగిలించబడిన అన్నిసంకెళ్ళను ఛేదించింది మానవుణ్ణి బంధవిము క్తుణ్ణి చేసింది నవ్యంగా తీర్చిదిద్దింది

ధమ్మపదం పాళిభాషలో రచించబడింది పాళీ ఆనాటి సామాన్య జన భాష సంస్కృతం తరువాత ఆభాషను అణిచివేయడానికి ప్రయత్నించింది బుద్ధుడు పాళీలోనూ మగధలోనూ తనబోధనలను అందించాడు రాజాస్థానా లకే పరిమితమైన సంస్కృత భాషలో బుద్ధుడు బోధించలేదు పైగా ఆభాషను ఈసడించి అది మృతమవుతుందని చెప్పాడు ఏ జాతికైనా తమ నిత్యవ్యవ హారంలో చేసిన బోధలే సజీవస్రవంతులవుతాయి అవి జనంలో నుండి పుట్టి జనాన్ని ప్రభావితం చెస్తాయి బుద్ధుడు తన బోధల్లో కరుణ రసార్ద్రమైన భావా లను వెలువరించడంతో అతని చుట్టు ముట్టారు ముందు ప్రజలు వెంబడించిన తరువాత అంత పురాలు కూడా కదిలివచ్చాయి ఆయన భావాల్లో గాంభీర్యంతో పాటు సౌందర్యం కూడా ఉంది బుద్ధుని బోధనల లయాత్మక సాహితీ రూపమే ధమ్మపదంగా రూపొందింది ఇందులో ఇరువై ఆరు అధ్యాయాల్లో నాలుగు వందల ఇరవైమూడు గాథ లున్నాయి ఈ ధమ్మపదం ప్రభావం ఆ తరువాత వచ్చిన భారతీయ మతాలన్నింటి మీద పడింది హిందూ ధమ్మ గ్రంథాలుదీనికి ప్రత్యామ్నాయ సూత్రాలతో మానవ సమాజాన్ని అమానవీక రించిడానికి ప్రయత్నించాయి భగవద్గీత వంటి రాజ్య హింసకు సంబంధించిన గ్రంథాలు ధమ్మ పదానికి వ్యతిరేకవాదాన్ని ప్రబోధం చేయడానికి ప్రక్షిప్తం చేయబడ్డట్టివే ధర్మ గ్రంథాలకు ప్రత్యామ్నాయంగా అధర్మ గ్రంధాల నిర్మా ణాన్ని వారుగావించారు గీతను ధమ్మపదానికి ప్రత్యామ్నాయంగానే ప్రక్షి ప్తంగా భారతంలో చేర్చారు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ కొశాంబి "రెండు పెద్దసైన్యాలు పరస్పరం తలపడ్డానికి సిద్ధమై రథాలు బరిలోకిదిగిన తరువాత నైతికతత్వంపై సుమారు మూడు గంటల పాటు ఉపన్యాసం చెప్పడమే చాలా అసంగతంగా ఉంది

కనుక 'గీత' ఆ తరువాత చేర్చబడినదేకాని ప్రాచీన గ్రంథం కాదు. తక్కువ పరిమాణంలో ఉన్నపాత గ్రంథాన్ని విస్తరించడం వల్ల తయారైనది కూడా కాదు. ఇది తయారైన చాలా శతాబ్దాల తరువాత గాని దీనికి ప్రాముఖ్యత రాలేదు. తామే చెప్పే మాటలను కింద వర్గాల జనం వినాలి. ప్రాచీన యుద్ధగాథలను, వీరగీతాలను వినడానికి వాళ్ళు చాలా ఇష్టపడతారు. అందువల్ల పురాణాలను తిరిగిరాయడంకన్నా కొత్తగా రాసి పాతవని బొంకడం కన్న తమ సిద్ధాంతాలను ఇతిహాసాల్లో ఇరికించి చెప్పడం బ్రాహ్మణులకు సులభ పద్ధతిగా కనిపించింది.

ప్రాకృత భాషలు పెక్కు ప్రాంతీయభాషలుగా విడిపోతుండిన కాలమిది. పైవర్గాలవారు సంస్కృతాన్ని ఉపయోగించడం ఎక్కువవుతున్న కాలం సన్యాసులు, వ్యాపారులు ఉపయోగించిన వ్యావహారిక భాష (వింగ్వాఫ్రాంకా) లో నేకుషానులు, శాతవాహనులు శాసనాలు వేయించారు. కానీ క్రీ.శ. 150 సం॥ తరువాత కొత్త రాజులు ముఖ్యంగా రుద్రదమనుని వంటి విదేశీయులు తమ విజయాల గురించి ఆడంబరమైన సంస్కృతంలో రాయడం మొదలు పెట్టారు. వారికి సంస్కృతంలో ప్రవేశం ఉండడం కూడా వారిగొప్పతనంలో భాగమైంది. బౌద్ధులు కూడాసామాన్య ప్రజల భాషలో బోధించాలన్న తమగురువు మాటలు విస్మరించి సంస్కృతం పుచ్చుకున్నారు. 'అశ్వఘోషుని' రచనల వంటి మతపరమైన ఉద్రేక భరితనాటకాలు, కావ్యాల్లో ప్రామాణిక సంస్కృత సాహిత్యంలో ఉచ్ఛదశ మొదలైంది. ఆనాటి ప్రభువర్గం సంస్కృతంలో ప్రవేశం సంపాదించింది.

పాత గ్రంథాల్లో ఒక కథనో, ఉపకథనో ప్రక్షిప్తంగా చేర్చినా ఎవరూ అభ్యంతరం పెట్టేవారుకాదు. అసలు మహాభారతం సంగతేమిటి? సంజయుడు ధృతరాష్ట్రునికిలా చెప్పాడని జనమేజయునికి వ్యాసుడు చెప్పాడు. వ్యాసుడిలా చెప్పాడని నైమిశారణ్యంలో ఉగ్రశ్రవుడనే కవిగాయకుడు తనచుట్టూ చేరిన ఋషులతో చెప్పాడు. కనుక బ్రాహ్మణులు గీతప్రామాణికత్వం బాధపడలేదు. దాని వల్ల తామాశించినంత ప్రయోజనం చేకూరదని మాత్రం అసంతృప్తి చెందారు. అందుకే 14 వ (అశ్వమేధ) పర్వంలో మరో 'అనుగీతను' చేర్చాడు. కృష్ణుడు భారత యుద్ధానికి ముందు తనకు చెప్పిందంతా మరచిపోయానని, మళ్ళీ చెప్పాలని అర్జునుడు అడుగుతాడు. కృష్ణుడు దాన్నిమొత్తం

జ్ఞాపకం చేసుకోవడం తనకు కూడా సాధ్యం కాదంటాడు. దానికి బదులు రెండో 'గీత' పేరిట పరమ వెత్త మాట్లాడతాడు. కాకపోతే ఇది బ్రాహ్మణులను ఆకాశానికెత్తేస్తుంది. ఈనాడు దాన్నెవరూ చదవరు. దాన్ని మొదట 'గీత' తో పోల్చడానికి వీలులేదు. అయినా సవరణ కర్తలు అది ఆనాడెంతో అవసరమని భావించారు. ఈ విధంగా 'భగవద్గీతలు' అనుగీతలు సృష్టించారు. బౌద్ధంలో కూడా బ్రాహ్మణులు చొరబడి బౌద్ధ సూత్రాలను, కథలను సంస్కృతీకరించ చూశారు. ప్రజలభాషను దెబ్బతీసి గుప్తులు మళ్ళీ సంస్కృతాన్ని హిందూ సంస్కృతిని పునర్వ్యవస్థీకరించ ప్రయత్నం చేశారు. బౌద్ధంలో ఆచరణాత్మకమైన నిర్మాణాత్మక సూత్రాలను వైదిక హిందూ అసమభావ జాలం సామాన్య ప్రజల మనోగతం నుండి తొలగించ లేక పోయింది. అవి సదా కృత్యాలుకాగా ఇవి కేవలం అభూత కల్పనలు. బౌద్ధ సూత్రాలు ప్రజల బలహీనతలు తొలగించగా, వైదిక పురాణ గాథలు ధర్మసూత్రాలు ప్రజల బలహీనతలను బలపర్చడానికి ప్రయత్నం చేశాయి.1.

అందుకే ధమ్మపదం నిరంతర అధ్యయనం చేయవలసిన జీవన ధర్మ సూత్ర నిధి. హిందూ అధర్మ భావ జాలంపై యుద్ధం చేయడానికి ఓడించడానికి ఇదే సరైన ఆయుధం. ధమ్మ పదానికి 'మాక్స్ ముల్లర్' ఇంట్రడక్షన్‌లో ఇలా వివరించాడు.

"The title of 'Dhammapada' has been interpretedt in various ways. It is ambigeous word and has been accepted as such by the Buddhists them selves. Dhamma has many meanings. Under one aspect it means religion, particularly the religion taught by Buddha, the law which every Buddhist should accepted and observe. Under another aspect Dhamma is virtue, or the realisation of the law"2

ధమ్మ పదం అనేపదం అనేక విధాలుగా అనేక అర్థాల్లో వర్ణించబడుతుంది. 'ధమ్మ' అనే పదానికి అనేక అర్థాలున్నాయి. బుద్ధుడు ప్రబోధించిన

1 భగవద్గీత - చారిత్రక పరిణామం- డి. డి. కోశాంబి- 6 పేజి
"ఎంక్వైరీ" పత్రిక 1959- సంచిక నుండి తెలుగు అనువాదం

2. The Dhammapada Introduction - (p.l i i i)A collecton of verred (1992)
(Sacred Books of the East, val — 10 — 1

మార్గాన్ని ధమ్మ పథమని కూడా అంటారు ధర్మం యొక్క పునశ్చరణే ధమ్మ పదంగా రూపొందింది

## ధమ్మ పదంలో సూక్తాలు.

ధమ్మ పదంలో మొదటిది యమకమార్గం దానిలో మనస్సు యొక్క ప్రాముఖ్యాన్ని తెలిపారు

A that we are s he resu of what we have hought s founded on ou hough s s made up of ou hough s f a man speaks or ac s w h an ev hough pa n fo ows h m as the whee fo ows the foot of the ox that draws the carr age - 1 చేసే ప్రతి దానికి మనసే ప్రధానమైందని ధమ్మ పదం ప్రబోధించింది మనసే సర్వం మనసే ప్రధానమని ఈ నిర్వచించింది మన చేతలుగా దు ఖాలుగా ఎద్దులగిట్టను వెంబడిస్తున్న బండి చక్రాలుగా ఉంటాయని ధమ్మ పదం చెప్పింది Fo ha ed does no cease by ha red a any t me hatred ceases by Love th s s an o d ru e 2 పగతో పగ చల్లారదు ప్రేమ వల్లనే పగ చల్లారుతుంది ఇది పాత సూత్రమే అనే ధమ్మ పదం ఆ సూత్రాన్నే పదే పదే నిర్వహిస్తుంది ధమ్మ పదంలో ప్రధాన అంతర్వాహిక ప్రేమ అనే సత్యం ప్రేమతో పాటు సత్యాన్ని కూడా ధమ్మ పదం విశ్లేషిస్తుంది they who know tru h n truth and untruth n untru h ar ve at t u h and fo ow true des res 3సత్యాన్ని సత్యంగా అసత్యాన్ని అసత్యంగా తెలుసుకోగలిగిన వాడే జ్ఞానవంతుడు అని ధమ్మ పదం నిర్ధారించింది ధమ్మపదం ప్రధానంగా ఆచరణను నొక్కి చెప్పింది ఆచరణ లేనిదే కర్తృత్వం ఏమీ ఉండదని ధమ్మ పదం వివరించింది

the though ess man even f he can rec te a arge por on (of the aw) but s no a doer of has no share n he pr esthood bu s ke a cowherd coun ng the cows of o hers 4 ఎన్ని ధర్మ

---

b d - 2 Page - 5 5
Page 6-12
Page 8- 9

శాస్త్రీలు పారాలు వల్లించినా అవి ఆచరణలో పెట్టనివాడు ఇతరుల గోవుల లెక్కించే ఆలకాపరి వంటివాడు వాడెప్పటికీ బోధిసత్వుడు కాడు అని ధమ్మ పపం ఆచరణ శీలినే బోధకుడిగా అంగీకరిస్తుంది ఎంత చదివాడు అనేది కాదు ఏమి ఆచరిస్తున్నాడు అనేది బౌద్ధంలో ముఖ్యం

The fo ower of t e aw even f he can rec e on y a sma por on (of the aw) bu hav ng for saken pass on and hatred and foo shness possesses rue know edge and seren y of m nd he ca ng for no h g n th s wor d or tha to come has ndeed a share n the p es hood 1 శాస్త్ర పరిజ్ఞానం కంటే కూడా ధమ్మపదం జీవితంలో ఆచరణ కెక్కువ విలువనిచ్చింది ఆచరించేవాడే బోధకు అర్హుడని అందునా రాగ ద్వేష మోహములను విడిచిపెట్టగలిగిన వాడే శ్రమణులలో ఒకడు కాగలడని ధమ్మపదం పేర్కొంది

బౌద్ధంలో స్థిరత్వానికి స్థిరమతిత్వానికి ప్రాధాన్యం ఇచ్చారు ఈ విషయాన్ని ధమ్మ పదం ఇలా వ్యాఖ్యానించింది By rous ng h m se f by ea nes ness by res ra nt and con ro he w se man may make for h mse f an s and wh ch no f ood can over whe m 2

స్థిరమతిత్వంతో సంయమనంతో కోపరహితుడిగా ఉండి నిబ్బరంగా నిజాయితీగా ఉండే విజ్ఞాన వంతుడు వరదల ధాటికి మునగని దీవిలా ఉంటాడని అలా ఉండగలిగిన స్థిరత్వాన్ని బౌద్ధులు సాధించాలని ధమ్మ పదం బోధించింది

చంచలమైన మనస్సును అదుపులో పెట్ట వలసిన అవసరం ఉందని ధమ్మపదం నొక్కిచెప్పింది మనసుకు చంచలత్వం అనే స్వభావం సహజమైనప్పటికీ దానిపై అదుపును సాధించిన వారే సుఖాన్ని పొందుతారని ధమ్మ పదం పేర్కొంది

s good o ame he m nd wh ch s d ff cu t to ho d n and f gh y rush ng wherever s e h a tamed m nd br ngs happ ness 3 ధమ్మపదంలో మనస్సుకు ఎక్కువ ప్రాధాన్యతుంది మనస్సు అనేక కోరికలు కోరుతుంది అయితే వాటిని నియంత్రించి మనసుకొక గమ్యాన్ని లక్ష్యాన్ని నిర్దేశించుకోగలిగితే అది జ్ఞానానికి మార్గమవుతుంది

---

Dhammapada - chap 1 page 8 20 (శ్లోకం) page 10 – 25 (శ్లోకం)
అప్పమి చేసుహితాం భానమోనో ధమ్మస్సు కోటి అసుధమ్మబారీ
రాగఞ్చ రోసఞ్చ పహాయ మోహం
3 chap p - 12 - 35

ఈ విషయాన్ని విశ్లేషిస్తూ ప్రసిద్ధ బౌద్ధ రచయిత ప్రొ పి లక్ష్మీనరసు ఇలా అన్నారు "సంకల్ప రాహిత్యం మనస్సును నిర్వీర్యం చేస్తుంది రక్ష కుల కొరకై మానవులు ఎదురు చూస్తారు బోధను ఆశించేవాడు తన భవి ష్యత్తుకుతానే అధినాధుడు కావాలి అతడొక సమరశీలయోధుడు దుష్టచింత నలను తన మనస్సునుండి నిత్యం పారదోలే సమరంలో పాలుపంచుకోవాలి దుష్టమైన పునాదులనుండి వచ్చే ప్రమాదాలను భరించి ఎదిరించి ఓడించాలి నిరంతర కృషి ద్వారా సంకల్ప బలం పెరుగుతుంది 1

శరీరాన్ని మట్టి కుండతో పోల్చి మనసును కోటగా ఉపమించి జ్ఞానాన్ని ఖడ్గమని పేర్కొంది ధమ్మపదం తన విజయానికి జ్ఞానమే మార్గ మంటుంది ధమ్మపదం శత్రువు కంటే కూడా పెడదారిన పడిన మనస్సు పెట్టే కష్టాలే మనకు హాని కలిగిస్తుందని ధమ్మపదం పేర్కొంది " ధమ్మపదం విషయ వాంఛలను నిరాకరించింది ఈ విషయాన్ని ఉపమానాత్మకంగా ధమ్మ పదంయిలా చెప్పింది

Dea h car es of aman who s ga he ng f owers and whos, m nd s d st c ed as a f ood car es off a s eep ng v age 2

నిదురిస్తున్న పల్లెను వరదొచ్చి ముంచినట్లు విషయ వాంఛలనే పూల కోసం వెంపర్లాడే చంచల చిత్తుణ్ణి వేటాడి పట్టి మరణం దిగమింగుతుంది. ఆచరణ విషయంలో ధమ్మపదం ఎన్నో సూత్రాలను చెప్పింది మాటలకూ

---

1 know ng hat th s body s (frag e) ke a a and mak ng h s thought f rm ke a fo tress one shou d attack Mara (the tempte ) w th the weapon of know edge one shou d watch to h m when conque ed and shou d never res 1

2 Chap V—page 17—47

చేతలకూ పొత్తులేకుండా ఎన్ని సూక్తులు వల్లించినా ఫలంలేదని అట్టి సూక్తులు రంగు రంగులతో సుందరంగా కనిపిస్తూ సువాసనలేని పూలవలే నిరర్థక మైనదని ధమ్మపదం చెప్పింది

L ke a beau fu f ower fu of co our bu w hou scen are he f n h ru ess wo ds of h m who does not act accord ng y 1 లోని పరిమళం కన్నా సత్పురుషుల మంచితనం మిన్న అని పరిమళం గాలికి ఎదురీదలేదని సత్పురుషులు తమకెదురొస్తున్న అడ్డంకులను తట్టుకొని తమ ఆశయాలను అన్ని దిక్కులకూ ప్రసరింపజేయగలరని ధమ్మ పదం వ్యాఖ్యా నించింది ధమ్మ పదం బౌద్ధుల సిద్ధాంతాలను సామాన్య జనంలోకి తీసుకెళ్ళ డం మీద ఎక్కువ దృష్టిపెట్టింది సామాన్య జనంలోకి సిద్ధాంతాలు ప్రవ హించాలంటే శీలవంతుడై బోధకుడుండాలని మోచశీల పతమ్ గన్ధోమతి దేవేసుఉత్తమో ఆ బోధకుని బోధ సుగంధ పరిమళమై ప్రసరించాలని ధమ్మ పదం చెప్పింది బుద్ధగణం పండితుల మధ్యలో సంచరించడం కాకుండా సామాన్య జనంలోకి బురదలో దారి పక్కన విరిసిన తామర పూవు లాగా సుబోధాల సుగంధాలు అందించాలని ధమ్మ పదం పేర్కొంది

As on a a heap of rubb sh cast upon the h ghway the y w g ow Fu of swee perfume and de ght thus among those who are mere rubb sh he d sc p e of the tru y en ghtened Buddha sh nes for h by h s know edge above he b nded wor d ng

బౌద్ధులు తమ సూత్రాలను ప్రజల మెదడుకు హృదయానికి చేరే భాషలో చెప్పారు అందుకే వారు తీసుకున్న ఉపమానాలు కూడా ప్రజల నిత్య జీవితంలోనివే బుద్ధుని ఆలోచనలు ప్రజల్లోకి ప్రవహించటానికి ఇదే ప్రధానకారణం బుద్ధుణ్ణి వ్యతిరేకించే వారు కూడా ఈ విషయాన్ని అంగీకరిం చారు బౌద్ధాన్ని లోతుగా పరిశీలించిన ప్రొఫెసర్ పి లక్ష్మీనరసు బౌద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించే "భక్తలేమి సెంట్ హిల్లర్ మాటలు ప్రస్తావిస్తూ "ఏసుక్రీస్తును మినహాయించి బుద్ధుని కంటే పవిత్రుడు ఆకర్షణీయమైన మత ప్రవక్త మరొకరు లేరు అన్నారు ఈ విషయాన్ని విశ్లేషిస్తూ ఆయన బుద్ధు

---

2 Chap— V page 18—51
chap - v page - 19 -
58 59
బౌద్ధం అంటే ఏమిటి? లక్ష్మీనరసు– పేజి (7)

ఇలో అత్యున్నత రాజలక్షణాల మౌనుల జ్ఞానసంపద లక్ష్యానికై సర్వం త్యాగంచేసిన వీరుని దృఢ దీక్ష ఇవన్నీ మేళవించాయి. తన పూర్వీకుల మత శాఖలన్నిటిని ఆయన స్పృశించి వదిలి వేశాడు తనకుతానై అత్యున్నత మతాన్ని రూపొందించాడు ఆయన బోధలు లోపరహితాలు అలౌకికమైన అవతార సూక్తులు చెబుతున్నానని ఎప్పుడూ అనలేదు మానవుడు స్వశక్తి ద్వారా నిర్వాణాన్ని సాధించగలడని బాహ్య అలౌకిక శక్తుల అవసరంలేద దృఢంగా విశ్వసించినవాడు తథాగతుడు నిజంగా విశ్వానికి వెలుగు అని బుదుని వ్యక్తిత్వాన్ని దృశ్యీకరింపజెసాడు

పంచేంద్రియాలు ఎవిధంగా భౌతిక అంశాలను అవగాహన తెచ్చుకొ గలవో హృదయం మెదడు కూడా సత్య సూత్రాలను అలా అవగాహన చేసు కోగలిగి ఉంటాయన్ని ధర్మపదం చెప్పింది

ముహూలత్త మపి చేవిఞ్ఞూ పణ్ణతం పయిరుపాసతి
ఖిప్పం ధర్మం విజానాతి జిహ్వా సూపర సం యథా

నాలుక స్పర్శ మాత్రాన్నే ఎవిధంగా షడ్రుచులు గ్రహించగలుగుతుందో వివేకవంతుడు సుజనుల సాంగత్యంతో సత్యపథాన్ని కనుగొంటాడు కూర లతో కలిసి ఉన్న గంటె ఎవిధంగా ఆ సువాసనలను గ్రహించలేదో మూర్ఖుడు జ్ఞానులతో ఎంతకాలం కలిసున్నా అతనికి అజ్ఞానం అబ్బదు కాచనిపాలు పెరుగు కానట్టే అనుభవం కూడా మరగాలి మూర్ఖుడి కోరికలు ఎక్కువ అతనిలోని మూర్ఖత్వం అతనిలో పాట మరిస్తున్న మంచి తనాన్నంత అణిచి వేస్తుంది అతడు తనస్థాయికి మించిన కీర్తికై పాకులాడుతాడు అతడు తన వాళ్ళల్లో కాకుండా అన్యుల్లో మాన్యుడనిపించుకోవాలని తాపత్రయపడ్తాడు అందుకే ధమ్మపదం మూర్ఖత్వాన్ని నిరసించింది

తన్ను తాను మనిషి ఎలా శిల్పించుకోవాలో ధమ్మ పదం నేర్పింది ఆ మనిషే వక్తగా ప్రవక్తగా ప్రబోధకునిగా పరివ్రాజకునిగా నిర్వాణం

వైపు ఎలాపోగిపోవాలో కూడా ధమ్మపదం చెప్పింది ఒక వ్యవసాయదారుడు కాలువనీరును పొలాలకెలా ప్రవహింపజేస్తాడో ఒక విల్లును చేసే వఁడంగి ఎలా వెదురును వంచుతాడో అలాగే ఉన్న తన్ను తాను శిల్పించు కుంటాడు

ధమ్మ పదంలో ఉపమానాలు సామాన్య ప్రజల జీవన సంస్కృతి నుంచి తీసుకున్నాడు అందుకే అవి ప్రజల గుండెలకు హత్తుకుంది లోతైన నదిలో నీరు నిశ్చలంగా ఉన్నట్లే లోతైన హృదయం గలిగిన మనుషుల్లో కూడా భావాలు నిశ్చలంగా ఉంటాయి ధమ్మపదం ప్రధానంగా ఉచ్చ నీచ భావాలను ఈసడించింది మానవులు అందరూ ఒకటేనని చాటి చెప్పింది దానికి స్థితప్రజ్ఞకావాలని నేను ఒకడి కంటే అధికుణ్ణి అనేభావాన్ని విడనాడాలి బోధకుడైన వాడు తన చిత్తక్లేశాలను జయించాలి అని ప్రబోధించింది

బోధకుని జ్ఞానం వల్ల గ్రామమైనా అడివైనా కొండైనా అతడు నివసించు ప్రదేశమేదైనా అది రమణీయ మవుతుంది బౌద్ధులు జేయు బోధల్లో వ్యర్థ పదలాలిత్యం కంటే అర్థవంతమైన పదజాలమే ఉంటుంది అది సమాజాన్ని మేల్కొలుపుతుంది యుద్ధ వీరుడంటే శతృవులతో గెల్చినవాడు కాదు తన్ను తాను గెలిచినవాడు

యో సహస్సం స హస్సేన సఙ్గామే మానుసేజినే
ఎకంచ జేయ్య మత్తానం సవే సఙ్గామ జుత్తమో

జీవించడ మంటే వంద సంవత్సరాలు ఎతకటంకాదు చరిత్రను సృష్టించే విధంగా ఒక్కదినం జీవించినా అదే నిజమైన జీవితమవుతుంది కుండలో పడుతున్న ఒక్కొక్కచినుకు కొంత కాలానికి కుండను నింపినట్లే మనం నిర్లక్ష్యంగా చేస్తున్న చెడ్డపనులు ఒక్కొక్కటీ పెరిగి మనల్నే ముంచేస్తాయి పరుషమైన సంభాషణ వల్ల నీకుస్నేహితులు ఒనగూడరు మృదువైన సంభాషణే మిత్రుల్ని సమకూర్చగలుగుతుంది

---

ఉదకంహి నయన్తి నేత్తికా దామం నమయన్తి ఉసుకారా నమయన్తి తేజనం అత్తానం దమయని పణ్డితా.

ధమ్మపదం సహస్సవగ్గో -6 (పేజి-54)

ధమ్మ పదంలో శరీరాన్ని మరణాన్ని తాత్వికంగా విశ్లేషించాడు నశ్వరమైన శరీరంకోసం ఇతరులను పీడించడాన్ని ధమ్మపదం నిరసించింది శరీరానికి కండలు పెరగడం ముఖ్యంకాదు జ్ఞానం పెరగాలి నీలో బలహీనతలనే దుర్గఘడున్నాడు వాణ్ణి ముందు నీవు కనుగొనాలి ఆ తరువాత వాణ్ణి నిర్జించాలి ఆత్మ నియంత్రణం అవసరమని ధమ్మపదం ప్రబోధించింది నువ్వు మంచి చేయదలిస్తే నీకు కష్టాలెదురవుతాయి వాటిని అధిగమించడమే నీముఖ్య దర్శనం నీవు ముందు నిన్ను నీవు వెలిగించుకొని సమాజాన్ని వెలిగించడం నేర్చుకోవాలి బౌద్ధమార్గం క్లిష్టమైనది సాహసవంతంగా బౌద్ధ భిక్షువు త్రిచరణాలనుతప్పక పాటించాలని ధమ్మపదంచెప్పింది

మోచ బుద్ధఞ్చ ధమ్మఞ్చ సంఘఞ్చ సరణంగతో
చత్తారి అరియసచ్చాని సమ్మప్ప ఞ్ఞాయ పస్సతి - 2

ఈ సూత్రాలను అనుసరించనివారు ఇహపరమైన కోర్కెల్లో ఇరుక్కుంటారని ఈ కోర్కెలు అగ్నివంటివని ఇవి మనిషిని దగ్ధం చేస్తాయని, ప్రేమ శోకానికి మూలమని ప్రేమ వ్యక్తిగతం కాకుండా విశ్వ జనీనం కావాలన్నారు సువ్వొక మార్గాన్ని ఎన్నుకొని అందులో పయనించాలంటే నీకు స్థిరమైన మనసుకావాలి ఆకాశంలో మార్గం ఏర్పడదు (ఆకాసేచ న పదంనత్థి) తలనరవడం ముసలితనానికి చిహ్నం కాదు బుద్ధి ముఖ్యం అలాగే బిచ్చమెత్తితే భిక్షువు కాడు ధర్మ మార్గంలో నడవటం ముఖ్యం మౌనంగా ఉంటే మునికాడు మంచి చెడులను వితర్కించ గలగాలి విద్య వల్లె విద్వాంసుడు కాడు మూర్ఖత్వం వదలాలి అని ధమ్మపదం సుబోధం చేసింది

ధర్మం జీవితసారమైనపుడు ఆచరణాత్మకమైనపుడు జీవన సంఘర్షణలోంచి ప్రభవించినపుడు అది ప్రవహిస్తున్న సెలయేరు అవుతుంది దాని పుట్టుక దాని అంతం ప్రాకృతకం సజీమవుతుంది హిమలయాల నుంచి ఒక నదిపుట్టి సముద్రంలో కలుస్తుంది సముద్రం మేఘాలకు తల్లి మేఘాలు మళ్ళి నదికి పుఱుడు పోస్తుంది అందుకే నది నిత్యం ప్రవహిస్తుంటుంది జననం ఉన్నచోటే మరణం ఉంది మరణం ఉన్న చోటే జననమూ ఉంది

---

బుద్ధ వగ్గో- పేజి - 96

ఈ రెండింటి యొక్క అంత సూత్రమే నిర్వాణం ఈ నిరంతర ప్రవాహ శీలతని సంఘ ధర్మంలో రంగరించింది బౌద్ధం ధమ్మ పథం ఒక మార్గం ఆ మార్గం దుర్గమమైంది సులభమైంది కూడా ప్రయాణికుడు స్వార్థపరుడైతే అది దుర్గమం పయాణికుడు నిస్వార్థపరుడైతే అది సుగమం అలాగే ప్రయాణికుడు బలహీనుడైనా ఐహిక ఇచ్ఛాపరుడైనా భోగలాలసుడైనా హింసా పరుడైనా ఆ మార్గం మరింత జటిలమవుతుంది సామాజికజీవికి సద్ధర్మ పరునికి అచరణశీలికిఅది అయువవుతుంది మనిషి తన్ను తాను జయించుకోడానికి అది ఆయుధమై తన్ను తాను శిల్పించుకోడానికి అది ఉలియై తన్ను తాను చిత్రించుకోడానికి కుంచయై తన నిర్వాణానికి మార్గమవుతుంది ధమ్మ పథం ఒక విముక్తి మార్గం ప్రపంచంలో ఏయే అంశాలు దుఃఖాన్ని కలిగిస్తున్నాయో వాటన్నిటిని విముక్తి చేయగలశక్తి దానికుంది ధమ్మ పదంలోని బోధనల్లో బుద్ధుడు రమ్యమైన ఉపమానాలు పేర్కొన్నాడు తనను బేధించే వాడిని కూడా ధర్మ మార్గంలో నడిపించడానికి బుద్ధుడు ప్రయత్నించాడు డా॥ బి ఆర్ అంబెద్కర్. 1

బుద్ధుడు మరియు అతని ధమ్మం అనే గ్రంథంలో ధమ్మకు మతానికి ఉన్నతేడాను చర్చించాడు మతం విశ్వాసానికి సంబంధించింది ధమ్మం ఆచరణకు సంబంధించింది ధమ్మంలో నీతి ఉంది సామాజికత ఉంది ధమ్మ ఏకలక్ష్యంసౌభ్రాతృత్వాన్ని అలవర్చుకోడానికి ఇది మార్గమని అంబేడ్కర్ పేర్కొన్నాడు ఇది విశ్వజన సోదరత్వానికి మరోపేరని దాని ఇంకోపేరే నీతియని నీతియె ధమ్మం అని అంబేడ్కర్ నొక్కివక్కాణించాడు అంబేడ్కర్ ఈ ధమ్మని మరింత వివరంగా విశ్లేషించాడు స్వచ్ఛత మూడు రకాలని ఆయన చెప్పాడు శారీరక స్వచ్ఛత అనగా హత్యచేయకుండా దొంగతనం చేయకుండా పాపపంకిలమైన జీవితం గడపకుండా ఉండాలని వాక్కులో స్వచ్ఛత అనగా అసత్యమాడకుండా ఉండాలని మానసిక స్వచ్ఛత అనగా సోమరితనం జడత్వం ఉద్రిక్తత దుందుడుకు తనం లేకుండా పరిశుభ్రంగా జీవించాలని అంబేడ్కర్ పేర్కొన్నాడు జీవితంలో

1 ఇక్కడ పాపానికి అర్థం ఇంద్రియ సుఖాలు బుద్ధుని బోధనల్లో పాపం లోక సంబంధమైనది పరలోకాన్ని ఉద్దేశించిందికాదు.

పరిపూర్ణత్వాన్ని పొందడమే ధమ్మం అని శారీరక మౌఖిక మానసిక పరిపక్వతలో "దమ్మం వల్లే సాధ్యమని అంబేడ్కర్ విశ్లేషించారు వ్యామోహం ధమ్మానికి వ్యతిరేకమని ఈ వ్యామోహమే ధనాశకు అస్కారం కలుగజేస్తుందని ధనాశ మానవ పతానానికి దారి తీస్తుందని ధనాన్ని పోగు చేయాలనే తాపత్రయమే దురాశకు కూడా హేతువని ఈ దురాశ ఎదుటి వాడిని పీడించడానికి మనసును ప్రేరేపిస్తుందని అందుకే మోహానికి మూలమైన మానసిక దుర్బలత్వాన్ని విడనాడాలని అంబేడ్కర్ విశ్లేషించారు ఈ క్రమంలోనే బౌద్ధనీతి ఎంత గొప్పదో వివరిస్తూ బౌద్ధతాత్వికుడు ప్రొ పి లక్ష్మీనరసు తన "ఎసెన్స్ ఆఫ్ బుద్ధిజం లో ఈవిధంగా పేర్కొన్నాడు

The goa of Buddh sm s the freedom f om so row and suffer ng Th s canno be at a ned excep by the des uc on of a se f sh crav ngs The se f as such man fests ts act v y n r shna or g asp ng des re f se f s to be ann h ated tr shna must be suppressed. For the annh a on of an organ rea y cons sts n educ ng the nte va of t me be ween two nh b o y s a es of ha o gan Accord ng y f the se f cons dered as t e organ produc ng sor ow and m se y s o be ann h ated can be effected on y by the nf n e p o o ga on of the s a e n wh ch a t shna or upadana s absen that s o say on y by the con nua avo dance of a ev and the do ng of good 1

దుఃఖం నుండి బాధనుండి విముక్తి నివ్వటమే బౌద్ధమతంయొక్క గమ్యం స్వార్థంలేకుండా ఉండటమే దీనికిమార్గం స్వార్థాన్ని నిర్మూలించాలంటే మనిషిలోని తృష్ణను నాశనం చేయాలి అప్పటికి హిందూ వాదం ఎలంగా వేసిన పునాదులన్నింటికి బౌద్ధం ప్రత్యామ్నాయాన్ని రూపొందిస్తూ వచ్చింది కులస్వార్థం ధనస్వార్థం రాజ్యస్వార్థం అన్ని మరో మనిషిని పీడించేవిగా ఉన్నాయి సామాజిక అంతరాల విషయంలో ధమ్మం స్పష్టమైన లక్ష్యం కలిగిఉంది బౌద్ధంలో కులం అసమానత్వ లేదని చెబుతూ ప్రొ॥ లక్ష్మీనరసు "బూడిదకి బంగారానికి గుర్తించగల తేడా ఉందికాని బ్రాహ్మణుడికి చండాలుడికి అటువంటి తేడా ఏమీలేదు ఎండు కట్టెల రాపిడివల్ల నిప్పు పుట్టినట్లు బ్రాహ్మణుడు పుట్టలేదు ఆకాశంనుండి

1 The Essence of Buddh sm - By Lakshm Narasu Page - 39

గాలిలోనుంచిగాని బ్రాహ్మణుడు ఊడలేదు భూమి పొరలనుండి పీల్చుకుంటూ కూడా ప్రభవించలేదు బ్రాహ్మణులు తల్లిగర్భంనుంచి చండాలుడు పుట్టినట్లుగానే పుట్టారు మానవులందరికి అవసరాదాయం ఒకే విధంగా ఉంటుంది వారు వేరు వేరు జాతులుగా ఎలా పరిగణింప బడతారు ప్రకృతి మానవుల మధ్య ఉన్న ఎ ప్రత్యేక అసమానతలనైనా ప్రకృతి విభేదిస్తుంది

బ్రాహ్మణలనే వారు ప్రత్యేకంగా భారతదేశంలోనే కనిపిస్తున్నారు చుట్టుపక్కల దేశాల్లో బ్రాహ్మణులనే వారు కనిపించరు ధనికులైనవారు యజమానులుగాను పేదలు బానిసలుగాను కనబడతారు భారతదేశంలో క్షత్రియులైనా వైశ్యులైనా శూద్రులైనా ధనవంతులైతే బ్రాహ్మణులు కూడా వాళ్ళ అజ్ఞలకోసం ఎదురు చూస్తారు వారి అవసరాలు తీర్చుకొనే దానికోసం వారికంటేముందు లేచి వారు విశ్రమించే వరకు వేచి వుంటారు కాఎట్టి బ్రాహ్మణులు ఆపాదించుకున్నట్లుగా తామే అగ్రకులమనటం ఉత్త మాట

ఈ అధికృత భావాన్ని పోగొట్టడానికి బుద్ధ ధమ్మ ఒక బలమైన ప్రయత్నం చేసింది మానవ సంస్కృత నిర్మాణంలో అత్యున్నతమైన పాత్ర వహించిన గ్రంథమేదైనా ఉంటే వాటిలో మొదటిది బౌద్ధధమ్మ

ఈ రథాన్ని ముందుకు సాగించిన సిద్ధాంతకర్త కార్యశీలి ఆచరణ కర్త డా॥బి ఆర్ అంబేడ్కర్ అనటంలో అత్యుక్తిలేదు ఈయనకు ఆ బాట చూపినవాడు ప్రొ॥ పి లక్ష్మీనరసు ఈనాటి సామాజిక వాస్తవికతలో ధమ్మపదం నిరంతర అధ్యయన గ్రంధం కావాలి బౌద్ధ సంస్కృతిని సూత్రాలని వ్యక్తిత్వాన్ని ధమ్మపదం ఆవిష్కరించింది కనుకనే అది చరిత్రలో దార్శిసానాన్ని ఈనాటికి నిలుపుకొని ఇంకా ఇంకా ప్రజల్లో పతిఫలిస్తూఉంది

b d - 71

# బౌద్ధం కులనిర్మూలనా దర్శనం

బౌద్ధ దర్శనం కులం పునాదుల్ని పెకలించడానికి ప్రయత్నం చేసింది హిందూ ప్రత్యామ్నాయం సృష్టించడమంటే కులానికి ప్రత్యామ్నాయాన్ని సృష్టించడమే తథాగతుని దృష్టిలోఎక్కువ తక్కువ భేదాలు లేవు పండిత పామర భేదాలు మంచివారు చెడ్డవారు అనే భేదాలు ఆయనకు లేవు అయన శిష్యవర్గం ఈవిషయాన్ని ఆచరణలో చూపారు

ఆనందుడు ఆశిష్యుల్లో ముఖ్యుడు ఆనందుడు ఒక సారి దారిన వెళుతూ మాదిగ కులానికి చెందిన అమ్మాయి నీళ్ళ తోడుకుంటుండగా ఆమెను తాగడానికి మంచినీళ్ళు అడిగాడు ఉన్నత కులాలకు చెందిన వారు మాదగ్గర నీళ్ళు తాగితే కలుషిత మౌతారని అనుకొంటారు కదా అంది ఆనందుడు సోదరీ నీకులాన్ని గురించి అడగడం లేదు నీవు తోడుకుంటున్న మంచి నీళ్ళ గురించి అడుగుతున్నాను అన్నాడు చండాల యువతి సంతోషం పటలేక ఆనందునికి తాగడాని

నికి మంచినెప్పు ఇచ్చింది ఆనందుడు ఆ నీళ్ళుతాగి కృతజ్ఞతలు చెప్పి తన దారిన తాను వెళ్ళాడు కాని ఆ అమ్మాయి ఆనందుణ్ణి వెంబడించి బుద్ధుడున్న స్థలానికి చేరుకొంది

ఆ ఆనందుని వెంట వచ్చిన యువతికి కళ్ళు తెరిపించి తన శిష్యురాలిగా బుద్ధుడు చేసికొన్నాడు

ఈ అమ్మాయిని చేర్చుకొన్నందుకు బ్రాహ్మణులు రాజులు క్షత్రియులు బుద్ధుడేదో తప్పపని చేశాడన్నట్లు అడగడానికి వచ్చారు బుద్ధుడు వారికి కులభేదాల గురించి వివరించడానికి కొన్ని ఉదాహరణలు ఇస్తాడు బ్రాహ్మణుడు సహజంగానే జన్మిస్తాడు అతనికి ప్రత్యేక జననం లేదు అందరు మానవులకు లేని ప్రత్యేక అంగాలు ఏమైనా బ్రాహ్మణునికి వున్నాయా? భూమిలో పుట్టిన ప్రతివానికి ఏదోరకమైన ప్రతిభ వుంది కదా స్నానం బ్రాహ్మణుణ్ణి పవిత్రపరిస్తే అదేస్నానం శూద్రులను ఎందుకు శుభ్రపరచదు నీళ్ళు బ్రాహ్మణుణ్ణి అందరినీ కడిగినట్లె కడుగుతున్నాయి కానీ అదనంగా కడగటం లేదు కదా అలాగే నిప్పులో తగలబడటంలో ఒక కులంలో పుట్టడం వలన ఏదైనా తేడా వస్తుందా? ఉన్నత కులంవాడైనా నీచకులం వాడైనా రెండు చెక్కలను రాపిడిచేస్తే ఒకే రకమైన మంట వస్తుంది కానీ మంటలో తెడాలేమైనా వుంటాయా?

కులాంతర వివాహాలు జరిగినపుడు పుట్టెపిల్లలకు మానవ లక్షణాలు లేవా? గుర్రాన్ని గాడిదని సంకరంచేస్తే మ్యూల్ జంతువును తెప్పించుటకు సాధ్యం అయ్యింది మానవుల్ని అనేక జాతులుగా విభజించడానికి ఆధారాలున్నాయా?

ఒక మంచి బ్రాహ్మణుడంటే పురాణాల్లో ప్రావీణ్యత ఉండడమని చెప్పారు కర్మకాండ మంత్రాలు సహితం రానివాడు దానాలు చేయడానికి అర్హుడుగా ప్రకటించబడుతున్నాడు ఒక మనిషి యొక్క పవిత్రత అపవిత్రత అనేవి అతని ప్రవర్తన వలన మనకు తెలుస్తుంటే వంశం జననం అనే అంశాలకు తావెక్కడుంది? మొక్కల్లో కాని

కీటకాల్లో కాని, పాములు, చేపలు, పక్షుల్లో గాని వాటిజాతికి సంబంధించి ప్రత్యేక గుణాలు కలిగి వుంటాయి. కాని మనుషుల్లో అజాతి విభజన కనిపించడం లేదు. జుట్టు గాని, పుర్రెగాని, చర్మవర్ణంగాని, స్వరపేటికలోగాని మరే ఇతర శరీర భాగాల్లోగాని జాతివ్యత్యాసాలు తేడాలు కనిపించడం లేదు. ఉత్పత్తిలోగాని జననంలో గాని మానవులందరూ ఒకే రకంగావుంటారు. వైవిధ్యం ఒక వృత్తి వద్దరే వస్తుంది. అది వారు సృష్టించుకొంది. కొందరు రాజులు, కొందరు దొంగలు, కొందరు పండితులు, కొందరు వర్తకులు తమ వృత్తులలో జీవిస్తున్నారు. ఒకే కులంలోని వ్యక్తులు కూడా అనేక వృత్తులను చేపడుతున్నారు. బ్రాహ్మణులలో సహితం రకరకాల వృత్తులలో వున్నారు. వైద్యులుగా కొందరు, మంత్రగాళ్ళుగా కొందరు, వ్యవసాయ దారులుగాను, వర్తకులగాను, బానిసలగాను, భూస్వాములు గాను, వరకట్నమే వృత్తిగా గల వారిగాను, దాతలు గాను, జ్యోతిష్కులు గాను, పండితులు గాను, ఇతరులపై ఆధారపడి జీవించేవారు గాను, దొంగలు గాను, భిక్షకులు గాను, బతకడం లేదా! అనిబుద్ధుడు ప్రశ్నించాడు.

"Have we not among the Brahmans ysicians; necromancers; musicians; merchants; agriculturists owning cattle, poultry and slaves; wealthy landholders wh give much wealth as the portion of their daughters, and receive much when their sons are married; butchers who kill their animals and sell their flesh: those that provide gratification for the lust of others, those who tell lucky hours; those who sit dharana; those who live like savages in the wilderness; those who get their livelihood after the manner of those who break into houses to steal, beggers with long hair, dirty teeth, immense nails filthy bodies and heads covered with dust and lice; and those who profess to be released from all desires and to be ready to release others also. 1"

తథాగతుడు వారితో ఇంకా ఈ విధంగా అన్నాడు. "నిశితంగా పరిశీలించినట్లైతే, రాజకుమారుని శరీరానికి, బానిస శరీరానికి వ్యత్యా

The Essence of Buddhism - By Lakshmi Narasu Page 72

సమేమీ కనిపించదు జ్ఞానం కలిగిన వాడు పేద వాడైనా గౌరవించ బడతాడు ఎక్కువ తక్కువ కులాలు గాని బ్రహ్మ ఏకైక పుత్రునిగా పవిత్రమైన బ్రాహ్మణుడు పరిగణింప బడటంగాని వట్టి మాట నాలుగు కులాల్లో పుట్టిన వారు సమానమే

నిజానికి ఎవరు చండాలుడవుతాడో చెబుతూ బుద్ధుడు—"He s a Chanda a who che shes ha ed who ormen s and k s v ng be-ngs who stea s or comm s adu tery who does no pay h s deb-ts Who ma trea s aged pa en s o fa s to suppor them who g ves ev counse and h des the t u h who does no re u n hosp -ta y no ende who exa s h mse f and debases o he s who gno es the v ues of o he s and s jea ous of the r success 1

ఎవడు అందరి చేత ద్వేషింపబడతాడో ప్రాణులను హింసించి చంపి క్రూర ఆనందాన్ని అనుభవిస్తాడో దొంగతనాలు అవినీతి అప్పులు ఎగవేయడం వృధాప్యంలో వున్న తల్లి దండ్రులను నిర్లక్ష్యం చేయడం, చెడుసలహాలిచ్చి నిజాన్ని కప్పి పుచ్చడం వంటివి చేస్తాడో వాడు చండాలుడవుతాడు పుట్టుక చేతగాక ప్రవర్తనచేత చండాలుడన బడాలి ఈ ఉపదేశంలో బుద్ధుడు ప్రధానంగా మానవుడు తన ఆచరణ వ్యక్తిత్వం వల్ల ప్రభాసించాలని పుట్టుకకు అగ్రకులాన్ని ఆపాదించడం అశాస్త్రీయమైన పద్ధతని జీవించడానికి భయపడెవాడు జీవన సంస్కృతిలోనుంచి నూత్న వెలుగుల్ని ఆవిష్కరించు కోలేక తన జననమే తన అగ్రత్వానికి ప్రతిభకు మూలమని ప్రచారంచేసు కుంటాడు నిజానికి తనను జీవింప జెసుకుంటూ మరొక జీవిని జీవింప చేయగలిగిన పునరుత్పత్తి లక్షణమున్న చండాలుడే నిజమైన మానవుడు ఇతరుల శ్రమను దోచు కొనే పరాన్నభుక్కులు ఎవరి శ్రమను దోచుకుంటున్నారో వారికంటే అధికులు ఎలా అవుతారని బుద్ధుడు ప్రశ్నించాడు.

No by b h does one become an ou cas e no by b h one become a Brahman by deeds one becomes an ou cas e by deeds one becomes a b ahman

The Essence of Buddh sm - By Lakshmi Na asu Page 73

మానవుడికి మానవత్వం కేంద్ర బిందువని అమానవత్వాన్ని మాన తత్వాన్ని న్యూనతపరచే నిమ్నోన్నత పరచే బలహీన పరచే వైరుధ్య పరచే సంక్షుభిత పరచే సంకుచిత పరచే ఎ ఆలోచన అయినా సిద్ధాంతమైనా బోధైనా మానవ దు ఖానికి అది మూలమవుతుందని ఈ దు ఖ నిర్మూలనకు ఆచరణాత్మకంగా ముందుకు సాగాలంటే ఈదుఃఖానికి పునాదియైన వ్యవస్థను పునర్నిర్మించాలని బుద్ధుడు బోధించాడు

బోధ వృధకు కారణం కాకూడదని బోధ ఒక ఔషధమని అది మాన వుడు అవమాన పరంగా గాయ పడినపుడు ఆ గాయాన్ని మాన్పగల్గి ఉండా లని అందుకే ఆ నందుణ్ణి వెంబడించిన ప్రకృతికి బౌద్ధ దీక్ష ఇచ్చావని అ ఔషధ మీయడమే కాని అపచారం చేయడం కాదని బుద్ధుడు విశ్లేషించాడు ప్రతిభ నైపుణ్యం శ్రమ సృజన లేని జాతులు పండితులుగా చెలామణి అవడానికి బ్రాహ్మణ శబ్దాన్ని సృష్టించాయని బ్రహ్మజ్ఞాన మంటే వాస్తవేతర జ్ఞానంగా వాళ్ళు అర్ధం చెబుతున్నారని వాస్తవం పదునైందనీ అది అభూ తాన్ని అంతం చేస్తుందని ఆలోచనకు మూలభూతమైన శరీరాన్ని వ్యామో హాలకు కేంద్రం చేయడం ధర్మం కాదని బుద్ధుడు చెప్పాడు

అందువలన బోధలో హెచ్చుతగులుండ కూడదని కులభావం మాన వులకు తగదని బుద్ధుడు చెప్పాడు బౌద్ధ సాహిత్యంలో - జీవించి వున్న మానవుడు విజయశిఖరాలకు చేరాలంటె కులంతో ఎటువంటి సంబంధం లేదు అని చెప్పబడింది

They exp ess daas n he Buddh st c te a ure ra se the fee ngs that cas e has noth ng to do e her w h ma er a Success n fe or w h reward af er dea h

అయితే జాతక కధల్లో బుద్ధునికూడా కులం ఆపాదించ బడిన కథలు ప్రచారంలోకి వచ్చాయి ఒకానొక కధ ఆధారంగా బుద్ధుడు తన పూర్వ జన్మలో క్షత్రియుడుగానో బ్రాహ్మణుడుగానో పుట్టడానికి నిర్ణయించుకునే సమయంలో క్షత్రియునిగా పుట్టాలనే నిర్ణయించు కున్నట్లు చెప్పబడింది

---

1 Caste and RACE N ND A G S Ghurye page 70

కారణం క్షత్రియులు బ్రాహ్మణుల కంటే అధిక వర్గంగా పరిగణించబడ్డారు ఒక బౌద్ధ గ్రంథంలో బుద్ధునికి బ్రాహ్మణ బాలుడైన అతని శిష్యుడు అంబత్తు నికి జరిగిన సంభాషణలో అంబత్తుడు ఈ విషయాన్ని గ్రహించినట్లు తెలు స్తుంది ఒక క్షత్రియునికి బ్రాహ్మణ యువతికి జన్మించిన పుత్రుణ్ణి బ్రాహ్మ ణులు బ్రాహ్మణ కులానికి చెందిన వాడిగా స్వీకరిస్తారు కాని క్షత్రియులు సమాన స్థాయిగల క్షత్రియులుగా స్వీకరించరు

లలిత విస్తార అనే గ్రంథం బోధిసత్వులు చండాల రథకార వేణు కార కుక్కుస వంటి తక్కువ కులాల్లో జనించారని పేర్కొంది బ్రాహ్మ ణులు క్షత్రియులు అను రెండు వర్ణాల్లోనే బోధిసత్వులు జన్మిస్తారని అం దులో పేర్కొన బడింది ఆరోజుల్లో గురువులుగా బ్రాహ్మణ లేదా క్షత్రియ పండితులనే అంగీకరించేవారు బుద్ధుడు జన్మించే కాలానికి క్షత్రియ గురువు ల్నే పండితులుగా అంగీకరిస్తున్నారు అందువలన క్షత్రియ వర్ణంలోనే బుద్ధుడు జన్మించాలను కొన్నట్లు మరో కథ వలన తెలుస్తుంది ఒక జాతక కథ ప్రకారం ప్రతిభ వున్నవాడు తన కులాన్ని పట్టించుకోడు తన ప్రతిభ తోనే ముందుకువెళతాడు వ్యక్తి సామర్థ్యం అతని ప్రవర్తన ప్రజ్ఞపై ఆధార పడి వుంటుంది

జాతక కథల్లో కొన్ని బుద్ధుని వ్యక్తిత్వానికి భిన్న మైన కథలున్నాయి అవి బుద్ధుని కుల నిర్మూలనా వాదాన్ని భేదిస్తున్నాయి బుద్ధుని మీద అను కూలంగా ప్రతికూలంగా జరిగినంత చర్చ మరే చారిత్రక వ్యక్తిమీద జరగ లేదు బ్రాహ్మణ వాదులకు మూలమైన కులం పునాదిని కూల్చే బుద్ధుని ప్రయ త్నం హిందూ సమాజాన్ని కుదిపి వేసింది అందుకే బుద్ధుని మీద కూడా అనేక కల్పిత కథలు అల్లి ప్రచారం చేశారు బ్రాహ్మణ వాదుల్లో వున్న ప్రత్యే కత ఏమిటంటె వారు తమ వాదం కంటె కూడా ప్రత్యర్థుల వాదాన్ని బ్రాహ్మణీకరించడంలో ఒక వ్యూహం ప్రకారం శ్రద్ధ తీసుకొంటారు ఎదురు లేకుండ వారిని ధ్వంసం చేసే వ్యక్తిత్వం ఎదిగితే ఆవ్యక్తిత్వాన్ని సొంతం చేసుకోవడం కోసం ముందు ఆ వ్యక్తిత్వానికి లోబడి ఆరాధించి లొంగ దీసుకొని తరువాత తమ అవతారాల్లో కలుపుకొంటారు బ్రతికున్న

కాలంలో ఆ వ్యక్తిత్వం వీరికి లోపపడు కాబట్టి మరణించిన వెంటనే ఆ వ్యక్తిత్వాన్ని చుట్టుముట్టి అవతారం చేసి అవ్యక్తిత్వానికున్న ప్రత్యేకతను తొలగిస్తారు

ద్వేషం కౌర్యం కక్ష వాళ్ళ నిత్య కృత్యం ప్రతి అవతారం ఎవరినో శిక్షించడానికే జనించింది ఆ నిర్జింపబడిన వాళ్ళు ఎవరోకాదు వాళ్ళు ఆనాటి దళిత నాయకులె రావణాసురుడు దావిడ నాయకుడు బలి చక్రవర్తి దళిత రాజు వాలి గిరిజన రాజు ఇలా అనార్యులలో ప్రసిద్ధి చెం దిన వారిని చంపడమే ధ్యేయంగా వైదిక దేవుళ్ళ వ్యవహరిస్తే బుద్ధుడు అందుకు భిన్నంగా ఒక మనిషి మరొక మనిషి చంపడం అనే అంశాన్నే కాక ఒక జీవి మరొక జీవిని చంపడం హింసిచడాన్ని నిరసించాడు ఈ ధర్మమే కులాధిపత్యనిర్మూలనకు మూలభూతమైన సిద్ధాంతమైంది బుద్ధుడు తన వ్యక్తిత్వాన్ని ప్రేమతో సౌజన్యంతో అభివృద్ధి చేసుకొన్నాడు తన అనుయాయులు తన మార్గంలో నడవడానికి సంబంధించిన నియమావళిని స్పష్టంగా సూత్రీకరించాడు బుద్ధుని ధర్మచక్రం కులాతీతమైంది మానవతా పూర్ణమైంది బౌద్ధంలోతైన జీవనవ్యవస్థ కలిగిన వుద్యమం అందులో జీవి తం సంఘం మానవత్వం పెనవేసుకొని నడచాయి కులం అనేది పునాది నుండి హిందువులు నిర్మించారు కాబట్టి బౌద్ధం సామాజిక వ్యవస్థను మొత్తంగా పునర్నిర్మించే ప్రయత్నంచేసింది బౌద్ధానికి వున్న ఆయుపట్టు ఆచరణసూత్రం ఆచరణలో ప్రబలమైన శక్తిగా మారుతుంది బుద్ధుడు ముందు ఎఅంతరాలు లేని మానవసమాజాన్ని ఆవిష్కరించడంకోసం ఆయన కొత్త సామాజిక నిర్మాణానికి ఆచరణాత్మకమైన కార్యక్రమాన్ని ప్రతిపాదించాడు సంఘం అంటె కులరహిత సంఘమే అలాగేధర్మం అంటె కులరహిత ధర్మమే అప్పటిహిందూ ధర్మసూత్రాలన్ని కులం పునాదులను గట్టి పరచడానికి పూనుకొన్నట్టివే అయితే బౌద్ధం మానవధర్మం ద్వారా హిందూదేవుళ్ళకు ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించగలిగింది బుద్ధుడు హిందూదేవుళ్ళ హంతకులు బుద్ధుడు అహిం ప్రత్యామ్నాయం కాగలిగాడు హిందూదేవుళ్ళ హంతకులు బుద్ధుడు అహిం సామూర్తి బౌద్ధంలో కూడ కులంజోరబడిన సందర్భాలు వున్నాయి అయితె అది హిందూవాదుల కుతంత్ర వలన జరిగిందని చెప్పవచ్చును.

బౌద్ధ దర్శనంలోని అంతస్సూత్రం నిర్మూలనమే. అందుకే బౌద్ధాన్ని కులనిర్మూలనా దర్శనం అనవచ్చును. డా॥ బి. ఆర్. అంబేడ్కర్ అందుకే కులనిర్మూలనను సాధించడంకోసం బౌద్ధధర్మ దీక్షను పొందారు. నేను హిందువుగా పుట్టినా, హిందువుగా మరణించనని ఆయన తాత్వికంగా చెప్పారు. కులనిర్మూలనా వాదాన్ని విజయవంతం చేయడానికి అంబేడ్కర్ బౌద్ధదర్శనాన్ని కులనిర్మూలనా దిశగా మరింత శక్తివంతంచేసి 'బౌద్ధధమ్మ' అనే పేరున ఆధునికయుగానికి అందించారు.

ఆ బౌద్ధ ధర్మమార్గమే
నూతన సమాజ నిర్మాణానికి ఆయువు.

# అశోకుని బౌద్ధదర్శనం

మౌర్యసామ్రాజ్యంలో బౌద్ధం ఒక దార్శనిక విప్లవాన్ని రగిలించింది మౌర్యులు తమ పరిపాలనను జీవితాన్ని ఆచరణను పెనవేసుకు నడిపారు అందునా అశోకుడు బౌద్ధ జీవన శిల్పంగా చరిత్రలో నిలిచిపోయాడు ఈ యుగం భారత ఉపఖండ చరిత్రలో నూత్న అధ్యాయాన్ని తెరిచింది రక్తస్రవంతులకు ఆనకట్టలువేసి మానవ దర్శనాన్ని విస్తృత పరచింది

అలెగ్జాండర్ భారత ఉపఖండంపై దండెత్తి తిరిగి వెళ్ళిన తరువాత భారతదేశం మొట్ట మొదటిసారిగా సమైక్యం చెందింది ఇది క్రీ పూ సుమారు 317 నుండి 293వరకు మౌర్యవంశస్థాపకుడు చంద్రగుప్తుని వలన వేయబడింది అర్థశాస్త్ర రచయితగా చెప్పబడిన కౌటిల్యుడు చంద్ర గుప్తు ని మంత్రిగా వున్నాడు చరిత్రలో యీ గొప్పతనమంతా హిందూ చరిత్రకారులు ఆయనకే ఆపాదించారు సిరియానుండి చంద్రగుప్తుని ఆస్థానానికి పంపబడిన మెగస్తనీసు రచనలు గ్రీకుదేశంలో లభించాయి ఇవి ఆనాటి చరిత్ర అధ్యయనానికి బాగా ఉపకరించాయి

అశోకుని కాలంలో మౌర్యవంశ వైభవం ఉన్నత శిఖరాలనందుకొంది భారతదేశ చరిత్రలో మొట్ట మొదటి సారిగా బలమైన కేంద్రప్రభుత్వాన్ని నిర్మించటంలో అశోకుడు విజయం సాధించాడు ఆసియాఖండం అంతటిలో మౌర్యవంశం కాలువలు రహదారులు నిర్మించింది ఇది బౌద్ధధర్మ వ్యాప్తికి కూడా ఉపకరించింది అశోకుడు చెక్కించిన అనేక శిలాశాసనాలపైన ఆయా ప్రాంతీయభాషలలో పాలనా శాసనాలతోపాటు బౌద్ధధర్మం కూడా పెనవేసుకు పోయింది ఆచర్యా ఆ తరువాత ఎచ్చిన భారతీయ పాలకులకు మార్గదర్శకమైంది రాజంటే క్రూరంగా ప్రజలను అణచివేసే స్వభావం కలవాడు కాదని రాజు ధార్మికశక్తి కలిగివుండాలని ప్రవచించి అశోకుడు ఆర్యరాజులకు భిన్న సంస్కృతిని నెలకొల్పాడు

అశోకుడు బుద్ధుని బోధనల్లో రెండు ముఖ్యమైన అంశాలను అధ్యయనం చేశాడు ఒకటి మానవ చైతన్యాన్ని పునరుజ్జీవింప చేయటం రెండవది మానవ సమాజాన్ని పునర్నిర్మించటం పాళీసూత్రాలలో బుద్ధుడు మానవ చైతన్యాన్ని పునర్జీవింపచేసే అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం యిచ్చినట్లు చెప్పబడింది బుద్ధుడు తన బోధనల్లో అప్పటికున్న సమాజాన్ని పునర్నిర్మించే సూత్రాలమీద ఎక్కువ నొక్కు పెట్టాడు ఆయన బోధనల్లో రాజ్యపాలకునికి కావలసిన ప్రజాశ్రేయో వ్యక్తిత్వాల రూపకల్పన గురించి చెప్పబడింది రాజు వ్యక్తిత్వ రూపకల్పననుకూడా ఆయన నూత్న దృక్పధంతో స్రావించాడు బౌద్ధ సామాజిక స్వరూపాన్ని ఆయన తాత్వికంగా బోధించాడు మానవ బౌద్ధిక అనారోగ్యాన్ని బాగుచేయటానికి సంబంధించిన బుద్ధబోధన ఒక సామాజిక ఔషధమని అశోకుడు భావించాడు.

అశోకుడు మానవతా పూర్ణమైన బుద్ధుని బోధనలనుండి తన వ్యక్తిత్వాన్ని సంతరించుకొన్నాడు ఆయన బుద్ధబోధనలను సమకాలీనంగా మలిచాడు బుద్ధుని బోధనలలోని పరిణామశీలత అశోకునికేకాక ఆయా సమకాలీన దార్శనికులకు ఆయాకాలాల్లో సమాజానికి అన్వయించె పాలనాన్ని కలిగించింది బౌద్ధ దర్శనం నుండి అశోకుడు సుగుణమైనదానిని దర్శనంగా సద్గుణ శూన్యమైన దానిని చెడుగా గుర్తించాడు కాని మంచి చేయటాన్ని కష్టంగాను, చెడు చేయటాన్ని సులువుగాను భావించాడు అందువల్ల రాజ్యం చట్టాన్ని మంచిని కలిగించటానికి చేయాలని రాజ్యం ప్రజలకు సంతోషాన్ని సమకూర్చాలని భావించాడు

For k ng Asoka aw nden t es tse f w h good (sadhu) ev s a ack of v tue (apunna) But s d ff cu to accomp sh wh e ev s easy to do For th s reason the s ate mus assume the task of mak ng aw or good respected The s ate mus br ng happ ness to ts sub ec s ' 1

రాజ్యవిధి నిర్వహణనేది చట్టానికంటే బలమైన నైతిక శక్తిగా అశోకునిచేత గుర్తింపబడింది రాజులకు వారిపాలనా యంత్రాంగాన్ని రెండు సరైన సిద్ధాంతాలను అశోకుడు అందించాడు మొదటిది ప్రజలను బాధించి కాకుండా రంజింపజేసి వారిలో పరివర్తన తీసుకురావడం పాలి తుల శరీరాలను పీడించడంవలన ఏ ధర్మాన్ని బోధించలేము వారి మన స్సులను జయించటం ద్వారానే అదిసాధ్యం నైతిక పరివర్తన అనేది బుద్ధికి హృదయానికి సంబంధించిందికాదు మనస్సు బుద్ధిపై సాధించే విజ యం దేహం ప్రసాదించే విజయంకంటే విలువైంది

రెండవ సిద్ధాంతం ఏమిటంటే నిజమైన పాలన హృదయాలకు సంబం ధించింది కాని భౌతిక రాజ్యానికి సంబంధించిందికాదు అనేది ఈ విధంగా అశోకుడు జీవితంలో ప్రతి దశలోను నైతిక విలువలను ఆదేశ సూత్రా లుగా ప్రతిష్టించాడు జీవిత నిత్య కృత్యాలను రాజకీయాలను తాత్వికంగా రూపొందించగలిగాడు

Ashoka tr ed o nsta Mora y as the govern ng pr nc - p e force n every sphere of fe and to sp r tua ze po cs and ndeed a fe s act v t es H s new dea s and doo nes express themselves n a new anguage a va ety of erms nvented by h m to nd ca e the new measures and ns u ons n wh ch these had mater a sed 2

అశోకుని నూతన భావాలు సిద్ధాంతాలు ఆయన అత్యాధునికంగా అన్వేషించిన భాషలో బోధించబడ్డాయి వానితోపాటు ఆయన రూపొందిం చిన కొన్ని ప్రమాణాలు సంస్థలద్వారా ఆచరణీకృతమయ్యాయి అశో

1 IND AN HAJ ME NAKAMURA PAGE-94
Moti a Banars dass Pub shers p va e L m ed DELH 1989

2 Asoka - Radha Kumud Mooker
Mo a Bonarsidass Pub shers pr va e LTD De h
Page 74 - 1995

కుడు బౌద్ధతత్వాన్ని ప్రచారం చెయడానికి కనిపెట్టిన పదాల్లో ధర్మమహా ధర్మయాత్ర ధర్మలిపి ధర్మనియమ ధర్మశ్రావణ ధర్మఘోష ధర్మ స్థంభ ధర్మసంబంధ ధర్మ సంస్థవ ధర్మసంవిభాగ ధర్మానుగ్రహా ధర్మ దాన ధర్మమంగళ ధర్మవిజయు అనేపదాలు ముఖ్యమైనవి అంతవరకు పరిపాలన పదజాలంగావున్న హిందూ పారిభాషిక పదాలకు ప్రత్యామ్నాయంగా అశోకుడు – రూపొందించగలిగాడు ధర్మంతోనే ప్రజ లను సంతోషంగా కాపాడాలని, రక్షించాలని పాలించాలని అశోకుడు తన అభీష్టాన్ని పలుసందర్భాలల్లో వ్యక్తపరచాడు. అలాగే ప్రజలుకూడా ధర్మంపై ఆధారపడాలని ధర్మంపట్ల భక్తిగలిగి వుండాలని భావించాడు సద్గుణ సంపన్నమైన నైతిక జీవనాన్ని అశోకుని శాసనాల్లో ధర్మ అనే పేరుతో రూపొందించటం జరిగింది ఈధర్మం సంకుచితమైన పరిధిలో కాకుండా విశ్వజనీనంగా అన్వయించడానికి అనువైనదిగానూ అన్ని సిద్ధాం తాల సారంగాను రూపొందించబడింది అంతేగాక ఆనాటి అన్నిమతాలను ఈ ధర్మబోధ అధిగమించగలిగి ఒక నూత్న మార్గాన్ని నిర్దేశించ గలిగింది ఇది చరిత్రలో ఆవిర్భవించిన మొట్టమొదటి విశ్వజనీనమైన సిద్ధాంతం ఆదిమ జాతుల్లోకూడా అశోకుని ధర్మబోధ ప్రవహించడానికి కారణం ఆర్యే తరమైన మానవధర్మం కావడమే ఈ విషయమై చెబుతూ రాధాకుముద్ ముఖర్జీ తన అశోక అనే గ్రంధంలో ఇలా పేర్కొన్నారు

We can now eas y understand how the dharma propo- und equa y among the w d tr bes the unsubducd borders of h s emp re among a c asses and ranks of soc ety Fo owers of d fferent see s and denom nat ons ma es and Fema es house- ho de s and asce cs among he c v sed peop e s of He es st c k ngdoms n the wes 1

ఇంతేగాకుండా సెక్యులర్ భావరూప కల్పనకుకూడా అశోకుడుఆద్యుడు లాల్ మన్‌జోషి అశోకుని సిద్ధాంతాల గురించి చెబుతూ స్వతంత్ర భారత దేశంలో సంక్షేమరాజ్యం లౌకికరాజ్యాల భావనలు అశోకుని ధర్మబోధనల నుండే జనించాయని అన్నారు రాజకీయపాలన వీలైనంత స్వేచ్ఛా యుతంగా వుండాలంటే లౌకిక భావన అవసరం అన్నాడు. సంకుచిత

1 b d page-176

సిద్ధాంతాలకు లోబడ వలసినట్లుగా ఎలవంత పెట్టకుండవుండే వ్యవస్థనుగూర్చి అశోకుని లౌకికతత్వం ప్రభోదిస్తుంది అశోకుని రాచరిక వ్యవస్థ సంక్షేమ రాజ్య భావనకు మూలమైంది

అశోకుడు తనధర్మానికి అనుగుణంగా భారతదేశమంతానూతన నిర్మాణానికి పూనుకొన్నాడు ఆయన అనేక బౌద్ధ నగరాలు స్థూపాలు విహారాలు స్తంభాలు శిలాశాసనాలు నిర్మించాడు దివ్యవదనుడు అశోకుని నిర్మాణాలను గూర్చి అతని శిష్యుడైన ఉపగుప్తునితో ఈ విధంగాచెప్పారు

Those p aces wh ch were n hab ed by ne ord Buddha thos sha v s t wo sh p and mark w h memor a s for bene f of emo e prosper y 1

బుద్ధుడు విహరించిన ప్రదేశాల్లో నేను తిరిగి పూజించి స్మృతిచిహ్నాలుగా ఆ ప్రదేశాల్ని చిరస్మరణీయాలుగా రూపొందిస్తానని అశోకుడు నిర్ణయం తీసుకున్నాడు అశోకుడు రెండు బౌద్ధ నగరాలను నిర్మించాడు కాశ్మీర్ ముఖ్య పట్టణమైన శ్రీనగరం అందులో ఒకటి శ్రీనగరంలో 500 బౌద్ధాశ్రమాలు నిర్మించాడు ఈ విధమైన సమాచారం కల్హనుడు రచించిన రాజతరంగిణి మన కందిస్తుంది కల్హనునికి ముందే కాశ్మీర్‌ని అశోకుడు బౌద్ధానికి దానం చేశాడని YUANCHWANG పేర్కొన్నాడు ఈ చైనా యాత్రికుడు వందకి పైగా కాశ్మీరులోని బౌద్ధవిహారాలను సందర్శించాడు రెండవ బౌద్ధనగరంనేపాల్‌లో వుంది అశోకుని కుమార్తె చారుమతి, ఆమెభర్త దేవపాలుడు ఆనగరంలో స్థిరపడి బౌద్ధాశ్రమాన్ని నడిపించారు దేవపట్నంలో అశోకుని సందర్శనానికి చిహ్నంగా నాలుగు స్థూపాలు నిర్మించబడ్డాయి అశోకుడు నగర నిర్మాణంలో ఒకనూత్న పద్ధతిని అనుసరించాడు అంతకంటే స్థూపనిర్మాణంలో విన్నాణం చూపించాడు ఆ స్థూపాలు పర్వత శిఖరాలంత ఎత్తువుండేవని ప్రజలు కథలు కథలుగా చెప్పుకొనేవారు మొగిలిపుత్రస్సాని అశోకుడు ఈవిధంగా ప్రశ్నించాడు 2బుద్ధుడు ప్రబోధించిన ధర్మసారం ఎంతవిస్తృతమైంది అని అందుకు

1 The s ud es n he Buddh s c cu ture of nd a
La man Josh page-363

2 Ashoka - RadhaKumudMooke - Page 79

ఆయన 84000 భాగాలుగా విభజింపవచ్చు అనిజవాబు చెప్పాడు. వెంటనే దీనికి గుర్తుగా 84వేల విహారాలను దేశవ్యాప్తంగా నిర్మిస్తానని వాగ్దానం చేశాడు అశోకుడు. ఈ ఎనభై నాలుగువేల విహారాలనుగూర్చి పాహియాన్‌కథ విభిన్నంగావుంది. బుద్ధుని మరణానంతరం ఆయనకు చిహ్నంగా ఆయన అస్తికలపై నిర్మించబడిన ఎనిమిది స్థూపాలను అధిగమించడానికి ఈ ఎనభై నాలుగువేల విహారాలను అశోకుడు కట్టించాడని, ఈ అస్థికలు ద్రోణ అనే బ్రాహ్మణునిచేత పంచబడటం అశోకునికి యిష్టంలేదని అందుకే అశోకుడు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడని పాహియాన్ వివరించాడు. అశోకుడు ఏక శిలాస్తంభాలు నిర్మించటంలో కూడా చాలా గొప్పవాడు. పాహియాన్ ఇటువంటివి ఆరుస్తంభాలు గుర్తించాడు. వాటిలో రెండు శ్రావస్తిలోని జీతవన విహార ముఖద్వారంలో చూశాడు. మరొకటి సంకాస్య (Sankasya) లో వుంది. ఈస్తంభం ఏబదిక్యూబిట్స్ ఎత్తువుంది. ఈ స్తంభంపైన సింహం చెక్కబడివుంది. బుద్ధుని నాలుగు చిత్రాలుకూడా ఈ స్తంభంపైన చెక్కబడ్డాయి. పాహియాను కుశనగరంనుండి వైశాలికి వెళ్ళే మార్గమధ్యంలో నాలుగవస్తంభాన్ని కనుగొన్నాడు. ఐదవది పాటలీపుత్రంలోను, ఆరవది అదేప్రాంతంలోను కనుగొన్నాడు. ఈ స్తంభాలు ముప్పది అడుగులకు తగ్గకుండా పైన సింహం చెక్కబడివున్నాయి.

యువాన్‌చాంగ్ Yuanchwang పదిహేను స్తంభాలు గుర్తించాడు. వాటిలో ఐదారు ఇప్పటికీ గుర్తింపబడుతున్నాయ్. సంకస్స (Sankassa) లోని స్తంభం వంకాయరంగులో చాలాదృఢంగావుండి శిఖరాన గర్జిస్తున్న సింహంతో విలసిల్లుతూవుంది. శ్రావస్తిలోని జీతవన విహారంలోని స్తంభాలను కూడా ఆయన గుర్తించాడు. కపిలవస్తు దగ్గరలో ఒకస్తంభంవుంది. దానిపై సింహాలు చెక్కబడి వున్నాయి. కనకముని రూపములోవున్న బుద్ధుని బొమ్మలు చెక్కబడిన మరొక స్తంభం కపిలవస్తు దగ్గరలోనేవుంది. బుద్ధుడు చనిపోవటానికి గల కారణాలుకూడా ఈ స్తంభంపైన చెక్కబడివున్నాయి. లుంబినీలోవున్న స్తంభంపైన గుర్రంబొమ్మ చెక్కబడివుంది. ఐతే యిది యువాన్‌చాంగ్ సందర్శించే సమయానికే శిథిలావస్థలోవుంది. కుశీనారా స్తంభంమీద బుద్ధుడు చనిపోవడానికి గల కారణాలు చెక్కబడి వున్నాయని ప్రతీతి. సారనాథ్‌కు వెళ్ళేదారిలోవున్న స్తంభం అకుపచ్చ

ఎలువరాతితో నిర్మించ ఎడివుంది కుశీనారలోని మరో స్తంభం బుద్ధుని అవశేషాల గురించిన కధకలిగి వుందని ప్రతీతి బుద్ధునికి జ్ఞానోదయం కలిగిన తరువాత మొదటిబోధ సారానాథ్‌లో చేసినదానికి చిహ్నంగా సారనాథ్‌లో 70అడుగులఎత్తుగల కాంతివంతమయినస్తంభంనిర్మించడివుంది

మహాపాల స్థూపానికి ముందుభాగాన శిఖరాన పులిని కలిగివున్న స్తంభంవుంది వైశాలిలోని స్తంభం ఎబది అడుగుల ఎత్తులో శిఖరాన సింహం గర్జిస్తుంది ఈ స్తంభంతోపాటు బాక్రావద్ద స్తంభాన్ని కాన్నింగ్ హామ్ (CANN NG HAM) మొట్టమొదటిసారిగా కనుగొన్నాడు పాటలీ పుత్రంలోని రెండవ స్తంభం పదిఅడుగుల ఎత్తులోనే వుంది రాజగృహ లోని స్తంభంమాత్రం యాభై అడుగుల ఎత్తులో ఒక ఎనుగును శిఖరాన కలిగివుంది

ఈ స్తంభాలు బౌద్ధసంస్కృతిని ప్రదీప్తం చేయటమేగాక హిందూ వైదిక వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలిచాయి బౌద్ధచరిత్రకు ఇవి సాక్ష్యా ధారాలయ్యాయి ఈ స్థూపాలు బౌద్ధ శిల్పకళా వైదుష్యానికి నిర్మాణ చాతుర్యానికి మానవ దర్శన ప్రచారానికి గుర్తులుగా నిలిచాయి

అశోకుని వ్యక్తిగత మతంగా బౌద్ధాన్ని ప్రకటించుకున్నాడు దీనికి అతని రాజశాసనాలు ఆధారాలుగా వున్నాయి బౌద్ధాన్ని పాటిస్తూ అశోకుడు తన జీవితశైలిలో అనేక మార్పులు తెచ్చుకొన్నాడు బౌద్ధమతానికి సంబం ధించిన ధర్మక్షేత్రాలను సందర్శించటం జంతువులను రక్షించటం రాజ ప్రసాదంలో జంతుబలి నిర్మూలనా శాసనాలను రూపొందించటం జంతు వులను బాధించే ఎటువంటి వినోదక్రీడలు జరగకుండా గట్టిబందోబస్తు చేయటం బౌద్ధమతానికి సంబంధించిన పవిత్రమైన స్థలాలను కాపాడటం బుద్ధుని జనన మరణదినాలు మరియు ఇతరము ముఖ్యమైన దినాలను అధి కారిక సెలవుదినాలుగా ప్రకటించటం సంఘప్రయోజనాల నిమిత్తం ధర్మ మహామాత్రలను నిర్మించటంవంటి కార్యాలను అశోకుడు నిర్వర్తించాడు.

అశోకుడు రాజశాసనాల్లో ఎనుగుబొమ్మను చెక్కించటం అనేదానిని ప్రారంభించాడు రాజప్రసాదంలో మాంసాహారం తినకూడదని శాసనం కూడా చేశాడు ఐతే ఆచరణలో ఇది సాధ్యంకాలేదని ఒకవాదంవుంది

t may be noted that he d d rot become an abso u e Vegeta an even af e h s conve s on H s mea de s m ed o he esh of an e opes and peacocks even n 258 B C so n s x yea s af e h s conve s on t s mportan o note ha accord ng o Buddhaghosa 1

రాధాకుముద్‌ముఖర్జీ ఈవిషయాన్ని సి డి ఎటర్జిసుండి తెసుకున్నారు ఎమైనా ఒక చక్రవర్తి అహింసను పాటించటానికి తీవ్రమైన ప్రయత్నంచేసి దీర్ఘకాలికంగా లక్ష్యాన్ని చేరి వుండవచ్చని ఈ వ్యాఖ్యానెుతుంది అశో కుడు ఎవదశల్లో బౌద్ధాన్ని ఆచరించాడనే దాన్ని గూర్చి భిన్నవాదాలున్నాయి రొమిల్లాథాపర్ ఈ విషయాన్ని "మీాక్షిస్తూ తన ప్రసిద్ధగ్రంథం అశోక అండ్ ద డిక్లైన్ ఆఫ్ ది మౌర్యాస్" అనే గ్రంథంలో ఇలా అన్నారు

Many v ews hawe been exo essed on he exac na ure of Asoka s n e p e a on o Buddh sm some h stor ans a e of he op n on ha he ac ua y become a buddh s monk fo a sho pe od of h s fe o he s be eve ha he was a bh kkhuga ka E an n e med ate pos ve be ween an upasaka and a bh kku The bh kkhuga ka was a house ho de who fo ce a n pe ods wou d ve n a monast y a sys em pe m ed by Buddh sm Th s has n u n ed o a con ove sy ove he e m sangham upaga a used by the k ng on h s ed c s f he d d become a monk fo a sho pe o d Then wou d na ura y refe to th s per od howeve he was neve mo e han a ay fo owe then h s app oach ng the sangha m gh be o ns uc on o a d n re g os mat e s and not necessar y as a tempo a y monk has a so been sugges ed tha Ashoka was the ecc es as ca head of the samgha bu h s sugges on ema ns unp oven Ashoka s po ca pos on was so st ong hat he sang ha wou d have we comed h s ac ve n e est espec a y as he was pe sona y a be eve Bu t s c ea that he d d not ega d h mse f as the ecc es as ca head desp e h s o d nances o the sangha f om the fact that he was no espons b e fo summon ng and d ec ng he wo k of so mportant on ns u on to Buddh sm as he Th rd Buddh s Counc he d a pa a put a 2

1 Ashoka - RadhaKumudMookhe page v 26
2 AshoKa And the Dec ne of he Mau y as page 48

అశోకుడు బౌద్ధానికి ఇచ్చిన వ్యాఖ్యానాన్ని గురించి అనేక సమీక్షలు జరిగినాయి తన జీవితంలో కొంత కాలం పాటు అశోకుడు యదార్థంగ బౌద్ధ భిక్షువైనాడని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. మరి కొందరి అభిప్రాయంలో అతనిది భిక్కుగటిక దశ అంటే ఉపాసక భిక్కు దశలకు మధ్యదశ - గృహస్థాశ్రమంలో ఉంటూ కొన్ని సమయాలలో భిక్కుగటిక విహారములో నివశించేవాడు. ఇది బౌద్ధం సమ్మతించిన పద్ధతే. ఈ అంశం శాసనాలలో అశోకుడు వాడిన సంఘం ఉపాగతే అన్న వాక్యాన్ని గూర్చిన వివాదానికి కారణమైన కొంత కాలం వాడు బౌద్ధ భిక్షువు అయినట్లయితే ఆ సంఘటనకు సంబంధించినదే ఆవాక్యం అయివుండవలె అతడెన్నడూ ఉపాసవకు భిన్నంగా లేక పోతే సంఘాన్ని చేరటం కేవలం ఉపదేశార్థం అయివుండవలె లేదా తాత్కాలిక బౌద్ధ భిక్షువుగా మత విషయాలలో సహ యార్థయై సంఘాన్ని చేరి ఉండవలె అశోకుడు సంఘానికి మతాధిపతి అయి నాడని కొందరు సూచిస్తారు కాని అందుకు ఋజువులేదు రాజకీయంగా బలమైన స్థానం ఆక్రమించి ఉన్నందున వ్యక్తిగతంగా బౌద్ధంలో విశ్వాస మున్న వాడైనందున క్రియాశీలమైన అతని ఆసక్తిని బౌద్ధ సంఘం హర్షించి ఉంటుంది సంఘానికి శాసనాలు జారీచేసినప్పటికి పాటలీపుత్రంలో మూడవ బౌద్ధ సంగీతిని సమావేశ పరచినప్పటికీ దానికార్యక్రమాన్ని నిర్వహించే ముఖ్య బాధ్యతను వహించనందున అశోకుడు తనను సంఘమతాధిపతిగా పరిగణించుకోలేదని స్పష్టమవుతుంది అని రొమిల్లాథాపర్ అన్నారు అయితే అశోకుని బౌద్ధ ధర్మ దీక్షగురించి అయనే స్వయంగా బౌద్ధ సంఘానికి నేను విబద్ధంగా వున్నానని చెప్పుకున్నాడు తనకుమారుడు కుమార్తె సంఘంలో ప్రత్యక్షంగా పనిచేశారు ఇన్ని చారిత్రకాధారాలులభ్యమవుతున్నా అశోకుడు బౌద్ధుడు కాదని బ్రాహ్మణ మతస్థుడైన హిందువే అని వాదించారు టిబెటన్ చరిత్ర కారుడైన తారానాథుడు అశోకుడు తాంత్రిక బౌద్ధుడని వ్రాశాడు. కొందరు అశోకుని ధమ్మ బౌద్ధ హిందూమతసారమని, కొందరు కాదు హిందూమత ప్రత్యామ్నాయమని వాదించారు .రొమిల్లాథాపర్ ఈ వాదాలను సమీక్షిస్తూ అనుకూలమూ ఆచరణీయమునై నైతికంగా ఉన్నతమైన జీవిత విధానాన్ని, సూచించడానికి వేసిన ప్రయత్నమే అశోకుని ధమ్మలోని సారాంశం అని చెప్పడం జరిగింది అశోకుడు కొంత రాజీ విధానాన్ని అను

సరించాడని రొమిల్లాథాపర్ అభిప్రాయ పడటం జరిగింది అశోకుని ధమ్మ ఎలా రూపొందింది అని చెప్పడానికి రొమిల్లాథాపర్ చాలా చర్చగావించింది ఒక యుద్ధ కాంక్ష గలిగిన రాకుమారుడు ఒక ధర్మ ప్రబోధకుడైన ప్రభువుగా మారిన సందర్భాన్ని రొమిల్లాథాపర్ ఇలా వర్ణించారు "అశోకుని మతాసక్తుల స్వభావగుణాలను నిర్ణయించటం కష్టం అతడు మతంలో ఆసక్తి కలవాడవడంలో సందేహంలేదు కాని చివరి రోజులవరకు మతాచారాల ననుసరించినట్లు కనిపించదు కొంతకాలం భిక్షుక దుస్తులు ధరించినాడా లేదా అనే అంశానికి అంత ప్రాముఖ్యం ఇవ్వనక్కర్లేదు యవ్వనంలో వ్యతిరేకించిన వారినందరిని ప్రతిఘటించి రాజు కావాలన్న అతని నిర్ణయం వల్ల అతడొక అసాధారణ రాజ్యకాంక్షగల రాకుమారునిగా కన్పిస్తాడు బౌద్ధమత స్వీకారం హఠాత్పరిణామంగా తరచూ చెపుతూ ఉంటారు అదే నిజమయితే బౌద్ధమత స్వీకారం వల్ల పూర్వవశకు పూర్తివిరుద్ధంగా తయారయి వుండేవాడు ఏదేమయినా సగం చేసి ఊరుకోవడం అతని లక్ష్యంకాదు భిక్షువుకావాలని సంకల్పించి ఉంటే రాజ్యం పరిత్యాగం చేసి మఠంలోనే చేరి ఉండేవాడు ఆశ్రమ స్వీకార కాంక్షకు పరిపాలనా బాధ్యతకు మధ్య అశోకుని మనసులో రేగిన సంఘర్షణను గురించి పెద్దగా చర్చసాగింది కాని ఆ సంఘర్షణకు స్పష్టమైన నిదర్శనం ఎక్కడా కన్పించదు.

వాస్తవానికి అటువంటి దశ ఉన్నట్లయితే అది హఠాత్తుగా వచ్చిన మానసిక ఆందోళనా ఫలితం కానేకాదు యువరాకుమారుడిగా తీవ్ర కాంక్షతో సింహాసనంకోసం పోరాడినప్పుడు సైతం అశోకుని మనసులో ఆ సంఘర్షణ ఉండి ఉండవలె కాని దీనిని సంఘర్షణ అనడం కంటె సందిగ్ధావస్థ అనటం సమ్మతంగా ఉంటుంది ఒకవైపు వ్యక్తిగా తనకు తన బౌద్ధానికి గల సంబంధాన్ని పరిశీలించాడు ఇక మరొక వైపు మౌర్యసామ్రాజ్యాధిపతిగా బౌద్ధాన్ని కేవలం బుద్ధుడు బోధించిన మతతత్వంగా కాక సాంఘిక పరమైన మేధాశక్తిగా తన భావాలకు సహాయకారిగా బౌద్ధంలోని కొన్ని అంశాలను పరిశీలింపగలిగినాడనేది స్పష్టం. ఈ సందిగ్ధ పరిస్థితికి సమాధానంగా అశోకుని ధమ్మ విధానం రూపొందింది "1

---

1. అదేపుస్తకం 49వ పేజీ

బుద్ధుడు రాజ్యాన్ని కుటుంబాన్ని వదిలి సాధించిన జ్ఞానాన్ని రాజ్యానికి కుటుంబానికి ఆచరణ యోగ్యంగా మలచటంలోని అశోకుని ఆచరణాత్మక నైపుణ్యం ఆధారపడివుంది రొమిల్లాథాపర్ అన్నట్లు అది సందిగ్ధావస్థ కాదు సమకాలీన సమన్వయ ధోరణి ఇదే దార్శినికునికి వుండవలసిన చారిత్రక దృష్టి అది అశోకుడు సాధించాడు

అశోకుడు మతపరమైన జంతుబలుల విషయంలోనే బాగా పట్టుబట్టాడు

ఇద్దాస కించి జీవం-అరభి త్వాన ప్రజా
హితవ్యం నహో సమాజో కత్తవ్యో

ఎ ప్రాణిని ఇక్కడ చంపరాదు బలి ఇవ్వరాదు ఎ సమావేశమూ జరుపరాదు ఈలాటి శాసనాలు వేయడం ద్వారా అమాన వైదిక మత విధానమైన బలికి అనకట్ట వేశాడు

సహజాహారంగా జంతువులను తినే అలవాటు మీద నిషేధం అపవ పట్టు పట్టినట్లులేదు రొమిల్లాథాపర్ ఈ విషయమై "కాబట్టి నిషేధం మత సంబధమైన జంతు బలుల మీద అని స్పష్టమౌతున్నది భోజనానికి జంతు వధను నిషేధించినట్లైతే ఆ అలవాటును రాజే ముందుగా మాని వుండేవాడు అని అన్నారు దీన్ని బట్టి మానవ సంబంధమైన బలిని అశోకుడు ఎదుర్కోవడం ఆహార విషయంలో పట్టు విడుపులతో ఉండడం ఒక సామ్రాట్ ఆచరణాత్మకంగా ప్రజలను పాలించే క్రమంలో ధర్మాలను నియమాలను చట్టాలను అమలు జరుపవలసిన తీరులో మార్పులను గమనించ గలిగిన నేర్పును ఇక్కడ అశోకుడు ప్రదర్శించాడు

హిందూ సమాజ మౌలిక స్వభావాన్ని మార్చడానికి అశోకుడు చేసిన ప్రయత్నాలను ఆచరణలో ఎంతవరకు అనుసరణీయమో ఆయన బేరీజు వేసుకుని వాటిని నిరంతరం బోధనలద్వారా చట్టాల ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాడు.

అయితే ఆయన ఇతర మతాలను హింసించలేదు బ్రాహ్మణులను ఆయన సిద్ధాంత పరంగా మార్చా ని చూశాడు కాని వర్ణ ద్వేషాన్ని ప్రకటించలేదు దమ్మ పరిణామంలో ఇ లాగా శిలాశాసనం చాలా ముఖ్యమైంది

ఆ శాసనం ఇలావుంది

"త అజ్జ దేవానాం పియస్స ప్రియదర్శినో రాజ్ఞో
ధర్మ చరణేన భేరీ ఘోషో అహోఘోషా
వియాన దర్మాంచ అగ్గి బంధానిచ అణ్ణానిచ
దివ్యాని రూపాని దశ్చయి త్వాజనం

కాని నేడు దేవానాం ప్రియదర్శి రాజు పక్షాన ధర్మాచరణ ఫలితంగా భేరీఘోష దర్మఘోషగా మారింది. విమానహస్తి అగ్నిఖండాది దివ్యరూపాలు ప్రజలకు ప్రదర్శితమౌతున్నాయి.

ఈశాసనాన్ని ఎట్టి భేరీఘోష దర్మఘోషగా మారింది. భండార్కర్ అన్నట్టు— యుద్ధానికిగాని ప్రకటనలకుగాని లేదా ప్రజలకు ఒక దృశ్యాన్ని ప్రకటించడానికి గాని ముందు భేరి ప్రయోగించేవారు అశోకుడు పవిత్ర జీవితం ప్రారంభించాడు కావున భేరి వాయించటం యుద్ధానికి పిలుపుకాదు కొన్ని దివ్య దృశ్యాలను వీక్షించడానికి ప్రజలకు పిలుపు ఇది ప్రజలలో ధర్మతత్పరతను పెంచే గుణం ఈ దృశ్యాలకు ఉన్నందున అదంతా ధర్మఘోష అయినది [1]

నిజానికి యుద్ధభేరి ధర్మభేరిగా రూపొంది భారతీయ జీవన వ్యవస్థనే నూత్న జవజీవాలలో మార్చింది యుద్ధం క్షత్రియధర్మం అని వైదిక మతం బోధించి రక్తపాతానికి ఉసిగొల్పింది యుద్ధ వీరునికి వీర మరణం సహజమని బోధించి సమాజానికి ఉపకరించవలసిన యువకుల బుద్ధి బలాన్ని దెబ్బతీసి కేవలం కండబలానికి హిందూ మత ప్రాధాన్యం ఇచ్చింది. అందుకే వేయి సంవత్సరాల్లో ఒక్క వివేకవంతుడు కూడా హిందువుల్లో పుట్టలేదు

భారత ఉపఖండంలో బుద్ధుని తరువాత అశోకుడు, ఆ తరువాత అంబేడ్కరే నూత్న మార్గ ప్రవర్తకులయ్యారు

---

1. అదే పుస్తకం పేజీ-164

హిందూ ధర్మానికి భిన్నమైన ధర్మాలను అశోకుడు శ్రద్ధగా అధ్యయనం చేశాడు అశోకుడు అజీవకులతో మైత్రి కలిగి వున్నట్టు వారికి బరాబర్ కొండలు దానం చేసినట్టు కూడా తెలుస్తుంది మహారాణి గురువు అజీవక మహర్షి అని స్పష్టమౌతుంది పింగళవత్స అనే అజీవకుడు అశోకుని గొప్పతనాన్ని చాటినట్లు తెలుస్తుంది బ్రాహ్మణుల పట్ల అజీవకుల పట్ల శ్రద్ధతో ధర్మ మహామాత్యులు కృషి చేయాలని ఎడోస్థంభశాసనంలో చాటినట్లు రొమిల్లాథాపర్ చెప్పారు

అశోకుడు రక్తద్వారాలు ఎప్పుడైతే మూశాడో ఆయనతో విముక్తి ద్వారాలు అప్పుడే తెరుచుకున్నాయి అధిపత్యం కోసం మానవ హననం చేసే రక్తస్రవంతుల నుండి వైదిక వాదం పుట్టింది దాని పునాదులు తెలుసుకొన్న అశోకుడు బ్రాహ్మణుణ్ణి గౌరవించి బ్రాహ్మణత్వాన్ని దెబ్బతీశాడు దీన్ని బట్టి అశోకుడు నిరంతరం యుద్ధంలోనే వున్నాడు అయితే అది భౌతికమైనదికాదు బౌద్ధికమైంది కాదు హృదయ సంబంధమైనది ఇందుకు అశోకుడు అనుసరించిన పద్ధతుల్లో మానవతత్వం మానవత్వం పూర్ణంగా నిండివున్నాయి కార్యానికి ప్రత్యామ్నాయంగా ప్రేమని ఆయన పరిపాలనలో జొప్పించగలిగాడు సిద్ధాంత పరమైన అంశాలు ద్వేషంతో గాకుండా చర్చతో సమన్వయాన్ని సాధించాలని అశోకుడు నుడివాడు బుద్ధుడు యుద్ధాన్ని గురించి చెప్పిన మాటలు అశోకునిపై మంచి ప్రభావాన్ని కలిగించాయి బుద్ధుడు కాశీ రాజు ప్రసేనుని పై మగధరాజు అజాత శత్రుయుద్ధ సందర్భంగా ఇలా చెప్పారు "హంతకుడు హంతకుని చారిన పడవలసి వస్తుంది జయించినవాడు జయించబడవలసి వస్తుంది నిందించే వారు నిందలకు గురికావలసి వస్తుంది 1 చర్య పరిణామం వల్ల చెడు చేసిన వాటికి చెడు జరుగుతుంది

ఈ సందేశాన్ని అశోకుడు స్వీకరించాడు అశోకుడు బుద్ధుని సందేశాన్ని సమకాలీనంగా రూపొందించాడే కాని దాని అంతస్సారంలో ఏ మార్పు తీసుకు రాలేదు నిజానికి బుద్ధుని అహింస కూడా ఆచరణాత్మకమైందే

---

1 డా బాబాసాహెబ్ అంబేడ్కర్ రచనలు-ప్రసంగాలు సంపుటం II పేజీ37

అంబేడ్కర్ తన "బుద్ధుడు మరియు అతని దమ్మ అనే పుస్తకంలో బుద్ధుని అహింస గూర్చి చెపుతూ బుద్ధుడు భిక్షకుల పాత్రలో ఎవరైనా మాంసాహారం తెస్తే భుజించడానికి అవకాశం ఇచ్చారు జంతుబలులను కూడా మతపరమైన వాటి మీదే నొక్కు పెట్టినట్లు బుదుని ఉపదేశాలను అంబెడ్కర్ తెలియ చెప్పారు అశోకుడు కూడ మానవత్వానికి భంగం కలిగే అహింసను ప్రబోధించడంలో ఎక్కువ నొక్కు పెట్టాడు

బుద్ధుడు చెప్పిన దుఃఖం అంశాతి అలజడి కి సంబంధించినది ఈదుఖా నికి మూలభూతమైన సామాజిక ఆర్థిక అంతరాలను తగ్గించడానికి అశోకుడు తగుమాత్రంగా పూనుకొన్నాడు బుద్ధుని బోధనల్లోని ప్రధాన సూత్రమైన సకల జవులను ప్రేమించటమే మైత్రి అనే ధర్మాన్ని అనుసరించి అన్ని రంగాల్లో అశోకుడు మైత్రికి ప్రయత్నించాడు వైదిక మతం ఇహలోకాన్ని నిర్లక్ష్యం చేసి స్వర్గ సుఖాన్ని బోధిస్తుండగా బుద్ధుడు "మనం నిర్వర్తించే క్రియలన్నింటికి మనపై అధిపత్యం వహించేది మనస్సే అన్ని పరిణామాలకు మనసే కారణం అని చెప్పాడు

ఈ సూత్రాన్ని అశోకుడు ఎంతో నిబద్ధంగా పాటించాడు మనస్సు యొక్క స్థిరత్వాన్ని మనసు యొక్క లోతుని అశోకుడు గుర్తించి మనసులో ధర్మం ముద్ర పడటం కోసం బౌద్ధ ధర్మ నివేదనకు అత్యున్నత కళాఖండాలు రూపొందించాడు ఒక మనిషిని బాధించకుండా వుండటం ఒక సామ్రాజ్యాధినేతకు సాధ్యంకాదు అయినా అశోకుడు సర్వవిధముల ప్రయత్నించాడు చివరకు బందీల యోగక్షేమాలను పరిశీలించే ఉద్యోగుల నుద్దేశించి అశోకుడు ఇలా అన్నాడు

"బంధవ బద్ధన విదానాయె మొఖ్ఖాయె
ముఖ్ఖాయేచ ఇయ్యం అనుబంధ పజాపతి
వాకలూభికా లేతివామ హేంకేలివానియా
పాటితే---------

సంతాన వంతులైన బందీలను వ్యాధి పీడితులను వృద్ధులను విడిపించ డంలోను ఎందీల యోగక్షేమాల పట్ల శ్రద్ధవహించడంలోను కార్యదీక్ష కలిగి ఉండవలె లేనిచో బాధ్యత రహితంగా ప్రవర్తించిన వారౌతారు [1]

ఖైదీ వేయబడిన నేరస్తులు ఆనేరం చేయడానికి వెనుక సామాజిక ఆర్థిక అసమానతలనేపథ్యం అవుతుంది ఈవిషయం అశోకుడు గమనించాడని అందుకే నేరనిరోధానికి మూలమైన అంశాల పట్ల జాగరూకత వహించాలి అనే తాత్వికాంశాన్ని గుర్తించారు

వర్ణవ్యవస్థా మూలాలను కదిలించడంలో కీలకమైనది జీవనవ్యవస్థలో నె సమూలమైన మార్పులు తీసుకు రావటం వర్ణవ్యవస్థా పునాదులు కూల్చడం లోను అంత్యజులను జన జీవన స్రవంతిలోకి ప్రవహింపచేయడంలోను బుద్ధుని విషయంలోను అశోకుని విషయంలోను బోధకు సంబంధించినంత ఆచరణలో జరగలేదని రొమిల్లా థాపర్ అన్నారు

"చైనాతో పోల్చి చూస్తే వర్ణవ్యవస్థకు సంబంధించిన నియమావళి రూపొందడంతో భారతదేశంలో సాంఘిక నీతి వెనుకంజవేసింది బుద్ధుని ప్రయత్నం కూడ విఫలమైంది పరివ్రాజక సంఘాలు సహితం చాలా వరకు విరక్తి సన్యాసాలద్వారా వ్యక్తి మోక్షానికి మాత్రం పరిమితమైనాయి మతాం తరీకరణం భిక్షా ప్రధానం వినాలౌకిక సమాజం మోక్షానికి స్వయంకృషిపై ఆధారపడవలసిందే అంత్యజులను సర్వదా సంఘ బాహ్యులుగా పరిగణించేవారు బ్రాహ్మణులు శ్రమణులు సహితం అంత్యజుని మానవమాత్రుడుగా పరిగణించడానికి సాహసించేవారు కాదు సమాజంలో అదృష్టహీనుల క్రింది వర్ణాలు సాంఘిక శ్రేయస్సునుసాధించటానికై అశోకుడు చేసిన ప్రయత్నమే ధమ్మ మహా మాత్రుల నియామకం అదొక సాంఘిక సంక్షేమ పద్ధతి కాని వర్ణవవస్థలోని కాఠిన్యం వల్లఆ ప్రయత్నం కూడ ఫలించలేదు

---

1 అశోకుడు మౌర్య వంశక్షీణత — 168 పేజి

రొమిల్లా థాపర్ అభిప్రాయం కొంత నిజమే అయినా ఎదర్శనం ప్రవ చించినా సమకాలంలోనే మొత్తం ఆచరణ రూపంలోకి రాదు హిందూ వాదానికి ప్రత్యామ్నాయంగా ఒక వ్యవస్థా రూపాన్ని ఆలోచించడమే గొప్ప దార్శనిక రూపం దాన్ని ఆచరణాత్మకంగా ఒక వ్యవస్థను రూపొందించాలనే ఉద్దేశ్యం బుద్ధునిలోనూ, అశోకునిలోనూ చాలా బలంగా వున్నాయి వారు తీసుకున్న పేమ మార్గం పరివర్తనకు సంబంధించింది కాబట్టి ఆక్రమం బాగా ఆలస్యంతో కూడుకొంది దాని ఆచరణాత్మక రూపం వీరి కాలంలో ఒలంగా ప్రయోగించబడిందనేది సత్యం ఆచరింపజేసే అధికార వర్గం ఆచరించే ప్రజల్లో బలంగా పాతుకొని వున్న వర్ణతత్వం అస్పృశ్యతా భావం పునాదులు చిట్టిం గట్టుకుని వుండడం వలన బౌద్ధానికి కులనిర్మూలనా కార్యక్రమం ఒక యుద్ధంగా సాగింది

అశోకుని మీద అత్యుత్తమైన చర్చగావించిన రొమిల్లా థాపర్ అశోకుని ధర్మం ఒక జీవిత విధానమని నిర్వచించింది

The Dhamma of Ashoka emerges as a way of fe ncorporat-ng a number of dea s and pract ces Abst nance from k ng was an mpor ant pr nc p e as a so was the ns stence of cons der-a e fam ys re at onsh ps and soc a re at onsh ps whether these were between parents and ch dren e ders and young peop e fr e nds or var ous deo og ca sec s What wou d be regarded as a p ogramme of soc a we fare n the twent e h century par ance such as prov d ng med ca fac es good commun cat ons and proh b t ng use ess expend ture on superst t ons was nc uded 1

"ధమ్మం అనేది అశోకుని దృష్టిలో ఒక జీవితవిధానం అది అతనికి పరిచయమున్న తత్త్వవేత్తల నైతిక బోధనల సారము బహుశా స్వీయ జీవితానుభవసారం కూడ అయివుండవచ్చు ఆ జీవితవిధానం ఉన్నతస్థాయి సామాజిక నీతిమీద, పౌరబాధ్యతలమీద ఆధారపడింది అంతేగాక అశోకుడు కేవలం సైద్ధాంతికుడైన బ్రాహ్మణుడుకాదు వర్ణవ్యవస్థను గురించి

---

1 Ashoka and the Dec ne of mau yas—
Rom a thapar page 181

అవర్మ ప్రాయంగా చిత్రించిన సిద్ధాంతంగా కాక నిత్యజీవితం దృష్ట్యా తన ధర్మాన్ని రూపొందించాడు లౌకిక సంబంధాల సక్రమ అవగాహనపై ఆధారపడిన చైతన్యయుత సాంఘిక ప్రవర్తన ఏ సమాజానికైనా చాలా అవసరమని అతడు గమనించాడు కాని నాటి సమాజంలో బ్రాహ్మణ బోధనల ఫలితంగా ఆ ప్రవర్తన క్రమంగా అంతరిస్తున్నది వ్యక్తిగత యోగ్యతను బట్టిగాక జన్మ అనే అదృష్ట ఫలితంగా ద్విజన్ములకు ప్రత్యేక సదుపాయాలు హక్కులు సంభవిస్తవని బ్రాహ్మణుల బోధనలలోని సిద్ధాంతం అశోకుని సూత్రాలు ఆ సిద్ధాంతాన్ని ఖండించినాయి సాధారణంగా పెక్కు సమాజాలలో కన్పించే సాంఘిక డాంభికత్వాన్ని పరిహరించి మాన వత్వ సిద్ధమైన సాంఘిక ప్రవర్తనను అశోకుడు కాంక్షించినాడు స్వర్గ సౌఖ్యంవంటి అధ్యాత్మిక భావనలో ప్రజలకు పరిచయముంది అటువంటి ప్రతిఫలాల ఆశ చూపటంద్వారా సాంఘిక బాధ్యతను కేవలం సదాచార వర్తనగా గాక అధ్యాత్మిక ప్రాధాన్యంఉండి నిర్వ్యాజంగా అనుసరించే బాధ్య తగా ఉదాత్త స్థానానికి కొనిపోవడానికి అశోకుడు ప్రయత్నించాడు 1

మానవతా సిద్ధమైన సాంఘిక ప్రవర్తనకు రూపకర్త అశోకుడు భారత భూఖండంలో సాంఘిక వ్యవస్థానిర్మాణం రాజకీయ నిర్మాణంకంటే గొప్పది ఒక సామ్రాజ్యాన్ని రూపొందించుకోవటానికి ఒకబలమైన సైన్యముంటేచాలు వీరయోధులు దాన్ని సాధించగలుగుతారు కాని ఒకసామాజిక వ్యవస్థ అలా ఎర్పడదు తరతరాలుగా వున్న పునాదిని కూల్చేయాలంటే అంతకుముందు నిర్మించబడిన కట్టడాన్ని బలవంతంగానూ చట్టాలద్వారానూ కూల్చడానికి కుదరదు కొన్నిసార్లు రాజశాసనాన్ని కూడా ప్రజలు ధిక్కరిస్తారు అది మాన సిక పరివర్తనద్వారా మాత్రమే సాధ్యమౌతుంది మానవుడు తనకుతాను పున ర్నిర్మించుకునే క్రమంలోనే సమాజాన్నికూడా పునర్నిర్మించ గలుగుతాడు హిందూరాజులు నిర్మించిన పితృస్వామ్య విధానానికి భిన్నంగా అశోకుడు మాతృస్వామ్య సంస్కృతిద్వారా దీన్ని సాధించాలనుకొన్నాడు మాతృ స్వామ్య సంస్కృతికి మూలబీజమైన తల్లి తనాన్ని అశోకుడు ప్రదర్శించాడు ఆయనకు భిక్షువు గుణాలున్నాయి బుద్ధుడు చెప్పినట్లు భిక్షువు ఒక యుద్ధ ప్రియుడు అంతేకాదు శూరుడుకూడా

నేను ప్రపంచంతో పోట్లాడడంలేదు ప్రపంచమే నాతో పోట్లాడు తున్నది సత్యాన్ని బోధించేవాడు ఎవ్వరితోను పోట్లాడడు

"ప్రభూ శూరులం వీరులం అని చెప్పకుంటాం ఎవిధంగా మనం శూరులం?

"శిష్యులారా మనం యుద్ధంచేస్తాం కనుకనే శూరులయ్యాం
వేనికొరకు మనం యుద్ధం చేస్తాం ప్రభూ
ఉదాత్త గుణాలకొరకు ఉన్నత లక్ష్యం కొరకు భవ్యజ్ఞానం కొరకు మనం యుద్ధంచేస్తాం అందుకెమనల్ని శూరులంటారు ధర్మంఎక్కడయితే దారితప్పతుందో అక్కడ పోరాడేందుకు వెనుకాడకుండా వుండాలి నోరు మెదపకుండా వుండవద్దు

అశోకుడు ఈ విధానాలను స్వీకరించాడు బుద్ధుని బోధనల్లోవున్న ఉదాత్తగుణంకోసం ఉన్నత లక్ష్యాలకోసం ఆయన నిరంతరం తపించాడు ఎన్ని రాజ్యాలు జయించాడు ఎన్ని తలకాయలు నరికాడు అనే దానిమీద చక్రవర్తి గొప్పతనం ఆధారపడివుండగా ఎన్ని మనస్సులు మార్చాడు అనే దానిమీద ఈ చక్రవర్తి దృష్టి కేంద్రీకరించాడు రాజ్యం ఒక ధర్మాన్ని, ఒక సిద్ధాంతాన్ని ప్రజలచేత అనువర్తింప చేయాలంటే ఆ ధార్మిక సంస్కృతికి సంబంధించిన సామాజిక వాతావరణాన్ని కల్పించి చక్రవర్తి మాటమీద ప్రజలు గౌరవాన్ని సంతరించుకున్నపుడు మాత్రమే అది సాధ్యమౌతుంది
అశోకుడు బౌద్ధాన్ని విశ్వవ్యాప్తం చేయాలని కృషిచేశాడు

"The re gn of Ashok a so represents a c uc a era n the h s o y of Buddh sm wh ch became ransformed nto a un versa e q on f om a d sc p ne o g na y prac sed by on y a sma g ou of fo owers n th s pe od Buddh sm os s ana ch a nat u e and cons uc ed a po t ca and soc a ph osophy Af er h s co nve s on to Buddh sm he strove fo he d ffus on of th s re g on send ng m ss ona es to va ous cou es 2

---

1 డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ రచనలు—
సంపుటం 2 – పేజీ-404

2 nd an Buddh sm - Ha m e Nakamu a Page-95

ఒక మనిషిని మరొక మనిషి ప్రేమించడమనేది విశ్వవ్యాప్తదర్శనం బౌద్ధంలోని అంతశ్శక్తి దుఃఖ నివారణ ప్రేమభావం ఈ భావాలకు మానవుడు ఎక్కడున్నా స్పందిస్తాడు అని తెలుసుకున్న అశోకుడు ఈ భావ జాలాన్ని ప్రపంచవ్యాపితంగా ప్రచారంచేశాడు బుద్ధుడు తన జీవిత కాలంలో విస్తృతమైన ప్రయాణంచేశాడు ఆయన పర్యటించిన వానిలో ముఖ్యమైన స్థలాలు ఉక్కథ (వుగ్రథ), నాదిక (నాదిగ సాలఅన్నపుర (అశ్వపుర ఘోషితరమ (గొష్టితారామ నలంద అప్పన (అపనాధ) ఒహామ (ఎతమ లలో ఆయన పర్యటించడాన్ని అంబేడ్కర్ పేర్కొన్నాడు

ఇంతేగాక డా అంబేడ్కర్ బుద్ధుడు సందర్శించిన స్థలాలను ఇలా పేర్కొన్నారు ఒపసద (ఉపాసవ) ఇబ్బానేకల (ఇబ్బానుకల పందలకప్ప (పందలకుర్ప) కుశినార (కుశావగిల ఇంత్తేగాక దేవదహా పవ అంబసంధ సాతవ్య అనుపియ ఉగస్మలను ఆయన సందర్శించాడు అయన ప్రధా నంగా శాక్య కురు అంగదేశాలను విస్తృతంగా తిరిగాడు

రాజగృహ నుండి లుంబినీకి 250 క్రి మీ దూరముండేది బుద్ధుడు ఈ ప్రదేశంఅంతా కాలినడకనే తిరిగాడు కనీసం ఎడ్లబండినికూడా ఉప యోగించలేదు బుద్ధుడు కొన్ని కేంద్రాలమీద ప్రధానంగా దృష్టిని కెంద్రీకరించాడు

శ్రావస్తిని 75సార్లు రాజగృహను 24సార్లు సందర్శించాడు ఏ తాత్వికుడైనా ముందు తనకు అనుకూలమైన కేంద్రాన్ని నిర్మించుకుని అక్కడ నుండి సందేశాన్ని ఎంతదూరమైనా తీసుకుపోతారు అశోకుడు బుద్ధుని జీవితాన్ని పూర్తిగా అనుకరించాడు ఆయన నిరంతరం బౌద్ధాన్ని విశ్వ వ్యాప్తం చేయటానికి దృష్టిని నిలిపాడు

అప్పటికి భారతభూభాగంలో అశోకునిరాజ్యం పడమట ఆఫ్ఘనిస్తాన్ ఉత్తరాన కాశ్మీర్ నేపాల్కూడా అతని సామ్రాజ్యంలోనివె తృతీయ సంగీతి తరువాత త్రిపిరకాల సహాయంతో ప్రచారంచేయడానికి అన్నివైపు లకు ధర్మప్రచారకులను పంపించాడు అశోకుడు ప్రచారం చేసిన బౌద్ధాన్ని

బౌద్ధ స్థవిరవాదం అంటారు అది థేరవాదం పేరుతో సింహళంలో ఈనాటికీ కొనసాగుతుంది అంతేగాక బౌద్ధం అక్కడనుండి బర్మా కంబోడియా లావోస్ మొదలైన అనేక ప్రాంతాలకు వ్యాపించింది రాజగృహంలో జరిగిన ప్రథమ సంగీతిలో జరిగిన చర్చలను సంగ్రహించిన వారిని స్థవిరులు (పెద్దలు వృద్ధులు) అంటారు వారు ప్రచారం చేసిందే స్థవిరవాదం థేరవాదం

ప్రథమ సంగీతి బింబిసారుని పుత్రుడైన అజాతశత్రుని కాలంలో జరిగింది ద్వితీయ సంగీతి నూరేళ్ళ తరువాత అదే శిశునాగ వంశానికిచెందిన కాలాశోకుని కాలంలో వైశాలిలో జరిగింది అందులోనే బౌద్ధసంఘం స్థవిరవాదులుగా మహాసాంఘికులుగా చీలిపోయింది. సంఘనియమాలను సమకాలీనంగా సడలించాలన్న వారేమో స్థవిరవాదులుగాను యధాతధంగా పాటించాలన్న వారేమో మహాసాంఘికులుగా పేర్కొన్నారు

అశోకుడు స్థవిరవాది అయన సమకాలీనంగా బౌద్ధాన్ని ముందుకు తీసుకెళ్ళాడు ప్రపంచవ్యాప్తంగా చైనా మంగోలియా కొరియా టిబెట్, జపాన్ బర్మా థాయిలాండ్ కంబోడియా సింహళం మొదలయిన దేశాల్లో ఈనాటికీ సజీవంగా బౌద్ధంవ్యాప్తిచెందడానికి అశోకుని కృషి ఎంతైనావుంది.

రక్తప్రవంతికి అడ్డుకట్టవేసి ధార్మిక నదీనదాలు పారించే మానవమనో క్షేత్రంలో మానవతా పంటలు పండించిన అశోకుడు ఆచరణాత్మక బౌద్ధ దార్శనికుడు ప్రత్యామ్నాయ ప్రవర్తకుడు

# బౌద్ధ దర్శనం - విభిన్న శాఖలు

బుద్ధుని నిర్వాణానంతరం బౌద్ధం అనేక శాఖలుగా విడిపోయింది ఆయన ప్రభోదించిన సిద్ధాంతంగూర్చి ఆశ్రమ ధర్మాలు గురించి విభిన్న వాదాలు వచ్చాయి వైశాలిలో జరిగిన బుద్ధ సమావేశంలో విద్యపుత్రకు లను బౌద్ధ బిక్షువుల నుండి వెలివేయడం జరిగింది ఈ విద్యపుత్రకులు మహాసంఘాన్ని ఏర్పాటు చేసి బుద్ధుడు చెబుతున్నవి మార్పులు లేకుండా అనుసరించేవారిగా ప్రకటించుకొని మహాసాంఘికులుగా వారు ఏర్పడ్డారు వసుమిత్రుడు చెప్పిన ప్రకారం మహాసాంఘికులు క్రీ పూ 400 నుండి ఒక శతాబ్దం పాటు ఏకవవ్యవ్యవహారికులుగా లోకోత్తరవాదినులుగా కుక్కుటికులుగా బహుశ్రుతీయులుగా ముందుకు వెళ్ళారు

ఒక శతాబ్దం తరువాత ప్రజ్ఞాప్తి వాదకులు చైతికులు అపరశైలులు ఉత్తరశైలులు థేరవాదము వైశాలిలో జరిగిన సంగీతిని నిర్వహించింది అంతేగాక క్రీ పూ మొదటి రెండవ శతాబ్దిలో వచ్చిన ఆలోచనలకు పునాదులువేసింది హైమవతులు ధర్మగుప్తులు మహిశాసకులు కాశ్యపులు సంక్రాంతులు వాత్సిపుత్రీయులవాదాన్ని థేరవాదాన్ని ఆధారం చేసుకొచ్చాయి వాత్సిపుత్రీయులు ధర్మోత్తరేయులుగా భద్రయానికులుగా సమ్మితీయులు చెన్నాగరిలుగా విడివడ్డారు

క్రీ పూ రెండవ శతాబ్దంలో థేరవాదులు హేతువాదినులుగాను ర్వాస్తి వాదులుగా పిలువబడ్డారు

మహాసాంఘికులు శరీరమంతటా మెదడు వుంటుందని శరీరమంత కీ ఆలోచనా శక్తి వుంటుందని చెప్పారు ప్రజ్ఞాప్తి వాదులు మనిషి అను కుండా మరణించటం జరగదు ఎ మనిషి మరణించటానికైనా అతని ర్యాలే కారణం అని భావించారు ప్రతి వ్యాదవాదానికి మరో వాద వాదా కి చెప్పుకోతగ్గ తేడాలులేవు ఆచరణలో కొంతవుండలేక గుంపులుగా విడిపో యినవే ఎక్కువ ఎయట సమాజంలో జనంలోకి వెళ్ళినిలబడిన బౌద్ధ శాఖలు ర్వాస్తివాదులు వైభాషిక వాదులు యోగాకారా విజ్ఞానవాదినిలు మాధ్యమికవాదులు లేదా శూన్యవాదులుగా కన్పిస్తున్నారు పాళీ సాహి త్యంలో చెప్పబడినట్లుగా థేరవాదంపై హిందూవాద ప్రభావం ఉందని చెప్పడానికి ఎ ఆధారాలు లేవు వైభాషికులకు సౌత్రాంతికులకు ఆలోచనలో వున్న తేడాలు చెబుతూ—

The d fference be ween he Va bhas kas and the Sau rant kas tha a ac ed he no ce of he H ndu w te s was h s ha he forme be eved tha ex e na ob ects were d ec y pe ce ved Where as the e fe be eved ha the ex s ence of he externa ob ects on y be n e ed f o m he d ve s ed know edge 1

"గుణరత్న తన తర్కరహస్యదీపిక లో ఎద్దర్శన సముచ్ఛయం గురించి చెబుతూ వైభాషికవాదం ఆర్య సమ్మిత్తియ వాదమే అంటాడు గుణరత్నుని ప్రకారం వస్తువులు కాలదశలు ఉత్పత్తిదశ ఉనికిని సంత రించుకొనే దశ శిధిలదశ నిర్మూలనదశ అని నాలుగు దశల్లో ఉంటాయి

పాటలీ పుత్రలో జరిగిన మూడవ సంగీతి సమయానికి పద్దెనిమిది శాఖలుగా బౌద్ధమతం విడిపోయింది బుద్ధుడి మరణం తరువాత 236 సంవ త్సరాలకు ఈ సమావేశం జరిగింది యాంగ్‌చాంగ్ వసుమిత్ర అనే గ్రంథంలో 18 సెక్ట్స్‌గా శాఖలు రాశాడు బుద్ధుని నిర్యాణం తరువాత శతాబ్దంలో బౌద్ధ మతస్థితిని వివరించడానికి ఈ చార్టు పటం ఇచ్చాడు

---

1 Madhavaca ya s Sarvada sana samg aha chap er
THE H STORY OF ND AN PH LOSOPHY
Su end ana h Dasgup a page—114

## మహా సాంఘికులు

2 శతాబ్దం
(1) ఏకవ్యవహారికలు
(2) లోకొత్తరవాదినులు
(3) కుక్కుటికులు

మధ్య రెండవ శతాబ్దం
(4) బహుస్రుతీయులు
(5) ప్రజ్ఞాపతివాదినులు

2వ శతాబ్దం చివరి భాగం
(6) చైత్య శౌలులు
(7) అపర శౌలులు
(8) ఉత్తర శౌలులు

## స్థవిరవాదినులు (3వ శతాబ్దంలో విభజింపబడి)

(1) హైమవతులు

శార్వాస్తివాదినులు (3వ శతాబ్ది)


(3) వాత్సి పుత్రీయులు (13వ శతాబ్ది)
(4) ధర్మోత్తరీయులు
(5) భద్రయానికులు
(6) సమ్మదీయులు
(7) సన్నాగరికులు

18) మహిసాసికులు (3వ శతాబ్ది)
(9) ధర్మ గుప్తికులు (3వ శతాబ్ది)

కాశ్యపీయులు (3వ శతాబ్ది చివరిభాగం)

శౌత్రాంతికులు (4వ శతాబ్దిలో)

బౌద్ధమతం వివిధ శాఖలుగా విడిపోవడానికి గల మూలాన్ని 'దీపవంశ' ఈ క్రింది విధంగా ఇస్తుంది



ఈ శాఖల్లో కొన్ని శాఖలు వారి వాద ప్రతి పాదనలకు సాహిత్యాన్ని గూడ స్పృశించగలిగారు మహాసాంఘికులకు వినయపిరకాల ద్వారా వారి సాహిత్యాన్ని రూపొందించుకోగలిగారు ఈ మహాసాంఘికులే తరువాత మహ్మాదీయులైనారు మహాసాంఘికులు మాధ్యమికులు యోగా కారులుగా రెండు శాఖలుగా ఎర్పడ్డారు వీరి వీరిశాఖలకు సంబంధించిసాహిత్యాన్ని రూపొందించుకున్నారు

వీటిలో వినయపిరకాలు, అభిదమ్మ సూత్రాలు ముఖ్యమైనవి సర్వాస్తి వాదినుల వైభాషికాలు గూర్చి తరువాతి కాలంలో వచ్చిన బ్రాహ్మణ సాహిత్యంలో ప్రస్తావించబడ్డాయి సర్వాస్తి వాదినులు అభిదమ్మ సాహిత్యంపై ఆధారపడే వాళ్ళు అయితే వారికి భిన్నమైన శాఖగా చెప్ప బడుతున్న సౌత్రాంతికులు సూత్రాల మీద ఎక్కువ ఆధారపడేవారు వారు అభిదమ్మని వ్యతిరేకించారు అభిదమ్మ కోశ భాష్యములో సమ్మతీయు లకు సాహిత్యముంది కాని అనేక విభాగాలుగా చీలివుంది దానిని ఒక నిర్మాణ రూపంలేదని వ్యాఖ్యానించబడింది కధావస్తులో రాజగిరికలు సిద్ధార్థికులు పూర్వశైలికులు అపరశైలికులు మొత్తాన్ని అంధకులలో చేర్చారు ఉత్తరపధకులు కాటుల్యులు కలిపి మహాశూన్యతా వాదిను లుగా లేదా హేతువాదినిలుగా పిలవబడేవారు

## సర్వాస్తివాదం:-

బుద్ధుని నిర్వాణానంతరం 300 ఎండ్లకు కాత్యాయనీ పుత్రుడు అభి ధర్మ జ్ఞాన ప్రస్థాన శాస్త్రంను రాశాడు అని తెలిసుకొన్నాం దీనికి కని ష్కుని కాలంలో విభాష అనువ్యాఖ్యానం రాయబడింది రెండూ సంస్కృత గ్రంధాలే అభిదమ్మ పిరకం బుద్ధవచనమని నమ్మి దాని నాధారంగా గొని కాత్యాయనీ పుత్రుడు తన జ్ఞానప్రస్థాన శాస్త్రాన్ని రచించాడు సర్వాస్తివాద దర్శనం దీనిపైఆధారపడింది విభాష ను ప్రమాణంగాగలవారు వైభాషికులు ఈ గ్రంధాలిపుడు చైనా భాషలలో గల అనువాదాల్లో దొరుకుతున్నాయి కాశ్మీరు వైభాషికులకు కేంద్రంగా ఉండడంవలన వీరికి కాశ్మీర వైభాషికు లను పేరువచ్చింది అయితే సర్వాస్తి వాదులందరూ విభాష నామోదిం



సుందరయ్య గ్రంథాలయ
ACC 74503

పలేదు కాశ్మీరములో కూడా వైభాషికులు కాని సర్వాస్తివాదున్నారు కాశ్మీ రానికి బయటపున్న సర్వాస్తివాదులను బహిర్దేశక 'పాశ్చాత్య అపరాతంక లను పేర్లతో పిలుస్తారు వసుమిత్ర ఘోషక బుద్ధదేవ ధర్మతాత్రిత భాదం తాదులు వైభాషికులు

కాశ్మీర వైభాషిక నామమునాశ్రయించి అభిధర్మమును వసుబంధుడు క్రీ శ 4వ శతాబ్దిలో 600లకారికలతో వివరించాడు దినికి అభిదమ్మకోశ మని పేరు దీనిపై అతడును స్థిరమతి వసుమిత్ర దిఙ్నాగ యశోమిత్రులు వ్యాఖ్యలు రాసిరి దీనిని కోశకారక అనే గంధంలో సుభద్రుడు ఖండిం చాడు వసుబంధుడు వైభాషికుడు కాకున్నను ఆయన గ్రంధం మాత్రం సర్వాస్తివాదులకు మాన్య గ్రంధం అయింది

"అతీత నాగత ధర్మములు స్వలక్షణముగల పదార్థములు కూడ ద్రవ్యసత్తులే యన త్రైయధ్విక ధర్మము అస్తిత్వమును ప్రతిపాదించువారు సర్వాస్తివాదులు బాహ్యమగురూపము అంతరమగు విజ్ఞానము రెండును స్వతంత్రంగా వున్నవని విరంటారు వీరి దృష్టిలో అవన్ని ప్రతీత్య సము త్పన్నములే ఆలంబనం లేనిదె విజ్ఞానం వ్యుత్పన్నం కాదని అతీతానాగాగత వస్తువు లెనిదే జ్ఞానము నిరాలంబన మవుతుంది ఉత్పన్నము కాదు అతీతము లేనిదె అనాగతములను కర్మఫలము నీయలేదు విపక్వకాలమున విపాక హేతువు అతీతమే కాబట్టి అనన్యము అతీతము అనాగచము అగువ రూపము అని సర్వాస్తివాదులు వ్యాఖ్యానించారు సర్వాస్తివాదులు ఇంకా ఇలా చెప్పారు

"స్వలక్షణమును ధారణము చేయునది ధర్మము ధర్మములు వ్యవకీ రణములు వాటిని ఎరవచ్చును విభాగింపవచ్చును ధర్మ ప్రవచనయము ప్రజ్ఞయను విత్త ధర్మ లక్షణము దాని వలన నిర్వాణము వచ్చును. ఇదే పర మజ్ఞానము ధర్మముల స్వలక్షణము సామాన్య లక్షణము తెలిసికొనుటచే నిర్వాణ ప్రాప్తియగును

మల సహితములు మల రహితములు అని ధర్మములు రెండురకములు ఆర్యమార్గమును వదిలిన పంస్కృత ధర్మములన్నియు సాస్రవములే ప్రత్యయముల అన్యోన్య సమాగమముచే అన్యోన్యాపేక్షితములై వేయఁడిన ధర్మములు సంస్కృతములు ఇవి జాతి జరాస్థితులు కలవి అనిత్యములు సంధాదులు ఇట్టి ధర్మములు అసంస్కృత ధర్మములు అనాసవములు ఆకాశము మార్గసత్యము ప్రతి సంఖ్యానిరోధము అప్రతి సంఖ్యానిరోధము ఇవి అసంస్కృత ధర్మములు "1

బౌద్ధశాఖలు ఆయాప్రాంతాల ప్రజల భాషలను బట్టి బోధించేవారు సర్వాస్తి వాదులు ఉత్తర- దక్షిణ ప్రాంతంలో సంస్కృతంలో బౌద్ధ ధర్మాన్ని బోధించేవారు అక్కడ ప్రజలు సంస్కృత భాషలో ఎక్కువ పరిచయంలో వున్నారు. మహాసాంఘికులు సంఘంలోని అతిపెద్దశాఖ తూర్పు ప్రాంతంలో శాఖగా బౌద్ధ ధర్మాన్ని - ప్రాకృత భాషలో బోధించేవారు వతవి రాజ్యంలో వాడుకభాషైన అపభ్రంశ భాషలో సమ్మితీయులు బోధ చేసేవారు

బుద్ధుడు బోధించిన పాళీభాషలోనే థేరవాదులు బోధించేవారు బుద్ధ రాజులు సూక్ష్మంగా చెప్పిన విషయాలను బౌద్ధ శాఖలు క్లిష్టతరంగా బోధించాయి అందువలన కొంత సంక్లిష్టత వచ్చింది

థేరవాదానికి అత్యంత సన్నిహితమైంది సర్వాస్తివాదమే సర్వాస్తి వాదాన్ని గూర్చి పి.వై బాపట్ ఇలా వ్యాఖ్యానిస్తున్నారు

Th s schoo and that of S haviravad ns are Rea s s For them the externa Wo d and s cons nen s par s the dharma have a rea ex stence therefore th s schoo be eves that a th ngs ex st and ex st cont nuons y - n the part and the fu ure as we as n the present 2

"ప్రజ్ఞప్తి మాత్రమే ఆత్మ స్కంధపంచకమే ఆత్మ జీవుడు ఇది పరిణామ శాశ్వత పదార్థంకాదు వైభాషికులు సస్వభావ వాదులు బహుధర్మ వాదులు వారు శాశ్వత ద్రవ్యమును దేనినిగాని ఒకే మూల కారణమును దేనినిగాని ఒప్పుకోరు

---

1 విజ్ఞాన సర్వస్వము — పేజీ - 97
తెలుగు భాషాసమితి - హైదరాబాద్

2 The Cu tura Her tage of nd a — page-468.

సర్వాస్తి వాదులు 14రకాల పరమాణువులు వున్నాయని చెప్పారు ఇందు జ్ఞానేంద్రియములు 5విషయములు 4మహాభూతములు రూపములు సంఘాతములలో నికెల్ల సర్వ సూక్ష్మములైనవి పరమాణువులు అవి ద్రవ్యములు కావు వీటినే కల్పాములనియు అందురు. ఉపచయము సంతతి జరత అనిత్యత ఇవి రూపకలాపముల లక్షణములు సర్వ సూక్ష్మ కాలము క్షణమైనట్లు సప్రతిఘరూపముల సర్వ సూక్ష్మభాగము పరమాణువు అది రూప పర్యంతకమే కాని అవినాశికాదు నిత్యముకాదు 2

వీరు జగత్తులోని ధాతువులను విశ్వసిస్తారు అందుకే వీరికి నామ రూప జగత్తు దాన్ని నిర్మించిన ధాతువులన్ని యదార్థమైనవి ఎ ప్రత్యేక వస్తువుకు అస్థిత్వం లేకపోయినా అన్నీ కలసిన సంఘాతానికి అస్తిత్వం కలదని అంటారు మానవుడు పంచస్కంధాలలోను 75 ధాతువులలోను ఎర్పడతాడు వ్యక్తి నశించినా ఈ ధాతువులు నిత్యం అన్ని జన్మల్లో కొన సాగుతాయి పూర్వజన్మల్లోని ధాతువుల ఫలితమే ఈ జన్మ దీని ఫలితమే వచ్చే జన్మ

ఈ వాదాల వలన బౌద్ధతత్వశాస్త్రం కొంత క్లిష్టతరమైనా హిందూ వాదుల ప్రశ్నలకు విస్తృతమైన సమాధానాలు దొరికేటట్లుగా తాత్విక పునాది విస్తృతమై సంస్కృత భాషలోకి కూడా బాగా ప్రచారమై బ్రాహ్మణవర్గంలోని మేధావివర్గాన్ని కూడా బౌద్ధం ఆకర్షించింది బ్రాహ్మణాలు ఎమాత్రంలోపలికి చొరబడ్డా అది కొంత గందరగోళానికి కొంత బ్రాహ్మణవాద ఛాయలకు గురయినట్లే బౌద్ధానికి కూడ ఇబ్బంది తప్పలేదు అయినా అది విస్తృత మైంది దేశం ఎల్లలు దాటి ప్రపంచంలో ధార్మిక తాత్విక మానసిక కేంద్రాలు నిర్మించింది బద్ధంలోని గ్రూపులు సమాజంలో కొంత గందర గోళాన్ని కలిగించినా మేధో సంపన్నతను బాగా పెంచాయి పదార్థం విస్తృతిని పునాదిని బాగా చర్చించాయి అదేస్థాయిలో పదార్థాన్ని గురించి ఆలోచించే మేధకు అనేక ప్రశ్నలు వేసి అనేక సమాధానాలు రాబట్టి వాటి సమన్వయానికి కూడా కృషిచేశారు

2 విజ్ఞాన సర్వస్వం — పేజీ 97

వైదిక వాదంలో విస్తృతిలేదు. అది ఆధ్యాత్మిక వాదంగా అభివృద్ధి చెందింది కాని తాత్వికంగా అభివృద్ధి చెందలేదు. స్వర్గనరకాలు సుఖభోగాలు అభూతకల్పనలు వైదికవాదంలో పెరుగుతూవచ్చాయి. మేధస్సు పెంచే ఆలోచనలు తక్కువ చేశారు. బౌద్ధం మేదస్సును విస్తృతం చేసింది. ఇలా బౌద్ధ శాఖలో మెదడుకు పదును పెట్టిన వాదం నాగార్జునుని మాధ్యమికవాదం.

# నాగార్జునుని మాధ్యమిక వాదం

భారతీయుల తత్త్వచింతనలో నాగార్జునునికి ప్రముఖస్థానం వుంది. ఆయన జీవించిన కాలంలో వివాదం వుంది. పూర్వ చరిత్ర కారులు ఆయన క్రీ॥పూ॥ 4వ శతాబ్దివాడని పేర్కొంటున్నారు. అధునిక చరిత్రకారులు క్రీ॥పూ॥ 2వ శతాబ్దివాడంటున్నారు. పాహియాన్, హుయాన్‌త్సాంగ్, అల్బె రూని రాతలనుబట్టి క్రీ॥శ॥ 7వ శతాబ్ది వాడుగా తెలుస్తుంది. శ్రీ గణనధ సేన్ ముగ్గురు నాగార్జునులను పేర్కొన్నారు. బౌద్ధాచార్యులలో ఒకడైన నాగార్జునుడు, కాశ్మీర్ ప్రాంతంలో ఒకడైన నాగార్జునుడు, వైద్యాచార్యులలో ఒకడైన నాగార్జునుడు ముగ్గురున్నారన్నాడు.

సతీష్ చటర్జీ తన 'An Introduction to Indian Philosophy'లో నాగార్జునుడు క్రీ॥శ॥ 2వ శతాబ్దానికి సంబంధించిన వాడన్నారు. నాగార్జునుడు క్రీ॥శ॥ 2 శతాబ్దాలకు సంబంధించిన వాడనుకోవచ్చును. ఆయన రచించిన 'మాధ్యమికశాస్త్ర' అనే గ్రంథంలో మాధ్యమిక వాద తత్వశాస్త్రాన్ని రూపొందించాడు. మాధ్యమిక వాదం మహాసాంఘికవాదం నుండి ఆవిర్భవించింది. బుద్ధవాదం పైన నాగార్జునుని ప్రభావం ఎంతవుందంటే

18 బౌద్ధ శాఖలకి ఈయన వ్యవస్థాపకుడుగా జపాన్‌లో పిలవబడుతున్నారు నాగార్జునుడు గొప్పరచయిత ఆయన ఎన్నో పుస్తకాలను రాసినా ఈ పుస్తకాల్లో కొన్ని మాత్రం ప్రచారంలో వున్నాయి 'మాధ్యమిక కారిక ఒకటి, అకుతోభాయ నాగార్జునుడే ఇది టిబెటన్ భాషలో రాశాడంటారు దీని సంస్కృత మూలం ఇపుడు దొరకడం లేదు 'బుద్ధపాలిత ఈ గ్రంథం కూడ టిబెటన్ భాషలోనే దొరుకుతుంది చంద్రకీర్తి అనే సంస్కృత గ్రంథం టిబెటన్ భాషలో భద్ర పరచబడింది మూల మాధ్యమిక కారికలు గురించి తెలుసుకోవడానికి ఈ గ్రంథం ఎంతో వుపయోగపడుతోంది స్థిరమతి ఈ గ్రంథం చైనా భాషలో లభ్యమవుతుంది

శూన్యత సప్తతి విగ్రహవ్యవర్తని యుక్తిశాస్త్రికా వైదల్య సూత్ర వైదల్య ప్రకరణ. మహాప్రజ్ఞాపారమిత్ర ఉపదేశశాస్త్ర దశ భూమి విభాస శాస్త్రి మహాయాన మిశ్రిత ప్రతీత్య సముత్పాద హృదయ కారిక- సుహృల్లేఖ రత్నావళి చతుస్త్సవ ధర్మధాతుస్తోత్ర మహాపణీధానోత్పాదగాథ ఏకశ్లోకశాస్త్ర భవసంక్రాంతిసూత్ర ఉపాయ హృదయ ఈ గ్రంథాలు ఆయనపేరుమీద లభ్యమౌతున్నాయి

రాహుల్‌సాంకృత్యాయన్ నాగార్జునుని గూర్చి చెబుతూ—

"నాగార్జునుడు బహుముఖ ప్రజ్ఞాశాలి బౌద్ధ దర్శనములలో మంచి ప్రతిష్టనందుకొనిన మాధ్యమిక దర్శనమును అతడు లోకమునకు ప్రసాదించెను అతనిని యోగయని సిద్ధుడని పిలుస్తున్నారు అతడు సిద్ధనాగార్జునుడగుట సందేహాస్పదమైన విషయము ఎలన సిద్ధ సంప్రదాయమునకు చెందిన వజ్రయానము నాగార్జునుని తరువాత ఐదారుశతాబ్దములకు ప్రాదుర్భవించినది కావున దార్శనిక నాగార్జునుడు సిద్ధ నాగార్జునుడు ఒక్కరే అనుటకవకాశం లేదు నాగార్జునుని ఆయుర్వేదాచార్యునిగా కూడ తలంచుచున్నారు రస ధాతు భస్మముల ప్రక్రియలకు అతనిని ఆచార్యునిగా భావించుటకు కొన్ని ఆధారములు లేకపోలేదు కాని నాగార్జునునివని ప్రసిద్ధింపబడిన అన్ని గ్రంథములు అతనివి కావు 1

---

1 విజ్ఞానసర్వస్వం— పేజీ 485

నేడు గుంటూరు జిల్లాలోని నాగార్జునకొండ నాటి శ్రీపర్వతము దీని మీద నాగార్జునుడు తంత్రయాన మహాపీఠాన్ని స్థాపించాడు నాగార్జుననికి పూర్వం నుండే ఆప్రదేశము మహా విహారములకు చైతన్యములకు వివక్షద్వరులగు బౌద్ధ భిక్షువులకు ఆటపట్టయి విఖ్యాతి గాంచినది అందుకే నాగార్జునుడు ఆ ప్రాంతాన్ని ఎన్నుకొన్నాడు

నాగార్జునుడు శాతావాహన వంశ సంభూతుడగు రాజునకు ఆదర్శపాత్రుడు అప్తమిత్రుడు అతడు తనకు పరమాప్తుడైన ఆ గౌతమీ పుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి పేరున పత్రమొకటి రచించాడు దీనినే సుహృల్లేఖ అంటారు

నాగార్జునుడు బుద్ధుని అనాత్మ దార్శనిక సిద్ధాంతాన్నే నాగార్జునుడు శూన్యవాదమన్నాడు ఈ శూన్యవాదానికి ప్రతీత్యసముత్పాద వాదం' అద్వైతవాదం అజీతవాదం వంటి పేర్లు కూడ వున్నాయి

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ శూన్యతాసిద్ధాంతాన్ని గూర్చి ఇలాఅన్నారు

By sunya a therefo e the Madhyam ka does not meen abso ute on be ng but re at ve be ng 1

భిక్షువులు సక్రమంగా క్రమశిక్షణ పాటించకపోయినట్లైతే వారిని తొలగించాలనే నినాదంలో ఈయన ప్రసిద్ధిచెందాడు అలా తొలగించిన వారు 8వేలమంది వున్నట్లు తేలింది ఈయన్ని బౌద్ధుల అన్ని శాఖలు తమప్రతినిధిగా గుర్తించాయి

భట్టారక నంద, భట్టారక పరమసేన భట్టారక సమ్యక్ క్షుద్ర అనే ముగ్గురు యోగకరులు సిద్ధాంతాలను ప్రవేశపెట్టారు వారి తరువాత అసంగసోదరులు వచ్చారు నాగార్జునుడు శ్రీపర్వతంపైన రసాయన విద్యావంతులైన 500 మందిని పోషించినట్లు తారనాథ్ చెప్పారు

---

1 2500 yea s of Buddh sm—P V Bapat, page–107

W th the he p of the art of a chemy he main a ned for many years f ve hundred teache s of the Mahayana doctr ne at Sr Na endra Then he brought under contro dev Cand ka 1

నాగార్జునాచార్యులు 108 దేవాలయాల్లో 108 కేంద్రాలను ప్రారంభించారు. ఇప్పటివరకున్న వ్యవస్థను చండిక చూసేది. అది మహాకాళకు అప్పజెప్పారు వజ్రాసనలోని బోధివృక్షాన్ని ఏనుగులు పాడుచేస్తున్నపుడు దాని వెనుక రెండుస్తంభాలను కట్టించి వినాశనం నుండి కాపాడాడు కొంత కాలానికి ఆస్తంభాలపైన సింహాలపైనవున్న మహాకల విగ్రహాలు ప్రతిష్ఠించాడు కొన్నాళ్ళు దీని వల్లన రక్షించబడింది మళ్లా అది శిథిలమవుతుందని గమనించి దాని చుట్టు రాతి గోడను కట్టించి 108 చైత్యాలు నిర్మింపజేశాడు అంతేగాక నాగార్జునాచార్యులు శ్రీధాన్యకటక చుట్టూ ప్రహరీగోడ కట్టించి, ఆప్రహరీలకు వెలుపల 108 చైత్యాలు కట్టించాడు

అయన వజ్రాసేన ఒకనది వలన శిథిల మవుతుందని భావించి ఎడు అతి పెద్దరాళ్ళపైన అటు ఇటు బుద్ధుడి బొమ్మలు వచ్చేటట్లు శిల్పించి ఆరాళ్ళతో అనకట్ట కట్టి నీటి ఎద్దడికి శిథిలంకాకుండా చూశాడు అని తారానాథ్ తన హిస్టరీ అఫ్ బుద్ధిజం ఇన్ ఇండియా అనే పుస్తకంలో వ్రాశారు రాళ్ళమీద చెక్కబడిన శిల్పాలు నదీ ప్రవాహాల్లో ప్రతిబింబించేవి

అంతేగాక చిలవలగా వున్న మహాయాన సూత్రాలకు ఎక సూత్రాలను నాగార్జునుడు తెచ్చాడు. అయితే ఆయన శూన్యవాద సిద్ధాంతం వేదాంతవాదానికి దగ్గరగా బౌద్ధాన్ని తీసుకువెళ్ళిందని డా చంద్రధరశర్మ అభిప్రాయపడ్డారు.

---

TARANATHA S H STORY OF BUDDH SM N ND A
Ed ted by Deb prasad Cha topadhyaya page—106
Mot a Banars dass Pub shers

t s to the cred t of Nagar una who f our shed n he second cen u y that he for the f rst t me synthizes yed the seatteved doctr nes of he mahayana- sutras H s work was ab y ca ed by h s d sc p e Asyadeva sunyavada brought buddh sm c oser to Vedanta 1

డేవిడ్ కలుపహన్ (DAV D J KALUPAHANA)టిబెట్ కథను ఆధారంగా చేసికుని నాగార్జునుని బాల్యం గురించి చెబుతూ బాల్యంలో నాగార్జునుడు అల్పాయుష్కుడవుతాడని ఒక జ్యోతిష్కుని ద్వారా తెలుసుకొని అయన్ని ఒక బౌద్ధ భిక్షువుగా చేయాలని నిర్ణయించు కొంటారు అయితే అమితాయుద్ధారణి ని నలందలోని రాహుల్‌భద్ర వద్ద అభ్యసించి కుమార జీవ వ్రాసిన కావ్‌సెంగ్‌చ్యువాన్ (KAO SENG-CHUAN)అనే గ్రంథంలో నాగార్జునుడు అదృశ్యవిద్యను ప్రయోగించేవాడని తెలుస్తుంది

నాగార్జునుడు అదృశ్యంగా ఒక అంతఃపురంలోకి వెళతాడు అయితే లోనికి వెళ్ళేసరికి విద్యపని చేయలేదు రాజభటులు వెంటబడ్డారు నాగార్జునుడు తప్పించుకుని వస్తాడు క్షణికమైన ఆనందాల కోసం జీవితాన్ని వృధా చేసికోకూడదు అనే బుద్ధుని ధర్మసూత్రాలు ఆయనకు గుర్తువచ్చాయి నాగార్జునుడు బౌద్ధంలోకి అలా వచ్చారని ఈ కథ చెబుతుంది

నాగార్జునుడు అసలైన బౌద్ధ సంప్రదాయం కొరకు అన్వేషించాడని, ఈ బౌద్ధ సాంప్రదాయాన్ని ప్రజ్ఞాపారమిత సాంప్రదాయంనుండి అతడు తెలుసుకున్నాడు అతడు నాగులనుండి ఈ విషయాన్ని తెలుసుకునట్లు రూపకాలంకారంలో చెప్పాడు అ నాగుల్లో అతి ప్రధానుడుగా బుద్ధుడు అని చెప్పబడింది అందుకే ఇతనికి మహానాగ అని బిరుదు ఇవ్వబడింది గొప్ప సర్పము గొప్ప ఏనుగు అని బిరుదుకు అర్థము ఈ రెండు కూడా జ్ఞాపకశక్తి విచక్షణా శక్తి అనే రెండు శక్తులకు ప్రతీకగా వున్నాయి ప్రజ్ఞాపారమిత సాంప్రదాయం ఇదే రోజుల్లో భారతదేశములో బాగా పసిద్ధి చెందినది

---

1 Ac ca s udy of nd an Ph osophy Chandhradar sharma Mo a Banarsdass New De h 1987 page 329

ప్రజ్ఞాపారమిత సూత్రాల విషయంలో పూర్తిగా సంతుష్టుడయ్యాక నాగార్జునుడు ఇతర బౌద్ధ బోధనలు అన్వేషణ కొరకు వెళ్ళినట్లుగా ఆయన జీవిత చరిత్రలోని ఘట్టాలు తెలియ జేస్తున్నాయి సద్ధర్మ పుండరీక గ్రంథాన్ని ఆయన చూశాడు బుద్ధుని తరువాత శిష్యగణం సద్ధర్మ పుండరీకాన్ని ప్రధానం చేసి దీన్ని మొదటి మహాయాన గ్రంథంగా భావించారు నాగార్జునుడు ఈ గ్రంథాన్ని అధ్యయనం చేసి దీన్ని అధిగమించాడు ప్రజ్ఞాపారమిత సాంప్రదాయంలో వున్నటువంటి విలువైన తాత్విక అంశాల చేత ప్రభావితమైన నాగార్జునుని అంతకుముందున్న వాదనలు పెద్దగా ప్రభావితం చేయలేకపోయాయి నిజం చెప్పాలంటే ప్రత్యేక బుద్ధులు శ్రావకులు అనే వాళ్ళ విషయంలో తీవ్రవాద మహాయానులకు భిన్నంగా నాగార్జునుడు ఆలోచించాడు ప్రాథమిక చర్చల ఎడ నాగార్జునునికి వైముఖ్యం వున్నదనే భావనని ఇది రూపుమాపుతుంది

వినయ సూత్రాలకు వక్రభాష్యం చెప్పినోళ్ళ అధిభౌతిక వాదులతో చర్చలో మొగ్గలి పుత్త తిస్స తీవ్రవాది కావలసివచ్చింది బౌద్ధ సందేశాన్ని విస్తృతపరచాలనే అశోకుని బాధ్యతను నెరవేర్చడానికి మొగ్గలి పుత్త తిస్స ఇంత తీవ్రంగా వ్యవహరించవలసి వచ్చింది

అశోకుని కాలంనుండి నాగార్జునునికాలంవరకు మొగ్గలి పుత్త తిస్స సూత్రాలే అసమాన్యంగా చెలామణి అయ్యాయి తనకున్న తాత్విక జిజ్ఞాసతో ఎవరి ఆదేశం లేకుండానే తన బాధ్యతగా ఒక విలువైన బౌద్ధ గ్రంథాన్ని ఆచార్యనాగార్జునుడు రచించాడు

బౌద్ధ తత్వాన్ని నాటి సమాజానికి అన్వయించిన మొగ్గలిపుత్త తిస్స ధర్మముపైన ఎక్కువ నొక్కి పెట్టినాడు ఆ తరువాత 500 సంవత్సరాలకు వచ్చిన నాగార్జునుడు అప్పటికి ఎంతో అభివృద్ధి చెందిన తాత్విక దశలోని పరిస్థితులను తాను రూపొందిస్తున్న తత్వశాస్త్రానికి అన్వయం చేయడానికి ఎంతో కష్టపడవలసి వచ్చింది అయినప్పటికి ఎంతో విలువైన విశ్లేషణ చేయగలిగే దశకు నాగార్జునుడు ఎదిగాడు అని డేవిడ్ జె. కలుపహాన్ తన గ్రంథం A H sto y of Buddh s Ph osophy లో అన్నారు

Not burdened by any such respons b es Nagar una was ab e to conf ne h mse f pr mar y to the ph osoph ca ssues and therefore was ab e to produce one of the most rema kab e trea ses ever comp ed by a Buddh st t s a so poss b e tha Mogga put a - t ssa had to dea w th ph osoph ca ssues re at ng to the concep ons of person (pugga a) phenomena (dhamma) and anscendence(Lokot aravada) n the r nascen s ages By t e t me of Nagar una a most f ve cen ur es ater these metaphys ca theo es had come to be presen ed w th grea er soph s cat on so he task was not made easy for h m Yet he se ms to have r sen to the occas on equ pped w th an ex eme y ana y ca m nd [1]

నాగార్జునుని తాత్విక ఆలోచన సమస్త మానవ జాతికళ్యాణానికి ఉద్దే శించబడిందని బి యస్ యల్ హనుమంతరావు గారు ఇలా అన్నారు

సమస్త మానవాళిలో తాదాత్మ్యతను మహాయాన "బౌద్ధనైతిక సూత్రాలు ప్రతిపాదించాయి ఆ సూత్రాలకు ఆంధ్రులు కట్టుబడే వుండేవారు వారిచ్చిన బహుమతులు సమస్త మానవజాతి కళ్యాణానికి ఉద్దేశింపబడేవి

ఆచార్య నాగార్జునుడు తన లోకతీతస్తవ ఇలా ముగిస్తాడు

యదావాప్తం మయపుణ్యం
స్తువత్యం స్థుతి భాజనం
అనిమిత్త బంధినాపీరం
భూయాత్ తేనా ఖిలంజగత్

సామాన్య ప్రజలు కూడా ఇదే స్ఫూర్తితో ఉండేవారని జగ్గయ్యపేట శాసనం వెల్లడిస్తోంది ఒక వణిక ప్రముఖుడు అందులో ఇలా అంటాడు

మహాయాన బౌద్ధం ఆరు రత్నాలు ప్రసాదించిందని హనుమంతురావు గారు ఇలా అన్నారు

---

1 A H s ory Buddh st ph osophy Dav d J Ka upahana Mot a Bana s dass pub she s - De h - 162

ఆచార్య నాగార్జునుని సుహృల్లేఖ రత్నావళి పటిష్టమైన ప్రభుత్వ యంత్రాంగం సుఖమైన సామాజిక జీవనము మున్నగు లౌకిక సమస్యలను నిశితదృష్టితో పరిశీలించాయి నాగార్జున ఆర్యదేవ అసంగ వసుబంధు, దిఙ్నాగ ధర్మకీర్తి అనే ఆరు వజ్రాలతో భరతవర్షము అలంకరింపబడినదని టిబెట్ వాఙ్మయం తెలియచేస్తోంది ఆ ఆరు వజ్రాలలో నలుగురు ఆంధ్రులు కావటం గర్వించ వలసిన విషయం

మహాయాన బౌద్ధానికి ఆంధ్రదేశం జన్మస్థలం థేరవాద బౌద్ధానికి ఆంధ్రుల సేవ అపారము. ధాన్యకటకము మహాయానానికి ఆయువు పట్టు నాగార్జున కొండ ప్రాంతంలోని పల్లవబొగ్గ థేరవాద బౌద్ధానికి మూలకేంద్ర మైన శ్రీలంకతో సంబంధాలు కలిగియుండేవి శిహల విహారము మహిశా వనవిహారము 'వనవిహారాలు థేరవాద విహారాలుగా ప్రసిద్ధి చెందాయి క్రీ శ 3వ శతాబ్ది మధ్యకాలంలో శ్రీలంకకు వెళ్ళిన వైతుల్యకుల చైత్య కులలో ఒక తెగ) పై శ్రీలంక బౌద్ధులలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది పాళీ సంస్కృతిని రక్షించే ఉద్దేశ్యముతో శ్రీలంకలోని మహావిహార వాసి నులు థేరవాద పునరుజ్జీవనానికి ఉద్యమించారు స్మృతి పథంనుండి దూరమైన పాళీసంస్కృతి తిరిగి పొందేందుకు ఆంధ్రమహావిహార వాసినులు బుద్ధఘోషుని శ్రీలంకకు పంపారు D D కోశాంబి సుకుమారదత్తు మున్నగు చరిత్రకారులు పల్నాడులో కోట నెమలిపురి - గోడలూరు [మొరంద కేతిక] బుద్ధ ఘోషుని నివాసస్థలంగా గుర్తించారు శ్రీలంకనుండి తిరిగివచ్చి బుద్ధ ఘోషుడు నాగార్జునకొండలోని కులధమ్మగిరి శిహల విహారములోని బోధి వృక్షఛాయలలో విశుద్ధమగ్గ ను వ్రాశాడు అది థేరవాద బౌద్ధంపై ప్రామాణిక నిఘంటువు" 1

మహాయాన బౌద్ధం సమాజం అట్టడుగు ప్రజల్లోకి పయనించడానికి ప్రయత్నించడంలో భాగంగా వారు బౌద్ధమతాన్ని కళాత్మకంగా మలిచారు బౌద్ధ ధర్మాన్ని శిల్పకళానైపుణ్యంతో దృశ్యీకరింప చేశారు బౌద్ధుల స్థూపాలు, చైత్య గృహాలు విహారాలు ఉద్దీప్త చైతన్యాన్ని కలిగించేవిగా వుండేవి

1 బౌద్ధం — ఆంధ్రము
ఆచార్య బి యస్ ఎల్ హనుమంతరావు పేజీ — 11

నాగార్జునుని కాలంలో మహాయాన బౌద్ధం ఒక ఉద్యమంలా నడిచింది మహాయాన బౌద్ధ కేంద్రంగా నాగార్జునకొండ ఎలా అభివృద్ధి చెందింది ఇదే విషయం బి హెచ్ ఎల్ ఇలా వివరిస్తున్నారు

"మహాయాన సిద్ధాంత కర్త బోధిసత్వ నాగార్జునునికై శ్రీయజ్ఞ శాతకర్ణి శ్రీపర్వత మహాచైత్య విహారాలను నిర్మించినాడు శ్రీ పర్వత పశ్చిమ పాదం లోనే ఇక్ష్వాకుల రాజధానియైన విజయపురి విలసిల్లుతూ ఉండేది శ్రీపర్వత విజయపురి ప్రాంతమే నేడు నాగార్జునకొండ ప్రశస్తి వహించింది ఇచటి మహాచైత్యం బుద్ధ ధాతువుపై నిర్మితమైనట్లు శాసనాధారం దొరికింది శ్రీప ర్వత విహారాన్నే పారావత విహారమని చైనా యాత్రికుడు ఫాహియాన్ పేర్కొన్నాడు ఇది పర్వత సానువులో తొలిచిన ఐదంతస్తుల భవనమనీ ఇందు విశ్వవిద్యాలయాన్ని గ్రంథాలయాన్ని నాగార్జునుడు నెలకొల్పినాడనీ వివరించినాడు బౌద్ధ ధర్మంతో పాటు నాగార్జున విద్యాపీఠంలో ఆయుర్వే దము రసాయనిక ఖగోళశాస్త్రాలను బోధించేవారు ఇందుకు దర్శనంగా ఇచటి త్రవ్వకాలలో రసాయనిక శాస్త్ర ప్రయోగాలకు ఉపకరించే పరికరాలు లభించినాయి

శ్రీ పర్వత ఇక్ష్వాకు చక్రవర్తి వీర పురుషదత్తుని కాలంలో మహా క్షేత్రమైంది అతని అంతఃపురాంగనలు స్తూపవిహార చైత్యాలయ శిలా మంటప చతుశ్శాలలనేకం నిర్మించి శ్రీ పర్వత క్షేత్రానికి నూతన శోభను చేకూర్చినారు ఈ స్థూపాలు అమరావతి రీతిలో మలచిన శిల్పాలతో అలం కృతములై నాగార్జునకొండను అమరావతికి మించిన కళాక్షేత్రంగా మార్చి నాయి ఇచటి విహారాలలో మహాయాన శాఖలకేగాక థేరవాదులకు సైతం నివాస సౌకర్యాలుండేవి సింహళ విహారం ప్రత్యేకించి సింహళ థేరవాదు లకు ఉద్దేశించినది బౌద్ధాంధ్రుల ఉదారమత సహిష్ణుతకు, ఇంతకు మిం చిన నిదర్శనమక్కరలేదు శ్రీ పర్వత శిఖరాలనుండియే మహాయాన ధర్మ జ్యోతులు చైనా గాంధార సింహళాది దూరదేశాలకు ప్రసరించినాయి 1

---

1 బౌద్ధము – ఆంధ్రము పేజీ నెం 37
ఆచార్య బి యస్ ఎల్ హనుమంతరావు

ఇంద్రియ గోచరమవుతున్న ప్రపంచం ఒక అభాస ఉన్నట్టు కనప డుతుంది అంతిమ దృష్టి నుంచి అది శూన్యం అవాస్తవం యదార్థం

ఎందు చేతనంటే ప్రపంచంలో ప్రతిదీ ప్రతీత్య సముత్పన్నం అంటె ఒక వస్తువు వుండడం వల్ల మరొక వస్తువు సిద్ధిస్తున్నది మొదటి వస్తువు లేనిదే రెండవ వస్తువు లేదు

ఒక కుండను చేయుడానికి మట్టి కుండలు చేయువాడు సారె ఇంకా నీళ్ళు త్రొక్కువాడు అన్ని వస్తువులు అందరి శ్రమకలిసి కుండ తయారవు తుంది కుండకు స్వతసిద్ధమైన వునికిలేదు అందుకే అది శూన్యం అని నాగార్జునుడి వాదన

వస్తువులకు స్వభావత్వం లేదు కనుక అవి ఉత్పత్తి కావడంలేదు నాశనం కావటంలేదు అవి రావడంలేదు పోవడంలేదు మాధ్యమిక వాది దృష్టిలో అభాసమాత్రమైన ఈ లోకంలో దేనికి స్వతసిద్ద ఉనికి లేదు అంతా శూన్యమే అది నాగార్జునుడి వాదన

నాగార్జునుడు తన వాదనా బలంతో అన్ని శూన్యమని నిరూపించాడు ఆత్మని ఈశ్వరుణ్ణిలేదని నాగార్జునుడు శూన్యవాదాన్ని తత్వశాస్త్రంగామలిచారు బుద్ధుని వాదాన్ని విస్తృతం చెయవలసిన నాగార్జునుడు బుద్ధుని సంఘవాదం స్థానంలో తన శూన్యవాదాన్ని ప్రతిష్టించాడు శూన్యవాదం ఒక సామాజిక వాదంగా కంటే ఒక తాత్విక వాదంగా అర్కవాదంగా ప్రసిద్ధి చెందింది అయితే బౌద్ధ ఉద్యమ పరిధిని అది పెంచింది శూన్యవాదం ఆ తరువాత హిందూ వాదులపై కూడ తనముద్ర బలంగా వేయగలిగింది

అయితే హిందూవాదం బౌద్ధ కోట గోడల్లోకి ప్రచ్ఛన్నంగా జొర బడడానికి కూడా ఈ వాదం అవకాశం కల్పించింది

ఆచరణవాదులు అవకాశవాదులు శూన్యవాదాన్ని సమంగా స్వీక రించడంతో శూన్యవాదం వలన బౌద్ధం ఎంత విస్తృతమైందో అంత గందరగోళాన్ని సృషించింది

అయినా బౌద్ధానికివున్న ఆచరణవాదం ద్వారా మహాయానంలో అది అట్టడుగు సమాజంలోకి ప్రవహించింది. బ్రాహ్మణవాదం ఎత్తుగడలను చిత్తుచేసి ఆదిభారతీయులైన దళితుల సామాజిక కళాజీవితంలోకి మహాయానం చొచ్చుకుపోయింది

మహాయానంలోని విజ్ఞానవాదశాఖ లేక యోగాచారం ఒక మహోదధి మంలా పెల్లుబికింది.

# విజ్ఞానవాదం - అసంగుడు

అసంగుడు 'మహాయాన సూత్రాలంకార గ్రంథంలో తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అసంగుడు ఒక గొప్ప మహాయాన బౌద్ధ సిద్ధాంత కర్త. అసంగుడు గాంధారలో నివసించాడు. అదినేడు ఖాందారగా పిలువబడుతోంది. ఈఖాందర నేడు ఆఫ్ఘనిస్తాన్‌లో వుంది అసంగుడు పురుషపుర పెషావర్) లో జన్మించాడు ఈతడు కౌసికబ్రాహ్మణ కుటుంబంలో పుట్టాడు మొదట అసంగుడు తన సోదరులతో కలసి బౌద్ధ హీనయానానికి సంబంధించిన 'శ్రావస్తివాద శాఖలో చేరాడు ఆశాఖలో అతడు తాత్వికంగా తృప్తిని పొందలేకపోయాడు. తరువాత అసంగుడు మహాయాన బౌద్ధుడైన మైత్రేయనాధుని చేత ప్రోత్సహింపబడి శూన్యవాదాన్ని అధ్యయనం చేశాడు ఈయన మహాయాన బౌద్ధంలో ప్రసిద్ధిచెంది సూర్యప్రభాసమాధి అని పిలువబడ్డాడు

అసంగుడు తారానాధుని ప్రకారం ఒక బ్రాహ్మణునికి ఒక క్షత్రియ స్త్రీకి పుట్టినపుత్రుడు హుయాన్‌సాంగ్ అసంగుడు పుట్టింది గాంధారలో అయినప్పటికి కొన్నిగాధల్లో అయోధ్యగా కూడా చెప్పబడింది అని చెప్పాడు

మైత్రేయనాధుని దగ్గర జ్ఞానాన్ని పొందిన తరువాత మగధ సమీపం లోని ధర్మాంకుర అరణ్యంలోని మఠంలో తన బోధను ప్రారంభించాడు తరువాత గగురీలోని ఉస్మపురి విహారానికి చేరి గంభీరపక్షు ని తన సిద్ధాంత పరిధిలోకి తీసుకు రాగలిగాడు చివరి పం్రెండు సంవత్సరాలు నలందలో గడిపి చివరకు రాజగృహాలో మరణించాడు

అసంగుని మహాయాన బౌద్ధా నిక ఎందుకు ప్రభావితులయ్యారో చెబుతూ డా॥ (MRS)సురేఖ విజయలిమాయె ఇలా అన్నారు

The Buddha had a ready ns u ona sed re g on for the t rst me n nd a Many monas er es had been bu t and a new commun y of monks cou d be seen A monk had to se_ vere a h s wor d y t es and ve a fe of a wander ng mend cant He med a ed and ved and ed a very aus e e e The d sc- p ne of v naya regu ated h s fe Even so he rec at on and the p nc p es of the Grea veh c e cha med many peop e and cau- ght he r mag na on So many peop e were a racted o Mahay ana Buddh sm 1

విజ్ఞానవాదానికి మూలపురుషుడు క్రీస్తుశకం రెండవ శతాబ్ధికి చెందిన మైత్రేయనాధుడు అయితే ఈవిజ్ఞాన వాదాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి బహుళ ప్రచారాన్ని తెచ్చిపెట్టినవాడు అసంగుడు వసుబంధుడు, అసంగుడు ఇద్దరూ అన్నదమ్ములు ఇద్దర్హూ మొదట హీనయాన బౌద్ధానికి సంబంధిం చిన వారె తర్తువాత అసంగుడు విజ్ఞానవాదానికి ప్రభావితుడయ్యాడు వసు బంధుడు హీనయానంనుండి మహాయానంలోకి రావడానికి చాలా సమయం పట్టింది ఆయన అభిధర్మకోశం విజ్ఞప్తి మాత్రతా త్రింశిక మొదలైన ఉద్గ్రంధాలు రచించారు అసంగుణ్ణి పరిశోధకులు చాలాకాలం విర్లక్ష్యం చేశారు ఈయన సోదరుడు వసుబంధుని ప్రాముఖ్యత వలన ఇతను మరు గున పడి పోయాడు- యోగాకార సాంప్రదాయ శాఖను అసంగుడే ప్రారం

1 MAHAYANA SUTRALAMKARA—by Asanga—(1992) page X V S Satgu u Pub cations nd an book cen e—De h

ించాడనేది అందరికీ తెలిసినసత్యమే హకుజుయు [HAKUJUU] అనే పరిశోధకుడు మహాయాన సూత్రాలంకారాలను కూడా మైత్రేయనాథుడే ప్రచారం చేశాడని చెప్పాడు యోగాకార స్కూలుకూడా మైత్రేయ నాథుడు ప్రారంభించాడంటున్నారు అసంగుడు మైత్రేయనాథుడు ఇద్దరూ ఒక్కటే నని కొందరంటున్నారు

శూన్యవాదానికి విజ్ఞానవాదానికి పెద్దవైరుధ్యం లేదని విజ్ఞానవాదులు శూన్యవాదాన్నే విస్తృత పరచారని దాసుగుప్తా ఇలా అంటున్నారు

The d fference between asaungevada and v gnanvada s not fundamenta but s ra her one of me hod Bo h of them agree n ho d ng that there s no ruth n anyth ng everyth ng n on y pass ng appearence a k n to d eam or mag c But wh e the Sungavad ns were mo e busy n show ng th s nd f nab ness of a phenomena the v gnanayad ns fac y accept ng the tru h p eached by the Sunyavad ns n erested themse ves n exp a n ng he phenomena of consc ousne s by the r theory of the m nd (vasana] 1

శూన్యవాదమూ విజ్ఞాన వాదమూ ఎదీశాశ్వతం కాదనే ప్రధాన సూత్రాన్ని ఆధారం చేసుకొని నడచాయి శూన్యవాదులు తద్భిన్న వాదాలన్నిటిని ఖండించారు విజ్ఞాన వాదులు సమన్వయ ధోరణిలో శూన్యవాదంలోని మూల సిద్ధాంతాన్ని విస్తృత పరచారు అశ్వఘోషుడు విజ్ఞానవాదాన్ని తథాత TATHATAసిద్ధాంతం ద్వారా విజ్ఞాన వాదాన్ని క్రీ పూ 1వ శతాబ్దిలోనే ప్రబోధించాడు విజ్ఞానవాదినుల మొదటిగ్రంథం అవాదతారసూత్రం క్రీ శ 4వ శతాబ్దికి సంబంధించిన అసంగుడు విజ్ఞానవాదాన్ని ఈ రచనల ద్వారా వెలువరించాడు సప్తదశభూమి సూత్ర ఉపదేశ మహాయాన సంపరిగ్రహశాస్త్ర యోగాకార భూమి శాస్త్ర మహాయాన సూత్రాలంకార గ్రంథాలు అందులో ప్రసిద్ధమైనవి అయితే ఇవన్ని ఇప్పుడు సంస్కృతంలో దొరకడంలేదు టిబెట్ చైనా భాషల్లో దొరుకుతున్నాయి

---

1 Buddh s phi osophy page 128—(1988)— su nd ana h Mot a Banars das DasGupta

హిందూ రచయితలు యోగాకారభూమిశాస్త్ర' అనే అసంగుడు రచించిన గ్రంథంద్వారా అతడు ప్రవచించిన సిద్ధాంతాన్ని 'యోగాకారా అని పిల వడం ఆరంభించారు. మొదట సర్వాస్తివాదంలోవుండి తన అన్న అసం గుని ప్రభావంలో విజ్ఞాన వాదంలోకి వచ్చిన వసుబంధుని 'అభిధర్మకోశమే' సర్వాస్తివాదినులకు ప్రామాణిక గ్రంథంగావుంది వసుబంధుడు మహాయాన సూత్రాలకు వ్యాఖ్యానాలు వ్రాశాడు అవతంసక నిర్వాణ సద్ధర్మపుండరీక, ప్రజ్ఞాపారమిత విమలకీర్తి శ్రీమాలసింహనాద మొదలైనవి ముఖ్యమైనవి. ఈయన విజ్ఞాన మాత్రసిద్ధి రత్నత్రయ అనే మహాయాన సూత్రాలను ప్రతి పాదించాడు మహాయానాభిదమ్మ సంగీత శాస్త్రంలో మహాయానాన్ని వివ రిస్తూ ఎడు అంశాలు అసంగుడు యిచ్చాడు. మహాయానం విస్తృతమైంది సర్వజీవుల సమానత్వాన్ని బోధిస్తుంది ప్రపంచంలో వస్తువులు వాస్తవం అనేదాన్ని నిరాకరిస్తూ మానవస్పృహే గొప్పదనే వాదాన్ని అసంగుడు ముందుకు తెచ్చాడు మహాయాన బౌద్ధానికికూడా మూలగురువు బోధిసత్త్వుడే అని ఆయన ఉపాయకుశలత్వంచేత ప్రజలను ఆకట్టుకొని బోధించాడని అసంగుడు వ్రాశాడు బోధిసత్వునిలాగే ఎడుదశలు దాటి బుద్ధత్వాన్ని పొం దటం అంతిమ లక్ష్యమని అసంగుడు చెప్పాడు మానవుల ధార్మిక అవస రాలని బుద్ధుడు తీర్చేశక్తిగలవాడని అసంగుడు ప్రబోధించాడు. మహాయాన సంపరిగ్రాహశాస్త్రంలో అసంగుడు యోగాకర వాదాన్నిగూర్చి తెలియ జేశాడు

అసంగుడు ఒక కొత్తకోణంనుండి విజ్ఞానవాదాన్ని బౌద్ధంలో సమన్వ యించి విజ్ఞానవాదానికి ఒక ఆచరణాత్మకమైన సైద్ధాంతిక భూమికను ఏర్పాటు చేశాడు విజ్ఞాన వాదానికి పురాతనమైన అభిధర్మాన్ని' అన్వ యించే గ్రంథం అభిదమ్మ సముచ్చయము అని చెప్పవచ్చును ఈ గ్రం థంలో ప్రతివిషయంలోను మెదడును చైతన్యవంతంగా వుంచుకోవటంమీద ఎక్కువ చర్చజరిగింది సంధినిర్మాకిన్ అనే వివంధనలో బోధిసత్వుడు తన శిష్యులతో ఎలా సహచర్యం చేయాలని చెప్పాడో ఆ విషయాలమీద చర్చచేశాడు ఈ గ్రంథంలో జ్ఞానాన్ని ఎలా సంపాదించాలనే దానిమీదమూడు మార్గాలను సూచించాడు. సత్యాన్ని పాటించడానికి ఐదుమార్గాలు చెప్పాడు

ఈ ఎనిమిదిని కలిపి ఎనిమిది నిరూపణలంటారు మహాయానసూత్రాలంకార మహాయానవాదం బుద్ధుడు చెప్పిందికాదు అనే విమర్శను తీవ్రంగా వ్యతిరేకించి మహాయాన సూత్రాలను ప్రతిపాదించాడు మహాయాన సూత్రాలె బుద్ధుడు చెప్పిన మార్గానికి సరైన ప్రతీకలు అని అసంగుడు చెప్పాడు పరమార్థం అనేది స్థిరమూకాదు అస్థిరమూకాదు మోక్షము మనము చేసిన తప్పులకు విముక్తి మాత్రమే బుద్ధునిమార్గం హేతువుల సముచ్ఛయముకాని ఒకే హేతువుకాదు అని అసంగుడు 'మహాయాన సూత్రాలంకార లో చర్చించాడు ధర్మము స్వతంత్రంగా నిలువజాలదు కాని విజ్ఞానానికి స్వాతంత్ర్య స్థితి వున్నది. విజ్ఞానవాది - ధర్మములు అసత్తును కొన్ని నిశ్చితములు సమంజసములు అగు హేతువులచే సాధించును "యధార్థవాద జ్ఞానాకారము ధర్మాలంబనమున ఉత్పన్నమవుతోంది ఆ ధర్మము జ్ఞానముకన్న స్వతంత్రము అని అసంగుడు ప్రబోధించాడు. జ్ఞానాకారమున ఎకతలేదు వారు భావించిన ధర్మాలంబనము - ఏకాణువు లేకమున సంఘటితాణువు జ్ఞానమున అంశము అంశము కాగలయది స్థూల ప్రతిభాస - అందుచేత అణువు ధర్మస్థానమున నిలువజాలదు దానికి స్థూలాకారములేదు. కావున జ్ఞానమునకంశమయినది దాని వెలుపల సమాన సారూప్యత కలది ఉండదు అహేతువుచేత జ్ఞానాకారమును పుట్టించు కారణములేదు ఎటీ జ్ఞానమునకు బాహ్యమున కలదను కొందరేమో అది జ్ఞానాకారమున అంశము కాజాలదని "అసంగుడు జ్ఞానంయొక్క ప్రాధాన్యాన్ని గూర్చి చెప్పాడు జ్ఞానమునకు చేరిన అంశముల వ్యయస్థితని-జ్ఞానమొకచోట ధర్మమింకొకచోట సారూప్య సంబంధమున అనుటలో దాని అసమంజస్యమును సూచించును సంబంధమంతయు జ్ఞానములోనేగాని జ్ఞానమునకు - బాహ్య ధర్మమునకుకాదు ఈ సంబంధం కొలుచుకొన వీలులేదు సరియైనదని ఋజువుచేసికొన ఆధారములేదని అసంగుడు చెప్పాడు జ్ఞానమునకు భిన్నంగా ధర్మం మనజాలదని ఈ రెండింటి అవినాభావ సంబంధం కొనసాగింపే విజ్ఞానవాదసారమని అసంగుడు వాదించాడు "జ్ఞానము స్వతంత్రము స్వాశ్రితము-బాహ్యధర్మములపై ఆధారపడదని అసంగుడు సిద్ధాంతీకరించాడు విజ్ఞానవాది అనుభవములోని సర్వాంశములను వాసనా ప్రభావమున తనలో ఏర్పడిన సంస్కారముల వలన సమంజసములుగా సమ

న్వయించ గలడని జ్ఞాన అజ్ఞాన భేదముల కాలపరి సామాన్యమయిన అంత ర్ధర్మ విశ్వమును ఇత్యాదులను కాల కాలంతరముల తనలో వ్యక్తమయిన ధర్మసంస్కృతులను ఈ విజ్ఞానవాదమూలమున నిర్వచించ గలుగుతాడని అసంగుడు చెప్పాడు అసంగుని తత్వాన్ని గూర్చి చెబుతూ A K WARDER ఇలా వివరిస్తున్నారు—

Rea ty ( tattva ) s that wh ch s a ways w hout dua ty s the bas s of us on ( bhrant or error m stake ) s und ffere. nt ated ( aprapanca) cannot be expressed . no h ng o her than t occu s n the un ve se though through de us on the wor d has abandoned the ex st ng (sant) and super mposed (abh n v s. ta) the non-ex st ng (asant) On the one hand s appearance (akr ) ex s s (ast ) on the other hand s ex s ng (bhava) does not occur (na v dyate but here th s to be used as a synonym for does not ex st pe haps under pressure of the metre) therefore ex stance ( ast tva ) and non ex s ance ( nast tva ) (of t) s af rmed w th ref ence to us on [maya] etc 1

మహాయాన సూత్రాలంకార వ్యాఖ్యానంలో తత్వంపై ఎంతో చర్చ జరిగింది. అసంగుడు తత్వశాస్త్ర విశ్లేషణను అనేక రూపాల్లో విస్తృత పరుస్తూ వెళ్ళాడు సమస్తమును చిత్త మాత్రము అనునది విజ్ఞానవాద సారము చిత్త మనో విజ్ఞాన విజ్ఞాప్తులు పర్యాయ పదములు చిత్తమువే ఇక్కడ చైత్రమును అభిప్రేతం బాహ్యార్థములేదు రూపాదులు లేకుండనే రూపాది విజ్ఞప్తి ఉత్పన్నమగు చున్నది అర్థరూపముగ అవభాషించునది. విజ్ఞానమే అర్థము అసత్తు తిమిర రోగికి అసత్కల్పములగు కేశాదులు ధాన్యాదిపుంజములలో కన్పడినట్లు అర్థమును భాషించు చున్నదని వసుబంధు వింశతికలో దానిపైగల స్వకీయ వృత్తిలోను విజ్ఞానవాదాన్ని పై విధంగా వివరించారు

"ప్రమాణముల వలన అస్తిత్వ నాస్తిత్వములు రుజువగును ప్రమాణములలో ప్రత్యక్షము బలవత్తమము అర్థము అసత్తయినచో ప్రత్యక్ష బుద్ధి ఎందుకు కలుగుచున్నది? ఈ అక్షేపమునకు విజ్ఞానవాదులు చెప్పిన

1 nd an Buddh sm - A K Warder Page 438
Mot a Banars dass Pub shers 1970

సమాధానమిది క్షణిక వాదులు విషయములు ప్రత్యక్షమగుటకు అంగీక రింపలేరు ఎలన క్షణికమగు విజ్ఞానము విషయముగా తెల్పిన క్షణమందే రూపరసాదికములు నిరుద్ధము లవుతాయి ప్రత్యక్ష బుద్ధి కలిగిన క్షణమందే అర్ధము కానరాకుండ పోతుంది ఎలయనగా అప్పుడే మనో విజ్ఞానము ద్వారా పరిచ్ఛేదము చక్షుర్విజ్ఞాన నిరోధము జరిగియుండును"

దేవీప్రసాద్ ఛటోపాధ్యాయ తన వాటీజ్ లివింగ్ అండ్ వాటీజ్ డెడ్ ఇన్ ఇండియన్ ఫిలాసఫీ అనే గ్రంధంలో విజ్ఞానవాదాన్ని గూర్చి ఇలా చెప్పారు

But we have a better dea of the r ac ua Ph osoph ca v ew f om s name V nana-vada or V napt – ma ratavada The word v nana or v napat means m nd or consc ouness though not n the convent ona sense of a sp r tua substance From the po nt of v ew of these Buddh sts m nd means someth ng ke a stream (Santana) of consc ousness or more s mp y a st eam of f eet ng deas V nana-vada or V napt - matra a – vada s the v ew that on y the m nd n th s sense s ea The ma n emphas s of such a ph osophy s na ura y on the den a of the mater a or extramenta wor d Ord nary peop e be eve hat there are such th ngs as the houses mounta ns r vers etc of wh ch we have deas Accord ng to these ph osophe s however on y deas ex st but there s no actua th ng outs de the m nds to these deas Everyth ng n short s purely menta . 1

మహాయాన సూత్రాలంకారలో విజ్ఞానము సంపాదించవధం ఎలా అనే అంశాన్ని ఇలా చెప్పాడు

మహాశ్రయారంభ ఫలోదయాత్మికా జినాత్మజానాం ప్రతిపన్తిరీక్ష్యతే
సదా మహోదాన మహా ధిషాననా మహార్థ సంపాదన కృత్యకారికా॥
మహాయాన సూత్రాలంకార 5వఅధ్యాయం – 1వశ్లోకం

---

1 What s v ng and What s dead n nd an Ph osophy 28
—Deb p asad Chattopadhyaya —page
People s Pub sh ng House New De h — 1977

గొప్పపునాదులపై మొదలుపెడుతూ బాగా కష్టించి మంచి ఫలాలను పొందాలనే జ్ఞానతృష్ణ విజయవంతులైన వ్యక్తుల్లో వుంటుంది ఎల్లప్పుడూ వారిలో గొప్ప దానగుణం. గొప్ప సాధన వుంటాయి గొప్ప అర్థాన్ని సంపాదిస్తూ వారు గమ్యాన్ని చేరతారు.

1) పరత్రల ఖ్యాత్మ సమానచిత్తతాంస్వతో అధివాక్షేష్ఠతరేష్టతాం పరే
తథాత్మనో అన్యర్థ విశిష్ట సంజ్ఞన• స్వకార్యాత్రా కా కతమా పరార్థతా ॥2॥

ఒక వ్యక్తి తనలో వున్న ఆలోచనలు తనస్థాయికి సమంగావున్నా యన్న ఆలోచన కలిగినట్లైతే పరొకరితో పోల్చినప్పుడు తన ఆలోచనలు తక్కువ స్థాయిలో వున్నాయని తను భావించినట్లైతే అతని వివక్షణ ఎపాటిదో అర్థమవుతోంది

When one obta ns the equa ty of though for one s se f and for the other the se f prefers h ghest for the others to the highest of one s own se f When one dec des that the artha (sense) of others s super or to one s own se f where the s artha (sense) of one s own se f and where s the artha of o hers? 1

2)పరత్ర లోకోన తథాతి నిర్దయి ప్రవర్తతే తాపన కార్మణారి పేం
యథా రార్థ భుశదు ఖతాపనే కృపాత్మకః స్వత్మని సంప్రవర్తతే ॥3॥

మనిషి క్రూరుడు కాదు అతనిని ఎవరైనా హింసిస్తే అతనూ హింసిస్తాడు ఇతరులను తాను ఎంత హింసించినా తన అంతరాత్మకు మాత్రం తను హింసకుడు కాదు

3) నికృష్టమ ధర్మతాస్థితే సుదేశనా వ్రజనతా అవతరణా
వినీతిరర్థే పరిపాచనా శుభే తథావ వాదస్థితి బుద్ధి ముక్తయా॥8॥

Accord ng o the natu e of be ngs they are c ass f ed as ow y average or super or n dharmata good preach ng shou d be att act ve The d sc p ne n h s sense s maturat on of the ausp c ous adv ce Thus produc ng a state of m nd free from fau ts 2

1, Mahayana Su ra amkara by Asanga page 60
Sr Satguru Pub cat ons 1992

2 b d page 61

అసంగుడు మెదడు తరగతుల మీద మెదడు కుండే ప్రతిభమీద విజ్ఞానం యొక్క మహెూజ్వాల విస్తృతిమీద విస్తృతమైన చర్చ కొనసాగించాడు

విజ్ఞానవాదం బౌద్ధ తాత్విక దృక్పథాన్ని విస్తృత పరిచింది అసంగుడు, వసుబంధుడు బ్రాహ్మణ కులంలో పుట్టడం వలన బౌద్ధం బ్రాహ్మణులలోకి విస్తరించింది ఒక వాదంలోకి బ్రాహ్మణులు వచ్చినపుడు ఎంత చిత్తశుద్ధితో పని చేసినా ఆ కులం ప్రజలు ఆ వాదానికి హాని ఎంతవరకు చేయగలిగితే అంతవరకు చేస్తారు అది మహాయానంలో కూడా బౌద్ధానికి కొంత జరిగిన మాట చారిత్రక వాస్తవమే అయితే బౌద్ధానికుండే అంతశ్శక్తి తాత్విక శక్తి బ్రాహ్మణ వాదాన్ని నివారించగలిగిన మేరకు నివారించి - కుల నిర్మూలనా సామాజిక దృక్పథంతో పాటు మెదడు కుండే ప్రాధాన్యాన్ని కూడా నొక్కి వక్కాణించ గలిగింది తర్కాన్ని విశ్లేషణని, సమన్వయాన్ని సామాజిక ఆచరణతో వాస్తవాంశ ప్రతిఫలనాల్ని విజ్ఞానవాదం ముందుకు తీసుకుపోగలిగింది

❋

# దిఙ్నాగుని జ్ఞాన మీమాంస

దిఙ్నాగుడు భారతీయ మతతత్వవేత్తల్లో పేర్కొనదగినవాడు. దిఙ్నాగుడు కూడా బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు దక్షిణ భారతంలోని కంచిలో సింహవక్రమనే గ్రామంలో జన్మించాడు ఒక బుద్ధ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా చేరి తరువాత బౌద్ధ బోధకుడయ్యాడు

మొదటిలో ఈయన బ్రాహ్మాణ కుటుంబం నుండి రావడం వలన కొన్ని వ్యక్తిత్వాలకు ఆకర్షితుడై వాత్సిపుత్రీయుడు గా తన తాత్విక జీవితాన్ని ప్రారంభించాడు అయితే వాత్సిపుత్రీయ సిద్ధాంతాలకు పూర్తిగా సంతృప్తుడు కాక, ఉత్తరభారతం పయనించి వసుబంధునికి శిష్యుడయ్యాడు ఈ సమయంలో అక్కడ బ్రాహ్మణవాద సంప్రదాయాలను బౌద్ధ దృక్పథంలో వసుబంధుడు తీవ్రంగా ఖండిస్తూ వున్నాడు

క్రీ॥శ ఐదవ శతాబ్ది చివరి భాగంలోనూ, 6వ శతాబ్దంలోనూ ఈయన జీవించాడు (480 నుండి 540 వరకు) ఈయన వసుబంధుడి ఆలోచనా విధానాన్ని కొనసాగించాడు

వసుబంధుని ఆలోచనా విధానాలకు అపర్కరూపాన్ని క్షీరమతి చేసి నట్లే దిఙ్నాగుని జ్ఞానమీమాంసకు ధర్మకీర్తి కూడా అనేకమైన మార్పులు చేశాడు ఈ మార్పులు జ్ఞానమీమాంసకే ఒక కొత్త రూపాన్ని ఇచ్చాయి నాగార్జునుని ఆలోచనలకు చంద్రకీర్తి ఒకరూపాన్నిచ్చి నాగార్జునుని కంటే చరిత్రలో నిలబడి పోయినట్లే ధర్మకీర్తి కూడా దిఙ్నాగుని ఆలోచనలకు ఒక రూపం ఇచ్చి చరిత్రలో నిలిచిపోయాడు

దిఙ్నాగునికి భాష్యంగా వ్రాసిన ధర్మకీర్తి వ్యాఖ్యానాలే మనకు దృగ్గోచరమవుతున్నాయిగాని దిఙ్నాగుని వాస్తవ సిద్ధాంతాలు మనకు కనిపించటం లేదు

దిఙ్నాగుడు ధర్మం ఎక్కడ నుండి లభ్యమయ్యిందనే అంశానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు వస్తువుకు నాగార్జునుడు ప్రాధాన్యం ఇవ్వగా వస్తువు యొక్క మూలానికి దిఙ్నాగుడు ప్రాధాన్యం ఇచ్చాడు

దిఙ్నాగుణ్ణి గురించి హట్టోరి (HATTOR ) అభిప్రాయం ఇలా వుంది

Hat or seems to contras Nagar una and D gnaga by argu ng ha Nagar una den ed he poss b y of app ehend ng prameya (the ob ec ) by means of pramana the sou ce of know edge) because these be ng mutua y cond t oned, ack ndepen den subs an a y and tha D gnaga assumed the source of know edge to be subs an a wh e the ob ect s not 1

దిఙ్నాగుడు ప్రమాణ సముచ్చయము దాని వృత్తి న్యాయ ప్రవేశము అలంబన పరీక్ష అభిదమ్మకోశ వ్యాఖ్యానము ప్రమాణశాస్త్ర ప్రవేశము త్రికాల పరీక్ష హేతు చక్రహరుడు అనేగ్రంథాలు రాశాడు న్యాయముఖ ప్రమాణ సముచ్చయము దిఙ్నాగుని ముఖ్యగ్రంథములలో ఒకటి ఈ గ్రంథం ఈయన ప్రశస్తిని పెంచింది

---

1 A H story of Buddh st Ph osophy page 195
— Dav d J Ka upahana

దిజ్ఞాగుని అభిప్రాయంలో జ్ఞానం అనేది రెండు విధాలుగా వుంటుంది, ఒకటి ప్రత్యక్షంగా గ్రహించేది రెండవది ఒక విషయంనుండి మరొక విషయాన్ని గ్రహించడం. వస్తువుకి స్వలక్షణం, సామాన్య లక్షణం అనే రెండు గుణాలు వుంటాయి

For D gnaga there are on y too sources of know edge percept on (pratyaksa) and nference (anumana) He then enumerates two aspec s ( aksana) of the ob ect tha correspond to he two sources the part cu ar (Sva aksana) be ng the object of perc ept on and the un versa (Samanya aksana) the ob ect of nfere nce Even though D gnaga beg ns h s descr p on w th such correspondence be ween the source of know edge (pramana) and the ob ec (p ameya) as he d scuss on progresses one can see how he d sso ves the sha p d chotomy between the par cu ar and he un versa 1

ప్రత్యక్ష ప్రమాణ స్వరూపాన్ని దిజ్ఞాగుడు అంగీకరింపలేదు అయన వివరణ పూర్వులకు భిన్నంగా వున్నది ప్రత్యక్షమనగా నామము తర గతితో సంబంధము లేకుండా భ్రాంతితో కూడే జ్ఞానమే అని ఆయన వర్ణించాడు ఒక వ్యక్తి చీకటిలో తాడును చూసి అది సర్పమని భ్రాంతి చెందడం వలన అది ప్రత్యక్షజ్ఞానము కాజాలదు అలాగే ఒకడు గోవునుచూసి అది గోవు అనగలడేకాని అది ఎజాతిది దాని లక్షణములేవో వివరించలేడు అందువలవ ప్రత్యక్షజ్ఞానము అసంపూర్ణమని దిజ్ఞాగుని సిద్దాంతము అలాగే అగ్నితో పొగకు అవినాభావ సంబంధముంది కనుక పొగను చూసి కొందరు అగ్నిని అనుమానింతురు కొందరు పొగనుచూసి అగ్నికి పర్వతముతో సంబంధం వూహిస్తారు ఈ రెండు నిర్ణయాలు యదార్థం కాదని దిజ్ఞాగుడు ఖండించాడు పొగవున్నచోట అగ్నివుండుట నిర్వివాదాంశం ఎల్లరకు అనుభవ సిద్ధమైన విషయము- రెండవదానిలో పర్వతమొక్కటే దృశ్య పదమున వున్నది అగ్ని అదృశ్యముగా నున్నది. కనుక వాస్తవముపకిచట అనుమానించునదేది? అగ్నికాదు పర్వతముతో దాని సంబంధమునుకాదు మరి ఎమనగా అగ్ని కలిపిన పర్వతము ఇది దిజ్ఞాగుని సిద్ధాంతము

---

1 b d page - 195 196

పదార్థానుమానమనగా స్వార్థానుమానమును ఇతరులకు వర్ణింపుట మాత్రమేనని దిఙ్నాగుడు ఉపమాన ప్రమాణమును ప్రత్యేకముగా నంగీకరించాడు మనమొక వ్యక్తియొక్కగాని లేదా పదార్థముయొక్కగాని సామ్యము లేదా పోలికను ఇతరత్రా గుర్తింపులేని మన జ్ఞానము యదార్థమునకు ప్రత్యక్ష జ్ఞానమే యగుచున్నది కనుక ఉపమానము ప్రత్యేక ప్రమాణముగా అంగీకరించ నవసరములేదు ఇట్లే శబ్దప్రమాణమును శబ్దప్రమాణ మనగా ఆప్త వాక్యము విశ్వసనీయమైన నుడులు ఇందులో అవచనములు ప్రవచించినవ్యక్తి విశ్వసనీయుడనియా లేదా ఆ వచనములు ప్రమాణములా? పురుషుడన్నది కేవలము అనుమానమగుచున్నది వచనములనినది ప్రత్యక్ష సిద్ధము ఇట్లు శబ్దప్రమాణములను ప్రత్యక్షనుమాన ప్రమాణములలో అంతర్భాగమొనరించెను 1

దిఙ్నాగుడు తన సూత్రీకరణల్లో ప్రధానంగా "ప్రత్యక్షం కల్పనాపోఢం అని వ్యాఖ్యానించటం జరిగింది ఈ విషయంపై హటోరి వ్యాఖ్యానిస్తూ-

D gnaga beg ns w th the pr ma y source of know edge name y percept on (pratyaksa) H s s the most succ nc des-cr pt on of percept on ava ab e anywhere n Buddh st era u e t s so br ef that s n e pre at on became qu e va ed The def n on runs thus

Pra ysksam ka pana podham

T e te m ka pana wh ch s cruc a here s genera y rende-red as concep ua cons ruc on hereby eav ng the mpress on tha p atyaksa s percept on f ee f om concep ua cons ruc on and hence non concep ua A carefu ana ys s of the concep ons d scussed by D gnaga n ght of he trea men of concep s or concep ons n the ma n ne Buddh st trad on d scussed ear er may enab e us to unde s and what D gnaga s nega ng n the p esen con ext The concepts a e

1 A b a y words [yad ccha-sabda] e p ope names such as D ha etc

---

1 విజ్ఞాన సర్వస్వం - 7వ భాగం పేజీ 460

A H s o y of Buddh st Ph osophy—Dav d J Ka upahana page 196

2 Genus-words ( a sabda) e common nouns such as cow e c

3 Qua ty wo ds (guna-sabda e ad ec ves such as wh e e c

4 Ac on words (kr ya sabda) e te ms express ve of agency such as cook e c

5 Subs ance wo ds (dravya sabda) e erms express ve of owne sh p such as staff bearer ho n—bea e etc [1]

దిజ్ఞాగుడు జ్ఞాన తత్వాన్ని విస్తరింపచేశాడు బౌద్ధతత్వంలో వున్న సామాజికత దార్శనికతతోపాటు జ్ఞానదృష్టి విస్తరించింది జ్ఞానానికి ఎపుడైతే ప్రాధాన్యత వచ్చిందో బౌద్ధ సంఘంలో చర్చకు తర్కానికి సమన్వయానికి ప్రాకృతిక జ్ఞానమీమాంసకు శరీరానికి ప్రకృతికివుండె అంతస్సంబంధాలకు ఎంతో ప్రాధాన్యం కలిగింది ఖండ ఖండాతరాల్లో మెదడును హృదయాన్ని అట్టు తాత్వికులను ఇటు చక్రవర్తులను అటు అసామాన్యలను ఇటు సామాన్యులను అకట్టుకొంది తన పరిధిలో ఇముడ్చుకుంది

బౌద్ధం ఒకవాదంగా ఒక జిజ్ఞాసగా ఒక ఆలోచనగా ఒక తాత్విక ప్రపంచంగా సాగిపోయి ప్రపంచ దర్శనంగా ఆవిర్భవించడానికి దిజ్ఞాగుని పాత్రి మరువలేనిది పుట్టుకతో బ్రాహ్మణులుగా పుట్టిన ఎందరికో బౌద్ధం తమ వర్ణకుడ్యాలను పగలగొట్టుకుని బయటకు వచ్చే తత్వాన్ని అందించగలిగింది అందుకే బ్రాహ్మణవాదం విజృంభిస్తున్న ప్రతిదశలోను బౌద్ధ పునరుజ్జీవన ఆవశ్యకత అత్యవసరం అనేది చరిత్ర మనకు చెబుతున్నపాఠం.

*

1 b'd page—196

# బౌద్ధ సంఘనిర్మాణం - పరివ్యాప్తి

బౌద్ధ ఉద్యమానికి భిక్షువులేమూలరాయి. బుద్ధుని కాలంలో ఎంతో మంది సన్యాసులైన భిక్షువులు సంచారజవనం చేస్తుండేవారు వారిని పరివ్రాజకులు అనేవారు భిక్షువంటే భిక్షమీదబ్రతికే బౌద్ధ సంఘ బాధ్యుడు స్థిరనివాసం లేనివాడు భిక్షువుల సంఘమనేది గృహరహిత జీవనవిధానం కలది ఇది అది నుండి బౌద్ధానికి వున్నమూడు సూత్రాల్లో ఒక విధానం బౌద్ధ చరిత్ర ఆరంభమైనప్పటినుండి విహారాలు నిర్మింపబడుతుండేవి సంచార బౌద్ధులు విహారాలు నిర్మించుకొని సంఘరూపం తెచ్చుకొన్నారు దానితో ఒకచోట స్థిరంగాధర్మాన్ని గూర్చి ఆలోచించారు ఆ భిక్షాటనాన్ని పూర్తిగా వదిలివేయనప్పటికి సన్యాసులు ఈ విహారాలలో స్థిరజీవనాన్ని ఆరంభించారు ఈ విహారాల్లో వారిజీవితం కొన్ని నైతిక నిబంధనలతో క్రమబద్ధీకరించబడింది. ఈ నైతిక విలువలతో కూడిన క్రమ శిక్షణే ఈ విహారాల్లో వినయపిరకంగా పొందుపరచబడింది సన్యాస జీవన కల్పనం వారినిఎంధనావళి వారి ఆవరణను సూక్ష్మంగా రూపొందించడంలోనే బుద్ధుని మేధోసంపన్నత అభివ్యక్తం అవుతోంది టవర్‌లింగ్ THE BUDDHA అనే గ్రంథంలో సంఘజీవనం రూపొందించటంలో బుద్ధుని వైశిష్ట్యం గూర్చి చెబుతూ

The reason for the Buddh st commun y fe s nheren n the nature of the Buddha s teach ng We have seen that h s each ng cons s s of d agnos s and prescr p on d agnos s of the hum an ma a se as cons s ng essent a y of the d sease of nd v dua sm and p escr p on for s cu e as cons st ng pr mar y of the under- m n ng o eros on of the no on hat nd v dua y s some h ng permanent and of grea mpor ance t s n the fe of the Sangha that the p escr p on can most effec ve y be app ed 1

బుద్ధుని బోధనల్లో సంఘానికున్న రోగ నిర్ధారణ దానికి తగిన ఔషధ నిర్ధారణ జరిగింది వ్యక్తికి సంఘానికుండే వైరుధ్యాన్ని బుద్ధుడు తన అను భవం ద్వారా స్పష్టం చేసి తన అనుభవాన్ని పరిపక్వంగా సిద్ధాంతీకరించాడు

బౌద్ధ విహారాల నిర్మాణం కోసం రాజులు, రాజ్యాధికారులు వ్యాపార స్తులైన ధనికులు విరాళాలు విరివిగా ఇచ్చారు ఆ విహారాల్లో వుండే సన్యా సులదైనందిన జీవితానికి అయ్యేఖర్చులకూడా చారిటబుల్ ఎండోమెంట్స్ ఎర్పడ్డాయి వార్షిక చందాలు త్రైమాసికచందాలు రాజులు ధనవంతులు యిచ్చేవారు బుద్ధుని కాలం నుండి రాజులు పెద్దలు బౌద్ధ భిక్షువుల్లోని బోధ కుల కొరకు బౌద్ధాలయాలను నిర్మించేవారు బౌద్ధ ఆశ్రమాల జీవనోపాధికి సంబంధించిన వ్యవసాయంకోసం భూములు ఇండ్లు తోటలు వాటిని సాగు చేయుటకు మనుష్యులు యెడ్లను కూడా ఇచ్చారు ఇవి బౌద్ధ ఆరామాలకు వ్రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చారు నాటి నుండి నేటి వరకు కూడా రాజులు మారినా బౌద్ధారామాల భూములు బౌద్ధుల క్రిందేవున్నాయి మెత్తగా వుండే పడకలు బట్టలు ప్రయాణంలో వుండే సన్యాసులకు స్థిరంగా వుండే సన్యాసు లకువలే అన్ని ఆరామాల్లోను ఏర్పాట్లు చేయబడి వుండేవి ఇదే పరిస్థితి క్రీ శ 5 వ శతాబ్ది పూర్వ భాగం నుండి 7 8 శతాబ్దాల వరకు కొనసాగి నట్లు పాహియాన్ తన రచనల్లో చెప్పాడు నలందా మహావిహారం దీనికి మంచి ఉదాహరణగా ఉన్నట్లు హుయాన్ సాంగ్ ఇలా చెప్పాడు

Accord ng to Hsuan- sang the ground of the monas c estab shmen was o g na y a Mango-ga den be ong ng to a SRESTH N or me chan -pr nce whose name was probab y Amara t was purchased for en acs (or ko s) of go d p eces by a group of 500 me chan s who g f ed to the Buddh s samgha 2

---

1 The Buddha - T evo ng Page 124

2 S udies n the Buddh s c Cu u e of nd a —La man Josh Page—66.

బౌద్ధానికి వున్న ప్రధాన జీవ సూత్రం సంఘం సంఘమనే పదం వాస్తవానికి గుంపుని తెలియజేస్తుంది రాజకీయ పరిభాషలో రిపబ్లిక్ (గణ తంత్ర) అనే అర్థాన్ని ఆర్థిక పరిభాషలో శ్రేణి అనే అర్థాన్ని ఇస్తుంది ఈ విధంగా ఈ సంఘం అనే పదం విభిన్న రంగాల్లో విభిన్న అర్థాల్ని వ్యక్తీక రిస్తున్నందున బుద్ధుని శిష్యులు దీనిని ఒక పద్ధతిగా స్వీకరించారు బౌద్ధం విస్తరించే మొదటిదశలో ఇది అర్థవంతంగా సూత్రీకరించబడలేదు ఈసంఘ దృక్పథాన్ని శారిపుత్రుడు రూపొందించినట్లు జైనులు చెబుతున్నారు

బౌద్ధ జీవన విధానం రెండు రకాలుగా చెప్పబడుతోంది ఒకటి గృహ స్థజీవన విధానం రెండవది గృహారహిత జీవిన విధానం మిళిందుడనే రాజు గృహస్థజీవన విధానం మానవాళికి ఎంతో అవసరమనగా నాగసేనుడనే సన్యాసి గృహరహిత సన్యాస జీవన ప్రాధాన్యతను ధృవీకరించాడు

Buddh st e h cs shou d no be d scussed as a who e or as a un . t shou d be d v ded nto wo sec ons e the e hics for the home ess (monks and nuns) and tha for ayman K ng M nda asserted tha fo ow ng he fe of a househo der s essen a o mank nd whe eas Nagasena the monk asse ed the super or y of the fe of a home ess asce c Anyhow he r ua of tak ng vows c er ca and ay deve oped w h the apse of t me 1

సుమారు 40 మంది బౌద్ధసన్యాసులు చంద్రాదిత్యుడను రాజుఇచ్చిన దానంతో నిర్మింపబడిన విహారంలో వారిదినాహారం స్వీకరిస్తూవుండేవారు హ్యుయాన్‌సాంగ్ మహావిహార్‌లో ప్రవేశించే ముందు నలందలో వున్న కాష్టంలో ఫలహారం స్వీకరించినట్లు తెలుపబడింది ఇతర దేశవాసులను కూడా బౌద్ధవిహారాలు తమ జీవన విధానంతో ఆకర్షించినయి బాలాదిత్యు నిచె నిర్మింపబడిన విహారంలో మొట్టమొదట హ్యుయాన్‌సాంగ్ చేరి బుద్ధ బద్రునితో ఏడురోజులు సహచరించాడు. తరువాత ధర్మపాలుని ఇంట్లో కూడా వున్నాడు.

ధర్మపాలుడు ప్రతిరోజు వరి అన్నము పండ్లు నూనె కర్పూరం వెన్నతోపాటు ఇద్దరుసేవకులు ఒక సవారి ఏనుగు ఆయనకి పంపేవాడు వేలాదిగా వచ్చే సన్యాసులకు ఇదే విధమైన వసతులు కొన్ని బౌద్ధ ఆరా మాల్లో కల్పించబడేవి బౌద్ధం యొక్క నిర్మాణాత్మకమైన ఈ విధానమే

---

1 nd an Budd sm Ha me Nakamu a page-74

భిక్షువులుగా ఎక్కువ మంది చేరటానికి ఉపయుక్తం అయ్యింది. నలంద మహావిహారం నడిపించిన వారిలో చక్రవర్తి హర్షవర్ధనుడు మగధ రాజైన పురాణవర్మ కామరాజుకు చెందిన కుమార భాస్కరవర్మ వున్నారు. క్రీ శ 7వ శతాబ్దిలో నేపాల్ రాజైన అంశువర్మన్ కూడా వున్నట్లు ఈ మహావిహార్ నడిపించబడినట్లు భావించబడింది క్రీ శ. 8వ శతాబ్దంలో పాలవంశపు మొదటి ఇద్దరు రాజులైన గోపాలధర్మపాల ఈ విహార నిర్వహణలో ప్రథమస్థానం వహించారు టిబెట్ రాజైన KHR SRONLDEBTSAN కూడా ఈ విహారాన్ని సుమారు క్రీ శ 755 నుండి ~97 వరకు పోషించినట్లు బౌద్ధచారిత్రక గ్రంథాలు పేర్కొన్నాయి సామాన్యులు కూడా బౌద్ధ ఆరామాలను పోషించారు అందులో కనౌజ్ రాజైన యశోదవర్మన్ మంత్రి తేజిన - కుమారుడైన మలాడ (MALADA) పేర్కొనదగినవాడు దానితో పాటు మౌఖరీవంశపు రాజులు ప్రాగ్జోతిషపుర రాజులతో పాటు అనేక మంది అనధికారులు వేయించిన ఎన్నో ముద్రికలు బయటపడటం వలన ఈ అంశాలు ధృవీకరించబడ్డాయి

బౌద్ధం దానగుణానికి ఒక ప్రత్యేకతను కలిగించింది దానగుణాన్ని ధర్మంతో పోల్చి లక్ష్మీనరసుగా చర్చించారు సామాజిక న్యాయంకోసం చేసే త్యాగాన్ని దానంగా ఆయన వ్యాఖ్యానించారు దానగుణం కంటే ధర్మగుణం ఉత్తమం అని తోచవచ్చు ధర్మం అనేది వర్తమాన కాలానికి సంబంధించింది ధర్మదృష్టి దయారహితమైన యాంత్రికతను కలిగి వుంటుంది దాన దృష్టి మానవత్వంతో కూడిన విచక్షణను పాటిస్తుంది దుష్టులను శిక్షించాలనేది ధర్మం ఇతరహక్కులను మనవాక్కులను కాపాడుకోవటం ధర్మం న్యాయంగా మనకు సంక్రమించే హక్కులను విసర్జించటం దానం మన ప్రయోజనాల రక్షణకు తీసుకొనే చర్యలు ఇతరుల ప్రయోజనాలకు మరింత హానికర మౌతాయోమో అని ఆలోచించటం దానం మనం ఇతరులనుండి ఏది ఆశిస్తామో ఇతరులకు ఆ పని చేయటం ధర్మం"

---

1 బౌద్ధం అంటే ఏమిటి?
ప్రొఫెసర్ పి లక్ష్మీనరసు-46

బౌద్ధులు దానాన్ని ఒకకళగా అభివృద్ధి చేశారు నలంద విశ్వవిద్యాలయానికి ప్రాంతీయరాజు వందగ్రామాలశిస్తును ఇచ్చినట్లు (HWU LI) హుయిలీ గ్రంధస్థం చేశాడు.

ఈ గ్రామాల్లోని 200 మంది గృహస్తులు కొన్ని వందల కిలోల బియ్యం పాలు వెన్న నలంద దినాహారం కోసం పంపేవారు ఈ విధంగా బట్టలు ఆహారం పడకలు మందులు కూడా భిక్షువులకు సమకూర్చబడినాయి

చైనానుండి వచ్చిన బౌద్ధయాత్రికుడైన ఇత్సింగ్ కాలంలో నలందా విశ్వవిద్యాలయానికివ్వబడిన దానాలు రెట్టింపు అయ్యాయి- అని తెలుస్తుంది నాటికి సుమారు రెండువందల గ్రామాలు నలందా విశ్వవిద్యాలయానికి కేటాయించబడినట్లు తెలుస్తుంది తరువాత వచ్చిన అనేక తరాలరాజులు ఈ విధంగా దానాలు ఇస్తూవుండేవారు ఈ విధంగా దానాలు, భూదానాలు బౌద్ధ విద్యాలయాలకు ఇచ్చిన రాజులు వాటి అభ్యున్నతికి తగు జాగ్రత్తలు తీసుకొన్నట్లు లాల్ మన్ జోషి వివరించారు బౌద్ధులకు దానాలు అవసరం అవ్వడం వలన కూడా సమాజంలో వుండే బానిసవ్యవస్థ కోసం పూర్తిగా పోరాడలేకపోయారు తాము చెప్పదలచుకొన్న సమతా సిద్ధాంతాలను సున్నితంగా ధనవంతులు నొచ్చుకోకుండా చెప్పవలసివచ్చింది అయితే వారి మనస్సు మీద బౌద్ధులు పెద్ద యుద్ధం చేశారు "అందరికీ సమాన అవకాశాలు వుంటే తప్ప మానవ సంబంధాలలో ధర్మం అనే ప్రసక్తిరాదు".1 అని నొక్కి చెప్పారు శక్తివంతులైనవారు తమకు రావలసింది రాబట్టుకొంటారు బలహీనులైన వారు తాము ఇవ్వక తప్పని దానిని వదులు కొంటారు.2 అని కూడా బౌద్ధులు వ్యాఖ్యానించారు ప్రతిమలు దుస్తులు ధూప పదార్థాలు పాత్రలు తినుబండారాలు నిత్యావసర వస్తువులు బౌద్ధ విహారాల్లో వుండే సన్యాసులకు బౌద్ధాన్ని అభిమానించే సామాన్య ప్రజలు ఇచ్చేవారు బౌద్ధ భిక్షులు వీటిని సమానంగా పంచుకొనే వారని ఇత్సింగ్ [ TSING] భారతదేశంలో ఇది సాంప్రదాయంగా వున్నట్టు గమనించాడు ఈ బహు

---

1. అదేపుస్తకం- 46 పేజి
2. అదే పుస్తకం-46 పేజి

మతులతోపాటు విహారాలు పంట పొలాలనుండి పండ్ల తోటలనుండికూడా కొంతఆదాయాన్ని పొందేవారు వారి సొంత భూములు కౌలుభూముల్లో పండిన పంటలో విహారాలు /6 వంతు ఉత్పత్తులను స్వీకరించేవి

విహారంలో వుండే ఒక సన్యాసి మరణించినపుడు అతనికి చెందిన ఆస్థి పాస్తులు సంఘపరంకావించబడేవి విహారాల్లోవుండే భిక్షువులకు బట్టలు సామూహిక నిధిఉండి సమకూర్చేవారు ఈ నిధి బహుమతులనుండే కాక పొలాలు పండ్ల తోటల్లో పండె వుత్పత్తులనుండి కూడా స్వీకరించబడేవి. కొన్నిసార్లు దానాలు విహారాలకు లభించె ఇతర ఆదాయ ఒనరులు వానిలోని భిక్షువుల అవసరాలకు మించి వుంటుండేవి విహారాల్లో మిగుల సంపద, ధాన్యా గారాలు స్త్రీ పురుష సేవకులు డబ్బు మొదలైన వెన్నో నిలవలు వుండి వారి జీవన సంస్కృతికి పెద్ద అండగా వుండేవి భిక్షువు ఆకలితో మర ణించడం జరగదనే ఆత్మస్థైర్యం ఈ నిధుల నిల్వలు కలిగించేవి ఈ విహా రాలు హిందూ ఆశ్రమాల్లాగా సోమరితనంతో నిండి వుండేవి కావు లోతైన తాత్వికాంశాలు ఇందులో చర్చించబడేవి – జ్ఞాన సంపాదనకు ఇవి నిలయా లుగా వుండేవి బౌద్ధుల జ్ఞాన సంపదను గూర్చి చెబుతూ సంకల్ప రాహి త్యం మానస్సును నిర్వీర్యం చేస్తుంది రక్షకుల కొరకై మానవులు ఎదురు చూస్తారు బోధని ఆశించేవాడు తన భవిష్యత్తుకు తానే అధినాధుడు కావాలి. అతడొక సమరశీలయోధుడు దుష్ట చింతనలను తన మనస్సునుండి వెత్తాం పారదోలే సమరంలో పాలుపంచు కోవాలి దుష్టమైన పునాదుల నుండి వచ్చే ప్రమాదాలను భరించి ఎదిరించి ఓడించాలి నిరంతర కృషిద్వారా సంకల్ప బలం పెరుగుతోంది 1 బౌద్ధిక సమర యోధుల్ని ఈ విహారాలలో తయారు చేసేవారు మనస్సుకు బాగా పదును పెట్టి సమాజానికున్న మకిలిని వదిలించే వారు. సమాజాన్ని బలవంతంగా మార్చడం అనే ప్రక్రియను బౌద్ధం అనుస రించలేదు బౌద్ధం సామాజిక పరివర్తనకు విజ్ఞాన వంతంగా పనిచేసింది. విజ్ఞానాన్నుండి ఆవిర్భవించిందని కెవలం నమ్మకంమీద ఆధారం కాక హేతు జిజ్ఞాస మీద బౌద్ధం ఆధార పడిందని చెబుతూ పి లక్ష్మీనరసు తన ఎసెన్స్ ఆఫ్ బుద్ధిజంలో ఇలా పేర్కొన్నారు

1 బౌద్ధం అంటే ఏమిటి? – ప్రొఫెసర్ పి లక్ష్మీనరసు పేజీ-46

n Buddh sm there are no be efs wh ch are not the outcoma of know edge does not constra n the rat ona human m nd to dwe upon nso ub e prob ems s the wor d eterna , or s not e e a ? s the wo d f n e or t s not f n te? Such quest ons have no V a ue for Buddh sm 1

దృఢమైన సమస్యలను ఆలోచించకుండా బౌద్ధం హేతు దృక్పథం వున్న మనిషిని నిరోధించదు, ప్రపంచం శాశ్వతమా అశాశ్వతమా, ప్రపంచానికి పరిమితులున్నాయా లేవా అనే ప్రశ్నలకు బౌద్ధంలో విలువలేదు ప్రత్యేక ప్రశంసలు అభిమానాలు పొందిన కొందరు బౌద్ధ భిక్షువుల కున్న సంపదలను గూర్చి ఇత్సింగ్ ఇలా ప్రస్తావించాడు, భూములు ఇళ్ళు షాపులు చెక్క ఇనుప రాగి వస్తువులుగావున్న వారి సంపద పంచబడకుండా వుండే సాంఘిక ఆస్తిగా చేయబడేది కాని చిన్న చిన్న ఇనుప రాగి పాత్రలు తలుపులు తాళాలు సూదులు రేజర్లు కత్తులు గొడ్డళ్ళు వులులు కుండలు నీటిపాత్రలు మొ నవి భిక్షువులకు పంచబడేవి ఏనుగులు గుర్రాలు కంచరగాడిదలు స్వారి గుర్రాలు రాజకుటుంబాల కివ్వబడేవి ఎద్దు గొర్రెలు బౌద్ధ సంఘ ఆస్తిగా మార్చబడేది విహారలోని పవిత్రాస్థలాలను అలంకరించుటకు ప్రతిమలకు రంగులు వేయుటకు ఉత్తమరకపురంగులు పంపబడేవి మత్తు మందు పూడ్చబడేది పారవేయబడేది విహార వైద్యశాలల్లో రోగులకోసం ఔషధాలు పదిలపర్చబడినాయని లాల్ మన్ జోషి వివరించాడు

ఈ వసతులు కలిగించిన వ్యాపార వర్గాల ప్రభావం బౌద్ధ విహారాల కంటే విహారాలప్రభావమే వ్యాపార వర్గాలమీదవుంది వ్యాపార వర్గాల ప్రభావం బౌద్ధారామాల మీద వుందినే వాదనను త్రిపురనేని వెంకటేశ్వర రావు ఇలా త్రిప్పికొడుతున్నారు

"బుద్ధునినాడు భారతసమాజంలో వర్తక వర్గం బలమైన నూతన వర్గంగా రూపొందిందని బుద్ధబోధ ఆవర్గం యొక్క సాంస్కృతిక నినాదమయిందని–అడుగడుగునా వక్కాణించినంతగా బుద్ధ బోధలో ఏవిషయం

---

1 Essence of Buddh sm P Lakshm Narasu page 23
As an Educat ona Se v ces-New De h Madras 1993

వారివర్గ ప్రయోజనాలకు ప్రదలరక్ష అయిందో నిర్దుష్టంగా నిరూపించలేదు చతుస్సత్యాల సూత్రమా జగత్తును జన్మను గూర్చిన ప్రధమ ప్రముఖ సత్యం దుఃఖం అదుఃఖకారణం తృష్ణ—ఆశ దు ఖానికి అంతముంది దాన్ని అంతమొందించేందుకు మార్గముంది అంటూ చతుస్సత్యాలు చెప్పి వాని వివరణగా చెప్పిన ద్వాదశ నిదాన సూత్రమా? నీతిమంతమైన నియమ బద్ధమైన జీవిత మార్గాన్ని నిర్దేశించిన ఆర్య అష్టాంగమార్గమా? ఆ ప్రకారం నడుచుకోవడానికి నాటి వర్తక ప్రభువర్గం ఉత్సహించిందన్నట్టా? సర్వం అనిత్యమన్న సూత్రమా? నిర్వాణంశాంతం అన్నట్టిదా? బంగారు వంటి కోమటి సంగీతము నేర్చి బేరసారము "ఉడిగెన్" అన్నట్టుగా వర్తక పుత్రులైనయశుడు అతని నేస్తులు నలుగురు—సృగాలుడువంటి వారెందరో సంపదలను సంసార సుఖాలను వదులుకొని సన్యసించారంటే వర్గ పయో జనాలకనే సమాధాన మిస్తామా? అనాధ పిండక శ్రేష్ఠి అనుపమానదానం అతని సాటి వర్తక ప్రభువుభార్య—పూర్ణవర్ధనుని భార్య విశాఖ తన స్త్రీధనం యావద్దానం వంటివన్నీ ఏమిటి? ప్రజాస్వామికాలకు విరుద్ధంగా బుద్ధుడు మగధ కోసల నిరంకుశ సామ్రాజ్యతత్వ సమర్ధన చేశాడనుకొనటమా? మరి శాక్యలిచ్ఛవీ గణరాజ్యాలు బుద్ధునికి అభిమాన పాత్రాలు అతని భిక్షు సంఘవ్యవస్థ వానికి ప్రతీక అని మరొక ప్రక్క చెప్పుకుంటామేమిటి? ఇది పరస్పర విరుద్ధమైన కధనము కాదా ?

వెంకటేశ్వరరావు తన వివరణలో బౌద్ధం వ్యాపారవర్గాలను తన సిద్ధాంతాల ద్వారా ప్రతిభావంతం చేసి తనవెనక నడుపుకోగలిగింది అని పేర్కొన్నారు ఎక్కువ మంది వైశ్యులు బౌద్ధంలో చేరినంత మాత్రాన ఇది వ్యాపారస్తులమతంకాదు సంఘ నిర్మాణమే బౌద్ధంలో ప్రధాన భూమిక. బుద్ధుని అహింసావాదం వ్యాపార కేంద్రాలలో వ్యవస్థాపితమైంది మగధ కోసల అవంతి ఉజ్జయిని, విదశ రాజగృహ కాశీలలో బుద్ధుని సందేశం ప్రశస్తి చెందింది శ్రావస్తి పట్టణంలోని సంపన్న వంతులు బౌద్ధంలో చేరడం ఒక పెద్దమలుపు ఈ బౌద్ధ ధర్మవ్యాప్తికి నిర్మాణాత్మకమైన పద్ధతిని అవలంబించి విహారాలు నిర్మించడం వలన బౌద్ధ సంఘానికి వచ్చిన అపరిమి తమైన సంపద చాలావరకు సక్రమమైన మార్గంలోనే ఉపయోగపడింది

అనంతకాలంలో బౌద్ధమఠాలు భారతదేశ వ్యాప్తంగా విస్తరించాయి బెంగాల్‌ను పాలించిన పాల రాజు చేసిన దానాలు కూడా చెప్పుకో తగినవి నలందలో అనేక కొత్త బౌద్ధ విహారాలు కట్టించడమే గాక పాలరాజు వాటిని పునరుద్ధరించాడు క్రీ శ 8వశతాబ్దంలో పాలారాజైన గోపాలుడు (1) వాజశ్వారి[VAG SVAR ]అనే పేరు గోపాలుడు బౌద్ధానికి చేసిన దానాలు మంజుశ్రీమూలకల్ప లో తెలుపబడినాయి అతను విహారాలు చైత్యాలు ఉద్యానవనాలు తటాకాలు సత్రాలు గుహలు నిర్మించాడని తెలుస్తుంది

గోపాలుని కుమారుడు ధర్మపాలుడు విక్రమ శీలమఠాన్ని స్థాపించాడు దానిలో 108 గదులు నిర్మించారు వానిలో 54 గదులు మాంగ్స్ నివసించ డానికి మిగిలిన54 వారిమత విధానాలు పాటించడానికి వుపయోగించేవారు మధ్యలో సెంటల్ హాల్ వుండేది బయటకి 6 ద్వారాలు వుండేవి ఈ సంస్థలో బౌద్ధ ధర్మ పరమైన విద్యాబోధనకు సంబంధించి 108 మంది బౌద్ధ పండితులను పోషించేవారు నలంద విహారాన్ని కూడా ధర్మపాలుడే అతని కాలంలో నడిపించాడు

రాజభట్టుడు (RA ABHATA) ఉపాసక మ అనుసరించాడు. రోజుకు లక్ష బుద్ధ విగ్రహాలు మట్టితో వేయించ గలిగేవాడు మహాప్రజ్ఞపాల్ మిత సూత్రాల్లో వెయ్యి పాదాలు చదివే వాడు ఆయన అవలోకితేశ్వర అనే బోధి సత్వ విగ్రహాలను పెట్టి అనేక ప్రదర్శనలు చేసేవాడు అతని కేంద్రంలో 4000 మంది బౌద్ధభిక్షువులు భిక్షిణులు వుండేవారు

ఒరిస్సాలోని భౌమకార (BHAUMAKARA) రాజులు బౌద్ధులకు దానాలు చేసేవారు వారి ముఖ్యపట్టణం అయిన విరాజలో (V RAJA) లో బౌద్ధ మత చిహ్నాలు అనేకం బయట పడ్డాయి త్రిభువన మహాదేవి శివకారుడు (3)యొక్క రాణి కట్టించిన డంకానల్ పలకం అనేక బౌద్ధ ఆరామాలు నిర్మించిన వారి చిహ్నంగా పురాధర (PURADARA) పట్నానికి స్వాగతం పలుకుతుంది

---

(1) బుద్ధబోధ–బౌద్ధమతం – ముందుమాట పేజి 9

- క్రీ శ 8 9వి శాబ్దాలకు బౌద్దానికి సంబంధించిన తాంత్రిక ఫలకాలు రాజపురంలో త్రవ్వకాల్లో బయటపడినాయి ఖాదిపాద KHAD PADA)లో వున్న అవలోకితేశ్వరుని విగ్రహం పరమగురు రాహులరుచి అనే తాం త్రిక బౌద్దునిచేత స్థాపించబడింది ఒరిస్సాలోని రత్నగిరిలో బౌద్దకళకు సంబంధించి గుర్తింపదగిన విగ్రహాలు బయటపడ్డాయి

రత్నగిరి బౌద్దవిహారంలో చైనాలోని బౌద్దమతాన్ని గూర్చి ప్రజ్ఞా అనే మూంగ్ అధ్యయనం చేశాడు

ప్రజ్ఞనిద్వారా అవతంశాఖ అనే విభాగాన్ని సుభాకరసిన్హ అనేరాజు చైనీస్ సామ్రాజ్యాధిపతైన TE TSONG రాజ్యానికి పంపారు క్రీ శ. 9వ శతాబ్దానికి సంబంధించిన జయాశ్రమ విహార్ కు శివకరదేవ 111 కాలం గ్రామం పన్నుని దానం చేశాడు ఈ విహారంలో భిక్షులు, భిక్షు ణులు కలిసే జీవించేవారు దేవీ పర్వతాలలో కనబడే శిలాశాసనాల వలన అర్ఘ్యకవరాటిక అనే విహారం వున్నట్లు తెలుస్తుంది ఇది 9వ శతాబ్దానికి చెందిన శిలాశాసనం ఈ మఠం క్రీ శ 828 భీమతాలోకమాన్యులచేత నిర్మింపబడింది రాజతరంగిణి 3 4 భాగాల్లో కాశ్మీర్‌రాజులు బౌద్ధ భిక్షు లకు అత్యధికంగా దానాలు చేశారని వ్రాయబడింది మేఘవాహనుడు అనే రాజు బౌద్ధ దీక్షను స్వీకరించాడు అతని భార్య అమృత ప్రభవిదేశీ భిక్షు వులకోసం ఒకపెద్ద ఆశ్రమాన్ని నిర్మించింది STANPA అనే టిబెట్‌కు చెందిన బౌద్ధభిక్షువు ఈ ఆరామంలో వున్నాడు బౌద్ధమతానికి యుధిష్ఠిర, రణాదిత్య విక్రమాదిత్య వారి రాణులు మంత్రులు కూడా విస్తృతంగా దానాలు చేసినట్లు తెలుస్తుంది 8వ శతాబ్దపు కాశ్మీర బౌద్ధ వుపాసకుడు కం కుణ [CANKUNA] బౌద్ధ ధర్మాన్ని ప్రచారం చేయడంలో ప్రసిద్ధి చెందాడు మాళవదేశానికి సంబంధించిన శిలాదిత్యరాజు అశోకుణ్ణి అనుసరించాడు హర్షుని అల్లుడైన ధ్రువభట్టుడు కూడా బౌద్ధులకు దానం చేయడంలో పేరెన్నిక గన్నాడు ధర్మాదిత్యుడు ఒక పెద్ద బౌద్ధ దేవాలయాన్ని నిర్మించి అందులో ఏడు బుద్ధుని విగ్రహాలు శిల్పింపజేసి ప్రతినిత్యం బౌద్ధ భిక్షువులకు బంగారు ఆభరణాలు విలువైన వస్తువులు దానంచేస్తూ వుండేవాడు ఇతడు అహింసా సిద్ధాంతాన్ని ఎంతబాగా పాటించే వాడంటే ఏనుగులకుకూడా శుద్ధిచేసిన నీటిని ఇచ్చేవాడు

ఇలా భారత భూభాగంలో అనేకమంది రాజులు బౌద్ధ ధర్మాని పరివ్యాప్తి చేయడంకోసం అపరిమితంగా దానాలు చేశారు ఇందువల్ల కొన్ని అనర్థాలు జరిగినా బౌద్ధధర్మ పరివ్యాప్తి కూడా బలంగాను నిర్మాణాత్మకంగాను జరిగి బౌద్ధం ప్రజలలో నూతనోత్తేజం తెచ్చింది

**A new Buddh st movement arsoe n the 10th centu y A D n the form of be fe n Am abha Buddha Many peop e were conver ed to th s fa th and they s mp y rec ed the name of Am abha Buddha w h the ob ect of be ng reborn n h s Pure Land Th s movement was fo owed by ndependent new sec s wh ch a so emphas zed be ef n Am tabha The new sec s wh ch arose dur ng the 12th and 13th centur es were as fo ows Yuzunenbutsu founded by Ryon n (1072—1132 A. D) Jodo founded by Honen (1133 — 1212 AD) Jodo - sh n founded by Shinran (1173—1262 A D ) and the J founded by ppen (1239—1289 A D ) The factors common to these sects were to be founded n the def n t on of aymansh p and n the efforts to pur fy and s mp fy both doctr ne and prac ce Ow ng to these fea ures they were ab e to attract many fo owers from among the farmers peasants and warr ors .**

బౌద్ధం ఒక ఉద్యమంగా ఒక సంఘనిర్మాణంగా ఒక సామాజిక కార్యాచరణగా, ఒక విప్లవ స్రవంతిగా ఒక పరిణామరూపంగా ఒకసారస్వత నికేతనంగా, ఒక చిత్రశాలగా ఒక శిల్పప్రపంచంగా ఒక ఆచరణద్వీపంగా, ఒక ప్రేమక్షేత్రంగా, ఒక తాత్విక స్రవంతిగా ఒకవ్యక్తిత్వ ప్రదీప్తిగా బుద్ధుని ఆశయాలను, ఆలోచనలను ఆచరణను ప్రపంచ వ్యాప్తంగా వెలిగించింది

*

---

**2500 Years of Buddh sm prof. P V Bapat Pub cat ons D v s on page —63**

# బౌద్ధం-సమకాలీనదర్శనం

బౌద్ధంలో సమాజ పరిణామ సూత్రంతో పాటు సమకాలీనతవుంది. సమాజం మారుతున్న కొద్ది సమాజాన్ని సజీవ శక్తిగా మల్చడానికి బౌద్ధం ఒక దార్శనిక సాధనమవుతుంది.

బౌద్ధతత్వంలో అంతర్లీనంగా దాగున్న సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతికరంగాలు నిరంతరం అన్వయించబడుతూ సమాజంలో వున్న లోపాలను తొలగిస్తూ నిత్యనూతనసామాజిక ఆవిర్భావానికి మూలకంపమ వుతూవస్తున్నాయి వ్యక్తిన్ని సమజాన్ని నిరంతరం పెనవేస్తు వారిద్దరి అంతస్సంబంధాలను సుసంపన్నం చెస్తూ బౌద్ధం ముందుకు వెళుతుంది ఈక్రమంలో బౌద్ధం ఎఎరంగాలను సుసంపన్నం చేసిందో పరిశీలిద్దాం.

## (1) బౌద్ధం- ఆర్థిక వాదం:

బుద్ధుని ఉద్యమం సమకాలినంగా ప్రాపంచక దృక్పథం కలిగి ఉండేది అయన బోధనల్లో దుఃఖ విముక్తికి సంబంధించిన జీవన విధానం బోధింపబడెది ముఖ్యంగా బౌద్ధసంఘ నిర్మాణంలో అర్థిక స్పృహ చాలా స్పష్టంగా

ఉంది దానితోపాటు ఆర్థికనిర్మాణమూ ఉంది నిజానికి బౌద్ధయుగంలోనే వ్యాపార కేంద్రాలు బలంగా రూపొందాయి అంతేగాకుండా బౌద్ధం రాజ్య సుస్థిరతనుకూడా నొక్కివక్కాణించింది రాజ్యం సుస్థిరంగా ఉండడం అనేది సమాజం సుసంపన్నం కావడం మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి సమాజాన్ని సుసంపన్నంగా ఉంచే అంశాలమీద బౌద్ధం నొక్కిచెప్పింది ఈ అంశాన్ని A K WARDER తన ఇండియన్ బుద్ధిజంలో ఇలా పేర్కొన్నాడు 1 "బౌద్ధ సంఘనిర్మాణంలో ఆర్థిక స్వభావం కలిగిన సూచనలున్నాయి ఇది ఎంతో ఆసక్తికరమైంది. ముఖ్యమైనది ఇది ప్రాథమికంగా ఆర్థిక స్వభావం కలిగినవే అయినప్పటికీ ఈ అభివృద్ధికరమైన ఆర్థిక పునాదిపైన సమాజం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుంది ఆర్థిక సుసంపన్నత. విస్తరణ అనే అంశాలుమాత్రమే ప్రజల అలజడిని తగ్గించగలవు. అదే సమాజంలో ఈ అంశాలు రాజునుకూడా గొప్పవాడిగా చేస్తుంది ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిచేస్తే రాజ్యంకూడా ప్రతిఫలాలను ( పన్నులరూపంలో) పొందవచ్చు వాస్తవానికి రాజ్యసంపద సంచయ మవుతుంది సమాజం సుసంపన్నమై ఆర్థికంగా మంగా ఉండి ఎవిధమైన అలజడిలేకుండా ఉండడమే బౌద్ధధర్మసారం ఇదే దానివిజయానికి అవసరమయిన అంశం ఈ అంశానికి బౌద్ధ సంఘంలో ప్రాధాన్యత వుండేది వాటి వ్యాప్తికి సంబంధించిన బౌద్ధ గ్రంథాల అధ్యయనానికి వారు ప్రాముఖ్యత నిచ్చారు బుద్ధుడు తన ధర్మాన్ని ప్రపంచమంతా శాశ్వతంగా ఉండిపోవాలని అనుకోలేదు సమాజపరిణామాన్నే ఆయన కోరాడు

## బౌద్ధం-బ్రాహ్మణ అవకాశవాదంపై యుద్ధం.

బుద్ధుడు ఒక దీర్ఘసూత్రంలో పరాన్న భుక్కులుగా జీవిస్తున్న బ్రాహ్మణ అవకాశవాదాన్ని దుయ్యబట్టాడు బుద్ధుడి బోధనలల్లో దోపిడి వ్యవస్థకు మూలమైన ఇతరుల శ్రమ దోచుకోవడంపై పెద్దఎత్తున ఆలోచన లేచింది ఒకడు శ్రమద్వారా జీవనం చేస్తుంటే మరొకడు కర్మకాండద్వారా జీవనం చేస్తున్నాడు. ఈ దారుణపరిస్థితిని బుద్ధుడు ప్రవక్తంగా చెప్పాడు ఆయన మాటల్లోనే ఒక దీర్ఘసూత్రంలో చూడండి

---

(1) ఇండియన్ బుద్ధిజం పేజి—175. WARDER

"బ్రాహ్మణులంతా లేదా వారిలో కొందరు ఎంతో విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు ఈ పరిస్థితి భేదాలను రూపొందించివబ్రాహ్మణుల స్థితికి పూర్తిగా భిన్నమైంది ఇప్పుడు బ్రాహ్మణులు కులహీనులుగా జీవిస్తున్నారని ఆయన భావించాడు వాస్తవానికి వారంతా రాజులదగ్గర అగ్రహారాలు పొంది భూస్వాములయ్యారు పూర్వకాలంలోని బ్రాహ్మణులు నిజమైన ఋషులై ఉంటే కావచ్చునేమోకాని ఆధునిక కాలంలో కేవలం మంత్రాలను కంఠస్థం పట్టడం వల్లన ఏబ్రాహ్మణుడు ఋషికాలేడు బుద్ధుని మాటల్లోని సత్యం బ్రాహ్మణవర్గానికి బాకులా దిగబడింది

## బౌద్ధం - తాత్విక పాఠశాల

బౌద్ధం పిడివాదానికి భిన్నంగా హేతువాద దృక్పథంతో ఎదగడానికి కారణం నిత్యమూతనంగా తన సూత్రాలను హేతుత్వంతో సమన్వయించుకోవడమే ఒక స్పష్టమైన దృక్పథంతో తాను నిర్మించిన సూత్రాలు సామాజికంగా ఎంతవరకు అన్వయమవుతున్నవో వివేచించుకొనే విశ్వవిద్యాలయాలు ఆశ్రమాలు బౌద్ధాన్ని ఎప్పటికప్పుడు సమకాలీన ప్రాపంచిక దృక్పథం తీసుకోవడంలో కృతకృత్యమైందని A K WARDER ఈ విషయాన్ని ప్రతిభావంతంగా ఇలా వివరించారు. మధ్యయుగాలలో ఆవిర్భవించిన కొత్త ఆలోచనా ధోరణులను గురించి మనం పరిశీలిద్దాం అవి మాధ్యమిక పారమిత, విజ్ఞానవాద సైద్ధాంతిక ధోరణులు ప్రతి ధోరణిలోను అనేకమంది ఉపాధ్యాయులు ప్రబోధకులు తమశిష్యులకు ఆయాధోరణుల సారాన్ని బోధిస్తూ వచ్చారు ప్రతి ఉపాధ్యాయుడు తన బోధనను ఎప్పటికప్పుడు సంస్కరిస్తూ మరింతగా శుద్ధిచేస్తూ తమ శిష్యులకు బోధించారు వారి కృషిలో ప్రధాన భాగం ఇతర ధోరణుల పట్ల తమ విమర్శనాత్మక పరిశీలనకు కేటాయించారు ఇందులో బౌద్ధ ధోరణులు బౌద్ధేతర ధోరణులుకూడా ఉన్నాయి గతంలో ఉన్న వాదనలను విమర్శనాత్మక దృష్టితో పరిశీలించి దానిపైన తర్కాన్ని నిర్మించి దానిని తమ విద్యార్థులకు అందించేవారు

---

2 అదే పుస్తకం పేజి 179

వీరు బహిరంగ చర్చలలో పాల్గొనేవారు బహిరంగ వాదోపవాదాలు భారతీయ తత్వశాస్త్రానికి ప్రాణం

We have fo owed above he r se of the new schoo s of the M dd e Ages the Madhyamaka and the Param ta The V nana-vada and the Sautran ka Each of these produced a success on of teachers who cont nued o make ref nements n he doctr nes wh ch they passed on to the r students A ma or par of he r wo k cons s ed of cr t c sm of other v ews Buddh st and non-Buddh st s nce the atest op n ons and argumen s had a ways o be met and e students n each schoo prepared or he pub c deba es wh ch were the fe-breath of nd an ph osophy 1

బౌద్ధం తన పుట్టుక నుండి బౌద్ధారామాలలో గొప్ప విద్యా సాంప్రదాయాన్ని నెలకొల్పింది ప్రతి తాత్విక ధోరణికీ సంబంధించిన గ్రంథాలతో కూడిన గ్రంథాలయాలను ప్రతిష్టించింది బౌద్ధానికి సంబంధించిన వివిధ రకాలను చెందిన గ్రంథాలనేకాక బౌద్ధేతర గ్రంథాలను కూడా బౌద్ధవిద్యార్థులకు అందుబాటులో ఉంచారు ఈ విధంగా అన్నిరకాల వాదనలను విద్యార్థులకు ఒక క్రమపద్ధతిలో బోధించి వారిని సుశిక్షితులైన తత్వవేత్తలుగా తీర్చిదిద్దారు ఇలాకొన్ని ఆరామాలు ఇప్పటికి విశ్వవిద్యాలయాలు అనదగినంతగా అభివృద్ధి చెందాయి కొన్నిచిన్న బౌద్ధ సమాజాలు తాత్విక అధ్యయనంకన్నా కేవలం ధ్యానానికే ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చినప్పటికి ఈ విశ్వవిద్యాలయాలుగా అభివృద్ధిచెందిన ఆరామాలనుండి ఒక తత్వవేత్తలు పండితులు అభివృద్ధిచెందారు

ఇది హిందూ అధ్యయన పద్ధతికి పూర్తిగా భిన్నమైంది హిందూ వైదిక మంత్రాలు ఒక మనిషినుండి మరొక మనిషికి చెప్పడమే కాక అవి శబ్దప్రధానం వాటిపై తర్కంలేదు వివేచనలేదు హేతువిచారణలేదు ఒక మనిషి మరొక మనిషిపై తమభావాలురుద్దడం మూర్ఖంగా దాడుణం చేయడం

---

1 nd an Buddh sm by A K Warde Page No 466

గ్రీకు తత్వశాస్త్రంలో వచ్చిన వివేచన అంతా అంతకంటె ఎలంగా బౌద్ధంలో చోటుచేసుకుంది ప్లాటో ఎర్పరచిన అకాడమీలన్నిటికన్నా విజ్ఞానవంతమైనవి శక్తివంతమైనవి తర్కబద్ధమైనవి లోతైనవి విశ్లేషణాత్మకమైనవి విద్యుత్తుతో కూడినవి బౌద్ధ విశ్వవిద్యాలయాలు ప్రపంచంలో ఎక్కడా విశ్వమానవ భావన రూపొందకముందే భారత ఉపఖండంలో బౌద్ధులు విశ్వమానవ తత్వాన్ని తమ విశ్వవిద్యాలయాల్లో చర్చకు ఆచరణకు తెచ్చారు గ్రీకు తత్వశాస్త్రాన్ని అత్యున్నతంగా పొగిడి తమకు అన్వయించుకునే ఈ హిందూ మేధావులు బౌద్ధతత్వాన్ని మాత్రం శత్రు శిబిరంగా చూస్తూవచ్చారు హిందూ పిడివాదానికి ప్రత్యామ్నాయంగా రూపొందిన విశ్వవిద్యాలయాల్లో నలందా ఒకటి. దీని గురించి వార్డర్ ఇలా వ్యాఖ్యానిస్తున్నారు

The most famous of a the un ve s es was Na anda a few m es nor h of Ra agrha wh ch seems to have owed ts foundat on to the fac that Sar putra had ved taugh and d ed there S nce Sa pu ra accord ng to the trad on was arge y respons b e for the sys ema c s udy of he doc ne and was part cu ar y connec ed w th the e aborat on of abh dha ma th s cho ce of a s e for academ c wo k wou d be app opr ate 1

అన్ని విశ్వవిద్యాలయాల్లో బాగా ప్రాచుర్యం పొందినది నలందా ఇది రాజగృహకు కొన్ని మైళ్ళ దూరంలో ఉంది ఇక్కడే శారిపు త జీవించాడని ఇక్కడే తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఇక్కడే మరణించాడని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయి శారిపుత్రుడు ఈ విధమైన క్రమబద్ధమైన అధ్యయనాన్ని అభివృద్ధి చేశాడు ముఖ్యంగా అభిధర్మాన్ని విస్తృతపర్చి అభివృద్ధి చేశాడు నలందా కనిష్కుని1 తరువాత ప్రసిద్ది చెందిన కేంద్రంగా విరాజిల్లింది మాధ్యమిక వాదాన్ని బోధించిన నాగార్జుని వంటి వారు కూడా అక్కడ అధ్యాపకులుగా పనిచేశారని చరిత్ర కారులు చెప్తున్నారు అక్కడ దిఙ్నాగుడు సూత్నదర్శనాన్ని ఇక్కడే బోధించాడు అతని కాలంలో నలందకు ఉన్నత ప్రశస్తి వచ్చింది చైనాయాత్రికులు తమ డైరీలలో పేర్కొన్నట్లుగా వేలాది

1 Ibd page—467

మంది విద్యార్థులు అధ్యయనం చేస్తుండేవారు ప్రతిరోజు వంద మందికిపైగా బోధకులు తత్వశాస్త్రాన్ని క్రమపద్ధతిలో చెపూఉండేవారు విద్యార్థులను చేర్చుకోవడానికి వారికి భోజన వసతులు మిగిలిన సదుపాయాలు చూడడానికి అధ్యాపకేతర సిబ్బంది ఉండేవారు భారత టిబెట్ రికార్డుల్లో మూడంత స్తుల భవనాలు గ్రంధాలయాలకు ఉపయోగించారని పేర్కొనబడింది నలంద తరువాత పశ్చిమ భారతంలో ప్రసిద్ధి చెందిందని వల్లభి విశ్వవిద్యాలయం గురించి wa der ప్రశంసించాడు ఇంకా ప్రసిద్ధిచెందిన విశ్వవిద్యాలయాలు ఎన్నో పేర్కొనదగినవి ఉన్నాయి వానిలో ముఖ్యమైనవి విక్రమశిల ఉద ండపురి సోమపురి జగద్దాల వజ్రసేన మరియు త్రికాంతుక పేర్కొనదగి నవి బుద్ధుడు ధర్మచక్రం బోధించిన జాతవనం చారిత్రక ప్రసిద్ధమైంది హిందూ పౌరాణిక స్థలాలు యజ్ఞాయాగాదులకు యుద్ధకాండలకు ప్రఖ్యాతి గన్నవి కాగా బౌద్ధ స్థలాలు బోధలకు మానవతకు ప్రసిద్ధిగాంచినవి

బౌద్ధం ప్రత్యామ్నాయం తరతరాలకు నిర్మాణాత్మక జీవిత సంఘ దర్శనాన్ని అందించాయి బౌద్ధం అంటేనే ఒక ప్రత్యామ్నాయ సంస్కృతి. వ్యక్తి నుండి గ్రామంవరకు గ్రామంనుండి దేశంవరకు దేశంనుండి ఖండ ఖండాంతరాలవరకు సమకాలీనంగా అన్వయించుకొగలిగిన మానవతా దర్శ నాన్ని బౌద్ధం అందించింది బౌద్ధ తత్వం సంస్కృతిలో సమన్వయం అయి వుంది అధ్యయనం దీనికిప్రాణం జీవితాన్ని సంఘాన్ని నిరంతరం అధ్య యనం చేయడంద్వారా బౌద్ధ దర్శనం తన్నుతాను ప్రతియుగంలోను పున ర్నిర్మించుకొంటు సమకాలీన దర్శనంగా ముందుకు వస్తుంది

అందుకు అంబేడ్కర్ బౌద్ధ ధర్మాన్ని సంస్కృతిని రాబోయేతరాలకు మార్క్స్ దృక్పధంతో అందించారు ఆయన అందించిన మార్క్స్ సామాజిక దర్శనమే సమకాలీన సాంస్కృతిక విప్లవానికి ఊపిరి

*

# బౌద్ధ పునరుజ్జీవనోద్యమ సిద్ధాంతకర్త

# డా. బి. ఆర్.— అంబేడ్కర్

ఆధునికయుగంలో భారతసమాజాన్ని పునర్నిర్మించాలంటే బౌద్ధధర్మమొక్కటే మార్గమని డా॥ బి ఆర్ అంబేడ్కర్ తలంచారు హిందూ సమాజంలో వెర్రితలలు వేసుకున్న కులతత్వాన్ని అస్పృశ్యతని స్త్రీల అసమానతలని తొలగించాలంటే బౌద్ధధర్మమొక్కటే మనకు శరణ్యమని డా॥ అంబేడ్కర్ బౌద్ధమార్గాన్ని బోధించాడు అస్పృశ్య కులాల్లో జన్మించినవారు తమ్మతాము హిందూమతంలోనుండి విముక్తి చేసుకోలేరని అందుకే నేను హిందువుగా మరణించనని ఆయన ప్రబోధించాడు

ఒక సూక్ష్మ దర్శనాన్ని ప్రబోధించిన బుద్ధుని జీవితాన్ని హిందూ హైతిహాసికులు ఇష్టమొచ్చిన పద్ధతిలో అభూతకల్పనలతో కూడిన కథగా మార్చారు బుద్ధుణ్ణి దృఢసంకల్పంలేనివాడిగా చిన్నచిన్న అంశాలకే మనస్సు నిశ్చలత్వాన్ని కోల్పోయిన అబలునిగా తీర్చిదిద్దారు దీనికి అంబేడ్కర్ పరివ్రాజకుడవడానికి కారణం హిందూ ఐతిహాసికులు చెప్పిన కట్టుకథలుకాదని

శాఖ్యులకు కొలియులకు మధ్యజరిగే యుద్ధాన్ని నివారించడానికి ఆయన పరి వ్రాజకుడయినట్లు చరిత్రకాధారాలతో ఋజువుచేశాడు అంతకు ముందు ప్రచారంలో వున్న ఒక శవాన్ని ఒక వృద్ధుణ్ణి ఒక వ్యాధి పీడితుణ్ణి చూసి బుద్ధుడు తన 29వ ఏట పరివ్రాజకుడయ్యాడు అనే దానికి స్వస్తి చెప్పాడు

అలాగే అంబేడ్కర్ తన లోతైన పరిశోధనతో బుద్ధుని వాస్తవ ధర్మాన్ని వెలికి తీశాడు బుద్ధుడు ఆత్మ ఉనికిని నిరాకరించినట్లు ఋజువు చేశాడు కర్మ పునర్జన్మలను ఆయన ఏ అర్థాల్లో వాడాడో తెలియచేశాడు. అంతేగాక బుద్ధుడు భిక్షువుకుండే వ్యక్తిత్వాన్ని పరిపూర్ణ మానవుడిగా ఎలా తీర్చిదిద్దాడో ఈ పరిపూర్ణ మానవుడు తన్నుతాను విముక్తి చేసుకోవడానికి మానవ సమాజాన్ని విముక్తి చేయటానికి తన్నుతాను ఎలా రూపొందించుకోవాలో చర్చించాడు అంబేడ్కర్ బౌద్ధధర్మాన్ని ఆచరించే వారి జీవిత ధర్మాన్ని బౌద్ధగ్రంథాలన్ని పరిశీలించి పేర్కొన్నాడు

బౌద్ధ ధమ్మాన్ని ఆచరించడమంటే స్వచ్ఛంగా జీవితాన్ని గడపటమే నని స్వచ్ఛతమనస్సులో వాక్కులో శరీరంలో వుండాలంటాడు సోమరిత నానికి జడత్వానికి ఉద్రిక్తతకి దుందుడుకు తనానికి దూరంగా ఉండగ లగడమే మానసిక స్వచ్ఛత అని బుద్ధుని ధర్మాన్ని అంబేడ్కర్ నివేదిస్తాడు హింసను బలంగా వ్యతిరేకించాడు బుద్ధుడు కాముకత్వాన్ని అసత్యమాడ డాన్ని మత్తుపదార్థాలను సేవించి మందమతిగా జీవించడాన్ని బుద్ధుడు వ్యతి రేకించాడని బౌద్ధధర్మదీక్ష పొందడం వలననీవు పరిపూర్ణమానవుడవతావని అంబేడ్కర్ తన బుద్ధుడు అతని ధమ్మంలో పేర్కొన్నాడు దురాశ క్రోధం భ్రమలను అధిగమించినట్లైతే మానవునిలో బాధ వేదనల జయించ వచ్చని వాంఛలకు బలికాకుండ మానవుడు జాగ్రదావస్థలో ఉండాలన్నాడు బుద్ధుడు మానవుడు నిర్వాణమార్గం చేరుకొనేందుకు కోరికలు అవరోధమని బుద్ధుడు హెచ్చరించాడు అంబేడ్కర్ బుద్ధుని బోధనలను క్రమబద్ధీకరించడమేగాక దానిలోని అంతస్సారాన్ని సులభసాధ్యంగా నివేదించాడు.

నైతికంగాను, మానసికంగాను దృష్టిపరంగాను విజయం సాధించ గలిగినవాడు ధర్మాన్ని నెరవేర్చినట్లేనని బుద్ధుడు చెప్పిన సారాన్ని అంబేడ్కర్

వివరించారు పరిపక్వతకూడ మౌఖిక మానసిక శారీరకాంశాలనుండే వస్తుంది బోధిసత్వుడైనవాడు ఒక ధర్మాన్నే పరిశీలన చేయడు సకల ధర్మాల మౌఖిక సూత్రాలను వాటి పూర్వాపరాలను పూర్తిగా పరిశీలించి నిగ్గుతేలుస్తాడు ఇతరులు సహితం అలా తారతమ్య పరిశీలన చేసేందుకు తోడ్పడతాడు అని అంబేడ్కర్ వివరించాడు

బుద్ధుడు చెప్పిన నిర్వాణానికి వైదికవాదులు చెప్పిన నిర్వాణానికి వున్నతేడాని అంబేడ్కర్ వివరించాడు చనిపోయిన తరువాత ఆత్మస్వర్గానికి చేరడాన్ని బుద్ధుడు ఖండించాడు జీవించి వుండగనే సంసార జీవనం ద్వారా సౌఖ్యాన్ని పొందడాన్ని కూడాబుద్ధుడు ఖండించాడు "అగ్నిజ్వాల వంటి చిత్తవికారాలను అదుపులో వుంచడంద్వారా నిర్వాణపథం చేరుకోవచ్చనే బుద్ధుని బోధన్ను అంబేడ్కర్ స్పష్టంగా సూత్రీకరించారు బుద్ధుడు వ్యామోహాన్ని దురాశను అదుపులో వుంచుకోమని చెప్పాడని దానివలన ఈధనాశ మనుషుల్లో ఈర్ష్యా ద్వేషాలకు కొట్లాటలకు దారితీస్తుంది. అశాంతిని ప్రేరేపిస్తుంది దానివల్ల సమాజం కల్లోలిత మవుతుందని బుద్ధుడు భావించాడు ఈ విషయంపై వ్యాఖ్యానిస్తూ అంబెడ్కర్ వర్గ పోరాటానికి ఇది చక్కటి విశ్లేషణ అనటంలో సందేహంలేదు అన్నారు

బుద్ధుడు ఏదినిత్యంకాదని మిశ్రితమైనదేది శాశ్వతంకాదని వ్యక్తిగత మైనదేది శాశ్వతంకాదని చెప్పాడు ఈఅంశాన్ని వివరిస్తూ అంబేడ్కర్ దీనికి అసంగుని వివరణ ఇలా యిచ్చారు "ఒకదాని ఆధారంగా మరొకటిగా ఏర్పడిన మిశ్రమంలో ఏ ఒక్కటి స్వయం శక్తి కలిగి వుండజాలదు మిశ్రమం విడిపోయినపుడు అందలిధాతువులు సహితం నాశనమైపోవడం అనివార్యమౌతుందని "మన్ను నీరు నిప్పు వాయువుల మిశ్రమమేజీవి ఈ నాలుగు ధాతువులు విడిపోయినపుడు జీవివిగతమౌతుందని. దానినే మిశ్రమపదార్థ అనిత్యతత్వం అంటారని "ఒకవ్యక్తి శాశ్వతమెలా అవుతాడన్నది" ఈ సూత్రం వివరిస్తుందని అంబేడ్కర్ శాస్త్రీయంగా కోడీకరించాడు ఈ సూత్రంప్రకారం గడిచిపోయిన క్షణంలో నీవు జీవించావు కానిఇప్పుడదిలేదు రాబోవుక్షణంలో నీవుజీవిస్తావు ఆక్షణందాటిన తరువాత నీవులేవు ప్రస్తుత క్షణంలో నీవు జీవించి వున్నావు కాని ఆతరువాత నీవు జీవించిలేవు అనగా మానవ జీవితం పరిణామ శీలనమైందని. అనుక్షణం ప్రపంచం మారుతుం

దని బుద్ధుడు చెప్పాడు. ఈ పరిణామశీలతనే బుద్ధుని దగ్గర అంబేడ్కర్ ప్రధానంగా స్వీకరించింది అంబేడ్కర్ తన జీవితకాలమంతా డైనమిక్ గా జీవించాడు. ఎక్కడా ఆయన ఆగిపోలేదు ఆ పరిణామశీలత మర్లా బుద్ధుని కాలాన్ని తలపింపజేసింది మనుష్య సమాజానికున్న దుఃఖాన్ని నివారించాలంటే విషయ వాంఛలనుండి హృదయ పరిశుద్ధతకు శాంతికి సత్యసంబంధమైన జ్ఞానానికి బుద్ధుడు మార్గాన్ని బోధించాడు "చాలకాలం సమజంలో శరీరానికి దాని ఇచ్ఛలకు వున్న విలువ బుద్ధికి జ్ఞానానికి లేకుండా పోయింది వ్యక్తి తన కోరికను నెరవేర్చుకోవడం కోసం ఇతరులను పీడించవచ్చును వేధించవచ్చును. కోరిక ఇద్దరి మధ్య ఆత్మీయతను ప్రేమను చంపేది అయితే సామాజిక సూత్రం విచ్ఛిన్నం అవుతుంది మనిషిమనిషికి మధ్య ప్రేమ పెరగాలి. మనిషిమనిషిని ప్రేమించాలి అని బుద్ధుడు నొక్కిచెప్పాడు

బుద్ధుడు నీతివిశ్వజనీనంగా ఉండాలని వాదించాడు. దానికి ఒక దొంగల మురాని ఉదాహరణ తీసుకొంటే ఆదొంగలముఠా తమ శ్రేయస్సు కోసం ఇతరులను దోస్తారు తమ శ్రేయస్సు వరకు అది నీతే. కాని ఇతరులను బాధించడంలో దాని సంకుచితత్వం బయట పడుతుంది అలాగే ఒక జాతి, ఒకకులం తమ శ్రేయస్సుకోసం ఇతరులను దోచుకోవడం పీడించడం విశ్వజనీనమైన నీతిని గాయపరుస్తున్నాయి నీతి విశ్వజనీనమై వుండాలి సంఘశ్రేయస్సు దానికి పునాదికావాలి ఈవిషయాన్ని ఆధారం చేసుకొని సామాజిక నీతిమిద అంబేడ్కర్ లోతుగా చర్చించారు 'ఉమ్మడి లక్ష్యాలు ఉమ్మడి ప్రమాణాలు లేని పక్షంలో సమాజంలో సామరస్యం అనేది ఉండదు అలాంటి భిన్నలక్ష్యాలు భిన్న ప్రమాణాలమధ్య వ్యక్తి స్థిర చిత్తంతో మనజాలడం అసంభవమని అంబేడ్కర్ వ్యాఖ్యానించాడు

సమాజానికి ఉమ్మడి లక్ష్యాలు ఆదర్శాలు వున్నపుడు మాత్రమే వ్యక్తి స్థిరచిత్తాన్ని సంపాదించుకోవడం సాధ్యమవుతోంది అదిసాధ్యం కానపుడు వ్యక్తి ఆలోచన పడుతుంది అతని ఐక్యదృష్టి అస్వతంత్రామూ వక్రమూ అవుతోందని అంబేడ్కర్ ఉమ్మడి నీతే సామాజిక నీతని ఇది బౌద్ధ ధమ్మంలో ప్రధానసూత్రమని నివేదించారు

బుద్ధునిసిద్ధాంతాలపై వచ్చినచాలా అపవాదుల్ని సంశయాలని అంబేడ్కర్ తన నిశిత పరిశీలన ద్వారా నివారించగలిగాడు ప్రధానంగా పునర్జన్మకు సంబంధించి బుద్ధుని అభిప్రాయాన్ని చెబుతూ- [ బుద్ధుని ప్రకారం శరీరం నాలుగు ధాతువులవల్ల ఏర్పడుతుంది అవి పృథ్వి అగ్ని తేజస్సు వాయువు అయితే బుద్ధుడు ఏమి చెబుతున్నాడంటే మానవశరీరం మరణించడం అంటే ఈనాలుగు ధాతువులు విడిపోయినపుడు మరణిస్తాయా అంటె? బుద్ధుడు లేదు అగ్ని, వాయువు పృథ్వి, తేజస్సుకు మరణంలేదు. అవి విడిపోతాయి మళ్లా కలుస్తాయి మళ్లాకలిసినపుడు సృష్టి జరుగుతుందికదా అదే బుద్ధుని దృష్టిలో పునర్జన్మ అని అంబేడ్కర్ చిక్కుముడిని విడదీశాడు ఈ వాదం మీద చార్వాకుల ప్రభావం స్పష్టంగా వుంది అయితే బుద్ధుడు కొన్ని విషయాల్లో చార్వాకులకంటే బలంగా ముందుకు వెళతాడు

అంబేడ్కర్ బుద్ధునికి వున్న వుచ్ఛేదవాది అనే అంశాన్ని గూర్చి కూడా చర్చించాడు బుద్ధుడు ఒక సందర్భంలో నేను ఉచ్ఛేదవాదిని కానని చెప్పినా ఆయన ఆత్మకు సంబంధించినంతవరకు ఉచ్ఛేదవాదే అని అంబేడ్కర్ నిర్ధారించారు. ఈ అంశానికి సంబంధించిన వివరణలు - అంబేడ్కర్ బుద్ధుడు శ్రావస్తిలోని జేతవనంలో అనాథ పిండకుని ఆరామంలో నివసించిన సమయంలో మహాకోష్టితుడు అడిగిన ప్రశ్నలకు సారిపుత్రుడిచ్చిన సమాధానాలను ఉదాహరణగా తీసుకొంటాడు

బౌద్ధులు తమ బుద్ధి నిశ్చలత కొసం చేస్తున్న ధ్యానంలో ఎన్ని లక్షణాలు హరిస్తాయి, ఎన్ని మిగులుతాయనే ప్రశ్నకు "వాంఛలు ద్రోహచింతన స్తబ్దత భయం సందేహం హరిస్తాయి చింతన సంతృప్తి జాగృత ఏకాగ్రత దృఢమవుతాయని బుద్ధుడు సమాధానం చెప్పాడు అంతేగాక స్వతంత్రంగా వైవిధ్యంగా వ్యవహరిస్తున్న దృశ్యం శబ్దం వాసన రుచి స్పర్శ ఈ ఐదింటిని బుద్ధి నడిపిస్తుందని ఇవి జీవ చైతన్యం మీద ఆధారపడి వున్నాయని బుద్ధుడు చెప్పాడు

మరణించినవాడికి ధ్యానికి మధ్య ఇంద్రియ వ్యాపారంలో వున్న తేడా గురించి చెబుతూ బుద్ధుడు చనిపోయినవాడి శవంలో వాక్కు మనస్సు నశిం

చడమేగాక జీవచైతన్యం హరిస్తుంది ఉష్ణం చల్లబడుతోంది ఇంద్రియ వ్యాపారం ఆగిపోతుంది కాని ధ్యానసమాధిలో వున్న భిక్షువుకు జీవచైతన్యం కొనసాగుంతుంది. ఉష్ణం వుంటుంది ఇంద్రియ వ్యవస్థ ఎప్పటిలా పని చేస్తుంది శ్వాసావయవాల్ని బంధించినా అని అన్నాడు ఈవివరణ మీద వ్యాఖ్యానిస్తూ- అంబేడ్కర్ "మరణానికి ఇది వృత్తమమూ సమగ్రమూఅయిన వివరణ కావచ్చును అన్నారు మరణమూ పునర్జన్మ ఈఅంశాలపై బుద్ధుని సమాధానాలను ఆధారం చేసుకొని అంబేడ్కర్ స్పష్టమైన నిర్ధారణలు చేశారు బుద్ధుడు పదార్ధ పునరుజ్జీవనం విశ్వసించాడే తప్ప ఆత్మ పునరుజ్జీవనం కాదని అంబేడ్కర్ తేల్చిచెప్పాడు ఇలా ఆలోచించడం వలన బుద్ధుని దృష్టి విజ్ఞాన శాస్త్రంతో ఏకీభవిస్తుందని పునర్జన్మ అనే దాన్ని ఈభావంలో మాత్రమే విశ్వసించి ఉంటాడని బుద్ధుని పునర్జన్మ భావాన్ని అంబేడ్కర్ వివరించాడు ఈ విషయాన్ని బుద్ధునికే అన్వయించి కోసలరాజు ప్రసేనుడు బుద్ధుని అతని శిష్యురాలు క్షేమను విడివిడిగా ప్రశ్నించి పొందిన ఒకే సమాధానాన్ని ఉదహరిస్తాడు అంబేడ్కర్ ప్రసేనుడు అడిగిన ప్రశ్న తధాగతుడు మరణా నంతరం జీవించివుంటాడా? అందుకు క్షేమ రాజును ఎదురు ప్రశ్నవేస్తుంది సముద్రాన్ని కొలవడం మీకు సాధ్యమా? కాదు అని రాజు సమాధానం చెబుతాడు క్షేమ రాజుతో ఎందుకు? అని ప్రశ్నిస్తుంది? "సముద్రం మహా ద్భతమైంది లోతైనది అపారమైంది అంతు తెలియనిది అందువలన అని ప్రసేనుడు అంటాడు అప్పుడు క్షేమ సముద్రంతో బుద్ధుణ్ణి పోలుస్తూ ఇలా అంటుంది

"అదేవిధంగా, మహారాజు తధాగతుడిని భౌతికరూపంలో నిరూపిం చడానికి పూనుకొంటే ముందుముందు మళ్ళీ చిగురించకుండా మొదలంటూ నరికిన తాళ్ళవృక్షపు బోది మోన్తరు తానుకానిదేదోగా అరూపం పరిపక్వ మవుతుంది శరీరాన్నుంచి విముక్తయైనది మహారాజా తధాగతత్వం ఆయన మహా బోధిలాగ గంభీరమూ అపారమూ అనంతమూ అయినవాడు "మర ణం తర్వాత తధాగతుడు మనడు అనటం పొసగదు అంతేగాదు "మరణం తర్వాత తధాగతుడు ఏక కాలంలో వుంటారు వుండడు అనటం పొసగదు భావాత్మకంగా తధాగతుడిని నిరూపించడానికి పూనుకుంటే భావం పరిపక్వమై

---

అదే పుస్తకం పేజీ 298-300

మొదలంటూ తెగిపోతుంది భావానికి అందని విముక్తమయ్యే తథాగత తత్వం మహార్ణవం వలె లోతైంది అపారమూ అనంతమూ అయినది అందుచేత తథాగతుడు మరణం తర్వాత మనుతాడు అనటం మరణం తర్వాత మనడు అనటం పొసగదు" అని చెప్పింది ఇదే విషయాన్ని. క్షేమ చెప్పింది ఈ విషయాన్ని అంబేడ్కర్ చెబుతూ బోధకుడు మరణించినా బోధ సజీవమైనదైతే సమాజంలో అది సజీవంగా ప్రవహిస్తుంది అని అంబేడ్కర్ చెప్పాడు అంబేడ్కర్ దృష్టిలో బుద్ధుని పునర్జన్మ ఆత్మకు సంబంధించింది కాదు భౌతికపదార్థములు విడిపోయి మళ్లా కలవడాన్నే పునర్జన్మగా బుద్ధుడు చెప్పాడని అంబేడ్కర్ నిరూపించాడు బుద్ధుని కర్మ వాదం కూడా తాత్వికుల్లో చాలా గందరగోళాన్ని చర్చనిరేకెత్తింది అయితే బుద్ధుని పేర హిందూ వాదులు ప్రచారం చేసిందే తప్ప బుద్ధుని అర్థంలో "కర్మ" అంటే పని తప్ప పునర్జన్మకు సంబంధించిన హిందూ వాద కర్మ కాదని అంబేడ్కర్ చెప్పారు హిందూమతంలోని కర్మ ఆత్మప్రాతిపదిక మీద ఉంటుంది బౌద్ధంలో కర్మ ఇలా ఉండదు నిజానికి బౌద్ధంలో ఆత్మ అనేది లేదు అని అంబేడ్కర్ విశ్లేషించి బుద్ధుని కర్మసిద్ధాంతం చిత్తాన్ని బట్టి ఫలమని మొదట చెప్పింది బుద్ధుడేనని అంబేడ్కర్ వివరించాడు పూర్వజన్మ భావిజన్మ నిర్ణాయకమని చెప్పే హిందూధర్మమాధారం అక్రమమైనదని అంబేడ్కర్ అన్నారు ఎందుకు ఈ సిద్ధాంతాన్ని కనిపెట్టారంటే పేదలస్థితికి, బడుగుస్థితికి పూచీపడకుండా సమాజాన్ని పాలకులను తప్పించడమే హిందూ వాదుల ఉద్దేశ్యం అని అంబేడ్కర్ చెప్పారు అనాత్మవాదం చెప్పిన బుద్ధుడు హిందూ కర్మవాదానికి భిన్నమైన పనినిబట్టి ఫలితం వుంటుందనే అర్థంలో కర్మ ను వాడారు

అంబేడ్కర్ బుద్ధుని అతికీలకమైన అహింసా సిద్ధాంతాన్ని గొప్పగా విశ్లేషించారు అహింస చంపక పోవడం బుద్ధుని ప్రబోధాల్లో చాలా ముఖ్యమైంది ఇదికరుణ మైత్రిలకు బాగా సన్నిహితమైనది ఆయన అహింస అనుష్ఠానంలో నిర్నిబంధమైనదా లేక సాపేక్షమైనది మాత్రమేనా అనే ప్రశ్న వస్తుందని అదికేవలం ఒక ధర్మ సూత్రమా? అనుష్ఠాన నియమమా అనే అంశాన్ని అంబేడ్కర్ లోతుగా చర్చించాడు బౌద్ధదేశాలు భిన్న భిన్నంగా ఈ అహింసను అర్థం చేసుకొన్నాయని అంబేడ్కర్ చెప్పారు శ్రీలంక బౌద్ధ

సన్యాసులు విదేశీ ఆక్రమణదారులకు వ్యతిరేకంగా పోరాడడమే కాదు వారికి వ్యతిరేకంగా పోరాడమని అక్కడ ప్రజలను ప్రేరేపించారు. మరో వైపు బర్మా లోని బౌద్ధ సన్యాసులు విదేశీ ఆక్రమణదారులకు వ్యతిరేకంగా పోరాడడానికి తిరస్కరించారు. బర్మా ప్రజలకు పోరాడవద్దని కూడా చెప్పారు. బర్మా ప్రజలు గుడ్లు తింటారు. చేపలు తినరు. అహింసను తప్ప మిగిలిన పంచశీలను ఆమోదిస్తూ జర్మనీ బౌద్ధ సంఘం తీర్మానించింది. అహింస విషయంలో భిన్న దేశాలు భిన్నమైన తాత్వికులు వివిధ రకాలుగా అర్థం చేసుకొన్నారు. ఇచ్ఛా పూర్వకంగా చంపడాన్ని బుద్ధుడు నిషేధించాడు అని అవసరమున్న చోట చంపడాన్ని బుద్ధుడు నిషేధించలేదని బుద్ధుడు ఈ సిద్ధాంతాన్ని సారంగా "అన్నిటినీ ప్రేమించు అని చెప్పాడు. అని బుద్ధుడు అహింసను నియమంగా చెప్పలేదు. అది ధర్మసూత్రంగా జీవిత మార్గంగానే చెప్పాడని అంబేడ్కర్ చెప్పాడు. నియమం నియంత్రిస్తే ధర్మసూత్రం నీ జీవిత ఆచరణకు స్వేచ్ఛ నిస్తుందని అంబేడ్కర్ చెప్పారు. పునర్జన్మతోపాటు కర్మను తోసి పుచ్చినట్లే పరకాయ ప్రవేశాన్ని కూడా బుద్ధుడు తోసిపుచ్చాడు. జీవితంలోని అన్ని కోణాల్ని మనస్సు మెదడుకు సంబంధించిన అనేకమైన శంకల్ని బుద్ధుడు తీరుస్తూ వచ్చాడు. అయితే వాటి విషయంలో బుద్ధుడు చెప్పిన బోధలు తాత్వికంగా వుండడంతో వాటికి పెడర్థాలు తీశారు. ఆయన బోధనలకు ప్రమాణంగా బుద్ధుని గురించి అంబేడ్కర్ చెబుతూ "బుద్ధుడు హేతు బద్ధుడూ-తర్కబద్ధుడూ కాక పోతే మరేమికాదు. ఆయా సందర్భాలకి అతికి హేతు, తర్కబద్ధంగా ఒక ప్రవచనం వుంటే దానిని బుదుడిగా స్వీకరించవచ్చును " అని అన్నాడు. బుద్ధుడంటే ప్రాపంచిక జ్ఞానమని తేల్చాడు. ఈ సందర్భంలోనే అంబేడ్కర్ మానవశ్రేయస్సుకు ప్రయోజనకరం కాని చర్చలోకి దిగడం బుద్ధుడి కెన్నడూ ఆసక్తి లేదు. ఇది రెండవ గీటురాయి. అందుచేత ఎదైనా మానవశ్రేయస్సుతో సంబంధంలేని విషయాన్ని బుద్ధునికి అంటగడితే అది బుద్ధుడు చెప్పిన మాటగా స్వీకరించలేమని అంబేడ్కర్ నిర్ధారణ చేశారు. ఈ పునాదులమీద అంబేడ్కర్ బుద్ధుని తాత్వికసౌధాన్ని నిర్మించారు. మంచిచెయ్యి. దుష్కృతానికి దూరంగా వుండు. పాపానికి పాల్పడకు. ఇది బౌద్ధ జీవన విధానం.

- బ్రాహ్మణులు వ్యక్తిగతంగా కర్మ పునర్జన్మ వంటి మూఢవిశ్వాసా లను పుట్టిన కొన్ని దినాల్లోనే నమ్ముతారు అందుకే వారు ఆతరువాత జీవిత కాలంలో అత్యున్నతదశలకు చేరుకున్న తరువాత కూడా వారు ఈ నమ్మకాలను వదలలేక వాటిని తాము తరువాత స్వీకరించిన ధర్మాలకు, సిద్ధాంతాలకు ముడివేస్తారు బౌద్ధానికి ఈ తాకిడి ఎక్కువ తగిలింది బ్రాహ్మ ణులు కొన్ని సందర్భాల్లో తాము నమ్మిన సిద్ధాంతాల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారు. కాని అబాల్యంలో పడ్డ బీజాలను సమూలంగా తుడుచుకొని బ్రాహ్మణత్వాన్ని వదలిన వారిసంఖ్య బాలా తక్కువ వుంటుంది వారికున్న ఈ బలహీనత వల్ల తాము స్వీకరించిన నూతన సిద్ధాంతాలకు కొత్త నిర్వచ నాలు ఇస్తున్నట్లు భ్రమించి పాత నిర్వచనాలే అన్వయిస్తారు బౌద్ధానికి ఈ బ్రాహ్మణుల తాకిడి వల్ల భారత భూభాగంలో బాలా దెబ్బ తగిలింది ఆ దెబ్బనుండి తప్పించి మర్లా నిబద్ధమైన బౌద్ధ తాత్విక జీవన విధానాలను పునరుద్ధరించడంలో అంబేడ్కర్ ఎంతో శ్రమ తీసుకొన్నారు

అందుకే బౌద్ధం బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పోరాడిందికానీ బ్రాహ్మణులకు కాదు అయితే బ్రాహ్మణుడిగా పుట్టినవాడితో సహజాతంగా వస్తున్న బ్రాహ్మణవాదాన్ని పోగొట్టడం మిగిలిన వర్ణాల వారిలో వున్న బ్రాహ్మణత్వాన్ని పోగొట్టడంకంటే కష్టమైన పని ఈపనికి పూనుకున్న వారంతరూ యుద్ధంతో సమానమైన జీవితాన్ని జీవించారు అంబేడ్కర్ బౌద్ధాన్ని బ్రాహ్మణవాదం నుండి రక్షించేపని తీసుకోవడం అంటే అది దగ్గర దగ్గర బుద్ధుడు చేసినంతపనయ్యింది అందుకే అంబేడ్కర్ బౌద్ధంలో వున్న నిర్మాణ ధర్మాన్ని ఆధారం చేసుకొని బిందువుమీద బిందువు పడి తేనే కుండ నిండుతోంది అలాగే కొద్ది కొద్దిగా చేసే మంచి ఎంతో పెరుగు తోంది చేసిన తరువాత చింతించవవసరం కానిది మంచిపని మంచిపని పర్యవసానం తృప్తిగా సంతోషంగా పరిణమిస్తుంది అని గంధంకన్నా జవ్వాది కన్నా తామర మల్లెపూత పరిమళం కన్నా సుగుణం వలన కలిగే పరిమళమే గొప్పది అని అంబేడ్కర్ స్వీకరించాడు

వైయక్తిక నీతి సమాజ పరిణామాన్ని బట్టి మారుతుంది వ్యక్తిత్వాన్ని రూపొందించుకోకుండా సామాజిక సందేశం నిచ్చేఅర్హత వ్యక్తికి కలుగదు

అందుకే అంబేడ్కర్ వ్యసనాల వెంబపడకు నిర్లక్ష్యం వహించకు
చెడుభావాలను దరిచేరనీయకు సచ్ఛీలవ్రతం పాటించు శీలవంతులు
ఈలోకంలో సుఖిస్తారు అని బౌద్ధసారాన్ని ముత్యాల దండగా కూర్చాడు
హృదయ సంబంధం లేని కామం విషయంలో బుద్ధుని ధార్మికసారాన్ని
అంబేడ్కర్ సమకాలీనంగా క్రోడీకరిస్తూ సుఖలాలసనుంచి దుఃఖం భయం
కలుగుతాయి సుఖలోలుడు కానివాడికి దుఃఖం భయం కలుగవు శీలం
జ్ఞానం ధర్మవర్తనం సత్యవచనం కలిగి తన పని తాను చేసుకొంటూ
పోయేవాడు ప్రపంచానికే ప్రేమాస్పదుడౌతాడు అన్నాడు ఇదే సందర్భంలో
సంపదగురించి చెబుతూ సంపదకురిసే ఆశలకు అంతే ఉండదు సంతృప్తి
నివ్వని ఆశలెప్పుడూ ప్రమాదకరమైనవని వివేకవంతునికి బాగా తెలుసు" అని
అంబేడ్కర్ అన్నారు

వ్యక్తి జీవితంలో ప్రధానమైన క్రోధం విరోధం అనేవాటి విషయంలో
త్వాతిక మానసిక శాస్త్రాల సమన్వయంతో మంచి సూత్రాలు రూపొందించారు
అంబేడ్కర్ ఇవి బుద్ధుడు అతని శిష్యులు అనేక సందర్భాల్లో చెప్పిన
మాటలు సంభాషణలు సందేశాలు అయినా వాటికి ఒక సూత్రీకరణ తీసుకు
వచ్చి ప్రజల నాలుకలమీదకు పోయే అవకాశాన్ని ఆయన కల్పించాడు
ఒక వ్యక్తి మహోన్నతమైన జీవితాన్ని గడపవలయునంటే అతనిలో సంస్క
రించవలసిన అంశాలు వ్యవస్థని బట్టి సమాజాన్ని బట్టి కాలాన్ని బట్టి ఎన్నో
వున్నాయి ప్రేమతోనే నీ శత్రువులను జయించు అంటూ హిందూ అష్టాదశ
పురాణాలన్నీ చెప్పిన క్రోధాన్ని ఒక్కమాటతో బౌద్ధం జయించింది మనిషి
ప్రేమతో ఆగ్రహాన్ని అధిగమించనీయ్ అబద్ధాన్ని నిజంతో అధిగమించనీ
సత్పురుషుడు పొంగి పోకుండా క్రుంగిపోకుండా విజయానికి ఓటమికి అతీ
తంగా వుంటాడు అని బౌద్ధం వ్యక్తిని అగ్నిలో పుటం పెట్టింది" ఒకి
యుద్ధంలో వేలకు వేలమందిని జయించవచ్చు అదిగొప్పకాదు తనను తాను
జయించిన వాడే వీరుల్లో గొప్పవాడు బౌద్ధ పునరుజ్జీవనంలో అంబేడ్కర్
ఇది వేయకూడదు అనేసూత్రాల కంటే ఇది చెయ్యాలి అనే సూత్రాలు ఎక్కువ
చేశాడు లోతైన ప్రశాంతమైన నిశ్చలమైన సరోవరంలాగా ధర్మప్రబోధం
ఆలకించిన వివేకవంతులు నిశ్చలతను సంతరించుకుంటారు బుద్ధుని తాత్విక
సారాన్ని ఆయన్ని ప్రపంచంలో అనుసరించిన మేధోవర్గం అంతటిలో అంబే
డ్కర్ అత్యున్నతుడు చారిత్రకంగా శాస్త్రీయంగా బౌద్ధాన్ని పునరుజ్జీవింప
చేయగలిగారు

అంబెడ్కర్ బౌద్ధ సారాన్ని ఈ సమాజానికి శక్తివంతంగా అందిం చాడు అంబేడ్కర్ జీవితం బుద్ధుని జీవిత చరిత్ర అధ్యయనంతో పునరుజ్జీ వితమైంది మానవతాపూర్ణమైంది హిందూ ప్రత్యామ్నాయమైంది కారల్ మార్క్స్ ప్రతిపాదించిన గతితార్కిక భౌతిక వాదంలోని తార్కికాంశాన్ని వర్గవైరుధ్యానికి మూలకేంద్రమైన దుఃఖమనే అంశాన్ని అంబెడ్కర్ బౌద్ధం లోనే గుర్తించాడు బౌద్ధం ఒక సామాజిక ధర్మం ఒక సామాజిక జీవనం సమసమాజ రూపకల్పనకు భూమిక కుల నిర్మూలనకు సాధనం దోపిడిని అంతం చేయడానికి ఆయుధం మానవ సమాజ పునర్నిర్మాణానికి అది సమ గ్రజీవన దర్శనం

ఇటువంటి బౌద్ధధర్మాన్ని ఆధునిక సమాజాన్ని పునర్నిర్మించే క్రమంలో అధ్యయనం చెసి ఆసారాన్ని సిద్ధాంత సూత్రాలుగా మలచి బుద్ధుడు-అతనిధర్మము అనే ఆసిదాంత గంధాన్ని అందించడంతో అంబేడ్కర్ బౌద్ధ పునరుజ్జీవనాద్యమ సిద్ధాంతకర్తగా రూపొందాడు

అంతేగాక బౌద్ధ ధర్మాచరణలో భాగంగా ఒకేరోజు నాగపూర్‌లో 5 లక్షల మందికి బౌదధర్మ దీక్ష ఇచ్చి బౌద్ధ ధర్మోద్యమంలో కూడా తానే అగ్రగామియై తన్నుతాను ఆధునిక బుద్ధునిగా తీర్చి దిద్దుకోగలిగాడు

అంబేడ్కర్ చూపించిన ఈ ధర్మమార్గమే భారతదేశప్రజలకు విముక్తి మార్గం ఆమార్గంలో పయనిద్దాం సమసమాజాన్ని నిర్మిద్దాం

బుద్ధం శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి
ధర్మం శరణం గచ్ఛామి

# ఈ గ్రంధం కోసం అధ్యయనం చేసిన గ్రంథాలు

1 H story of nd an Buddh sm—by E Lamot e
Un vers te Ca ho que Də Louva n
ns u Or en a s e
LOUVA N—LA--NEUVE —1988

2 Stud es n the Or g ns of Buddh sm
—by Gov nd Chandra Pande
Depa tment of Anc ent H story Cu ure
And Archaeo ogy
Un vers y of A ahabad —1957

3 The Buddha And H s Dhamma
Dr Babasaheb Ambedka w ng and
Speeches—Vo —
Educat on Depar ment
Government of Maharash ra —1992

4 The Essence of Buddh sm
—P Lakshm Narasu
As an Educat ona Se v ces—New De h —1993

5 A H story of Buddh st Ph osophy
—Dav d J Ka upahana
Mot a Banars dass Pub shers
Pr vate L m ed De h --1994

6 nd an Athe sm (A Masx st Ana ys s)
—Deb p a ad Cha opadhyaya
Peop e s Pub ish ng House New De h

7 Buddh st and Ved c Stud es
by—O H De A W eseka a
Mo a Bana s dass Pub she s
Pr vate L m ed—De h

8 ND AN BUDDH SM
—Ha me Nakamura
Mo a Banars dass pub she s
Pr vete L m ed —DE_H

9 THE BUDDHA — Trevo L ng
Maur ce Temp e sm th L d
37 G ea Russe street
LONDON Rep n ed —1974

10 A H STORY OF ND AN PH LOSOPHY
—Surend anadh Dasgup a
Vo ume— V
Mo a Bana s dass—DELH

11 H STORY OF WESTERN PH LOSOPHY
—Be and Russe
by Ron edge new Fe er Lane London-
Rep n ed —1991

12 BUDDH SM
—by S M Mon e w ams
The Chowkhamba Sansk se es of ce
VARANAS —1964

13 H STORY OF ND AN PH LOSOPHY
—Dr S N Dasgup a
Pub shed by k ab Maha 15 Thornh Road
ALLAHABAD 1969

14 ND AN BUDDH SAM
A K WARDER
Mo a Banars dass Pub she s
Pv L d —DELH 1971

15 Ta ana ha s H STORY OF BUDDH SAM N ND A
Ed ed by Deb p asad Cha topadhyaya
Mo a Bana s dass Pub shers
Pv L d .. DELH 1990

13 AN NTRODUCT ON TO ND AN PH LOSOPHY
by Sa schandra Chat er ee
and
Dh end a Mohan Dat a
Un vess y of Ca cu ta 1950

17 A CULTURAL H STORY OF ND A
Ed ed by A L Basham
Oxford Un vers y Press De h 1995

18 EARLY BUDDH ST THEORY OF KNOWLEDGE
K N Jayā ake
Mot a Banars dass pub shers De h 1980

19 STUD ES N THE OR G NS OF BUDDH SM
G C Pande
Mot a Banars dass Pub she s PVT LTD
New De h

20 MAHAYANASUTRALAMKARA
by Asanga
Sr Sa gur Pub cat ons
A D v s on of nd an Book Center De h 1992

21 STUD ES N THE BUDDH ST C CULTURE OF ND A
-La Man Josh
Mot a Banars dass Pub shers pv LTD
De h - 1987

.2 OUT L NES OF ND AN PH LOSOPHY
-M H r yanna
Mo a Banars dass Pub shers PVT LTD
De h 1994

23 A CR T CAL SURVEY OF ND AN PH LOSOPHY
-Dr Chandradhar Sharma
Mot a Banars dass Pub shers pv LTD
De h -1987

24 BUDDH ST MAGES OF HUMAN PERFECT ON
Na han Ka z
Mot a Banars dass Pub shers pvt Ltd De h -1989

25 BUDDH ST PRECEPT AND PRACT CE
-R chard F Gombr ch
Mot a Banars dass Pub shers Pvt L d De h 1991

26 SUDRAS N ANC ENT ND A

-R S Sha ma

Mo a Bana s dass Pub she s Pv L d De h

27 WHAT S L V NG AND WHAT S DEAD N ND AN PH LOSOPHY

-by Deb p asad Cha opadhyaya

Peop e s Pub sh ng House

New De h

28 2500 YEARS OF BUDDH SM

prof -P V BAPAT

Pub ca on D v s on

29 బౌద్ధం అంటే ఏమిటి?

పి అక్ష్మీనరసు

30 బుద్ధుడు మరియు అతని ధమ్మం

-డా బి ఆర్ అంబేద్కర్

ప్రచురణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - 1994

74503
500 044

# లోకాయత ప్రచురణలు

1. కులం పునాదులు —కత్తి పద్మారావు (1881) 20-00
2. జనగీతం ,, (1979) 10-00
3. హేతువాద సత్యాలు ,, (1980) 4-00
4. సాంఘికవిప్లవ రచయితలు ,, (1983) 30-00
5. కుల సంఘర్షణలు ,, (1983) 5-00
6. Women and Caste In India (1983) 5-00
7. జైలు గంటలు ,, (1986) 10-00
8. దేశండైరీ ,, (1987) 20-00
9. సాంఘిక విప్లవమూర్తి ,, (1990)
డా॥ బి. ఆర్. అంబేద్కర్ ,, 20-00
10. రిజర్వేషన్లు - హిందూమతోన్మాదం ,, (1991) 10-00
11. Social and Philosophical Movements In India,, (1991) 5-00
(1991) 10-00
12. Dalit women (1991) 10-00
13. దళితుల చరిత్ర (మొదటి భాగం) ,, (1991) 25-00
14. చార్వాక దర్శనం ,, (1987) 5-00
15. విముక్తిగీతం ,, (1992) 5-00
16. రక్తక్షేత్రం ,, (1992) 60-00
17. భారతీయ సంస్కృతిలో స్త్రీ ,, (1993) 30-00
18. కులం–ప్రత్యామ్నాయ సంస్కృతి ,, (1995) 15-00
19. దళిత సాహిత్యవాదం-జాషువా ,, (1995) 5-00
20. Dr.B .R.Ambedkar the Visionary ,, (1995) 100-00
21. Caste and alternative Culture ,, (1996) 8-00
22. ప్రత్యామ్నాయసంస్కృతిలో పెరియార్ మేళా (1996) 3-00
23. జాషువా సామాజిక తత్వం ,, (1996) 20-00
24. నల్ల కలువ ,, (1996) 10-00
25. దళితుల చరిత్ర (రెండవ భాగం) ,, (1996) 4-00
26. బి.సి.ల సామాజిక చరిత్ర–సాహిత్యం ,, (1996) 12-00
27. అంబేద్కర్‌సిద్ధాంతభూమిక - కోట ప్రసన్న (1996) 25-00
- మద్దూరి నగేష్‌బాబు
28. రచ్చబండ (హిందీ దళిత కవితా సంకలనం) (1997) 10-00
29. వల్లకాడు (పాటల సంకలనం) (1997) 10-00
30. దళిత పాట – మద్దూరి నగేష్‌బాబు (1997) 20-00
31. లోయ -రాంచందర్ భీంవంశీ (1997) 15-00
32. దళిత జనం పాటలు (1997) 35-00
33. దళితదశాబ్దం దేవరపల్లి మస్తాన్‌రావు
34. Ancient Indian Dalit Phiollosophy Kathi Padma Rao (1997) 100-00



ఈ గ్రంథ రచయిత శ్రీ కత్తి పద్మారావు తాత్వికుడు, కవి, మేధావి, నాయకుడు. భారతీయ తత్వశాస్త్రం మీద ప్రామాణిక రచయిత. ఒక ప్రక్క గొప్ప వక్తగా, ఉద్యమకారుడిగా, మేధావిగా ఆధునిక సమాజాన్ని పునర్నిర్మించే పనిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. డా॥ బి. ఆర్. అంబేద్కర్, మహాత్మా పూలే వారసత్వాన్ని ఆధునిక యుగంలో బలంగా కొనసాగిస్తున్నారు.

ఈయన రచించిన గ్రంథాలు ఆంగ్లభాషలో అనువదించబడి, ప్రపంచ వ్యాప్తంగా వారికి ఖ్యాతిని తెచ్చాయి.

తాత్విక రంగంలో చార్వాకదర్శనం తరువాత బౌద్ధ దర్శనం ఎంత లోతైన తాత్విక చారిత్రక అవగాహనతో, బహు గ్రంథ అధ్యయనంతో రచించారు.

1970 దశకంలో ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శిగా, 1980 దశకంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ప్రధాన కార్యదర్శిగా,1990 దశకంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాంఘిక సాంస్కృతిక రాజకీయ ఉద్యమాలకు నాయకత్వం వహించి గ్రంథాధ్యయనంతో పాటు ఉద్యమ నాయకత్వ అనుభవం ఆయన్ని ప్రజానాయకుడిగా తీర్చిదిద్దాయి.

హిందూ సామ్రాజ్య వాదం విజృంభిస్తున్న ఈనాడు బహుజనుల విముక్తికి ఈ గ్రంథం బలమైన ఆయుధంగా ఉపకరిస్తుందని ఆశిస్తున్నాము.

- ప్రచురణకర్తలు